సంస్కృతి నికేతన గ్రంధమాల 7 సుమము.

సంపాదకురాలు: పర్నా శారదాదేవి

సలహా సంఘసభ్యులు: బ్రహ్మశ్రీ ఉప్పులూరి గణపతిశాస్త్రి గారు

,, వేలూరి శివరామశాస్త్రి గారు

,, మల్లంపల్లి సోమశేఖరశర్మ గారు

,, డా॥ గిడుగు సీతాపతి గారు

,, విశ్వనాథ సత్యనారాయణ గారు

,, రాయప్రోలు సుబ్బారావుగారు

,, శివశంకర స్వామి గారు

,, వసంతరావు వెంకట్రావు గారు

,, డా॥ పుట్టపర్తి శ్రీనివాసచార్యులుగారు

,, దేవులపల్లి రామానుజరావు గారు

వేదవాఙ్మయము

తిరుమల శ్రీనివాసశర్మ
(ఆంధ్రోపాధ్యాయుడు, ఉన్నతపాఠశాల అలంపురము)

*

సంస్కృతి నికేతనము
హైదరాబాద.

చందాదారులకు 1-4-0
ఇతరులకు 1-8-0

సర్వస్వామ్యములు నికేతనమువారికి
ప్రథమ ముద్రణము 1953

విషయసూచిక

1.	వేదములు	....	1
2.	ఋగ్వేదము	....	23
3.	యజుస్సామాథర్వణములు	....	57
4.	వేదకాల సామాజిక జీవనము	....	77
5.	బ్రాహ్మణగ్రంథములు	....	83
6.	వేదాంగములు	....	119
7.	కల్పసూత్రములు	....	127
8.	వైదిక యజ్ఞములు	....	137
9.	ఆధారగ్రంథములు	....	155

తొలిపలుకు

సాహిత్యాంగములలో ననువాదమొకటి, మూలమునందలి భావమునకు లోపము రానీక దానినితర భాషలో కరిగిపోయుటే యనువాదము.

ఇది "అనుకరణ", "అనువాద" ములను మీరిన యంగమైనను, నేటి విశ్వసాహిత్య వాహినిలో జేరి పాఱునవకాశము నివి సర్వథా కలిగియున్నవి. కావుననే సాహిత్యము "మానవ సామాన్యనకై తెరచియుంచిన గొప్ప సృష్టి" యగుట కర్హమైయున్నది.

ప్రపంచ సాహిత్యములోని వివిధ రీతి, నీతుల దనవిగజేసికొని ప్రతి సాహిత్యము వేసు మురియుచున్నది. అట్టియెడ ననాదిసిద్ధమగు వేద వాఙ్మయమును వ్యయప్రయాసలకోర్చి, బహుభంగుల నేర్చి, మనకై కూర్చిన పాశ్చాత్య పండితులభివందనీయులు. వీరు కష్టపడి సంపాదించియుంచిన గ్రంథముల మాతృకలు గొన్నియైనను మనచెంతలేక ఇపుడు వారినే పనిబడి యడుగుటెంతయు పరిహాసాస్పదమైనది. మనగ్రంథములకై వారి మెప్పె మనకు గనువిప్పైనది!

శ్రీ శంకర, సాయణ, రామానుజాది మహాపురుషులు రచించిన భాష్యములు వేదార్థముల విశద పరుపనుద్దేశింపబడినను వానికవి విస్మృత రూపములై మాత్రము మనకు గోచరించుచున్నవి. ఇట్లగుటకు గురుకులములు నశించి, వేదవిద్య కనుమరుగై దేశీయులను పరభాషా సంస్కృతులు మిరుమిట్లు గొలుపుటయే కారణము.

ఆర్య - అనార్య వాదములు, సాహిత్య సంస్కృతులు, వ్యాధులు తన్నివారణోపాయములు, శస్త్ర చికిత్స, శిల్పము, జ్యోతిషము, యజ్ఞములు, రాజనీతి మున్నగు ననేక విషయములను వేదవిదులగు ఋషులు దమ యనుభవ సిద్ధముగ ఋక్కులు, మంత్రముల మూలమున లోకమునకు వెల్లడి చేసిరి. అయిన సంస్కృత విద్యాగంధ మెఱుగని వారికవి 'మంత్రము' లై నిలచినవి; యుగగమనమునకు భాష, శైలి, లిపులునులోనై తమ పరిచయమును క్రమముగ గోలుపోవుచున్నవి. ఇట్టితరి ననేక విషయముల నొక్కచో జేర్చి మాతృభాషలో నందరికి దెలుప వలసిన యవసరమెంతయో కలదు.

ఈ విషయమున ఉత్తమ సాహిత్యము నెమకుచు పాశ్చాత్యులు చేసిన కృషి యెంతయు శ్లాఘనీయము.

ఏభాషలోనేయమూల్య విషయమున్నను దానిని విలువకొని తెలుగు వారి కొసంగు గురితో నిది యనువదింపబడినది. ఈ పుస్తకము "వేద-ఔర్ ఉనకా సాహిత్య" అను హిందీ గ్రంథమున కనువాదము. ఇది యథాతథముగ ననువదింపబడక నందందు మార్పులకును లోనైనది. తెనుగు సేతకై మూలగ్రంథ కర్తలకు కృతజ్ఞతలర్పించు చున్నాను.

ఈ పుస్తకమును ఆంధ్రమహాజనుల హస్తములకందించు నవకాశము లభించుటచే నాకెంతయు సంతసము కలిగినది. ఇట్టి పనిలో నాకు మార్గదర్శకులై యనేక విధముల తోడ్పడి ఇంత యల్ప కాలములో దీనిని ప్రసిద్ధి పరచిన శ్రేయస్సు "సుజాత", శ్రీగడియారము రామకృష్ణ శర్మ గారలకు జెందియున్నది.

సంస్కృతీ, సంప్రదాయముల పునరుద్ధరించు నాశయముతో సేవ జేయుచు నీ గ్రంథ మాలమున ప్రజా సేవయొనర్చుట కవకాశమిచ్చిన సంస్కృతీ నికేతనమున కెంతయు ఋణపడితిని.

సహృదయులు సాహిత్యము నందలి ఉత్తమ కృతుల ననువదింపజేసి దిక్కుదిక్కులకు ప్రబలునట్లు జేయవలయునని యాశించు చున్నాను.

ఆలంపురము
14 నవంబరు 1953.

అనువాదకుడు
తిరుమల శ్రీనివాసశర్మ

వేదవాఙ్మయము

౧

వేదములు

వేదములత్యంతప్రాచీనములై మిక్కిలి పొగడ్తలనందిన పవిత్ర గ్రంథములు; నేటికిని ఆర్యసంస్కృతిని చాటుచు, హైందవధర్మములకు మార్గదర్శకములుగ నున్నవి. అనేక సంప్రదాయములచేతను, విభిన్న సంస్కృతులతోడను నస్తవ్యస్తమగుచున్న హిందూజాతి నేడుకూడ వేదములముందు సాగిలి మ్రొక్కుచున్నది. ఇవియింత గొప్పవని తెలిసి నప్పటికిని పరమగోప్యములై గహనములై, యజ్ఞేయములైయున్నవి. కావున నిప్పుడిట్టివేదముల సామాన్యపరిచయము కొన్ని యధ్యాయములలో చేయ వలెనని మా సంకల్పము.

వేదములార్యుల సాహిత్యములో ప్రాచీనతమమైనవి. పాశ్చాత్యుల లోని గొప్పవిద్వాంసులును ఋగ్వేదము మానవసంస్కృతిని బోధించు నాది గ్రంథమని యొప్పుకొని యున్నారు. మహర్షి దయానందులు వేదముల కాలము 1960852984 అని చాటిరి. సాయణ॰ భాష్యకారులదియు నిదేయభిప్రాయము. వేద మీశ్వరకృత సాహిత్యమనియు, సృష్ట్యాదినిది యుదయించెననియు నీ విద్వాంసుల తలంపైయున్నది. తిలకు మహా శయుడు జ్యోతిర్గణితముల నాధారముగగొని వేదములు క్రీ. పూ. 6000సం॥ క్రిందివని సిద్ధము చేసెను. పాశ్చాత్యపండితు లితనిసిద్ధాంతమునే చాలావర కంగీకరించుచున్నారు.

మధ్యకాలములో వేదములకు సంబంధించిన విజ్ఞాన స్వరూపమును భారతవర్షము మరచియుండెను. వేదములు – కర్మఠులు – అందందు, విశేష ముగ దక్షిణపువారు, వేదసూత్రముల వల్లెవేయుచుండిరి. అయిన నా మంత్రార్థాదికజ్ఞాన మేకొందరికో యుండెడిది. ఆకాలమున నైరోపా

డాక్టర్ H. H. విల్సన్ కోల్‌బ్రూకు ననుసరించుచు ఋగ్వేద సంహితను ఆంగ్లమున ననువదించెను. ఇదిగాక సంస్కృతనాటకములను, మేఘదూత, విష్ణుపురాణాదికముల ననువదించెను.

ఇదేసమయమున ఫ్రాన్సులో 'బర్నఫ్' అనునొక గొప్ప విద్వాంసు డుండెను. ఇతడు 'జెందావస్తా' మరియు వేదముల తారతమ్యమును గమనింపజేయుచు నొక వ్యాకరణమును రచించెను. ఋగ్వేదమునకు వ్యాఖ్య వ్రాయుచు దానిమూలమున నితడార్యుల ఇతిహాసముపై వెలుతురుసారించి 'సీరియా'లోని శంఖలిపినిగూడ చదివెను. ఇదిగాక, బౌద్ధవాఙ్మయమును కూడ నితడుద్ధరించెను. ఈతడు పాశ్చాత్త్యులకు పౌరస్త్యదేశీయులకు ప్రాచీనసంస్కృత సాహిత్యవిషయముల గరపెను. వేదవాఙ్మయమును విశదపరచిన 'రాథ్' మరియు ప్రొఫెసర్ మాక్స్‌మూలరు లితని శిష్యకోటి లోనివారు.

ఇటీవల జర్మనీ పండితులీవిషయమై ఎక్కువకృషిసల్పిరి. రాజా రామమోహనరాయల సమకాలికుడగు 'రోజన్' పండితుడు ఋగ్వేదములోని మొదటి యష్టకమును లాటిన్‌భాషలో ననువదించెను. దీనిని పూర్తిగా ననువదించు సంకల్పమితని యకాలమరణమున నెరవేరదయ్యెను. అనాటి సుప్రసిద్ధవిద్వాంసులు 'బాప్', 'గ్రిమ్' 'హంబోల్ట్'ల ప్రయత్నముచే యుగమును మార్చునంతటి తత్త్వములు ప్రకటితములయ్యెను. ఈపండితులు సంస్కృతము 'జెంద్, గ్రీకు, లాటిను, స్లేవ్, ట్యూటన్, కెల్టిక్, భాషలు పరస్పర సంబంధమును గలిగి యొకమూలమునకు జెందినవను విషయమును పాశ్చాత్త్యులొప్పుకొనునట్లు చేసిరి.

దీనివలన సంస్కృత మన్నిభాషలకు తల్లియను ప్రమాణమేర్పడెను. ఆశతాబ్దపు ప్రసిద్ధ విద్వాంసుడగు 'రాథ్' యాస్కుని నిరుక్తమునకు టిప్పణము వ్రాసి, దాని సంపాదకుడయ్యెను. దీని తరువాత నితడు 'హిట్నీ' సహాయమున 'అథర్వణ' వేద సంపాదకుడై 'బహలింకు'ని తోడ్పాటుతో సంస్కృతభాషకు నొక పూర్ణకోశమును సిద్ధపరచెను. దీనితరువాత 'లెసన్' పండితుని గొప్ప పుస్తకము Indische-Alter thumskunde ప్రకాశితమయ్యెను, శుక్ల యజుర్వేదము, దాని బ్రాహ్మణములు, మరియు

సూత్రములను 'వేకరు' వెలయించెను, ఇతడనేక సందిగ్ధ విషయములను తన Indischesludion లో వ్యాఖ్యానించుచు సంస్కృత సాహిత్య ప్రామాణిక వృత్తాంతములను ప్రకాశింప జేసెను. దీనితరువాత 'వేనఫీ' సామవేదమునకొక విలువైన సంస్కరణమును ప్రకటించెను.

చివరకు ప్రో. మ్యాక్స్ముూలర్ సమస్త ప్రాచీన సంస్కృత సాహిత్యమునకు, సమయము ననుసరించి, 1859 లో క్రమపట్టికను సిద్ధముచేసెను. తరువాత సాయణభాష్యమును, వెనువెంటనే ఋగ్వేద భాష్యమును ప్రకాశింపజేసెను. ఈ ప్రకారముగ దుర్లభమును, పరమ గోప్యమునైన వైదిక సాహిత్యము విద్యార్థులకు సులభమయ్యెను.

భారత దేశమున డాక్టర్: హాంగ్ ఐతరేయ బ్రాహ్మణము ననువదించి ప్రకటించెను, దీని తరువాత ఋషి దయానంద సరస్వతి ఋగ్వేద సంహితను తొలుత హిందీలో ననువదించెను, పిదప యజుర్వేదముకూడ సులభమగు హిందీభాషలో వీరిచేతనే పరివర్తిత మైనది. వంగ పండితుడు సత్యవ్రత సామశ్రమి సాయణభాష్యములో గూడిన సామవేదపు మంచిసంస్కరణము నొకదానిని వెలయింప జేసెను. ఇతడు 'మహీధర' వ్యాఖ్యతోనున్న శుక్ల యజుర్వేదమునకు గూడ సంపాదకుడై 'నిరుక్త' మునకొక చక్కని సంస్కరణమును వెలికి తెచ్చెను.

ఇట్లు దుర్ధర్షములగు వేదములు 100 సం॥లలో నందరి యందుబాటులోనికి వచ్చినవి.

దేశ దేశములలో వేదముల విషయమై విద్వాంసులలో భిన్నాభిప్రాయములుండినవి. మొదటిది బ్రహ్మవాది మతము. దీని యభిప్రాయమేమన పరమాత్ముడు సృష్ట్యాదిని నలుగురు సమాధిస్థ ఋషుల హృదయసీమలలో వేదముల ప్రకటింపజేసెను. ఇది చాలా ప్రాచీనమైనది, దీనికి బ్రాహ్మణములు, ఉపనిషత్తులు సూత్రములు పుష్టిచేకూర్చినవి. సాయణ, దయానందులును దీని ననుగమించిరి. ఋగ్వేదము 10. 90. 9, యజు 31.7. మరియు 34.5, అథర్వణము 90-4. 7.20 శతపథము 14-5.4.10 మను 1.13, 12.94, నుండి 12.100 వరకు, నిరుక్తము అ 2, మున్నగు

నుదాహరణములచే పైవిషయము సమర్థింపబడుచున్నది. రెండవది దార్శనికము, దీనిలో వేదము నాది, నిత్యమను విషయములు నమ్మబడవు. వాటికిని యుత్పత్తికలదని భావింపబడును. దీనికి తోడ్పడుటలో సాంఖ్యము 5.45-51 వరకు యోగము 1,24 (వ్యాసభాష్యము మరియు వాచస్పతి మిశ్రిని తర్కము) న్యాయము 2.67, వైశేషికము 1.1.3, వేదాన్తము 1.3, మీమాంస 1, 1, 18, ఉదాహృతములగును. మూడవది నిరుక్త మతము, అది మొదటి యభిప్రాయముతో నించుమించు నేకీభవించును. కౌత్సమతము నాలవది. ఇది ,,వేదములు నిరర్ధకములు, వాటి యర్థము స్పష్టముగ దెలియబడదు,'' నిరుక్తకారుడిద్దానిని విరోధించెను.

అయిదవది యాజ్ఞిక మతము. దీని యభిప్రాయమేమనగా వేదములు కేవలము నలువురు ఋషుల హృదయములలోనే ప్రకటితములు కాలేదు. కాని ఈ మంత్రద్రష్టలగు ఋషుల హృదయములలోనే యవి ప్రకటితములైనవి. మరియు నిట్లే యవి ప్రకటితము లగుచుండును. వేదము లిప్పటికిని సంపూర్ణములు కావు. ఈ మతము వారు వేదస్థ దేవతలను సచేతనులుగ నమ్మెదురు. శంకరుల వారీ మతాను యాయులు. ఋగ్వేదపు 10.71.11 లోని మంత్రము మరియు ఋ. 10.90.16 వ మంత్రము దీనిని పుష్టీకరించును. దీనిని బ్రాహ్మణములును బలపరుచును. అయిన నిరుక్తకారుడు దీనిని విరోధించును.

ఐతిహాసిక మారవది. ఇది వేదములలో నీశ్వరీయ విజ్ఞానమును విశ్వసింపక వాటిలో ఆర్యసంస్కృతి యొక్క ప్రాచీనైతి హాసమును మాత్రము స్వీకరించును. ఈపక్షము తన పరముగ ఋగ్వేదమున 1.32.0 1.32.11 - 3 33.5 - 3.33.6 - 10.98 5 - 10.98.6-7.47 - 7.4.8 - 1.105.9 1.104.1-1.126.7 3.53-14 - 4.30.18 - మంత్రముల నుదహరించును.

7 వ మతము పాశ్చాత్య విద్వాంసులది. వీరు వేదములనుండి ఆర్యుల మూలము మరియు నుద్గమ స్థానముల బరిశోధింతురు. తమ గవేషణలో వీరు గాథా, వ్యుత్పత్తి, పురాతత్వ మస్తిష్క, మానవీయ భూస్తర, ప్రాణ్యవశేషాదిక శాస్త్రముల సహాయమునుపొందుదురు. తిలకు పక్షమీ మతమునకు సంబంధించినది.

వేదకాలము — మృగశిర	కాలము	క్రీ.పూ.	10 వేల నుండి 8 వేల సం॥ల వరకు	
,, [illegible]	,,	,,	,,	6000—2500 వరకు
,, కృత్తిక	,,	,,	,,	2500—1400 ,,
తైత్తరీయ సంహిత (బ్రాహ్మణము)	,,		,,	2500—1400 ,,
,, (అరణ్యాకము)	,,		,,	2000—1400 ,,
జ్ఞానపరములగు నుపనిషత్తులు	,,		,,	1900—1600 ,,
అర్వాచీనో పనిషత్తులు	,,		,,	700 —600 ,,

దర్శనము . మిక్కిలి బుద్ధిగమ్యమగు శాస్త్రమేయైనను వేదములను గురించి దానివర్ణనలస్పష్టములు. ఇంతయేగాక సకల దర్శనకారులయు నొకే యభిప్రాయముకాదు. వేదాంత సూత్రకారులు వానికి భాష్య కారులునగు వ్యాస శంకరులకథన మిట్లున్నది. ‹వస్తుజాతివాచకములగు శబ్దములజాతి నిత్యమైనది.› నైయాయికులు వేదములు స్వతఃప్రమాణములని యందురు. వైశేషికములు ఈశ్వరకృతములనియు, సాంఖ్యులాది పురుషుని నుండి పుట్టిన వనియు నమ్మదురు. మీమాంసకారులు వేదార్థమే నిత్యమని యందురు. ఇవన్నియు బ్రహ్మవాదిమతమునకే యనుకూలించుచున్నవి.

తిలకుమతమును గమనించినచో ఇంతవరకు ప్రకాశితమువగు మతము లన్నిటికంటెను ప్రమాణయుక్తమగుటు-భూగర్భశాస్త్రవేత్తల యనుసారముత్తరధృవములోనిహిమప్రళయకాలము 10,12, వేల ఏళ్ల క్రితముదగుటు తిలకు వాదము దెబ్బతినుచున్నది. ఐన వేదములను సమర్థించు విద్వాంసుడు సత్యవ్రత సామశ్రమీ తిలకు మతమును పూర్ణముగ విరోధించెను. ఈ విరోధములో పటుత్వము కాని వివేచనా తర్కముల బలముకాని లేదని నాకనిపించును.

తిలకు తన 'ఓరియను' గ్రంథమున అంకగణిత, జ్యోతిష సిద్ధాంతముల నాధారముగగాని ఇతిహాసమున కందనివైదిక కాలమునీవిధముగ తలపోసి యున్నాడు.

నైతిహాసికులలో ప్రసిద్ధుడగు రమేశచంద్రదత్తు వేదకాలము క్రీస్తుకు పూర్వము 2000 సం॥ నుండి 1400 వరకని విశ్వసించెను. ఆర్యులు సింధు

లోయలలో నున్నప్పుడు ఋగ్వేదము వెలువడినదని యితని యభిప్రాయము, వేద భాష్యకారుడగు సాయనాచార్యుడును ఋగ్వేద మతి ప్రాచీనమని నమ్ముచున్నాడు, పాశ్చాత్య విద్వాంసులును ఋగ్వేదపు టధికాంశము ఆర్యులు సింధు తీరమున నున్నప్పుడే రచింప బడినదని తలంచుచున్నారు. తక్కిన యంశములు తరువాత విరచితములైనవని వారి యభిప్రాయము. విశ్వామిత్రుని పుత్రుడగు మధుచ్ఛందుడు మరియు దశమ మండలపు ఋషిబృందము ఋక్కుల వెలయించిన ఋషులలో నాధునికులని తోచుచున్నది. వ్యాకరణాచార్యుడగు 'పాణిని' క్రీ. పూ. 4 వ శ॥ ములో నుండెననుట నిర్వివాదమైనది. ఇది సూత్రములకు మధ్యయుగము, శౌనకుని 'బృహద్దేవత' లో 'యాస్కుని' యభిప్రాయములు ల్లేఖింప బడుటచే యాస్కుని తరువాతనే నిరుక్తమునకు ఋగ్వేదపు విశేష శాఖలను శౌనకుడు రచించెనని బోధపడుచున్నది. దీని వలన యాస్కుడు పాణిని కన్న నించుమించు 150 సం॥ లు తరువాత వాడుగ నుండెననుట స్పష్టమగును. జైన బౌద్ధదర్శన శాస్త్రములు హిందూ దర్శన శాస్త్రములకు ప్రతివాదమూలకములగుట సూత్రముల యారంభకాలము బుద్ధునకు మొదటిదై యున్నది. ఇవియును పనిషత్తుల యాధారము పైననే రచింపబడినవి. ఉపనిషత్తులు, బ్రాహ్మణముల పరిశిష్టములరణ్యకముల క్రమ వికాసమే. లేకున్న 2, 3 శతాబ్దములలో నిట్టి విశ్వసాహిత్యము వికసింప జాలదు.

బ్రాహ్మణముల రచనాకాలము క్రీ. పూ. 800 నుండి 600 సం॥ పూర్వమని మ్యాక్స్ మూలరు విశ్వాసము. అయిన నీకాల నిర్ణయము కేవలము నిరర్థకమగు యుక్తివాదము పైననే యాధార పడియున్నది. జర్మన్ పండితుడగు 'యాకోబీ' మరియు తిలకు ప్రముఖుల జ్యోతిష సిద్ధాంతముల తరువాత పాశ్చాత్య విద్వాంసులు సైతము మ్యాక్స్ మూలరు వాదమును తృణీకరించిరి.

జ్యోతిషము ననుసరించి కాల నిర్ణయమగుట లెస్స. పృథివి సూర్యుని ముందు పరిభ్రమించినంత కాలమొక దినముగను, చంద్రుడు భూమిచుట్టు తిరిగి నంత కాలమొక మాసముగను ఎన్న బడును. అయిన జ్యోతిషము గంభీరముగ చెప్పునదేమన: రెండమావసల నడుమగల సమయమునకు కొంత ముందుగనే

చంద్రుడు భూమిని చుట్టుచున్నాడు. మొదట చెప్పిన సమయము 30 దినముల కన్న తక్కువ మరియు తరువాత చెప్పినలెక్కలో 27 దినముల కన్న తక్కువ యగుచున్నది. కావున ప్రాచీన కార్తాంతికులు జ్యోతిశ్చక్రమును 27 భాగములుగ విభజించి, ఒక్కొక్క భాగమునకు "నక్షత్ర' మని పేరిడిరి. నేటి కాలమున నక్షత్రముల లెక్క 'అశ్విని' నుండి యారంభింపబడుచున్నది. ఏ బిందువున నక్షత్ర మెట్టి విషువద్రేఖతో గలసి ఉత్తరాభి ముఖమగునో అ బిందువశ్విని నక్షత్రమునకు మొదటి బిందువగును. నక్షత్రముల పేర్లు : అశ్విని, భరణి, కృత్తిక, రోహిణి, మృగశిర, ఆర్ద్ర, పునర్వసు, పుష్యమి, అశ్లేష, మఘ, పూర్వాఫల్గుణి, ఉత్తరాఫల్గుని, హస్త, చిత్ర, స్వాతి, విశాఖ, అనూరాధ, జ్యేష్ఠ, మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ, శ్రవణం, ధనిష్ట, శతభిషం, పూర్వాభాద్రపద, ఉత్తరాభాద్రపద, రేవతి. ఈ రీతిగ జ్యోతిశ్చక్రమున ప్రత్యేక భాగమునకు నక్షత్రమని పేరు కలిగినది. తారాగణ మెప్పటికిని జ్యోతిర్మయ మైనది. అయినను కొన్ని అంధకారమున పట్టుబడియుండును. వాటి నే గ్రహములందుము. అవి సూర్యుడు, చంద్రుడు, బుధుడు, శుక్రుడు, మంగళుడు, బృహస్పతి శనియనునవి. ప్రాచీన విద్వాంసులు సూర్యచంద్రులనే గ్రహములని తలచిరి. ఆ కాలమున నొక్కొక్క గ్రహ మొక్కొక పరి జ్యోతిశ్చక్రమున తిరిగివచ్చుకాలమే నిర్దిష్టమైయుండెను. ఆకాశమున నుత్తరభాగమున నొక కదలికలేని చుక్క కనబడును. ఇది ఇతర గ్రహములవలె నక్షత్ర మండలమున తిరుగుటగాని, నక్షత్రములవలె పుడమికి నలువైపులను తిరిగవచ్చుటకాని యెరుగదు. అదియ "ధ్రువ" నక్షత్రము. దీనికిక్రింద గ్రహసమూహముల పైభాగమున సప్తఋషి మండలమను పేరుతో నేడు ప్రకాశమానములగు నక్షత్రము లగుపడును. ఈ ఏడు నక్షత్రచక్రమునుండి వేరుగనున్నవి. జ్యోతిశ్చక్రమున వీటి గమనమే లెక్కకురాదు. అయిన సప్త ఋషిమండలపు 2 నక్షత్రములు 'ధ్రువ' నక్షత్రమునకు సమరేఖపైనుండియేయితర నక్షత్రములతో గూడి యుండునో సప్తర్షి మండలమంతయు వాటి వెంబడే యుండును. కురుక్షేత్రయుద్ధసమయమున సప్తర్షి మండలము 'మఘా' నక్షత్రముతో గూడికొనియుండెనట. నేడును సప్తఋషిమండలము 'మఘ' తో గూడి యున్నది.

సప్తఋషిమండలమునకు చలనములేకపోయినను ప్రాచీనులు దానికి గతియున్నట్లెంచి తద్వారా సమయనిర్ణయము చేయుటకొక యుపాయమును

గని పెట్టిరి. సప్తఋషిమండల మొక్కొక్క నక్షత్రములో 100 సం॥ వరకుండునని వారు తలచియుండిరి.

ఋగ్వేదసంహితలో విషువద్రేఖపై 'మృగశిర' నక్షత్రముండినట్లు వ్రాయబడినది. బ్రాహ్మణయుగములోగూడ నిదేరేఖపై 'కృత్తికా' నక్షత్రముండినట్లు తెలియుచున్నది. క్రీ. పూ. 2500 సం॥ కృత్తికలో మరియు 4500 సం॥ తొలుత మృగశిరలో మహావిశ్వసంక్రాంతియై యుండినదని తిలకుగారును, జర్మన్ శాస్త్రవేత్త యాకోబియును ప్రకటించుచున్నారు.

కీ. శే. తిలకుగారు జ్యోతిర్విజ్ఞానము నాధారముగగొని వేదవిషయమున జేసిన గవేషణాఫలితములనదగు రెండు పరిణామములివి. ఒకటి వేదనిర్మాణకాలము క్రీ. పూ. 8000 నుండి 10000 సం॥ లు వెనుకటిదనియు, రెండవది వేదములనిర్మాణ ముత్తరధ్రువమనగా 'సుమేరువు' పై నైనదనియు స్పష్టములైనవి. ఋగ్వేదపు 1.24.10 యొక్క మంత్రము తిలకుగారి వాదనకు ముఖ్యమైనది.

శ్లో. అమీయ ఋక్షానిహితాస ఉచ్చాఃనక్తం దదృశ్రేకుహ
చిద్దివేయుః, అదబ్ధాని వరుణ్యస్యవ్రతాని విచా కశచ్చంద్ర
మానక్తమేతి ।

ఈమంత్రమున కర్థమిది: మన తలపైనున్న సప్తర్షి నక్షత్రములు రాత్రియగపడును. మరియు పగలదృశ్యమగును. చంద్రుడుకూడ రాత్రియే గనబడును. ఇవి వరుణుని అక్షయకర్మలు.

ఈమంత్రమున తలపైనున్న సప్తఋషుల వర్ణనమున్నది. ఈ సప్తఋషులుత్తర ధ్రువముననే కేవలము తలపైనున్నట్లగపడుదురు. ఇదేవిధమగు వర్ణన ఋగ్వేదపు 10.89 లోని 18 ఋచలు సూర్యస్తుతి సూక్తముల యొక్కయు, దాని రెండవఋచయొక్కయు మొదటి యర్థములోనున్నది.

'ససూర్యః పర్యురూవరాం స్యేన్ద్రోవవృత్యాద్రథ్యేవచక్రా.' అలోచింపదగిన రెండవ విషయమేమనగా ఋగ్వేదమున పలుచోట్ల దీర్ఘమగు

నుషావర్ణనలున్నవి. వీటినిగురించి ముందుచదివెదరు. ఋగ్వేదము 7.76.3లో చూడుడు. ,,తానీదహాని బహులాన్యాసన్యా ప్రాచీనముదితా సూర్య స్యాయతఃపరిజార ఇవాచరం త్యుషోదదృక్షేవ పునర్యతీవ.'' ఉషస్సు ప్రకటితమై సూర్యోదయము వరకనేకదినములైనది. ప్రియుని నలువైపుల దిరిగినట్లు స్త్రీవలె నది [ఉషస్సు] పరిభ్రమించుచున్నది. ఈ నలువైపుల తిరుగుచున్న 'నుష' యెట్టిది? ఇదేవిధమగు ప్రమాణములు ఋగ్వేదమున 8.41, 3-1.113.10-11. 12,13-1.174.7-2. 15.6-2.28.9- లో దొరకును. వీటిలో దీర్ఘకాలము వరకు నుషస్సుండినట్లు చెప్పబడినది. ఈ మంత్రములో నుషస్సు బహువచనములో వర్ణింపబడినది. అథర్వణ వేదము 7.22,7 మరియు తైత్తిరీయ సంహితయొక్క 4ప్ర. 3. అ.11.లో 30 భాగములలో పరిభ్రమించుచున్న 'ఉషా' వర్ణనకలదు. ఈ యుషస్సులు ప్రతిదినము కనవికాక ఉత్తరధ్రువమందు రెండు నెలలవరకుండు నట్టివగుట వలననే సూక్తులబలికిన ఋషు లవశ్యము దీనిని చూచియుండిరి. ఇదిగాక తైతరేయబ్రాహ్మణమున 2-2-5లో అగ్నిష్టోమాదియజ్ఞములలో ప్రాతః కాలమున పక్షులు మేల్కొనకముందే ప్రాతరనువాకపు వేయిఋచలను పఠింపవలెను. అయిన వేయిఋచలు 1 లేక $1\frac{1}{2}$ గంట ప్రభాతములో నెట్లు పఠింపబడగలవు? దీనికై దీర్ఘమగు ప్రభాతమవసరము.

ప్రభాతము మరియు నుషస్సులవలె దీర్ఘములగు రాత్రుల వర్ణనలు గూడ దొరకుచున్నవి. ఋ 1.32.10లో దీర్ఘతమః, అను శబ్దములు వచ్చినవి. ఇదేవిధముగ ఋ2.27.14లో 'దీర్ఘాఃతమిస్రాః' శబ్దములున్నవి. 37.67.2.లో మిక్కిలిహర్షముతో వశిష్ఠులు 'మనకు తమస్సు అంతమై యుషస్సుయొక్క ధ్వజ మగుపించుచున్నది' అని నుడివిరి. ఇట్టిమాటలే ఋ. 10.124.1 మరియు ఋ. 2.2.2-10.927 లో నున్నవి. ఈ ప్రాంతములలో మహారాత్రివర్ణన కలదు. మ్యాక్సుమూలర్ దీనికి 'నిరంతర రాత్రి'యని యర్థము చేసియున్నాడు. వేరు చోట్లలోగూడ నిట్లే వర్ణనలుకలవు.

దీర్ఘరాత్రివలె దీర్ఘ దినవర్ణనయు ఋ. 5.45,5-10,138,3-2,87. 5లో కలదు,

ఈ మాటలకు పుష్టి తైత్తిరీయ బ్రాహ్మణము 3.9.22.2 నుండి కలుగుచున్నది. "ఏకంవా ఏతద్దేవానామహః యత్సంవత్సరః" అనగా దేవతల దినమొక సంవత్సరముగా యుండెడిది. ఇదే మాటమనుస్మృతి 1.67లో చెప్పబడినది. మహాభారతము అరణ్యపర్వము 161-12 లో గూడ దీనివర్ణనయున్నది. పైజెప్పినవర్ణనలు ప్రమాణముల యాధారముపై తిలకుమహాశయుడు వేదనిర్మాణస్థాన ముత్తరధృవ మనియు, వాటి కాలము క్రీ. పూ 8-10 సంవత్సరముల పూర్వమనియు నిర్ణయించియున్నాడు.

అయిన కొన్ని యంశములు మావిచార సరణిని మార్చునట్టివిగ నున్నవి. అవి వేదములలోని భారతదేశపు నదీనద ప్రదేశాదిక వర్ణనలు, ఋగ్వేదమున 360 దినముల సంవత్సర విషయము స్పష్టముగ తెలుప బడినవి. భారతదేశమున ప్రస్తుత ఢిల్లీ ప్రాంతమునుండి వాయువ్య భాగ వర్ణనలు మున్నగునవి కలవు. ఈ సంగతులన్నియు వేదములు భారత వర్షమునందే పుట్టినవని సప్రమాణముగ ఘోషించుచున్నవి. మంత్రములలో "వడ్రంగి రథమును చేయునట్లు క్రొత్తసూక్తముల నల్లిరి. సూక్తములు క్రొత్తవైను దేవతలు ప్రాచీనులే." "మా పూర్వపితృలు" మున్నగువాక్య ములనుండి వేదములలో వాటి నిర్మాణములకన్న పూర్వస్మృతియు కలదు. ఇంద్రునికి "పూర్వ్వ," "పూర్వ్యాణి," అశ్వినీ కుమారులకు "పూర్వ్యాణి" అను శబ్దముల ప్రయోగము ఇంద్రునికన్న నత్యంత పూర్వ పరిచితములని తెలుపుచున్నది. ఋగ్వేదము 8.59.6 లో మిక్కిలి ప్రాచీనకాలపు ఋషులను గురించిన స్మరణమే కలదు. ఒకవేళ వేదసాహిత్యము ఋషుల వలననే నిర్మింప బడియుండిన నది యొకేకాలమున గాక, శీఘ్రమునుగాక, సుదీర్ఘకాలమున శతాబ్దములలో సిద్ధమైనది. ఆ కాలమును రెండు భాగ ములుగ జేయవచ్చును. ఒకటి హిమ పూర్వకాలము, రెండవది హిమోత్తర కాలము. దీర్ఘోషాదిక వర్ణనలు అతి ప్రాచీనములు. ఆర్యుల ఆదిపురుషు లుత్తర ధృవమున నున్నప్పుడు అనగా హిమ పూర్వకాలము నాటివి, మరియు ననార్యులతో జగడములు, ఇంద్రుడు మున్నగు దేవతల వర్ణనలు హిమోత్తర కాలమున ననగా ఉత్తరమునుండి దక్షిణమునకు వచ్చి సరస్వతీ తీరమునుండి 'ఈరాను' వరకు వ్యాపించిన కాలమునాటివి. అయిన నార్యులొక పరి ప్రబల జలౌఘములందును మరియొక పరి ఉత్తర హిమవన్నగ శిఖరాగ్రి

ములందును చేరి యచట చాలా కాలమువరకుండి, తరువాత క్రమమున దిగి సమస్తమగు నుత్తరఖండమును పిదప దక్షిణాపథ పరిచయమును చేసి కొనగలిగిరి.

గృహ్యా సూత్రములలో వివాహ సమయమున 'ధ్రువదర్శన'మును గురించిన సంగతికలదు. ఈ ప్రక్రియ నేడును నాచారమున నున్నది. అయిన నేవేదమునను 'ధ్రువుని'ని గురించిన ప్రస్తావనయే లేదు.

పురాణములు మరియు మహాభారతమునుండి పరీక్షితుని కాలమున సప్తర్షి మండలము 'మఘ' నక్షత్రమున నుండినదని తేటబడుచున్నది. ప్రాచీన విద్వాంసులకు 100 సంవత్సరములకొకపరి యొక్కొక్క నక్షత్రములో సప్తఋషిమండల ముండుటను విషయముగూడ జ్ఞప్తియందుండెడిది. దీని ననుసరించి కడపటి నందుని రాజ్యాభిషేక సమయమును గుణించి పంచాంగకారులా సమయమున సప్తఋషిమండలము 'పూర్వాషాఢ' నక్షత్రమున నున్నట్లు వ్రాసిరి. ఈ ప్రకారము పరీక్షితుని జననమునుండి మహాపద్మని పట్టము వరకు 1015 సం॥ అగును. పరీక్షితుడు జన్మించిన కాలమే కలి ప్రారంభ కాలము. ఈ ప్రకారముగ క్రీస్తుకు 1500 సం॥లకు పూర్వము కలికాల మారంభమైన ట్లెంచవలెను.

వశిష్ఠ, విశ్వామిత్రులు సమకాలికులనుట నిర్వివాదమైనది. వీరిరువురును [పంజాబునేలిన] సూర్యవంశపు రాజగు 'సుదాసు'ని కాలమున నుండిరి. సుదాసుని చే వీరు యజ్ఞముల చేయించిరి. వశిష్ఠుని పుత్రుడు శక్తి, శక్తికి పరాశరుడు – పరాశరునకు వ్యాసుడు – వ్యాసునికి శుకుడు గలిగిరి. వ్యాసుని శిష్యుడే వైశంపాయనుడు. గాధికి విశ్వామిత్రుడు, ఇతనికి మధుచ్ఛందుడు పుట్టిరి. ఈ లెక్కను మహాభారత కారుడగు వ్యాసుడు వైదికఋషి వశిష్ఠుని నాలవ లేక యైదవ తరమువాడని సిద్ధమగుచున్నది. మహాభారతము రచనాకాలముపై దృష్టిసారించిన నది 'పాణిని' కన్న పూర్వపుదని తెల్లమగును. పాణిని తన వ్యాకరణమున నారవ యధ్యాయములో మహాభారతములోని పాత్రల నుదాహరణముగా వివరించి యున్నాడు. ఆశ్వలాయన గృహ్యా సూత్రములలో గూడ మహాభారతము దాహృతమైనది. ఇటులగుట మహాభారతములోని యంశములకు సంబం

ధించిన విషయములున్నను నది సూత్రయుగమునకు మొదటిదై యున్నది. ఇంచుమించు దర్శనములును సూత్రయుగములోనివే అయిన మహాభారతమును గూడ దర్శన కాలమున వెలసిన గ్రంథమనిన నభ్యంతరములేదు. వీనికి మొద ఉపనిషత్తులై, ఉపనిషత్తులకు పూర్వము బ్రాహ్మణములై వాటికి మొదలు వైదిక యుగములును వెలసినవి. ఉపనిషద్బ్రాహ్మణ యుగములకు మధ్యకాలమును గుర్తించుట కష్టముగ నున్నది. బ్రాహ్మణములు, ఉపనిషత్తులొకే యుగమునకు జెందినవని విశ్వసించుచున్నాము. బ్రాహ్మణములు కర్మకాండీయులగు - బ్రాహ్మణుల - సాహిత్యమై యున్నవి. అటులే యుపనిషత్తులు జ్ఞానకాండీయులగు క్షత్రియుల సాహిత్యము. ఋగ్వేదము లోని దశమమండలము, అథర్వణ వేదములోని రచనలీ యుగమునకు జెందినవియే. ఈ సమయములనే ఆర్యులు క్షత్రియులు తమలో దాము గొప్పదనమునకై ఘోరముగ పోరాడిరి. చంద్రవంశజులగు రాజులతో 'భృగుముని'కి విరోధముండుటయు, క్షత్రియులకు బ్రాహ్మణులపై వైషమ్యముండుటచే గాబోలు బ్రహ్మవిద్యను గుప్తముగ నుంచవలెననుటకు పెక్కు ప్రమాణములు గలవు. ఈ విషయము మునుముందు విస్తారముగ జదువగలరు.

ప్రో. అవినాశ చంద్రదాసు, కలకత్తా యూనివర్సిటి లెక్చరార్- తన „ఋగ్వేదిక్ ఇండియా"లో ప్రకటించిన భావములివి.

„ప్రాకృతికములును, నాకస్మికములును నగుపరిణామములకును, భోజన, వసతి, ఋతు సంబంధములగు పరిస్థితులకును వివశులై 'ఆర్యులు' స్థాన పరివర్తనముల జేయుచు, దిరుగుచుండిరి. హిమయుగ మహా పరివర్తనముల కారణముగ వనౌషధులను, పశువులను స్థానచలనము జేయక తప్పలేదు. నిరంతరము మార్పులకు లోనగు భౌతిక, భౌగోళిక పరిస్థితుల కారణముగ నార్యుల వాస్తవిక స్థానమును గురించి తెలియుట కఠినమైనది. కావున నది సప్తసింధు, ఉత్తరధ్రువము, ఉత్తర ఐరోపా, మధ్యఆశియా, మధ్యఆఫ్రికా మరియు నేదో విలుప్త మహాద్వీపముకూడా కావచ్చును."

ఋగ్వేదపు గొన్ని మంత్రముల నుండి సప్తసింధు ప్రాంతపు జలస్థల విభాగమును గురించి కొంత తెలియుచున్నది. భూగర్భ శాస్త్ర

సిద్ధాంతములద్వారా తెలియునదేమన తృతీయ యుగమున నేటి రాజపుత్రస్థానము సముద్రముగ నుండినది. 'సాంహార' సరస్సు దీనికవశిష్టమగు నంశమైనట్లు తెల్లమగుచున్నది. పంజాబునకు తూర్పున నా సముద్రాంతము గంగసరస్సుగా నుండి యుండినది. ఈ ప్రదేశము హరిద్వార ప్రాంతమున నెచ్చటనో యుండి యుండును. ఈ మాటకు సుమారు 3-4 లక్షల సంవత్సరములై యుండనోపు. ఆర్యులా ప్రాచీన కాలమున నచ్చట నివసించిరి. ఋ. 3.32.13 సూక్త మీ వాదమును పుష్టీకరించుచు ఋగ్వేద సూక్తములు 'పూర్వ' మధ్యకాలములందును, తరువాతను రచింపబడినవని తెలుపును.

భూగర్భ శోధనవలన పంజాబు సప్తసింధు ప్రదేశముగ నుండెననియు, ఒక సముద్రముచే దక్షిణ భారతము వేరై యుండెననియు, నీసముద్ర మాధునిక రాజపుతానా ప్రాంతమై యుండి తూర్పున నాసామువరకును, పశ్చిమమున సింధు నదాగ్రమున నుపనదులు కలియువరకను, వ్యాపించి యుండినది. ప్రస్తుత 'టర్కీ' క్రిందను, నుత్తరమున నుత్తర సముద్రము వరకును, పడమట కృష్ణసాగరము (నల్లసముద్రము) వరకును విస్తరించి యుండినది. నల్లసముద్రము, కేస్పియను సముద్రము; అరేబియా సముద్రము బాల్కన్ సరస్సులు దీని భాగములుగ నున్నవి. టర్కీకి తూర్పుననొక 'ఏశియాటిక్' భూమధ్య సాగర ముండినది. ఋగ్వేద మాచతుస్సముద్రములను గురించియే, మిగుల ప్రాచీనమగు విషయముచు, వర్ణించుచున్నది. ఆసమయమున దక్షిణాపథమొక గొప్ప ద్వీపమై తూర్పున బ్రహ్మదేశము నుండి పడమట 'ఆఫ్రికా' కొనవరకును దక్షిణమున 'ఆస్ట్రేలియా', వరకును వ్యాపించి యుండినది. ఋగ్వేదానంతరమొక ప్రబలమగు భూకంప కారణమున నా ప్రదేశము సముద్రమున మునిగెను. మరియు నచటి యెత్తగు ప్రదేశములు, భారతీయ ద్వీపసమూహము, ప్రశాంతసాగర ద్వీపములు, ఆస్ట్రేలియా ద్వీపములు, మెడగాస్కర్ ద్వీపములు దక్కినవి. అటు రాజపుతానా ప్రదేశము సముద్రము నుండి పైకుబికినది. ఈ కారణమున పంజాబు వాసులకు దక్షిణాపథమునకు త్రోవ యేర్పడినది. 'అగస్త్యుడు, దక్షిణమునకు వచ్చి సముద్రము నాపోశించి, వింధ్యపర్వతమును సిగ్గిల జేసెనను పురాణ గాథకు ఈ మహాత్వపూర్ణమగు ఘటనయే కారణముగా

నోపును. సర్వవిధముల ఋగ్వేదకాలమున 'గాంధార' మును వదలి సప్తసింధు (పంజాబు) ప్రాంతము నలుగడలను సముద్రముచే చుట్టబడి యుండినది. ఆ కాలమున పశ్చిమ ఆశియా మరియు నాశియా మైనరులతో గాంధారమునకు సంబంధ ముండినది.

దక్షిణ మహాద్వీపమున సముద్రమున మునుగుటయు, రాజపుత్ర స్థానము పైకి వచ్చుటయు సంభవించి నప్పుడే 'శతపథ' బ్రాహ్మణము, మరియు 'బైబిలు' లో వర్ణింప బడిన మహాజల ప్రళయమై యుండును. దానినే 'మను' ప్రళయ మనియు 'నూహ్' జల ప్రళయ మనియు నందురు. అట్టితరి ఆర్యులు హిమాలయముల పైభాగముల కెగబ్రాకుట తప్పని సరియై యుండును. మరియు హిమాలయములపై నా మహాసాగరపు టపరిమిత బాష్పకణములే మంచై కురిసి సంచయింపబడి యుండును. ఇట్లగుట వలననే నా ప్రదేశమున జనుల యునికి కష్టమై చిన్నచిన్నగ వారు క్రిందికి రాసాగి యుందురు. ఆర్యులు పాంచాల, కోసల, విదేహ, అంగప్రదేశముల వరకును, తిన్నగా నడచివచ్చిన కాలమిదియే యైయున్నది.

ప్రాచీన సప్త సింధుప్రదేశమున 'సరస్వతి' చాలా గొప్ప నదిగ నుండినది. అది మిక్కిలిగ పొంగుచుండినది. ఈ ప్రదేశమున నాలుగు నెలల వరకు వర్ష ఋతువుండెడిది. వర్ష ఋతువును 'చాతుర్మాస్య' మని యిప్పటికిని యనుచున్నాము. రాజపుతానము సముద్రమునుండి బయల్వెడుటయు గంగాసరస్సు నష్టమగుటయు, కారణములుగ సప్తసింధు (పంజాబు) ఉష్ణదేశమై వానల గోల్పోయెను. ఋగ్వేదమున వర్షముకు మొదట 'హిమ' యనియు, పిదప 'హేమంత' మనియు, నాపై 'శరత్తు' నియు వర్ణించిరి. ఇట్లనుటకు చాలా వరకిదియే కారణమై యుండును.

ఋగ్వేదమున 'కీకట' ప్రదేశ వర్ణనము కలదు. "కీకటములో నావులేమి మేయగలవు" ఆర్యులుత్తర దక్షిణ పూర్వయాత్రి చేయునవసరమున గంటబడిన యొక యనావర ప్రదేశమే 'కీకటమై' యుండును.

ఈభౌగోళిక మహాపరివర్తనా నంతరమే ఆర్యులు సుదీర్ఘములగు యాత్రిలకై సాహసించిరి. ఒక కొందరైరోపా యొక్క మిక్కిలి పడమటి

కోసకు జేరిరి. మరికొంత 'రీగాను'లో నివసించిరి. అయిన వారు దక్షిణ పూర్వప్రదేశములకు నాలస్యముగ జేరిరి. సముద్రము వెనుకకు జరిగినను నాభూమి చాలా కాలము వరకు యాత్రకును, నివసించుటకును యోగ్యముగ నుండక పోవుటయే దీనికి కారణమై యుండును.

ఋగ్వేదము, సముద్ర వ్యాపారమొనర్చు, 'పణి' యను నొక తెగను గురించి తెలుపుచున్నది. ఇది తప్పక ఋగ్వేదపుటుత్తర కాలమున క్రొత్తగా కుదురుకొనిన తెగయైయుండును. ఈ తెగవారు గొప్ప కళా కుశలురును, మిక్కిలి యాశాపరులుగనుండిరి. 'వడ్డీ' నెక్కువ గొనుచుండిరి ఋగ్వేదపు గొన్ని సూక్తులలో వీరికృత్యముల నేవగించుకొని వీరితో యుద్ధము జరిపిన సన్నివేశము లభివర్ణితములైనవి. వీరిని దోపిడిగాండ్రనియు తలచుచుండిరి. నేడు చాకులు మొదలగువాని నమ్ముచుదిరుగు 'ఈరానీ' స్త్రీపురుషులే చాలామట్టుకా 'పణి' జాతికి జెందినవారుగ నుందురు. వీరి యాచార వ్యవహారములను జూచిన గొంతకుగొంతయైనను ఋగ్వేదపు 'పణి' జాతి జ్ఞాపకమునకువచ్చును. వీరు యుద్ధములకోర్వక నావికులై సముద్రముపైననే నివసింపసాగిరి. కొన్నాళ్ళకు రాజపుతానాభాగము బయల్పడగా వారు గుజరాత్, మలబారు లందచ్చటచ్చట నుండ మొదలిడిరి. వారికచట నోడలుకట్టుటకు వలసిన కలప లభించుచుండినది. వీరే "మెసొపొటేమియా" యందుండి 'బాబిలోనియా' సామ్రాజ్యమును స్థాపించిరి. వీరు 'మధ్యధరాసముద్రి'పు టొడ్డునగల 'సీరియా'కును జేరిరి. వాస్తవమున కీజాతియే ఐరోపా యితిహాసమునకు గారణమై మెసొపొటేమియా, ఈజిప్టు ఫోనేసియా, ఉత్తరాఫ్రికా మరియు స్వీడనులలోను పనివేశముల స్థాపించెను.

ఆకాలమున మధ్యఏషియా నీటిలో మునిగియుండెను. కావున 'నేషియా మైనరు'లో నైరోపాదేశమునకు పోవుటకొక్కత్రోవ 'పొంట్స్-బాస్ఫరస్ భూసంధి'యే యుండినది. ఆర్యులీత్రోవన నచటికిజని 'సెమిటిక్' జాతిని సృష్టించిరి. ఈమాట నొప్పుకొనుట కెన్నియో కారణములు గలవు. ఈరానీయులు విశుద్ధముగ 'నార్య'లే. ఆర్యసంస్కృతి చిహ్నములీనాడును ఈరానునందుగలవు. ఆర్యుల స్వర్గముల పేళ్ళచ్చటి నగరముల కీయబడినవి.

బ్రాహ్మణులచే నాడంబరముగ జరుపబడు యజ్ఞములకుమాత్రము వీరు విరుద్ధముగ నున్నారు. వీరు కేవలము ప్రాచీనపద్ధతిపై "గార్హపత్యాగ్ని"ని మాత్రమే - నేటివలె - యుంచుట కిష్టపడుచుండిరి. యుద్ధముల జేయుచు, సామ్రాజ్యముల స్థాపించుచు పోవుచున్న మొదటిగుంపు అందందు యజ్ఞములలో పశువధ; 'సోమరసపానము'ల ప్రచారమొనర్చుచు సాగినది. ఈ రెండుపనులును రెండవజట్టువారి కనిష్టములైయుండినవి. ఈ కారణమున వారిలో వైషమ్యములేర్పడి జగడములు, రక్తపాతము జరిగినవి. వీరు యజ్ఞము లాచరించువారని కోపముతో "సుర" లనియు - కలుద్రావు వారనియు బిలువ, వారును వ్యంగ్యముగ 'అసుర' లని వీరిని బిలువసాగిరి. ఈ దేవాసురసంగ్రామములు పురాణములలో మిక్కిలిగ నభివర్ణితములై యున్నవి. చివరకసురులు తమ స్థలముకదలి "పరభూముల"లో గొప్పగొప్ప సామ్రాజ్యముల స్థాపించిరి.

క్రీ. శ. 1907లో ఏసియా మైనరు ప్రాంతమందలి 'బోగజె' అను గ్రామమున భూమిని త్రవ్వగా కొన్ని వ్రాయబడిన ఇటుకలు దొరికినవి. వీనిలో రెండు 'టిటానియా' రాజగు 'సువిత్సహ్మానర్' మరియు మెసాపాటేమియారాజు 'మితిఉజ్వ'ల నడుమ జరిగిన సంధిపత్రములు. ఈ రెండు సంధిపత్రములును క్రీస్తుకు 1400సం॥ల పూర్వపువి. వీటిలో నుభయ దేశస్థులును దమతమ కులదేవతా ప్రార్థనలజేసి వ్రాసిరి. 'మితానీ' రాజు 'మిత్ర' వరుణ, ఇంద్ర, నాసత్యద్వయ (అశ్వినీ దేవతలు) వైదిక దేవతలను ప్రార్థించెను. ఇది క్రీ. 1400 సం॥లకు పూర్వము మెసెపొటేమియా (మితానీ) జనులలో వైదికదేవతలపై భక్తిగౌరవములు, వారి వినుయిక జ్ఞానముండెనని తెలియుటకు ప్రబల నిదర్శనముగ నున్నది.

దక్షిణ ఐగుప్తములోని 'తేలల్ అర్మనా' అనుచోట నెన్నియో లేఖలు దొరికినవి. వాటిలో పడమటి ఆశియారాజులు 'ఫెరా'కు వ్రాసిన వెన్నియోకలవు. ఈ రాజులపేళ్లు 'ఆర్య'లని వ్రాయబడినవి. దీనివలన గూడ క్రీస్తుకు 16, 15 శతాబ్దముల క్రితముత్తర మెసొపొటేమియా మరియు సిరియాలలో వైదికధర్మమే అంతటను ప్రాకియుండినది. 'బాబిలోనియా' తూర్పులోనున్న 'కసాఈట్' జాతివారి ఇలవేల్పు పేరు 'సూర్యుడు'. ఈరానీ శాఖనుండి భారతీయశాఖ విడివడుటకుముందే మితాని

మరియు పడమటి ఆశియాలో ఆర్యులు పరస్పర మార్యసాహిత్య, సంస్కృతులనుండి దూరమైయుండిరి. ఆసమయముననే ఆర్యుల 'స' వర్ణము ఈరానీ 'హ'గ మారినది. ఈ 'హ' వర్ణమును తార్తారహూణులు, శకులు భారతములోనికి తమ దండయాత్రలతోపాటు ప్రవేశపెట్టిరి. 'మాళవ' సింహపీఠనుండి విక్రమాదిత్యుడు వారిని తరిమినను వారి 'స'కు బదులు వచ్చిన 'హ' మాత్రమింతవరకును తద్వంశీయులగు రాజపుత్రులయు, నచటి సామాన్యప్రజల యుచ్చారణమందును నిలిచియున్నది.

'చాల్డి'యులతో భారతీయుల పరిచయము, తత్పరిణామము 'నథర్వ' వేదమున స్పష్టముగ గన్పించుచున్నవి. ప్రాచీన వైదికఋషులు విశ్వకల్యాణ ప్రదులగు దేవతలనుపాసించుచుండిరి. ఋగ్వేదములో నీవిషయము స్పష్టము. అయిన 'చాల్డియా' నివాసులు మాత్రమమంగళప్రదులగు దేవతలనే యుపాసించుచుండిరి. వారింద్రజాలాది విద్యలనుపయోగించుచుండిరి. ఈ యింద్రజాలాదిక విద్యనుగురించియే అథర్వణమున మనకు తెలియుచున్నది. 'త్రయీ'అను ప్రసిద్ధ శబ్దములో నుండి తెలియునదేమన తొలుత వేదములు ఋక్, యజు, స్సామములని మూడు మాత్రమేయుండి, తరువాత నథర్వణము సంగ్రహింపబడినది. అయిన బ్రాహ్మణములు, ఉపనిషత్తులలో దీనిని గురించి వ్రాయబడియున్నది. దీనివలన నది 'త్రయీ'కన్న నాధునికమైనను నదియు మిక్కిలి ప్రాచీనమైనదే.

సాయణుడు నాలుగువేదములను ఒప్పియున్నాడు. వేదములు మూడేఅను విషయమును "తస్మాత్ సర్వహుత ఋచఃసామానిజజ్ఞిరే, ఛందాంసిజజ్ఞిరే తస్మాద్యజుస్తస్మాదజాయత" అను శ్లోకము వివరింపబడుచున్నది. ఋ. 8-4. దీనిలో మూడువేదముల వివరమే యున్నది. అయిన సాయణుడిద్దానిని ఖండించెను. అతడు 'ఛందాంసి' యనుదాని నథర్వణ వేదమనియే గ్రహించెను. 'ఛాందోగ్యోపనిషత్తు'లో నారదుడు 'సనత్కుమారు'లతో నిట్లనెను. 'ఋగ్వేదం భగవోఽధ్యేమి యజుర్వేదం సామవేద మథర్వణంచేతి,' 'తాపనీయోపనిషత్తు'లో కూడ అథర్వణ వేదమునుగురించి కలదు. 'ఋగ్యజుస్సామాథర్వణశ్చత్వారోవేదాః సాంగాస్స

శాఖాశ్చత్వారః పాదాభవన్తి' గోపథ బ్రాహ్మణమునను [3-2] 'అథర్వాంగిరోమి బ్రహ్మత్వం' నుండి బ్రహ్మజ్ఞాన కారణమిదే వేదమని చెప్పబడినది. ఈ వేద ప్రసిద్ధశాఖలను గురించి ప్రాచీన గ్రంథములలో నుల్లేఖింప బడినది. పైప్పలాద, గౌద, మౌద, శౌనకీయ, జాజల, జలద, బ్రహ్మపద, దేవదర్శ చర్ణ, వైద్యసులు దీనికి శాఖలుగ జెప్పబడినవి. సాయణు డథర్వణమును మాని మూడువేదములకును నీ లక్షణములు చెప్పి యున్నాడు.

„చరణ విభాగపూర్వకములుగ ఛందోబద్ధములగు మంత్రములున్న ఋగ్వేదము. గీతాక్రమమున నున్న మంత్రములు సామవేదములు. వృత్త గీతికలకన్న భిన్నములగు మంత్రములుండిన నదియజుర్వేదము.”

బ్రాహ్మణములను వేదాంతర్గతములని సాయణు డొప్పుకొనెను. దీనికై యితడాపస్తంభ సూత్రములోని యీయుదాహరణము నిచ్చుచు చున్నాడు. „మంత్రబ్రాహ్మణ యోర్వేద నామధ్యేయం” బ్రాహ్మణ ములలో రెండు భేదములున్నవి. 'విధి' మరియు 'నర్థ' వాదములు. విధులు రెండురకములు. ఏ కర్మలయందు స్వాభావికముగ జనుల ప్రవృత్తి యుండదో అట్టివాటికై వారిని ప్రవృత్తి పరులుగ జేయునదే విధి. అజ్ఞాత జ్ఞాపనము రెండవ విధి. అద్వితీయ సత్యజ్ఞాన స్వరూపుడగు బ్రహ్మ మొక్కడే. ఇదియే యితర ప్రమాణములచేతను తెలియరానిది. 'అర్థవాదము' 'విధి' వాక్యములను పొగడును. జనులా కర్మ ప్రశంసలవిని వాటిని జేయుటలో ప్రవృత్తుల జేయుటయే యా ప్రశంసయుద్దేశము.

„వాయుర్వై క్షేపిష్టా దేవతా” వాయువు మిక్కిలి శీఘ్రగామియగు దేవుడు. వాయువుయొక్క ఆ ప్రశంసవలన వేద మతడని దైవతముగనున్న కర్మవైపు జనులధ్యాసను మరల్చు చున్నది.

సాయణుడు వేదమపౌరుషేయమని యొప్పుకొనును. అయిన నపౌరుషేయమను దానికర్థమేమన వేదములను మనుష్యులు వ్రాయలేదు. ఈశ్వరుని కృతియని తన „జైమినీన్యాయమాలలో” సాయణుడు వ్రాసినదేమన వేదశాఖలు కారకము, కౌమ - తైత్తిరీ యాదులు ఋషుల పేళ్ళతో

ప్రసిద్ధములైనవి. అయిన నవి ఋషికృతములేల కావు? దీనికి వారను నదేమన ఋషులాయాశాఖలను శిష్యులకుపదేశము మాత్రముచేసి సంప్రదాయమును నడపిరి. సాయణుడిట్లనుచున్నాడు:- "పౌరుషేయం నవా వేదవాక్యం స్యాత్పౌరుషేయతా। కాఠకాది సమాఖ్యానా ద్వాక్యత్వాచ్చాన్యవాక్యవత్। సమాఖ్యానంతు ప్రవచనాద్వాక్యత్వంతు పరాహతం। తత్కర్త్రనుపలంభేన స్యాత్తతో౽పౌరుషేయతా॥" ఇట్టిచోట సాయణుడనున దేమన:

పరమాత్మాతు వేదకర్తాపి నలౌకికః పురుషః। యథా వాల్మీకివ్యాసప్రభృతయో౽ త్రిత తద్గ్రంథ నిర్మాణావసరే కైశ్చి దుపలబ్ధాః అన్యైరప్యవిచ్ఛిన్న సంప్రదాయే నోపలభ్యంతే। నతథా వేదకర్తా కశ్చిత్పురుష ఉపలబ్ధః॥

సాయణుడిట్లు కూడ నభిప్రాయ పడుచున్నాడు. వేద ధ్వనినుండి జగత్తుయొక్క నిర్మాణమైనది. ఈ విషయమున సాయణుడు - మనుష్యుడేదైన పని చేయుటకు ముందు మొట్టమొదలు వాచికముగ ననుకొనును-కుమ్మరి పాత్రలను జేయుటకు పూర్వము కుండలపేర్లను తలచుకొనును. ఆ ప్రకారమే సృష్టికర్త కేవలము నామ మాత్ర స్మరణచేతనే విశ్వమును సృజించెను. వేదములు నిత్యములు అని తన యభిప్రాయమునొసంగెను.

దీనిపై సంశయమేమనగ ప్రళయ కాలమున ప్రపంచమంతయు నాశమగును. సూర్య చంద్రాదులు పదార్థములుగ నుండనప్పుడు శబ్దమెట నుండును? మరల సృష్టిసమయముననే క్రొత్త శబ్దములు పుట్టునేమో. అయిన శబ్దార్థముల నిత్య సంబంధము వేదములతో నెట్లు పొసగును? వేదాంత దృష్టితో సాయణుడు దీనికి మహాప్రళయావసరమున అంతఃకరణాదుల ప్రవృత్తులు స్ఫురించునట్టిస్థితిలో నుండకపోయినను వాటిసత్వము మాత్రము వాటిలో ద్యోతకమగుచుండును. సూక్ష్మశక్తిరూపమున కర్మలలో నణగియున్న అవిద్యతో పాటువియు దాగియుండునని బదులు చెప్పుచున్నాడు. మనువుగూడ నిట్లే తలచుచున్నాడు.

"ఆసీదిదం తమోభూత మప్రజ్ఞాత మలక్షణం।
అప్రతర్క్య మవిజ్ఞేయం ప్రసుప్తమివ సర్వతః"

తాబేలు దేహమునుండి వెడలు నవయవములవలె జీవుల సూక్ష్మభావనలు సృష్టిలో జాగ్రతములగును. కర్మవాసనల ననుసరించియే జీవోత్పత్తి యగును. బీజాంకుర న్యాయమున పూర్వవాసవ మరియు వాక్కుల సంబంధము, శబ్దార్థముల సంబంధములున్నవి. దీనివలన వేదములు నిత్యమని తెలియుచున్నవి.

శ్వేతాశ్వతరోపనిషత్తులో నిట్లున్నది.

„యోబ్రహ్మాణం విదధాతి పూర్వం యోవైవేదాంశ్చ ప్రహిణోతి తస్మై। తంహి దేవమాత్మ వృద్ధి ప్రకాశం ముముక్షుర్వై శరణమహం ప్రపద్యే" 1. శ్వే. 6. 18.

అగ్ని, వాయు, సూర్యులు క్రమముగ ఋగ్యజుస్సామములైరని ఐతరేయ బ్రాహ్మణమున గలదు. „ఏవాగ్నేరజాయత యజుర్వేదో వాయోః సామవేద అదిత్యాత్."

దీనికి సాయణాచార్యులు.-

„నచ జీవ విశేషైరగ్ని వాయ్వాది త్రైర్వేదానా ముత్పాదితత్వం। ఈశ్వరస్యాగ్న్యాది ప్రేరకత్వేన నిర్మాతృత్వాత్॥" ఋ. భా. 3. అని చెప్పియున్నారు.

వేదార్థశైలిని గురించి మేము బ్రాహ్మణములు, రెండు కల్పసూత్రములు (అపస్తంభ - బౌద్ధాయనములు), మీమాంస, వ్యాకరణాదుల సహాయమున వేదమున కర్థమును వ్రాయుదుము.

ఇదేక్రమమును పాటించి యజుర్వేద భాష్యము పూర్తిగా వ్రాయబడినది. ఋగ్ సంహితా భాష్యానుక్రమణిక నిరుక్త, వ్యాకరణ, బ్రాహ్మణముల నుదాహరించియు సంశయాస్పదములగు చోట్లలో ననేకప్రమాణ మంత్రముల సులభ, నిశ్చితార్థములు వ్రాయబడియున్నవి. శ్రౌత సూత్రములు, బ్రాహ్మణములలో ఋగ్య జుస్సామ వేదమంత్రము లేయే యజ్ఞములలో, సేసమయమున, సేరూపమున నవసరమగునో నిర్దిష్టములైనవాటిని సాయణుడేమాత్ర ముల్లఘింపక అర్థమును వ్రాసెను. ఇతని భాష్యములలో

ఋగ్వేదభాష్యమతి ప్రశంసనీయము ఋగ్వేదభాష క్లిష్టమైనది. సాయణునికన్న ముందున్న యాస్కుడు తప్ప మరెవరును ఋగ్వేదమునకు భాష్యమును వ్రాయలేదు. నిరుక్తములోని కొన్ని మంత్రముల విషయమునను నిక్షేపయపోహా కలదు. సాయణుడే యందరికన్న తొలుత నిట్టి ఘనకార్యమును జేసెను.

నిరుక్తములలోని కొన్ని మంత్రముల వ్యాఖ్యానమునుండియు, కుమారిల భట్టకృత 'తంత్రవార్తిక' ములో గొన్ని వైదిక వ్యాఖ్యానముల వివరణముల నుండియు వేదమంత్రముల యర్థము అధి దైవికాధి భౌతికాధ్యాత్మికములై యుండునని తెలియుచున్నది. గీతలోగూడ దీని ప్రసక్తి కలదు.

"అక్షరం బ్రహ్మ పరమం స్వభావోధ్యాత్మ ముచ్యతే। అధిభూతం క్షరోభావః పురుషశ్చాధి దైవతం॥" 8. 3.

సర్వస్థితుడగు బ్రహ్మమునధ్యాత్మమనియు, పృథివ్యాధులధి భూతము లనియు, సూర్యచంద్రాదులధి దైవతములనియు చెప్పబడినవి. సాయణుడు ఋగ్సంహితా భాష్యములోని ప్రథమ మంత్రమున "మంత్రమునుండి తెలియునట్టిదే వేద"మని చాటియున్నాడు. అతో దివ్యతే ఇతిదేవః మంత్రేణద్యోత్యతే ఇత్యర్థః'. అయిన సాయణుడు స్పష్టముగ నధిదైవార్థమునే గ్రహించియున్నాడు.

వేదనిర్మాణ మార్యావర్తములోనే జరిగినదని కలకత్తాలోని సుప్రసిద్ధ వేదాంత పండితుడగు సత్యవ్రత సామశ్రమీ యభిప్రాయమై యున్నది. వీరు తమ వాదమును బలపరచుటకై యొసగిన ప్రమాణములిచట నుదృతము లగును. వారు ఋగ్వేదములోని 5. 53. 9. మంత్ర మతి ప్రాచీనమగు నార్యావర్తమును వర్ణించుచున్నదని యనుచున్నారు. ఈ మంత్రములో రసా, కుభా, క్రుమ, సింధులను నాలుగునదుల వర్ణనలున్నవి. 'రసా' ఉత్తరపు గొప్పనది; కుభా, దీనినే 'కాబూలునది' యనిపిలుతురేమో, పడమటనున్నది. 'సరయూ' తూర్పునను, సింధు దక్షిణమునను దాని యెల్లలు ఋగ్వేదము 10-75 లో 21 నదుల పేళ్లు గలవు. ఇరువదియొక్క నదులుగల దేశమార్యావర్తమే. వీరథర్వణ వేదమంత్రములను కూడ నుదాహరించిరి.

వేదవాఙ్మయము

౨

ఋగ్వేదము :—

ఋగ్వేదములో పదివేలకుమించిన ఋచలతో నొప్పు 1028 సూక్తములుకలవు. ఈసూక్తములు పది మండలములలో విభక్తములైనవి. ఇవి ప్రాగ్ధామయములు. వీటిలో నాద్యంతమండలముల వదలి తక్కిన మండలముల కొక్కొక్కఋషి కలడని కొందరియభిప్రాయమైయున్నది. రెండవమండలమునకు 'గృత్సమదు'డును, మూడవదానికి విశ్వామిత్రుడు నిట్లే 4 నుండి 9 వరకు వరుసగా వామదేవాత్రి భరద్వాజ వశిష్ఠ కణ్వాంగిరులును ఋషులుగనున్నారు. మొదటిమండలములోగల 191 సూక్తములలో కొన్నిటికో దప్ప తక్కినవాటికి 15గురు ఋషులున్నారు. పదవమండలము గూడ 191 సూక్తములుగలిగి అసంఖ్యాకఋషులచే నొప్పుచున్నది. ఋగ్వేద క్రమసంగ్రహములు పౌరాణికయుగమునకన్న ముందేజరిగినట్లు బోధపడుచున్నది. ఐతరేయారణ్యకమున [2.2] మండలక్రమమున ఋగ్వేదఋషుల పేళ్ళు వ్యుత్పత్తుల గల్పించిచెప్పును సూక్తులు, ఋక్కులు, అర్ధఋక్కులు, పదములు, అక్షరముల లెక్కసైతమీయబడినది. దీని వలన తెలియునదేమన పురాణ కాలారంభమున నెక్కువ సావధానచిత్తులై దాటి భాగోపభాగములను ఋగ్వేదపు ప్రత్యేకఋచా శబ్దాక్షరముల లెక్కలను పూర్వులుజేసిరి. ఈ లెక్క ప్రకారము ఋచలసంఖ్య 10402 నుండి 10622 వరకును, శబ్దములసంఖ్య 1538260 మరియు నక్షరములసంఖ్య 4320000 కలదు.

ఋగ్వేదమును జూచినతోడనే - యే యాచార్యుల యభిప్రాయములచేగాక - ఋగ్వేదపు మధ్యకాలమున నార్యులు సింధు లేక సరస్వతీ నదీ తీరమువరకును వ్యాపించియుండిరనునది తేటపడును. ఉత్తరాపథమునను వారు గంగయొడ్డువరకు విస్తరిల్లగలిగిరి. నగరములుగాని, నాగరకతగాని లేకుండినవి. అయిన వారి జీవితవిధానములలో నుత్కృష్టమగు సభ్యత తొణికిసలాడుచుండినది. కుటుంబపద్ధతి మరియు పితయే దానికి యజమానిగా భావింపబడుటయు వాడుకలోనుండినవి.

వీరపజయమను నదేశంగక కార్యముల సాధించుపట్ల ప్రేమోత్సాహముల వెల్లడించుచు, నామోదప్రమోదములతో విలసిల్లు జాతీయజీవనమున నిత్య యౌవనులుగనుండిరి. వీరష్టయిశ్వర్యయుతులుగను, నిత్యసంతోషులుగను నుండిరి. వీరు తమ బాహుబలములచే నిచటి యాదిమనివాసుల పారద్రోలి సూత్రాధికారమును వహించియుండిరి. అట్టితరి పరాజితులు వీరితో విరోధము నెరపుచు గట్టిగ నిలుచుటకై వ్యర్థప్రయత్నముల సలుపుచుండిరి. నిదానముగా నిది వీరికిని యాదిమనివాసులకును యుద్ధము కల్పించిన యుగమని పరిగణింపవచ్చును. తమకుగలిగిన గెలుపులను ఋచలమూలముగ బాడి వీరు తమ సంతసమును వెలిబుచ్చుచుండిరి. ప్రపంచమున తేజస్సంపన్నమును, మహోజ్జ్వలమును, లాభపదమును నగువస్తువు నీయార్యులు పొగడుచుండిరి.

అపు డార్యులలో భేదములులేక యొకేజాతికి [మతమునకు] సంబంధించినవారుగనుండిరి. అయిన దేశములో నార్యులు, ఆదిమనివాసులను భేదముమాత్రముండినది. ఆదిమనివాసుల వ్యవసాయపద్ధతులలో నైవిధ్యము అంకురింపలేదు. కొన్ని సెంట్లభూమిగలవాడు దానినేపండించి పశువులు, దాను అనుభవించుచు, యుద్ధసమయములలో ప్రాణముల రక్షించుకొనుచుండెను. అతడే ఋక్కుల రచించుచుండెను. మందిరములుగాని, మూర్తులుగాని, లేనికాలమది. యజ్ఞముల జేయించుటకై పురోహితుల యవసరముండినది. అందంచు రాజులయేర్పాటును కలిగియుండినది. అయిన రాజులు, పురోహితులలో జాతిభేదములేక వారు స్వతంత్రులుగనుండిరి.

పనికివచ్చు ప్రాణుల నెన్నిటినో వారు మచ్చిక చేసికొనిరి. ఆవు, ఎద్దు, ఒంటె, మేక, గొర్రె, పంది, కుక్క, గుఱ్ఱములు వారికలవాటైనవి. శశ, భల్లూక, సర్ప సృగాలాదికములు వారికి పరిచితములు. హంస, బాతు, కోకిల, కాకి, కొంగ, గూబలను గురించియు ప్రాచీనార్య లెరిగియుండిరి.

వారిచే పలురకముల పనులాచరింపబడినప్పడికిని, కలాప్రచార మెక్కువగా జరుపబడుచుండినది. ఇండ్లు, పల్లెలు, పట్టణములు, రాచబాటలు సిద్ధమగుచుండెను. నౌకావ్యాపారమున వస్తువుల ఎగుమతి దిగుమతులు సాగుచుండినవి. నూలువడకుట - గుడ్డలు నేయుట, ఉన్ని, తోళ్ళ నుపయోగించుట లెరిగియుండిరి. మృదంగము గొప్పస్థాయిలోనుండి వర్ణ

కారత్వము గనుగొన బడియుండెను. ఆర్యులు వ్యవసాయము నెక్కువ పట్టుదలతో మాచుకొనుచుండిరి. కొందరు కులపతులు కొంతపరివారముతో మంచిక్షేత్రములను, పచ్చికబయళ్ళను వెతకుచు ముందుకుసాగుచుండిరి.

క్రూరసత్వములతోడను, నాటవికులతోడనుపోరాటములు సాగుచుండినవి. శిల్ప శిలా దారు ధాతుమయములగు నాయుధములు జేయబడుచుండెను. వారికి బాణములు, ధనస్సు, కరవాలము, బల్లెములాయుధములు. ధాతువులలో వెండి, బంగారు, ఇనుములు కనుగొనబడెను. యీ యమాయకప్రజ తనకింతవరకొక ప్రభువు నేర్పాటు చేసికొనజాలదయ్యెను. ప్రజాపతి, లేక విస్పతిపతియే వీరికిరాజు. వీరితని యధీనులు. ఇతడు కేవలము యజమానియై, బలప్రయోగము వినాప్రజల శాసించుచుండెను. 'ప్రజల'న సంతానమనియే వారు వ్యవహరించిరి. [ప్రజో పశ్యామి సీమన్తాపాయన సంస్కార]. ఋగ్వేద కాలమున సేద్య మెక్కువగా జనుల లక్ష్యములో నుండినది.

'చృష', 'కృషి' ధాతుజన్యములగు 'చర్షణ', 'కృష్టి' యను వ్యవసాయమునకు సంబంధించిన శబ్దముల వలన నార్యులలో వ్యవసాయ మెక్కువ వాడుకలో నుండినదని తెలియుచున్నది. ఋగ్వేదపుటొక సూక్తిలో క్షేత్రపతిని గురించిన స్తుతి యిట్లున్నది - కర్షకుల కిది యెంత యుపయుక్తమో గ్రహింతురుగాక—

1. మేమీక్షేత్రమును 'క్షేత్రపతి' సహాయముతో దున్నెదము. ఆతడు మా పశువుల రక్షించుగాక.

2. ఓక్షేత్రపతీ! మధుకోష్ణధారల నావులు పితుకునట్లే వినిర్మల స్వాదూదక వర్షములు మాకు ప్రాప్తింపనీ, వరుణుడు మాకు సుఖము లొసంగనీ.

3. ఎద్దులు సంతోషముగ పనిచేయనీ, మనుష్యులానందముతో పనిచేయనీ, నాగళ్లానందమున నడుపబడనీ, జోతిగలానందముతో గట్టుడు, బొక్కెనలానందముతో జేదుడు.

4. ఓ సునాశీరులారా! ఈ సూక్తమును స్వీకరింపుడు. ద్యులోకమున మీరు కలిగించిన మేఘముపృథ్విపై జలముల వర్షింపనీ.

5. ఓ సౌభాగ్యవతీ సీతా! (నాగేటి కఱ్ఱు) ముందుకు నడుపుము. మాకు ధనధాన్యము లిచ్చునని నిన్ను ప్రార్థించుచున్నాము.

6. నాగేటి కఱ్ఱు సంతోషముతో భూమినిదున్నునీ, జనులానందముతో యెద్దుల వెనువెంట నడతురు గాక. పుడమిని పర్జన్యుడు తడుపుగాక, ఓ సునాశీరులారా! మాకు సుఖముల నిండు. (4. 57)

7. నాగళ్ల గట్టుడు. బాగుగా దున్నుడు. విత్తనముల నిత్తుడు. సూక్తములతో పాటు ధాన్యములు పండనీ. చుట్టుపట్టుల చేలలో హంసలు విహరింపనీ.

8. పశువులకు తగిన కొట్టములు తయారైనవి. ఎప్పుడు యెండని బావులు త్రవ్వబడి తోలు బొక్కెనల తోడను, మోకుల తోడను నీరు సులువుగా తోడబడుచున్నది. నీళ్లు తోడుకొనుడు.

9. గుఱ్ఱముల చల్లబుచ్చుడు. రాశి వేయబడిన ధాన్యములను బండ్లలో నించికొని తెండు. పశులు త్రాగుటకై నిండియున్న నీ బావి యొక్క ద్రోణము వెడల్పుగలదు. దీనిలో రాతి గిరక యొకటి కలదు. మనుష్యులు త్రాగుటకై యున్న నీ కుండ యొక్క స్కంధ ప్రమాణము గలదు. దీనిని నీటితో నింపుడు. (10-01)

పైన బేర్కొనిన నుదాహరణములచే నప్పుడు వ్యవసాయము మిక్కిలి ప్రచారములో నుండినదని తెలియుచున్నది. మం 12. సూ 68. ఋ 1. లో సందడిచేసి పిట్టల లేపుటయు, మం 10. సూ 99. ఋ 4. లో కాలువలద్వారా పొలములకు సీరావరి చేయుట వర్ణింపబడినది. గోవులను మేపుట, పశువులను సాకుట, దొంగలు, దోపిడికాండ్ర సంగతులును గలవు క్రయవిక్రియ వర్ణనలు గలవు.

‘మొదట చాలా వస్తువులను తక్కువ ధరలకమ్మి మరల కొన్నవాని నుండి ఎక్కువ వెల తీసికొను నాసచే నెవడైన కలహించిన, నిర్ధరింపబడిన

వెల కధికముగ వాడు తీసుకొనజాలడు. [4-24-9] మం 5. సూ 27 లో బంగారు నాణెములను గుఱించియు గలదు. 'నిష్కము'ను శబ్దము వీటికి వాడబడినది.

పూర్ణయౌవనావస్థలోనే వివాహములు జరుగుచుండినవి. వివాహోత్సవములలో కన్యయింటియందే యెక్కువ ఆడంబరము. వధూవరులు వేదికపై గల యగ్నిని ప్రదక్షించుచుండిరి. మరియు ఱాతిపై [సన్నె కల్లుపై] వారి పాదము లుంచబడుచుండెను. పెండ్లి ముగిసిన తరువాత సాలంకృత వధువును సెట్టిని పూజతో నలంకరింపబడిన తెల్లయెద్దుల బండిపై గూర్చుండబెట్టి వరుడు తనయింటికి గొనిపోవుచుండెను. పెక్కురాడువారు ముసలితనమువరకును కన్యాత్వము నే కలిగియుండిరి. పుత్రహీనులుగ నుండుట దౌర్భాగ్యమని తలచ బడుచుండెను. దత్తపుత్ర విధానముండినది. ఆడబిడ్డల కన్న మగబిడ్డలపై ఎక్కువ యభిమానము గలిగియుండిరి.

'వ్యభిచారము' గర్హ్యము, మహాపాపమునై యుండెను. దొంగిలించుట దుష్కర్మము, అప్పులు తరుచు దొంగిలింప బడుచుండెను. చోరులు బంధింపబడి దండింప బడుచుండిరి, జూదమాడుచుండిరి; అయిన నుత్తములు మాత్రము దాని సేవగించుకొనుచుండిరి.

తరుచు వస్త్రములు చుట్టుకొనుటకును, కప్పుకొనుటకును యోగ్యములై యుండెను. అవి యూన్నితో నేయబడి వాటిపై వన్నెలు చిల్లింప బడుచుండెను. జరీ అంచు గుడ్డలును నేయబడుచుండెను.

స్త్రీ పురుషులు శిరోజముల బెంచుకొనుచుండిరి. 'శతదతీ', 'కంకతికా' అను నౌషధములు కేశవర్ధకములుగ 'నుండినవి.' సుగంధ ద్రవ్యములచే కేశములలదబడుచుండెను; 'వాశిష్ఠులు' తమ జడల కుడివైపు ముడివైచుకొనుచుండిరి. స్త్రీలు వెండ్రుకలను విరియ బోసుకొనుచుండిరి. 'రుద్ర', 'పూష'లు కేశ విన్యాస పురీతులు. ఉత్సవములలో దండలు, పేరులు వేసికొనుచుండిరి. పురుషులు గడ్డముల బెంచుచుండిరి. వీరికి క్షీరములు ముఖ్యాహారముగ నుండినవి. పాలతో నన్నమువండి భుజించుచుండిరి. సోమరసము నప్పుడప్పుడు పాలతో గలిపి త్రాగుచుండిరి. ఘృతము మిగుల ప్రియమైనది.

వరి పేలాలు విసరి యపూపముల జేయుచుండిరి. ఫలములును ఖాద్యములై యుండెను.

వండుటకు మట్టి, లోహపాత్రలును, తొగుటకు కఱ్ఱతో చేయబడిన పాత్రలు వాడబడుచుండెను. వారు వేటాడుచుండిరి. ధనుర్బాణములు ముఖ్యములు. హారిణముల వలల చేతను, పక్షుల నురులచేతను పట్టుకొనుచుండిరి. పందులను కుక్కలచే దరిమి పట్టుచుండిరి. లోహకారుడు, చర్మకారుడు, చాపలల్లువారు, గుడ్డలు నేయువారుండిరి.

రథక్రీడ, ద్యూతక్రీడ, నర్తనాదికములు వీరికి వినోద సాధనములు స్త్రీలలంకరించుకొని నృత్యములలో పాల్గొనుచుండిరి. (10.76-6) వాద్యములలో దుందుభి, వాణవీణాధికము లుండినవి.

భోజనమునకు ఋగ్వేదములో 'యవ', 'ధాన్య'ము లెక్కువగ నుపయోగింప బడినవి. నేడు సంస్కృతమున 'యవ' శబ్దమును యవల కుపయోగించినట్లే, నాడు గోధుమలకును,/ ఎద్దులకు / నుపయోగింప బడుచుండెను. అన్నమునుగూడ 'యవ' శబ్దముతో బిలుచుచుండిరి. 'ధాన్య' శబ్దము 'బియ్య' మను నర్థమిచ్చినను వేదమున వేపిన యవలకు వాడబడినది. 'వ్రీహి' (వరిని) గురించి ఋగ్వేదమున నెచ్చటను ప్రసక్తిలేదు. పలుతెరగుల రొట్టెలను గురించి 'సక్తి', 'పురోదాస,' 'అపూయ,' 'కరంభ' రూపములు- (మం 3 సూ 52 ఋ 1-2, మం 4 సూ 14 ఋ 7 లో, గానవగును.

మాంసాహారమును గురించిన ప్రకరణముగూడ వేదములో గలదు. ప్రాచీనకాలమున నార్యులు మాంసమును భుజించుచుండిరాయను ఘోర సందేహము కలిగితీరును. ఆ కాలమున వారు గడపిన జీవితము ననుసరించి యిది స్వాభావికమే. ఋగ్వేదపు మం 1. సూ 61 ఋ 12. మం 2 సూ 7 ఋ 5; మం 5 సూ 29 ఋ 7, 8; మం 6 సూ 17 ఋ 11; మం 6 సూ 16- 47; మం 6 సూ 28 ఋ 4; మం 10 సూ 27 ఋ 2; మం 10 సూ 89 ఋ 14 లలో పశువధ్యస్థానముల వర్ణనలు కలవు. ఈ మంత్రములు నానార్థ ప్రతిపాదకములగుటయు సత్యము. అంతగా వేదపక్షపాతము వహింపక మన పూర్వజుల మాంసాహారము సేవగించుకొనక నిజ

ము సు పరిశీలించినచో పశువధ, మాంసాహారములకు సంబంధించిన యర్థ మొప్పుకొనక తీరదు.

ఋగ్వేదపు మొదటి మండలములోని 162వ సూక్తములో బెత్త ముచే గుఱ్ఱము పైభాగమున గురుతు చూపగా దానిని గోయుటయును, నంగాం గముల వేరు జేయుటయు నుల్లేఖింప బడినవి.

వారు వాడుకొను వస్తువులలో సోమరసమను మత్తు పదార్థ మొకటి ఋగ్వేదములో నొక మండలము పూర్తిగా దీనిని గురించియే వర్ణించును. ఈ సోమరస కారణముగ నీరానీ యార్యులకును, భారతీయార్యులకును కల హము జరిగినట్లు తెలియుచున్నది. (జెండావస్త'లో నీలతను గురించిన పొయ్(ప్రశక్తి అందందు కలదు. ఆర్యులు, ఈరానియులు వేరు వేరు గుం పులుగనుండి సురాసురలని పేరందుటకు నీ సోమపానమే ముఖ్య కారణ మైనది. వారీ సోమలతను బండపై నలుగనంచి యున్ని బట్టలో వడియబోసి, పాలుగలిపి త్రాగుచుండిరి. ఈ మాట ఋగ్వేదపు 9 వ మండలములో గలదు.

గుడ్డల నేతవిషయము మం 2 సూ 3 ఋ 6; మం 2 సూ 38 ఋ 4 లలో గలదు. మం 10 సూ 26 ఋ 6 లో ఉన్ని నేసి వస్త్రి వేయు దేవతను 'పూషణ' యని పిలచిరి. మం 1 సూ 164 ఋ 44 లో నడవుల తగులబెట్టి సేద్యమునకు గ్రామముల నేర్పరచుకొనుటకు ననువగు వర్ణనలు గలవు. వడ్రింగి పనితనమును గురించిన వర్ణన మం 3 సూ 53 ఋ 19; మం 4 సూ 2 ఋ 14; మం 4 సూ 16 ఋ 20 లలో నున్నది. మం 3 సూ 1 ఋ 5 లో లోహకారుని గురించియు, మం 6 సూ 3 ఋ 4 లో స్వర్ణ కారులు బంగారును కరిగించు విషయమున వర్ణన గలదు. మం 1 సూ 140 ఋ 10; మం 2 సూ 39 ఋ 4; మం 4 సూ 53 ఋ 2లో యుద్ధములో వాడబడు నాయుధముల గురించి కలదు. మం 2 సూ 34 ఋ 3 లో బంగారు కిరీటమును గురించియు మం 4 సూ 24 ఋ 9 లో భుజకీర్తులను గురించిన వర్ణనలు కలవు. మం 5 సూ 57 ఋ 2 లో బాణకరవాలములకు విద్యుదుపమాన మీయబడినది. మం 6 సూ 27 ఋ 6 లో సేనవేలు కవచ

ధారులగు యోధుల వర్ణనలు గలవు. మం 6 సూ 47 బు 10.26,27 లలో నిశిత కరవాలములు, యుద్ధరథములు, రణదుందుభులను గురించి వర్ణింప బడినది. మం 4 సూ 2 బు 8 లో గుఱ్ఱముల స్వర్ణాభూషణములభివర్ణితములు, మం 7 సూ 3 బు 7, మం 7 సూ 12 బు 14; మం 7 సూ 95 బు 1 లో వయోమయ దుర్గములును, మం 4 సూ 30 బు 20 లో శిలామయ నగరుల గురించియు చెప్పబడినది. మం 2 సూ 41 బు 5; మం 5 సూ 62 బు 6 లో సహస్రస్తంభ ప్రాసాదముల విషయమున్నది.

పై నుదహరించిన వాక్యముల వలన బుగ్వేద కాలమున నార్యులు జీవిత ప్రథమావస్థలోనేయెట్టి యున్నతిని గాంచియుండిరనుట తెల్లమగు చున్నది.

బుగ్వేదములో దస్యులు, దాసులు, అనార్యులతో జరిగిన భీకర యుద్ధవర్ణనలు కలవు. ఈ యుద్ధములలో ధనుర్బాణము లెక్కువగ నుపయోగింప బడినవి. గుఱ్ఱముల నుపయోగించిరి. ఈ యశ్వోపయోగమును దస్యులెరుంగకుండుటచే భయపడుచుండెరి. పాఠకుల నానంద పరచుటకై కొన్ని యుదాహరణలిందీయ బడుచున్నవి. యివి యన్నియు బుగ్వేద సూక్తులు.

ఇంద్రయుద్ధము — "దీని నందరాహ్వానించిరి. ఇతనితో శీఘ్రగాములుండుటచే నితడు భూమిపైనున్న దస్యులను, సిమ్యులను తన వజ్రముచే నాశమొనర్చి, వీరి చేలను తన యొజ్జని మిత్రులకు [ఆర్యులకు] పంచిపెట్టెను వజ్రాధిపతి సూర్యుని ప్రకాశించునట్లు, జలముల వర్షించునట్లు చేయును.' [బు 1-100, 18]

"ఇంద్రుడు శక్తి, వజ్రములచే దస్యుల దేశమును నాశన మొనర్చి, తన యిచ్చానుసారము తిరుగసాగెను. ఓ వజ్రీ! నీవు మా సూక్తులను గమనింపుము. దస్యులపై నీ శక్తిని ప్రయోగించి, ఆర్యుల శక్తి, యశముల పెంపొందజేయుము" [బు 1 సూ 103 3]

"ఎవయప్పుడితరుల ధనమెందున్నదో తెలిసికొని, దానిని తానుపయోగించును. వాడు నీళ్లలోనుండి దానిని పొడుచేయును. వాని స్త్రీలిరువురు

నదిలో స్నానము చేయుచున్నారు. సీకానదిలో స్నానము చేయుచున్న వీరు మునిగి చత్తురుగాక.''

,,అయుడు నీటిలో నొక గుప్తమగు కోటలో నుండును. వాడు జల రక్షణ వలన సుఖముగ నున్నాడు. అంజసీ, కులశీ, వీరపత్నీ, నదీజలములు వానిని రక్షించును.'' [బు 1-104-3-4].

'ఇంద్రుడు తన యుద్ధములో నార్యులలోని పూజనీయుల రక్షించును. వాడు వారిని వేనవేల సంవత్సరముల నుండి రక్షించుచున్నాడు. అన్ని యుద్ధములలో వారిని రక్షించును. ప్రాణహితమును గోరి [ఆర్యుల శ్రేయస్సు] యజ్ఞము చేయనివారి నతడు దేశమును వీడిపోవునట్లు చేయును. శత్రువుల నల్ల తోలు నతడు వలిపించి చంపివేయును, మరియు [కాల్చి] బూడిద చేసివేయును. హాని కలుగ జేయునట్టియు, నిర్దయులు నగు వారి నితడు కాల్చి వేయును.' [బు 1-308]

,,ఓ శత్రునాశకా! ఈ దోపిడి గాండ్ర శిరముల రాశిచేసి నీ విశాల మగు పాదములచే నణచి వేయుము. నీ పాదము విశాలమైనది.''

,,ఓ ఇంద్రా! ఈ దోపిడికాండ్ర బలమును నాశ మొనర్చుము. వారి నీ పాపకూపమున బాద్రోయుము.''

,,ఓ ఇంద్రా! నీ విట్టి జనుల మూడేబదుల నాశ మొనర్చితివి. జనులు ఈ నీ పనిని పొగడుదురు. అయిన నీశక్తి ముందిది యొక ఘనత కాదు.''

,,ఓ ఇంద్రా! లక్క వన్నెగల పిశాచముల నణచిటివి; విఘ్నములు కలిగించును కావున, చంపి వేయుము. ఈ రాక్షసులనందరిని నాశ మొనర్చుము.'' [బు 1-133-2-5]

,,అశ్వినీ దేవతలారా! కుక్కల వలె మొఱుగుచు మమ్ము చంపుటకై భీకరముగ వచ్చుచున్న ఈ జనులను నాశమొనర్పుడు. మాతో యుద్ధము చేయవలెనను కోరికగల వారినే జంపుడు. వారిని నాశమొనర్చు నుపాయము మీరెరుగుదురు. మిమ్ము ప్రార్థించు వారి కిష్టావ్యాప్తి చేకూరుగాక. సత్యా దేవతలారా ప్రార్థన నంగీకరింపుడు.''

దధి కాశ్వము :—

అమెరికా ఖండమును గెలుచుటకు స్పెయినువాసుల గుఱ్ఱములే మూల కారణములు. ఆగుఱ్ఱముల యుపయోగ మెఱుగని అమెరికా యాదిమ నివాసులు వాటినిజూచి భయపడుచుండిరి. పూర్వకాలమున నార్యుల గుఱ్ఱములుగూడ నార్యేతర ప్రజలను భయపెట్టి యుండును. 'దధికా' అను దేవతుల్యమగు యుద్ధాశ్వమును గురించి యొక సూక్తమున నిట్లున్నది.

"గుడ్డలు దొంగలించిన వానినిజూచి జనులల్లరి చేయునట్లు శత్రువులు దధికను జూచి గోల చేయుదురు. డేగనుచూచి పక్షులార్భటించునట్లు భోజన, పశుసంగ్రహణార్థము దిరుగు దధికనుజూచి శత్రువులు గగ్గోలు పడుదురు."

"విద్యుల్లేఖవలె మెరయుచు, నాశమొనర్చు దధికను జూచి శత్రువులు భయపడుచుండిరి. తనచుట్టునున్న వేనవేల జనుల బరిమార్చి యుండుటకు నప్పుడది రోషపూరితమై యుండి యధీనమును మీరియుండును."

(4-38-5 మరియు 8)

ఋగ్వేదములోని అనేక వాక్యములలో నల్లవారిని జంపు 'కృత్స' యనునొక ప్రతాపశాలి యగు శక్తియుండినట్లు తెలియుచున్నది. మం 4 సూ 16 లో ఇంద్రుడు 'కృత్స'కు ధనమిచ్చుటకై మాయావియు పాపియు నగు దస్యుని సంహరించెను. 'కృత్స' ఇంద్రునికి నేబదివేల 'కృష్ణశత్రువులను' నాశమొనర్చుటలో తోడ్పడెను. మం 4. సూ 28. ఋ 4 నుండి ఇంద్రుడు దస్యులను గుణహీనులుగను, సర్వమానవులచే గర్హింపదగిన వారుగను చేసెనని తెలియుచున్నది. మం 4 సూ 3 ఋ 15 లో నింద్రుడొక వేయిన్ని యైదువందల [1500] దాసులను నాశమొర్చినట్లు జెప్పబడినది.

మం 5 సూ 7 ఋ 3; మం 6 సూక్త 18 ఋ 3 మరియు మం 6 సూ 25 ఋ 2 లో దస్యుదాసులను పారద్రోలుటయు, వారిని జంపుటయు వర్ణింపబడినది. మం 6 సూ 41 ఋ 2 లో దస్యులజ్ఞాతముగనుండు నొక స్థల వర్ణనమున్నది. అది యెంతయు ననువదింప దగినది.

„దేవతలారా! మేము యాత్రల జేయుచు త్రోవదప్పి, పశువు లేవియు మేయనట్టి ప్రదేశమును జేరితిమి. ఈ విశాల ప్రాంతము కేవలము దస్యులకు మాత్రమావాసమైనది. ఓ బృహస్పతీ మాకు మా పశువుల వెనుకకొనుటకు తోడ్పడుము. ఓ ఇంద్రా! త్రోవదప్పిన నీ భక్తులకు మార్గదర్శకుడవు గమ్ము."

ఆదిమ వాసులు జేయు గోలను ఆర్యులు సహింపక నిందించి యున్నారు. ఈ సభ్యవిజయగణ మాదివాసుల రొద నొక భాషగా నంగీకరింపక పలుచోట్ల నీయనాగరికులకు భాషయే లేదని వాకొనిరి. (మం 5 సూ 29 ఋ 10 మున్నగునవి.)

పైన నాదిమనివాసులును చోరులునగు 'దస్యువారు'ల సంగతి వ్రాయబడినది. వారు నదీపరివేష్టిత దుర్గములలో నవసించుచు, గ్రామవాసులగు నార్యులను బాధించుచుండిరి. పలుచోట్ల – మూడవ యాదిమవాసియగు – ప్రబల నాయకుని వర్ణనయు గాననగును. అతడు నల్లగా నుంటచే నతనిని 'కృష్ణ' యని పిలిచిరి.

„ఆ కృష్ణు డంశుమతీ తీరమున పదివేల సేనతో వసించుచుండెను. ఇంద్రుడు తన తెలివితేటలచే నీ గోల చేయు యోధుని భాషను తెలియగలిగెను. అతడు మానవుల [ఆర్యుల] హితమును గోరి యీ సైన్యమును నాశమొనర్చెను."

„నేను తేజశ్శాలి యగు కృష్ణుని జూచితినని ఇంద్రుడనెను. సూర్యుడు మేఘముల మాటున దాగియుండునట్లు వాడంశుమతీ తీరస్థ గుప్త స్థలమున దాగియున్నాడు. ఓ మరుత్సుడా! వానితో యుద్ధముచేసి నీవు వానిని జంపవలెనని కోరుచున్నాను."

„అప్పుడంశుమతీతీరమున నా తేజశ్వియగు కృష్ణుడు గనుపించెను. ఇంద్రుడు, బృహస్పతి సహాయమున నా తేజమును దేవతా సైన్య సహాయము లేకనే నాశమొనర్చెను." [8.96.13,15]

దస్యులు నిరర్థకములగు ధ్వనులజేయు భాషరాని వారనిమాత్రమే గాక, పలుచోట్లలో వారు మనుష్యులలోగూడ పరిగణింప బడలేదు. ఒకచో నిట్లు వ్రాయబడెను.

"మేము నలువైపుల దస్యులతో చుట్టబడియున్నాము. వారు యజ్ఞములజేయరు; ఏవిషయమునను విశ్వాసముంచరు. వారి వ్యవహార రీతులు భిన్నములు. వారు మనుష్యులుగారు. ఓ శత్రునాశకా! వారిని హతమార్చుము. దస్యుజాతిని నాశమొనర్పుము.' [10-22-8].

మం 10 సూ 49 లో ఇంద్రుడిట్లనుచున్నాడు: 'నేను దస్యులను పిలుచుపట్ల 'ఆర్య' శబ్దముపయోగించుట లేదు. [ఋ3]. దస్యుజాతుల నూత్నావాసములను, బృహద్రథుని నాశమొనర్చితిని. [ఋ6]. దాసులను గోసి ముక్కలజేయుదును. వారీగతిని ప్రాప్తించుటకే జన్మమొందిరి."

[ఋ7].

'సుదాసు'డొక గెలుపొందిన యార్యులరాజు. అతనితో ఆర్యుల సేనలు, రాజులుగలసి యుద్ధముజేసిరనియు నత డందర నోడించెననియు వర్ణింపబడినది. ఆర్యులనడుమ వినాశకరములగు యుద్ధములును, సుదాసునితో బవరముజరిపిన జాతులనుగురించియు ఋగ్వేదమున నితిహాస దృష్టితో చక్కని వివరముగలదు.

8. "ధూర్తులగు శత్రువులు నాశనోపాయములజేసి, 'యదీన' నదీబంధమును ద్రెంపిరి. అయిన సుదాసు స్వశక్తిచే పుడమిపైనిలచెను. 'చయమాను'ని కొడుకుచచ్చెను."

9. "ఏఱు వెనుకటివలెనే పారుచున్నది. దానిలో నెట్టిమార్పును లేదు. సుదాసునిగుఱ్ఱము దేశమంతటను జుట్టివచ్చినది. ఇంద్రుడు వైరులను సంతానసమేతముగ సుదాసుని యధీనమొనర్చెను."

సుదాసుని యుద్ధములు:—

11. సుదాసు ఇరువైపులనున్న నిరువదొక్కరిని జంపి యశము నార్జించెను. యజ్ఞశాలలలోని కళలను యువకుడగు పురోహితుడు

కత్తిరించునట్లు సుదాసుడు తన శత్రువులను ఖండించెను. అతనికి తోడుగా 'మరుత్సు'ని వీరుడగు నింద్రుడు బంపెను.

14. ''శత్రువులగు అనువృష్ణ్యుల 66666 గురు పశువులను బట్టి వచ్చిన యోధులందరు సుదాసుచే నిహతులైరి. ఈ పనులన్నియు నింద్రుని ప్రతాపముల గొనియాడుచున్నవి.''

11. ''ఇంద్రుడే సుదాసునిట్టి కార్యములజేయు సమర్థునిగ జేసెను; అతడొక గొర్రెనొక పులితో ధైర్యముగ బోరునట్లు చేసెను. ఇంద్రుడు బలిదండము నొక సూదిచే పడగొట్టి సర్వసంపదల సుదాసునకిచ్చెను.''

(7.18)

త్రుత్సులేక వశిష్టఋషి సుదాసుని యశమును గొనియాడుచు శాశ్వతముగనుండు తన ఋచలకై యతని పురస్కారమును బడసెను. 22,23 ఋక్కులలో వీరసుదాసు తనకు రెండువందలయావులను, రథములను సువర్ణభూషణములచే నలంకృతములగు నశ్వచతుష్టయములనిచ్చెనని కృతజ్ఞతను చాటియున్నాడు. ఈ క్రింద నతని వేరొక సూక్తముదాహరణముగ నివ్వబడుచున్నది.

1. 'సురపతీ' వరుణులారా! మిమ్ముపాలించువారు మీపై విశ్వాసముంచి పశువులగెల్చు నభిప్రాయముచేత వస్త్ర శస్త్రములగొని పూర్వదిక్కునకు బోయిరి.'

'ఇంద్రా వరుణులారా! మనశత్రువులు దస్యులు కానిండు. ఆర్యులు కానిండు యెవరైనను నాశమొనర్చి సుదాసుని రక్షింపుడు.'

2. 'ఎచట శత్రువులు పతాకాలనెత్తి మాతో యుద్ధముచేయ సంకింతురో, ఎచట మాకేమను సహాయమేమనగ్చ వారుండరో, యెచట జనులాకాశమునుజూచి భీతిల్లుదురో యచ్చటచ్చట ఓ ఇంద్రా వరుణులారా మాకు సాయముచేయుడు, మాకుధైర్యమిండు.'

3. 'ఓ ఇంద్రావరుణులారా! పుడమి తన ఎల్లలను గోల్పోయి నట్లు గనబడుచున్నది. శత్రువుల యార్భాటు మాకాశమందంతటను నిండు

కొనినది. వారిసైన్యము సమీపించుచున్నది. ఓ ఇంద్రావరుణులారా! మీ రనిశము మాప్రార్థనల వినుచుందురు. మాదరిజేరి మమ్ము రక్షింపుడు.

4. 'ఇంద్రా వరుణులారా! మీరింకవరకపరాజితుడగు 'భేదు'ని జంపి సుదాసుని గాపాడితిరి. 'తృత్సు'ల ప్రార్థన లాలపించితిరి. వారి దీనమగు ప్రార్థన యుద్ధసమయములో ఫలించినది.'

5. 'ఓ ఇంద్రావరుణులారా! శత్రువుల కరవాలములు మాపై నలువైపులనుండి యెత్తబడుచున్నవి. వారు మావస్తువు లపహరించి, యాక్రమించుచున్నారు. మీరీ రెండువిధముల సంపదల కధినాధులగనున్నారు. యుద్ధదినమున మమ్ము రక్షింపుడు.'

6. యుద్ధసమయమున నిరువాగులవారును సంపదర్థమై ఇంద్రావరుణులను ప్రార్థించుచుండిరి. అయిన నీయుద్ధములో మీరు 'తృత్సు'లతో గూడిన సుదాసును పదుగురురాజుల యాక్రమణనుండి కాపాడితిరి.

7. 'ఓ ఇంద్రావరుణులారా! ఆ పదుగురురాజులు యజ్ఞములు జేయని కారణమున గుమిగూడియు సుదాసును బట్టలేక పోయిరి.'

8. 'ఇంద్రావరుణులారా! సుదాసు పదుగురు యోధులతో జుట్టబడినప్పుడు తెల్లని వస్త్రములగట్టి, జటాజూటములతో నొప్పు 'తృత్సు' లు నైవేద్యములతోడను, సూక్తులతోడను మిమ్ము పూజించుచుండగా మీరు సుదాసునకు శక్తియొసంగితిరి.' [7-83]

1. 'యుద్ధము సమీపించినప్పుడు యోధుడు కవచమును తొడగికొనిపోవుచుండగా మేఘమువలె గన్పట్టును. ఓ యోధుడా! నీ శరీర మచ్ఛేద్యమగుగాక! నీవు జయ, లాభముల బడసెదవుగాక. నిన్ను నీ శస్త్రాస్త్రములు రక్షించుగాక.'

2. 'మేము ధనువులచే బశువుల గెలిచెదము. మాకు ధనువులచే జయము ప్రాప్తించును. మేము ధనువులచే భయంకరులగు శత్రువుల నాశ

మొనర్చి వారి యభిలాషల నష్టమొనర్చెదము. మేము ధనువులచేతనే మా విజయము నలువైపుల బ్రసరింప జేయుదుము.'

3. ధనస్సునకుగల వారిని లాగినప్పుడు దీని ధ్వని యుద్ధభూమిలో బాణముల గురిపింపవచ్చు. పగవానిచెవికి సోకును, వాని చెవిలో ధైర్య వచనముల జెప్పి, వాని బాణమును ప్రియురాలు తన భర్తకంఠమును కౌగలించునట్లు జుట్టుకొనును.'

5. 'తరకస' మన్న బాణములకు దండ్రివంటిది. బాణములన్నియు దానికి బుత్రసమములు. అది యార్భటించుచు యోధుని వీపుపై నున్నప్పుడు యుద్ధము నుండి దాటించి, శత్రువులను గెలుచునట్లు చేయును.'

6. 'చతురుడగు సారథి తన రథముపై నిలుచుండియే దిశకైన రథ్యముల దోలగలడు. కళ్లెములు గుఱ్ఱముల నణచిపట్టి యుండును, అతని యశమును బాడుడు.'

7. 'హయములు హేషలొనర్చు ఖురాగ్రముల ధూళి రేపు చున్నవి, మరియు రథము నీడ్చుకొని క్షేత్రముల వైపున కరుగుచున్నవి. అవి చలింపక గొప్ప దోపిడి గాండ్రను తమ పాదలచే నణచి త్రొక్కుచున్నవి.'

11. 'బాణములకు ఈకలు కట్టబడినవి. వాటి మొనలు జింక కొమ్ములతో గూడియున్నది. బాగుగా నవి తీవల నుండి లాగబడి విడువ బడునప్పుడు వ్యష్టిగను, సమిష్టిగనున్న శత్రువులపై బడి లాభముల బడయును.

14. 'ముంజేతికి జుట్టుబడిన తోలుపట్టా సింగడితీగ రాపిడినుండి తప్పించును. అది పాముపలె చేతికి జుట్టుకొని యోధుని రక్షించును.'

15. 'పర్జన్యుని బాణము ఇనుప మొనగలిగి విషముతో ముంచ బడినది. ఆ బాణమును మేము వర్ణించెదము.'

ఋగ్వేదము నుండి, ఆర్యులెడతెగక యుద్ధముల జేసి సింధునది నుండి సరస్వతి వరకును, పర్వతముల నుండి సాగరమువరకును గెలిచికొని యుండి

రనుట సిద్ధమగుచున్నది. ఋగ్వేదములో సింధు మరియు దాని యుపనదులైదును గురించి 10వ మండలములో 75 వ సూక్తములో నున్నది. ఈ సూక్తములో మూడు పెద్ద పెద్ద ప్రవాహముల వర్ణన కలదు. ఒకటి పశ్చిమోత్తరముగ ప్రవహించి సింధులో గలియునట్టిది. రెండవది పూర్వోత్తరముగ ప్రవహించి దానిలో గలిసి దూరమున నున్న గంగాయమునలలో గలియునట్టిది. ఈ ప్రకారముగా నొక భౌగోళిక సీమ యేర్పడు చున్నది. దాని యుత్తరమున హిమాలయము, పశ్చిమమున సింధు నదియు సులేమాన్ పర్వతములు, దక్షిణమున సింధు నదియు సముద్రము, మరియు తూర్పున గంగాయమునలు గలవు. పంజాబులోని యైదునదులును, సింధు, సరస్వతీ నదులను గలిపి సప్తనదులని పేరీయ బడినది. సప్తనదులకు సింధుమాత వంటిది. (మం7 సూ36 ఋ6.)

భరత ఖండమున గంగాయమునా ప్రవాహముల యావిర్భావము గానప్పుడు సరస్వతీ నదియే భారత సర్వప్రధానమగు నదిగా నుండినది. దీని ప్రవాహమత్యంత విస్తీర్ణమై, ప్రబలమైయుండెను. ఋగ్వేదపు 6,7 మం 11లలో క్రమముగా సరస్వతి వర్ణన కలదు. ఇట్టి సరస్వతీనదీ కాలక్రమమున ఎండి పోయినదనియు, అది గంగా యమునలతో గలసి ప్రయాగ చెంత గుప్తగామినియై యున్నదనియు హిందువులు విశ్వసించు చున్నారు. ఆ నది హిమాలయమునుండి వెడలి సముద్రమువరకును విస్తరిల్లి యుండినది. వేదమంత్రములలో సరస్వతీ నదిని.

"అయుత్సాకం యశసోవావశానాః సరస్వతీ సప్తథీ సింధుమాతా।
యాఃనుష్వపంత సుదుఘాః సుధారా అభిస్వేత పయసాపీపా
యానాః" [ఋ. మం 7 సూ59]

"దృషద్వత్యాం మానుష ఆపయాయాం సరస్వత్యాంరేవ దగ్నే
దిదీహి॥"

"శత్రువుల యాక్రమణనుండి రక్షించుటకు దుర్గసీమవలె సురక్షితమును, సుదృఢములగు లోహకవాటములవలె నున్నదని చెప్ప బడినది. వేగవతి యనుటలో "రథ్యేవయాతి" రథము నెక్కి పోవును. మరియు నీ

సరస్వతి యితర నదులను తన మహాత్వమును పరాస్తము నొనరించినట్లు వర్ణింపబడినది.

పురాణములనుండి తెలియునదేమన : హిమాలయ, ప్లక్ష ప్రశ్రవణమున సరస్వతీ వెడలినదనియు, నీపుణ్య తీర్థము ప్రాయూదక కురుక్షేత్రపు బ్రహ్మవర్త ప్రదేశములో గడచుచు క్రమముగ నైరుతికి దిగుచు ద్వారక చెంత సముద్రమున గలియుచున్నది.

ఈ సరస్వతీ తీరమున ప్రజా పతియగు బ్రహ్మ మొదలుకొని యనేక దేవతలు, ఋషులు, మునులు గొప్ప గొప్ప యజ్ఞముల జేసిరి. మరియు సప్తఋషులు మున్నగాగల వారందరును సరస్వతీ తీరమున యాశ్రమ పదముల నిర్మించుకొని యుండిరి. బ్రహ్మవర్తమను ప్రదేశమున కురుక్షేత్ర సమీపమున నీ ఋష్యాశ్రమము లధికముగనుండినవి.

మనుస్మృతిలో :—

"సరస్వతీ దృషద్వత్యోర్దేవనద్యోర్యదంతరం ॥
తం దేవనిర్మితం దేశం బ్రహ్మవర్త విదుర్బుధాః॥"

అనగా సరస్వతీ మరియు దృషద్వతుల నడిమి దేశము బ్రహ్మావర్తన మనబడెను. ఇతిహాసపుమాట ఎంత చిన్నదైనను విచారయోగ్యము.

తైత్తిరీయ, శతపథ బ్రాహ్మణములలో నీక్షేత్రమును గురించిన ప్రశంసగలదు. మహాభారత శల్యపర్వములోను, గదాపర్వమునను బలరాముని తీర్థయాత్రా ప్రకరణము సారతోపాఖ్యానపు పలుచోట్లయందును సరస్వతీ మరియు కురుక్షేత్రము లభివర్ణితములైనవి. బలభద్రుడు తీర్థయాత్రలకు వెడలినప్పుడు ద్వారకనుండి సరస్వతీ తీరస్థ ప్లక్షప్రశవణ పర్వతముపై కెక్కెను. ఇచ్చటి సరస్వతీనది శోభనుజూచి యతడిట్లు వర్ణించుచున్నాడు.

సరస్వతీవాస సమాకుతోరతిః
సరస్వతీవాస సమాకుతోగుణాః ।

సరస్వతీ ప్రాప్యదివంగతాజనాః ।
సదాస్మరిష్యన్తి నదీం సరస్వతీం ॥
సరస్వతీ సర్వనదీషు పుణ్యా,
సరస్వతీ లోక సుఖావహా సదా ।
సరస్వతీ ప్రాప్యజనాః సుదుష్కృతం,
సదానశోచన్తి పరత్రచేహచ ॥

తీర్థపుణ్యతమం రాజన్ పావనంలోక విశ్రుతం ।
యత సారస్వతోయాతః సోఽజ్గిరా స్తపసోనిధిః
తస్మి స్తీర్థేనరః స్నాత్వా వాజిమేధం ఫలంలభేత్ః
సరస్వతీ గతించైవ లభతే నాఽత్ర సంశయః ॥

పైశ్లోకములో "సరస్వతీ ప్రాప్య దివంగతాః", మరియు "సరస్వతీ గతించైవలభతే", మొదలగు శబ్దములచే బలరామునికి పూర్వమునుండియే 'సరస్వతి' యెండిపోయి యుండునని నిశ్చితమగు చున్నది. దీనిని సమర్థించుచు నదీతీర్థయాత్రా ప్రకరణమున నింకను నుదాహరణములు గలవు.

"తతోవినాశనం రాజన్ జగమాథహలాయుధః ।
శూద్రాభీరాన్ ప్రతిద్వేషాద్యత్ర నష్టాసరస్వతీ ॥
యస్మాత్సాభరత శ్రేష్ఠ ద్వేషాన్నష్టా సరస్వతీ ।
తస్మాత్తదృష్టయోన్నిత్యం ప్రాహుర్వినశనేతిహి ॥

దీనివలన తెలియునదేమనశూద్రాభీర జాతులకు గలిగిన ప్రీతి బంధ కారణమున నేప్రదేశమున సరస్వతీ నది నష్టమైనదో దానికి వినశనమని పేరు వచ్చినది. ఈ వినశన ప్రదేశము నేటి మేవాడ ప్రాంతమునకు పడమటి భాగమునన్న ప్రదేశమని తెలియుచున్నది.

మహాభారత కాలముననే సరస్వతీనది నష్టమై యుండినది. అయిన నైమిశారణ్య తీర్థమునను పుష్కరము, గయ, ఉత్తరకోసల ఋషభద్వీప, గంగాద్వారములును, కురుక్షేత్ర హిమాలయాదిస్థానములతో సరస్వతీ ప్రవాహ వర్ణనలు లభించును.

ఈ వర్ణనల వలన మిక్కిలి విశాలమగు సరస్వతీ వాహిని శుష్కించినను, అందందు దాని చిన్నచిన్న ధారలు మహాభారత కాలము వరకుండినట్లు తెలియుచున్నది. ఇట్టి యేడు ప్రవాహములు సురేణువనునదొకటి ఋషభద్వీపమునను, ఒకటి గంగాద్వారమునను ఈ ప్రకారము మొత్తము తొమ్మిది వాహినుల విషయము దొరకుచున్నది. వీటికి వేరు వేరు పేళ్లు పెట్టబడి తీర్థముల వలె ప్రసిద్ధములై యుండెను.

వేదప్రసిద్ధమగు సరస్వతీవాహిని పశ్చిమాభిముఖియై ప్రవహించి, పశ్చిమ సముద్రమున ద్వారకచెంత సాగర సంగమమైనట్లు వర్ణింపబడిన విషయము విచార యోగ్యమైనది. మరియు తూర్పున ప్రయాగ వరకు ప్రవహించినట్లగుపడని సరస్వతీనది ప్రయాగస్థ త్రివేణీ సంగమస్థానమున నెట్లు ప్రసిద్ధి గాంచెను ?

సరస్వతీ నదియొక్క ముఖ్యవాహిని యగు 'మహానది' ప్లక్షప్రస్రవణమునుండి వెడలి కురుక్షేత్ర సమీపమున నేటివరకున్న 'స్థాణు తీర్థము' వరకు ప్రవహించి యుండినది. అచటనుండి యానది ఉదయపూరునకు నైఋతిగ సిద్ధపూరు, పాట్నా, మాతృగయలను దాటుచు 'కచ్ఛ' సమీపమున, ద్వారకకు పడమట సింధుశాఖలో గలియుచున్నది. దానిదేయగు 'సురేణు'వను సుప్రసిద్ధశాఖ, దక్షుడు యాగమొనర్చిన చోట - ప్రయాగ క్షేత్రమున - గంగాయమునా సంగమములలో గలసి యుండును.

శ్లో. సురేణు ఋషభద్వీపే పుణ్యే రాజర్షి సేవతే ।
కురోశ్చ యజమానశ్చ కురుక్షేత్రే మహాత్మనః ॥
ఆజగామ మహాభాగ సరిత్ శ్రేష్ఠా సరస్వతీ ।
ఓఘవత్యపి రాజేంద్ర వశిష్ఠేన మహాత్మనా ।
సమాహూతా కురుక్షేత్రే దివ్యతోయా సరస్వతీ ॥
సురేణురితి విఖ్యాతా ప్రస్రుతా శీఘ్రగామినీ ।
విమలోదా భగవతీ బ్రాహ్మణా యజతాపునః ॥

సమాహూతాయ యాతత్రి పుణ్యే హైమవతే గిరా ।
ఏకీభూతా స్తతస్తాస్తు తస్మిన్ తీర్థే సమాగతాః ।

సప్త సారస్వతం తీర్థం స్తత్రస్థప్రథితం భువి ।
ఇతిసప్త సరస్వత్యో నామతః పరికీర్తితాః ।
సప్త సారస్వతం చైవ తీర్థం పుణ్యం తథాస్మృతం (మహాభారతము)

ఋగ్వేద మంత్రములలో నగుపడు "సప్తసింధు" "సింధుమాతా" మరియు "సింధుకన్యా" అను శబ్దములనుండి పంజాబులో ప్రసిద్ధమగు సింధునది మరియు నితరములగు ఏడు నదులను గొప్పదగు సరస్వతిలో కలసియుండును. (పంచనద్యః సరస్వతీ మపియాన్తి సస్రోతసః) యజుర్వేదములోగూడ నొక మంత్రము "సరస్వతీతు పంచధా సోదేశేఽభవత్సరిత్" య. అ. 34. క 11 కలదు.

(మహో అర్ణః సరస్వతీ ప్రచేత యతికేతునా ఋ. మం 1. 3. సూక్తములు) పంజాబునకు పూర్వము 'సారస్వత' మను పేరు ప్రసిద్ధమైనది.

ఋగ్వేదములో జాతి, వర్ణములను గురించి పేర్కొనిన విషయములను ప్రత్యేకముగా నుల్లేఖింతును. అయిన నిప్పుడున్న జాతి, వర్ణవ్యవస్థలు అప్పుడు మాత్రము లేకుండినవని అవశ్యకముగ జెప్పగలను. ప్రతి యింటికిని నాయింటి పురోహితుడే స్వామియనబడుచుండెను. అతడు తన పరివారముతో వేదమంత్రోచ్చారణమున నాయింటిలో నగ్నిప్రతిష్ఠ హవనములు జేయుచుండెను. ఆనాడగ్ని సృజింప బడుటయు నొక మహత్కార్యముగ నెన్నబడి యుండెను. గుడ్డలకొరత, అడవిలో నివసించుట, నిప్పును కలిగించు వస్తువులు లభింప కుండుట మున్నగు పరిస్థితులచే నాటి సౌఖ్యముల నూహింప వచ్చును.

ఆ కాలపు స్త్రీలన్ని పనులలో భాగము వహించుచుండిరి. అప్పటి యాడువారు స్వయముగ ఋషులు అనగా మంత్రదష్టలుగనుండి హోమముల జేయించుచుండిరి. వారికెట్టి నిర్బంధములు లేకుండినవి; తెర వెనుక దాగియుండు దుర్గతియు లేదు. విదుషియగు "విశ్వవార" అనేక సూక్తముల రచించినది. ఆమెను గురించి మం 5 సూ 28 అ 3 లో తెలుపబడినది. నాడున్న స్వేచ్ఛను నేటి స్త్రీ లోకమునకున్న నిర్బంధములను పోల్చి

చూచినచో సంఘమును దిశకరింప మనసు పుట్టును. తండ్రియాస్తిని పంచుకొన్న కన్యలను గురించియు (మం 2 సూ 17, సూ 7) లో కలదు. తరువాత లేచి గృహముల దిద్దుకొను పాతివ్రత్యకాలము బోలు పవిత్రులగు స్త్రీలను గురించి మం సూ 124 ఋ 4 లో లభించును. కన్య భర్తను వరించుచుండెను. దీనిని గురించిన ప్రబల ప్రమాణము లందభివర్ణితములు. వివాహ రీతులు తృప్తములై యుండెను. 'కన్యాదానా'ధి కారము తండ్రికి లేకుండెను. ఋగ్వేద సమ్మతములగు ననేక విషయముల ముందు జర్చింతము.

ఋగ్వేద కాలమున సర్వశక్తియుతుడును, విశ్వ వ్యాపియు నగు సర్వేశ్వరు నొక్కని తమ దేవునిగా నప్పటివారు భావించు చుండిరి. అయిన ఋగ్వేద ఋషిగణము ప్రకృతినుండి ప్రకృతి దేవతల వైపు సాగినది. వారు ప్రకాశవంతమై, మహా వ్యాప్తమగు నాకాశమును, ప్రకాశోష్ణములను సారించు సూర్యుని జీవన ప్రదుడగు వాయువును; అఖండజలముల వర్షించి క్షేత్రముల కాధార భూతమగు వర్షమును దేవతలుగా భావించి, పూజించిరి. వీటిలో "ద్యు" ఇంచుమించు యవనుల "జీఉస", రోమనుల "జ్యూపిటరు" శబ్ద ప్రథమాక్షరము "జ్యూ" మరియు సేక్షనుల "టిడ" శబ్దములయు, జర్మనుల "జిఓ"ల స్వరూపమై యున్నది.

గ్రీసు మరియు రోమక దేవతలలో 'జీఉస', 'జూపితరు'లు చాలా కాలము వరకు గొప్పవారుగ భావింపబడినను; వైదిక దేవతలలో "ఇన్ద్రుడు" విశిష్ట స్థానము నాక్రమించెను. దీనికి భారత దేశమున నేటేటి పరిపూర్ణములై ప్రవహించు నదులు, సస్యేందిరతో కళకళలాడు సుక్షేత్రములు, ఫలితములు, మున్నగునవి ఆకాశమునకన్న మేఘము పైననే ఎక్కువ యాధారపడి యుండుట కారణమైనది.

వరుణుడే గ్రీకుల "ఊరేనస్". ఇతడును ఆకాశమునకు సంబంధించిన వాడే; అయిన 'ద్యు' నుండి భిన్నుడు. 'ద్యు' ప్రకాశవంతమైన పగటి యాకాశమైన, వరుణుడు అంధకారముతో గూడిన రాత్రి యాకాశము. 'మిత్ర' శబ్దము కూడ పగటి కాంతి యుక్తమగు నాకాశార్థముననే వాడబడినది. 'జెండా వస్తా'లోని "మిథ్రా" శబ్దమిదియే. వైదిక విద్వాంసులు

'మిత్రావరుణు'లను పగలు, రాత్రులుగ జెప్పుదురు. ఈరానీయులు 'మిత్రా'ను సూర్యుడనియు, వరుణుని యంధకారఘనియు నందురు. జర్మనీ దేశపు ప్రఖ్యాత విద్వాంసుడు డా. రాథ్ 'ఆర్యులు, ఈరానీయులు విడివడకమున్న భయులకును వరుణుడే పవిత్ర దేవతగా నుండె'నని యభిప్రాయ పడు చున్నాడు.

నీలఘనాళికి వేదములో 'వృత్ర' అను పేరొసంగబడినది ఎప్పుడును వర్షింపని మేఘములను 'వృత్రాసురు'లని పిలచిరి. ఇంద్రుని వజ్రాఘాతంబున గాని 'వృత్రుడు' జలముల వదలడని పురాణములలో వర్ణింపబడినది. ఈ ప్రాకృతిక సన్నివేశము ఋగ్వేదమున మిక్కిలి యందముగ నభివర్ణితము. 'ఈ యుద్ధమున వృత్రునిపై (నల్లమబ్బుపై) - జలపూర్ణమగు మేఘముపై నింద్రుడు వజ్రాయుధముచే ప్రహరించినప్పుడు (ఒండొంటినొరచుకొని మెరయగా) జలములచే నదీనదములు పరిపూర్ణములగును. ఈ యుద్ధమున 'మరుత్తు' (సురగాలి) ఇంద్రునికి బాగుగా దోడ్పడుచు మిక్కిలి గర్జించును.

ఈరానీ గ్రంథములలో 'ఇంద్ర' శబ్దము లేకున్నను 'వేరేథ్రఘ్న' అను పేరువాడబడినది; ఇది నిజమునకు 'వృత్రఘ్న' శబ్దముయొక్క అపభ్రంశమే. 'జెండావస్తా'యందు 'అహి', 'థ్రయేతను'ని వలసజంపబడినట్లు వ్రాసి యున్నది. పైబేర్కొనిన 'వృత్రుడే' 'అహి'యైయుండ, 'థ్రయేతను'డే యింద్రుడు.

ఋగ్వేద సూక్తములలో ముఖ్యదేవతలగు ఇంద్ర వరుణులను గురించి భిన్నరీతుల వర్ణనలు కలవు. ఇంద్రసూక్తిలో బలశక్తుల విశిష్టత గనుపించును. వరుణసూక్తులలో సదాచార భావము లెక్కువగ గన్పట్టుచున్నవి ఇంద్రుడు సోమపానము జేయునట్టి బలవంతుడగు దేవుడు, యోధుడు — మదించినవారి సాయమున నవావృష్టితో యుద్ధమొనర్చును. అసురులచే జేయు యుద్ధములలో నార్యులకు సైన్యాధిపతియై నదీతీర భూములను త్రవ్వుటలో సాయముచేయును.

పూషణుడు 'గోవుల'కు సూర్యుడు. నేడు హిందువులు విష్ణువును ముఖ్య దేవతగ బూజించుచున్నారు; నాడు వైదిక దేవతలలో సవిత్రాగ్ని

వరుణుల కన్నను తక్కువగ పరిగణింపబడు చుండెను. ఈ విష్ణు రూపుడగు సూర్యుని ప్రాతర్మధ్యందిన సాయంసమయముల యందాకాశమును తరించుటచే వేదము త్రివిక్రముడనియు, పురాణములును ప్రఖ్యాతమగు రూపము నొసంగియున్నవి.

'అగ్ని'ని వెనుకటి జాతులన్నియు నాదరముతో మన్నించినవి. ఈ దేవత పదేపదే ఘర్షణవలన కలిగింపబడు వాడగుటచే 'యవిష్ఠ' డనగా కనిష్ఠుడనియు 'ప్రమంథుడ'నియు పిలువబడెను. ప్రాచీనార్యేతర జాతులను అగ్నిని ప్రతిష్ఠించు చుండినవనుటలో నాశ్చర్య మిసుమంతయు లేదు. 'లాటిను'లో అగ్ని దేవతకు 'ఇగ్నిస్ మరియు సాలవోనియనులు 'ఓగ్ని' [Ogni] అందురు. ఇదేవిషయమున 'ప్రమంథుని' 'ప్రొమెథియస్' ఫిరణ్యుని' 'ఫోరోనస్' మరియు 'ఉల్క'ను 'వల్కనస్' రూపములతో జూతురు.

అయిన ఋగ్వేదములో వివరింపబడిన అగ్నిభూమి పైనున్న సామాన్యాగ్నివలె గాక మెరుపు, సూర్యులై స్థలనిర్దేశము లేనివాడుగ నుండెను. భృగువాతని గుర్తించెను. మాతరిశ్వులాతని క్రిందకు దెచ్చిరి. అథర్వణాంగిరు లాతని మనుష్యులకై పృథివిపై ప్రతిష్ఠించిరి. ఈ ప్రవచనములలో అగ్నిని గనిపెట్టుటకై చేసిన తొలిప్రయత్నములు జూపట్టుచున్నవి.

వేదములలో వాయువునకు కొద్దిపాటి మహాత్వమే కలదు. వాయు సూక్తములు తక్కువగ కలవు. సురగలికి అభిమాన దేవతయగు 'మరుత్తుడు' స్మరణీయుడై యున్నాడు. ఇతడు భయంకరుడైనను, ఉపకారియై భూమాతస్తనములనుండి వృష్టిధారలను పిదుకుచుండెను.

రుద్రుడు భయంకరమూర్తి. అతడు మరుత్తుని తండ్రి. సాయన, యాస్కులతనిని 'అగ్ని' రూపుడనియే వచించిరి. భీకరముగ గర్జించు తుఫాను రుద్రుని రూపమని డా. రాథ్ పండితుని యభిప్రాయము. ఇతనిని గూడ వేదములలో విష్ణువువలెనే కనిష్ఠ దేవతగ పరిగణించిరి. ఈ దేవతను గురించి చాల తక్కువ సూక్తములు గలవు. పౌరాణిక యుగములో నతడు గొప్ప దేవుడయ్యెను. భీకరముగ రుద్రుని (తుఫాను) తో గర్జించుచు, మెరయుచువచ్చు కాళీ, కరాళీ మున్నగు పేర్లుపనిషత్తులలో

వచ్చును. శ్వేత యజుర్వేదమున 'అంబిక' గణనకు వచ్చినను, పురాణములలో నీ దేవతలందరును రుద్రుని స్త్రీలుగనే యెన్నబడిరి. అయిన వేదములలో నెచటనైనను స్త్రీ దేవతాప్రసక్తి లేదు.

ఇక యముని మాట ; ఇతడును పురాణ ప్రసిద్ధుడు. ప్రయోగమున యముడు రవిపుత్రుడుగ పేర్కొన బడియున్నాడు. అయిన ఋగ్వేదములో నస్తమించుచున్న సూర్యుడు యముడుగ కల్పింపబడి యున్నాడు. మనుష్యుని జీవితమారంభమై యస్తమించునట్లు సూర్యుడుదయించి, వృద్ధిగాంచి, యస్తమించి లీనమగుచున్నాడని చెప్పబడినది. ఋగ్వేదానుసారము 'వివస్వతుడు'- (ఆకాశము) అతనితండ్రి. 'సరన్యు' (ప్రభాతము) అతని తల్లి మరియు 'యమి' అతని చెల్లెలు.

ఈ ఘటనను గురించి ఋగ్వేదములో నిట్లు వర్ణింపబడినది. అన్నయగు 'యము'ని 'యమి' భర్తను కౌగలించునట్లా లింగన మొనర్పదలచినది. అయిన నతడొప్పలేదు. నిజమునకు 'యమ,' 'యమి' యను పేళ్ళు రేపు, మాపులకే యివ్వబడి యుండినవి. అయినను రేయుంబవళ్ళొకదాని నంటి నింకొకటి జట్టుచుండుటయు, నవి కలువకుండుటయు జూచుచున్నాము.

ఋగ్వేదములో యముడు గతించినవారికి రాజు. పురాణములలో గూడ నింతవరకు సరిపోలుచున్నది. కాని ముందు మాటలు పొసంగుట లేదు. వైదికయముడు పుణ్యలోకమును జేరి సుఖించుచు. పితృదేవతలని పించుకొను నాత్మలతో గౌరవింపబడు చుండును. పౌరాణిక యముడన్నno భయంకరములగు శిక్షల నొసంగుచు, కఠినుడుగ పాపులదండించు వాడునునై యున్నాడు. వేద సూక్తముల వినుడు –

1. వివస్వంత పుత్రుని సన్మానింపుడు. అందరు నతని చెంతకే పోయెదరు. పుణ్యాత్ముల నితడు సుఖ ప్రదేములగు జోట్లకు జేర్చును.

2. మన పితరులు బోయిన మార్గముననే నందరు బోయెదరు. మనకు యముడెప్పుడును నశింపని తొలి మార్గమునే జూపెను.

సోమమొక మత్తుగలిగించు మొక్కయే యైనను నది యొక దేవత వలెస్తుతింప బడినది.

వివస్వత [ఆకాశము] 'సరణ్యు' [ప్రభాతము]ల నుండి యమి యములుద్భవించిరి. వారికి అశ్వినులను యమళులు బుట్టిరి. ఈ యశ్వినులును యమి యములవలె సంధ్యాప్రభాతములనుండి జనించిరి. ఋగ్వేదములోని యీయశ్వనీకుమారులు గొప్ప వైద్యులు. వారికృపా పూర్ణములగు చికిత్సల నేక సూక్తములలో నభివర్ణితములు. వీరుభయులును దమ త్రిచక్రరథముపై నధిరోహించి ప్రతి దినము పుడమిని జుట్టుచు, దుఃఖితులగు వారికి జికిత్స లొనర్చు చుందురు.

ఋగ్వేద సూక్తములలో నున్న యొక అందమగు నలంకారమును జూడుడు–

1. పనిసుడిట్లనుచున్నాడు– ఓ సరమ, నీవిటు కేల వచ్చితివి? ఈ ప్రదేశము మిక్కిలి దూరమైనది. వెనుకకు మరలి జూచువాడీ త్రోవనుండి పోజాలడు. నీవు దేనికై వచ్చితివో, మాచెంతనది కలదా? నీవెంత తిరిగితివి? రసానది నెట్లు తరించితివి?

2. నే నింద్రుని పంపున వచ్చితినని సరమయనుచున్నది. పనిసులార, మీరనేక పశువుల దాచి యుంచితిరి. వాటిని నే దీసికొందును. జలము నాకు సహాయపడును. నేను రసానదిని దాటివచ్చితిని.

3. పనిసుడు– ఇంద్రుడు పంపగా నీవింత దవ్వు వచ్చితివి. అతడెట్టివాడు ఎవరివలె గన్పట్టును? [పరస్పరము] రానిమ్ము. ప్రేమతో మనమీమెను గైకొని, పశువుల నిచ్చివైతము.

4. ఇంద్రుని గెలచునంత వానిని జూడలేదు. ఆతడందరిని గెలచును. గొప్పనదులైన నతని నడ్డ జాలవు. పనిసులార, మీరు నిస్సందేహముగ నింద్రునిచే వధింపబడుదురు.

5. పణిసుడు- ఓ సుందరీ, నీ వాకాశమున చాల దూరమునుండి వచ్చియున్నావు. ఏలాటి జగడములు లేక, నీ కావసుల నిచ్చెదము. ఎవ్వడైన నిట్లుజేయునా మా చెంతనొక వాడియగు బాణము కలదు.

6. పణిసుడు- ఓ సరమ, ఇంద్రుడు మమ్ము భయపెట్టుటకై నిన్నిటకు బంపెను. మేము నిన్ను మా సోదరిగ గ్రహించుచున్నాము. నీవు తరలకుము. మా పశు సంపదనుండి నీకొక భాగమిచ్చెదను.

7. సరమ- మీరన్న చెల్లెండ్ల బాంధవ్యము నెట్లు తెచ్చితిరి. ఇంద్రాంగిరులకీ మాటలు తెలియును. పశువులన్నియు వశమగువరకు నేను వానిపై చూపు నిలిపెదను. మీరు దూరము పారిపొండు. [ఋ.10,108]

ఈ చమత్కారమగు కథలో యంధకారమగు రాత్రి గడచిన తరువాత క్రమక్రమముగ విస్తరిల్లు ప్రకాశమును గురించి తెలుపబడినది. ఇంద్రుడు వెతుకుచున్న పశువులతో కిరణములు పోల్చబడినవి. వాటి వెదకుటకై యతడు సరమను పంపును. ఆమెయే 'ఉష'. సరమ అంధకార బంధురమగు 'విలు' లేక గహ్వరమును జేరును. పణిసుడే ఈ చీకటి. వాడామెను భ్రమ గొలుపును. అయిన సరమ మోసపోదు. అటు నుండి యామె ఇంద్రుని చెంతకేగును అప్పుడతడామెను ప్రభాశాలినిగ జేయును.

ట్రాయ్‌దేశపు యుద్ధకథనమీవైదిక కథనాధారము జేసికొనియే వ్రాయబడియుండునని మ్యాక్సుమూలరభిప్రాయపడుచున్నాడు. ఇది యను దినమును పూర్వదిగ్భాగమున సూర్యునినుండి జరుపబడు యుద్ధమే, దీనిలోని ప్రకాశకంతమగు ధనముపరిదిగ్భాగముచేసంధ్యా సమయమున నపహరింపబడుచున్నది కదా. మ్యాక్సుమూలరుగారియనుసారము 'ఇలియను' ఋగ్వేదపు 'విలు'వైయున్నది. 'పేరిసు' భ్రమగొలుపు వేదములోని 'పణిసుడు'. 'హెలెనా' లాలసను పేక్షించు సరమయైయున్నది. అయిన గ్రీకుపురాణములో నామె మోసగించుపబడుచున్నది.

అదితిపుత్రుడగు ఆదిత్యునిగురించి తెలిసికొందము అదితి అనగా అఖండమైనది, అపరిమితమైనది, అనంతమైనది. ఒక జర్మన్ పండితుని యను

సౌరమీశబ్దమున కర్థము- అనాది, అనివార్య మీశ్వరీయప్రకాశమునై యున్నది. ఈ యనంతములో- పృథ్వీ మేఘాకాశముల కవ్వలివస్తువు ద్యోతకమగుచున్నది. ఋగ్వేదములో నాదిత్యులను గురించి స్పష్టమగు వివరణమున్నది. మ. 2 సూ 27లో మిత్రావరుణులేగాక 'ఆర్యమత్' 'భగ' 'దక్ష' 'అంశు'లను గురించియు నుల్లేఖింపబడినది. మ. 9 సూ114 నుండి మ. 10 సూ 72లో నాదిత్యులసంఖ్య 7 అని తెలుపబడినది. ఇంద్రుడు అదితిపుత్రుడు. సవితృ సూర్యుడును ఆదిత్యుడుగనే పరిగణింప బడియున్నాడు. ఇదేవిధమున 'పూషణ,' 'విష్ణువు'లును- ఇవిగూడ సూర్యునివేశ్వే- ఆదిత్యులు, తరువాత సంవత్సరము పన్నెండుమాసములలో విభజింపబడినప్పుడు ఆదిత్యుల సంఖ్యగూడ 12 అని స్థిరపడినది. భాష్య కారులును 'సవితృ'వని కదలుచున్న లేక కదలని సూర్యునిబిలచిరి. వారు ప్రకాశించునట్టి సూర్యుని 'సూర్యు'డనిరి. సూర్యుని స్వర్ణకిరణముల యుపమానమును తమ స్వర్ణహస్తములనుండియే బ్రసాదించిరి. పురాణములలో సవితృడు యజ్ఞము చేయునప్పుడతని హస్తమొకటి దగ్ధముకాగా నచటనే బంగారు చేయియొకటుతికించబడినట్లు వర్ణనగలదు. అయిన నీకథయే జర్మను పురాణములలో కొద్దిమార్పులతో గన్పట్టుచున్నది. అచట సూర్యుని చేతి నొక పులి తిని వేసినట్లు వర్ణింపబడినది.

ఈ సవిత్రుదేవతను గురించిన యొకేయొక పవిత్రమగు గాయత్రీ మంత్రముత్తరకాలపు బ్రాహ్మణము లలోనిదైయున్నది.

'తత్సవిత్రువరేణ్యం భర్గోదేవస్య ధీమహి ధియోయోనః : ప్రచోదయాత్'. 'డా. విల్సన్ దీనికిట్లర్థమువ్రాసియున్నాడు-

''మమ్ము పవిత్రకర్మలలో ప్రవృత్తులజేయునట్టి యాదివ్యుడగు సవితృని మనోహరమగు ప్రకాశమును ధ్యానింతుము'' [3-62-10]

బృహస్పతి- లేక బ్రహ్మణస్పతి ఋగ్వేదములో నొక సామాన్య దేవత ; అయిన నుపనిషత్తులలో నరుదుగ నతడు 'బ్రహ్మన్' అను గొప్ప బిరుదును బడసియున్నాడు. అతడే బౌద్ధమతములో 'నుపకారీబ్రహ్మ' గను, పౌరాణిక జగత్తున రచయితా 'బ్రహ్మ'గను భావింపబడినాడు. వైదికబ్రహ్మ

విష్ణుపదుర్లు, గంగోత్రిచెంత సన్నగా ప్రవహించు పవిత్రగంగా జలములు సాగరసంగమా ప్రాంతమున విస్తీర్ణతను బొందినట్లు పౌరాణిక దేవత్రితయము గమిక్కిలి వ్యాప్తినిగాంచిరి.

ఋగ్వేదములో స్త్రీదేవతలను గురించి యున్ననో ఒక 'ఉషా', 'సరస్వతు'లే కలరు. 'సరస్వతి' తొలుత నదిగా వ్యవహారింపబడినట్టిది తరువాత వాణ్యభిమాని దేవతయైనది. 'ఉషస్సు' లేక ప్రభాతమును గురించిన వర్ణనముబోలు మధురమైన కవిత్వమెందును, నేరిపైన గురించియు వినను. ఆలకింపుడు–

20. 'మా ప్రార్థనలపైననురాగముగల ఓయుషామర సుందరీ! నీవెవరిపై దయజూపెదవు?'

21. వివిధవర్ణములతో ప్రకాశించుచున్న ఉషా, నీప్రభలు సుదూరము విస్తరిల్లినవి. నీయునికి యెద్ది చెప్పుమా?

22. ఓ ఆకాశపుత్రి! ఈ నివేదనముల స్వీకరించి మా సుఖములను చిరంతనము డునట్లొనర్పుము. [1-30]

7. యువతియగు నాకాశపుత్రి, శ్వేతాంబరధారిణియై విశ్వసౌభాగ్యమునకు స్వామినియైయున్నది. మాకామె ప్రకాశమునిచ్చుచున్నది. ఓ వినిర్మల ఉషా మాకిట ప్రకాశమిమ్ము.

8. ఏమార్గమున లెక్కకు మిక్కిలి ప్రభాతములు గడచెన్నవో, నేపథమున ననంతములగు ప్రభాతములు రాబోవునో అట్టి త్రోవలో తేజస్సంపన్న యగు నుష అంధకారమును బోద్రోలుచు, మృతప్రాయులై బడియున్న ప్రాణికోటిని తన యమృతమయహస్తముల దట్టుచు మేల్కొలుపుచున్నది.

10. ఉషోదయ మెప్పుడైనది. మరియు నెంతవరకగుచుండును. నేటి ప్రభాతమా గడచిన వాటికి తరువాతను, వచ్చునట్టిదిదీనిని వెంబడించునట్టిదిగ నున్నది. [2-113].

11. ఓ మంగళమగునుషా ! నీ తల్లి చేతులతో శృంగారింప బడి వధువువలె శోభాయమానవై గను పట్టుచున్నావు. ఈ క్రమ్మిన చీకటులను తొలగింపుము. నీకన్న నితరులెవ్వరు నీ పనిని చేయజాలరు. [1-123]

ప్రాచీన జాతులవారిలో నీయుష మిక్కిలి పేరెన్నిక గన్నది. యవన ప్రాంతములలో 'ఉషస్సు' 'ఇయోస్' [Eos] అనియు, లాటినులో 'అరోరా' [Aurora] యనియు పిలువబడినది. 'అర్జునీ' యను నది యవనుల భాషలో 'అర్జినోరిస్' [Argijnoris] గా నున్నది. 'వృసయా' గ్రీకుల [బ్రిసేయిస్] [Briseis] మరియు 'ధహనా', 'దఫనే' [Dophne] అయినవి. 'సరమ' గ్రీకుల 'హెలెనా' [Helena] అయినది.

'సరస్వతీ' యనునదొక నది. దీని తటమున నే ప్రాచీనార్యులు చిర మధివసించిరి. సహజముగా నాదేవి సూక్తముల దేవి కాదు. ఆమెయే పౌరాణిక యుగమున వాణ్యభిమాని దేవతగా మారినది. మును ముందీవిషయ ముల్లేఖింప బడును.

ఆదికాలమున నార్యులు ప్రకృతిని పరిచయమొనర్చుకొని నట్లెల్ల దాని గుణగణములను సహజసుందర కవితారూపమున గాన మొనర్పసాగిరను విషయముపై నుదహరింప బడిన వైదిక దేవతల వర్ణనలనుండి విద్వత్పూరిత లోకము గురుతింప గలదు. ఈ కల్పనలనుండి వారెంత సహజస్వభావులైనదియు, సదాచారులైనదియు సందేహింపక తెలియనగుచున్నది. ఈ సూక్తముల నుండి తెలియునదేమన నేలాటి క్రూరస్వభావము కల దేవతయు నటనభివర్ణింపబడలేదు. ఏలాటి హీనములును, నీచములు నగు మాటలకిందు నెడ మీయలేదు. ఈ సూక్తముల నుండి విశ్వవిస్తృతమగు నీతి ప్రకటిత మగుచున్నదని చెప్పుటలో నభ్యంతర మేమియు లేదు.

ఋగ్వేదములో నే దేవతను గురించిన పూజ కాని, మందిరము కాని, ఉపాసన కాని యున్నట్లుల్లేఖింప బడలేదు. దీనివలన గృహపతి తన యింటి లోనే యగ్ని కార్యముల జేయుచు, ధనధాన్యాధికముల వలనను, బంధు మిత్రాదుల వలనను సుఖ మొనగూర్చు నట్లా యా దేవతలను గీర్తించుచుండె

ననుట స్పష్టమగుచున్నది. నాటి ఋషులు సాంసారిక జీవనములు గడపుచు పశు, ధాన్య సంపదలతో దులదూగుచుండిరి. వారివి గొప్ప కుటుంబములుండెను. వల్లనియనాగరికులనుండి తమ జాతిని రక్షించుకొనుటకై వారు తమలో గల వైషమ్యముల మాటుటుంచి బాణ, బల్లెముల గొని శత్రువుల నెదిరించు చుండిరి.

ఇటులైనను యోధుడు, పురోహితుడు, కృషీవలుడు అను భేదము లేక ప్రతివాడును యీ ముగ్గురి గుణములను కలిగియుండెను. అయిన ఋగ్వేదపుటుత్తరకాలపు సూక్తములలో పురోహితులు పలుతావులందు వ్యవసాయ దృష్టి చేత పౌరోహిత్యమును నడపుచు దక్షిణల గొనిన యుదాహరణములు పెక్కులు గలవు. వీరిని గురించి ముందు వివరింపబడును. కొన్ని కుటుంబముల వారు సూక్త మంత్రముల ద్రష్టారలుగ నగుపించుచున్నారు.

ఈ ఋషులలో వశిష్ఠ విశ్వామిత్రు లుత్తములు. వీరిని గురించిన యనేక గాథలను డా. మ్యూర్ తన 'సంస్కృత్ టెక్స్ట్స్' అను గ్రంథమున సంగ్రహపరచి యున్నాడు. వీరుభయులకును విద్వేష ముండినది. వశిష్ఠు డేటికో పోయినప్పు డతని యజమానుడగు సుదాసుని యజ్ఞమును విశ్వామిత్రుడు చేయించెను. వశిష్ఠుని శిష్యులీ సంగతి దెలిసి విశ్వామిత్రుని తూల నాడి, తమ గురువుగారి కెరిగించిరి. విశ్వామిత్రుడు రాజర్షియై బ్రహ్మర్షి గా మారుటయు, భృగువంశ పక్షపాతి యగుటయు వీరి ద్వేషమునకు గారణమై యున్నది. ఋగ్వేదములో మం 3 సూ 53 లో వశిష్ఠు నిట్లు దూలనాడిరో కొంత యాలకింపుడు.

“నాశమొనర్చువాని శక్తి గోచరము కాదు. ఋషులను జనులు పశులవలె బిక్కరించి చూచెదరు. బుద్ధిమంతులు పెద్దలను దూషించుటకై సిద్ధపడరు. వారు గుఱ్ఱముల ముందు గాడిదలను సాగనివ్వరు.” [23]

“ఈ భారతీయులు (వాశిష్ఠులతో) కలిసి మెలసి యుండు టెరుగరు. ద్వేష మొనర్ప నేర్చియున్నారు. వారు తమ శత్రువుల యెదుట గుఱ్ఱముల నుఱికింప జాలుదురు. ధనస్సుల బూని యుద్ధమొనర్తురు.” [24]

వశిష్ఠుడు మం 7 సూ 104 లో ''సోమదుష్టులకు మేలు కలుగదు. ఏలన వారు తమ సామర్థ్యమును వృథాపుత్తురు. అది యీ యనృతవాదుల నష్టపరచని. మేముభయులము ఇంద్రుని యధీనము'' అని కువాచ్యములకు బదులిచ్చి యున్నాడు. [13]

''నే నాతుధానుడ నే నైయుండిన లేక నెవరికైనను దుఃఖము కలిగించి యుండిన నిప్పుడే చత్తును గాక. అట్లుగాక నెవడేని నన్నాతుధానుడని యనృతము లాడియుండిన వాడే తన బంధువుల నడిమినుండి విడి వడి పోవు గాక. [15]

''నేనాతుధానుడ గానప్పుడు నన్ను నిందించిన వానిపై ఇంద్రుని వజ్రాయుధము పడుగాక'' [16]

వేదకాలములో జరిగిన యీ విద్వేషమునకు పురాణములలో వన్నె బెట్టబడినది. పురాణ గాథలలో క్షత్రియుడగు విశ్వామిత్రుని బ్రాహ్మణుడైనట్లు చెప్పబడినది. అయిన ఋగ్వేదములో బ్రాహ్మణుడనికాని, క్షత్రియుడనికాని చెప్పబడలేదు. మొదలితడు యోధుడగు ఋషియై తరువాత పురోహితుడగు ఋషియైనట్లభివర్ణితము. ఋగ్వేదములోగల విశ్వామిత్రుని పెక్కు సూక్తులలో ఆధునిక బ్రాహ్మణములలోని సావిత్రీసూక్తము- గాయత్రి- యొకటైయున్నది. అతడు క్షత్రియులలో పుట్టెనని తలచి మహాభారత, హరివంశ, విష్ణు పురాణములలో బ్రాహ్మణుడుగ మారిన యద్భుతకథలు వ్రాయ బడినవి. ఇదిగాక హరిశ్చంద్రుని కథలో నితడు కోపి, క్రూరుడు, నిష్ఠురవాది, లోభియునగు ఋషిగా వర్ణింప బడియున్నాడు.

త్రిశంకుడను రాజు భౌతిక శరీరముతో స్వర్గమును చేరదలచి వశిష్ఠునితో చెప్పికొనెను. అందులకు వశిష్ఠుడు అట్లుజరుగుట సంభవమని పలుకగా విశ్వామిత్రుడు తప్పక జరుగునని మాటయిచ్చెను. ఈ మాటకు వశిష్ఠుడు కోపగించుకొని యతనిని చండాలునిగ చేసివైచెను. అయినను విశ్వామిత్రుడు యాగముచేసి యతనిని స్వర్గమునకు బంపెను. ఇంద్రుడతనిని స్వర్గమునుండి గెంటివైచెను. అదిచూచి విశ్వామిత్రుడతనినచటనే నిలిపి యితనికై ప్రత్యే

కముగ స్వర్గమును సృజింప మొదలిడెను. ఇది పౌరాణిక గాథ. ఇదేవిధముగ పెక్కు కథలల్లబడినవి. ఇట్టి కథలలో కాల క్రమముగూడ పాటింపబడలేదు. అనేకతరముల వరకు వసిష్ట విశ్వామిత్రుల వంశములవారు కలహించుచునే యుండిరి.

ఋగ్వేదపు 9వ మండలములోని ఋషియగు నంగిరుని గురించి విష్ణు పురాణము [మం 4. 2. 2.] లో నభాగునకు నాభాగుడు, అతని కంబరీషుడు, అతని యందు విరూపుడు, ఇతనికి పృశదశ్వుడు, ఈ పృషదశ్వునకు రథీతరుడు కలిగిరి. ఇదిక్షత్రియులుగ మారిన యంగిర వంశము.

వాసుదేవ, భారద్వాజాదులు మత్స్య పురాణము [అ 132] లో బ్రాహ్మణులుగ మారిన నంగిర వంశములోని వారని వివరింపబడెను.

కృత్సమదుడు మొదట అంగిర వంశమున నుండి తరువాత భృగు వంశము లోనికి మారెనని సాయణుల మతమైయున్నది. అయిన విష్ణు, వాయు పురాణములలో గృత్సమదుడు సేనకు పితయైనట్లును, వర్ణవ్యవస్థల జేసినట్లును వ్రాయబడినది [వి.4-8]

కణ్వుని గురించి విష్ణుపురాణములో [4-19]ను, భాగవతములోను [4-20] గురుసంతానమని వ్రాయబడినది. వీరు క్షత్రియులైనను బ్రాహ్మణులుగ నెంచబడు చుండిరి. అజమీఢునినుండి కణ్వుడు, అతనికి మేధాతిథి జన్మించిరి. వీరినుండి కణ్వనయ [కాన్యకుబ్జ] బ్రాహ్మణులు గలిగిరి. [వి. పు. 4-19]

విష్ణుపురాణములోన త్రిఋషి పురూరవసుని పితామహుడుగ పేర్కొనబడెను [వి. పు. 4-6] మత్స్య పురాణము [అ 132] లో 91 సూక్తకారుల వర్ణన కలదు. అయిన నాధునిక పురాణములలోని వర్ణనలు నిజమున కంతప్రామాణికములైతే, వాటిపైననే యధార పడవలసినంత స్థితిలో లేవని చెప్పవచ్చును. పురాణములు ఋషులను ముత్తెగలుగ విభాగించినవి:- దేవర్షులు- నారదాదులు. బ్రహ్మర్షులు- వశిష్టాదులు, రాజర్షులు- జనకాదులు, అయిన వేద ఋషులే విభాగమునకు వేరుగనుండిరి. ఆ కాలమున

నీ శ్రేణు లేక్పడనేలేదు. ఇట్టివర్ణనల మూలమునసే ఋగ్వేదము నందలి ఈ విషయములను బడయ గలుగు చున్నాము.

1. నదులు :- సుమారిరువదైదు కలవు. వీటిలో మూటిని వదలిన తక్కినవి సింధునది శాఖలే. 1. వితస్థ 2. అసిక్న (చంద్రభాగ) 3. ఉప రూష్ణి [రావి] 4. విపాట 5. శుతద్రీ [సతలజ] 6. కుభా 7. సువాస్తు 8. క్రము 9. గోమతి 10. గంగ. 11. జమున 22. సరస్వతి 13. సింధు 14. దృషద్వతి 15. రసా 16. సరయూ 17. అంజసి 18. హులిసీ 19. వీరపత్ని 20. సుశోభా 21. మరుద్వృధా 22. అర్జికీయా [విపాశ] 23. తృష్టామా 24. సుసర్తు 25. శ్వేతి 26. మేహత్నులు.

2. పర్వతములు- 1. హిమవంతము [హిమాలయము] మూజవ తము [సోమలత పుట్టుచోటు. కాబూలు చెంత కాశ్మీరమునకు నైఋతిలో గలదు] 3. త్రికకుత్ 4. నావాప్రభంశనము.

3—

4— పశువులు- సింహ, గజ, వృక, వరాహ, మహిష, ఋక్ష, వానర మేషాజనులును, గోగార్ధ భశ్వాకోష్ట్రములను గురించియు.

5— పక్షులు- హంస, క్రౌంచ, చక్రవాక, మయూరీ ప్రభత్పము లును.

6.— ఖనిజములు బంగారు, వెండి, ఇనుము మున్న గునవి.

7— మనుజాతివర్గములు :- గాంధారులు, మూజవతులు. పంచవర్గి యులు, పంచజనులు, పూరవులు, తుర్వసులు, యదు వంశీయులు, అనవులు, దుహ్యవులు, మాత్స్యులు, సృంజయులు, ఉశీనరులు, చేదీయులు, క్రివ యులు, భారతులు, క్రీవయులు.

8— అభరణములు :- కటక, కుండల గ్రైవేయ, నూపురాదులు.

ఋగ్వేదభాష్యమును రచించిన సాయణాచార్యుల తరువాత దయా నంద సరస్వతీ భాష్య మెన్నతగినది. ఇతడు సంస్కృతమున నపార

పాండిత్యమును గడించి, వైజ్ఞానిక దృష్టితో వేదముల దిలకించి బ్రాహ్మణాది ముతావలంబియై, వేదకాలమును 196 కోట్ల 8 లక్షల 52 వేల 9 వందల 84 సంవత్సరము లని [తనకాలమునకు] చెప్పియున్నాను. ఇది సృష్ట్యాది కాలమని ఇతని యభిప్రాయము.

ఇతని యభిప్రాయ ప్రకారము ఋగ్వేదవిషయ, స్థలములను గురించి సంకేత మాత్రముగ నిచట వివరింప బడుచున్నది.

బ్రహ్మవిద్యా, ధర్మాదికములు— 1. 6. 15. 5, 1. 2. 7. 5. 8. 8. 49. 2-3-4,

సృష్టివిద్యా— 8. 7. 17, 8. 7. 3,
పృథివ్యాదుల పరిభ్రమణము :— 8. 2. 10. 1, 4. 13, 3,
గణితము— 8. 7. 18. 3,
ఈశ్వరస్తుతి— 1. 3. 18. 2,
ఉపాసనము— 4. 4. 24. 1, 1, 1. 11. 1,
ముక్తి— 8. 2. 1. 1,

వైమానిక విజ్ఞానము— 1. 8. 8. 3, 4, 1. 8. 8. 5, 1. 8. 9. 1. 1 3. 4. 1, 1. 3. 5. 7, 1. 3. 34. 7, 1. 6, 9. 4, 1. 3. 34. 7, 2. 3. 23. 47. 2. 3. 24. 48.

తారవిద్య— 1. 8. 21. 10,
పునర్జన్మము— 8. 1. 23. 6—7,
నియోగము— 7. 8. 18. 2. 10. 18. 8. 8. 5. 27. 20,
రాజధర్మములు— 3. 2, 24. 6, 1. 3. 18. 2,

చాలామట్టుకు ప్రాచీనర్వాచీన భాష్యకారులను దయానందుడు విమర్శించెను. ఇట్టి భాష్య కారులలో సాయణాచార్యులు, మహీధరుడు ముఖ్యులు. ఆయన శతపథాదిక బ్రాహ్మణముల విషయమున దయానందుడు మౌనము వహించుటాశ్చర్యముగ నున్నది.

యజుస్సామాథర్వణములు

మహీధర సాయణాదులు యజుర్వేదమును సంపూర్ణ యజ్ఞాధారమని స్వీకరించిరి. ఋగ్వేదములో నందందు లభించు వివిధ నామములు విభిన్న యజ్ఞకర్తల నామములై యున్నవి. అధ్వర్యునకు యజ్ఞములో భూమిని గొలుచుట, యజ్ఞకుండమును నిర్మించుట, జలకాష్ఠముల సంగ్రహమొనర్చుటలు విధియై యున్నది. ఉద్గాత పాడుచుండెను. వీరిని ఋగ్వేదములో "యజుష్", "సామన్" అను పేళ్లతో బిలచిరి. ఈ మాటలను వివరించు సూక్తులు గల ఋగ్వేదభాగము తరువాతిది. అంతకు ముందున్న నాగరకతనే యవి ప్రకటించుట సహజము. కావుననే ఇంద్ర, మిత్రావరుణోపాదుల వర్ణనలు దీనిలో గానగును.

కృష్ణయజుర్వేదము, తిత్తిరిపేరున తైత్తిరీయ సంహితయన బరగును. ఈ వేదపుటాత్రేయుని ప్రత్యను క్రమణికలో "నీవేదము వైశంపాయను నుండి యాస్కునకును, నతనినుండి తిత్తిరికి, తిత్తిరినుండి యూఖునకు నతని నుండియాత్రేయునకు ప్రాప్తమైనది." ఈ పరంపరను వర్ణించు యజుర్వేద ప్రతి మూలప్రతి కాదని మాయభిప్రాయమై యున్నది.

శుక్ల యజుర్వేదము యాజ్ఞవల్క్య వాజసనేయనామముతో 'వాజసనేయ సంహిత' యనబడును. యాజ్ఞవల్క్యుడు విదేహరాజగు జనకుని సభలో ప్రసిద్ధ పురోహితుడుగ నుండెను. ఇతడే తన పేరిట నొక శాఖను విస్తరిల్ల జేసెను.

యజుర్వేదపు రెండు ప్రతులలో కృష్ణయజుర్వేదమున యజ్ఞ సంబంధము లగు మంత్రములు వ్యాఖ్యలతో వివరింప బడినవి. యజ్ఞావశ్యకములగు వర్ణనలును, రెండవదానిలో — శుక్లయజుర్వేదమున- కేవల మంత్రములును, వాటికి సంబంధించిన వ్యాఖ్య వర్ణనాదికములు ప్రత్యేకమగు బ్రాహ్మణమున వివరింపబడినవి. ఈ బ్రాహ్మణమును 'శతపథ' బ్రాహ్మణమందురు. దీనివలన యజుర్వేదపు పూర్వాచార పద్ధతిలో యజ్ఞప్రియుడగు యాజ్ఞవల్క్యుడొక క్రొత్త పరిశోధనజేసి పరివర్తనామూలమున నూతన సాంప్రదాయము నొకదాని నెలకొల్పెనను విషయము తెలియుచున్నది.

శుక్లయజుర్వేదములో 40, కృష్ణయజుర్వేదములో 18 అధ్యాయములు లున్నవి. శతపథ బ్రాహ్మణములో నా 18 అధ్యాయముల మంత్రములు 9 ఖండములలో సంపూర్ణమైనర్పబడి యథాక్రమముగ టిప్పణములీయబడినవి. ప్రాచీన కృష్ణయజుర్వేదపు యీ 18 యధ్యాయములను యాజ్ఞవల్క్యుడుద్ధరించి సంకలన, సంస్కారములజేసెను. తక్కిన 7 అధ్యాయములు యాజ్ఞవల్క్యుని అనంతరమును సంకలితమగు చుండెనేమో, మరియు కడపటి 15 అధ్యాయములు చీలి పరిశిష్టములను పేళ్ళతో తరువాత ప్రసిద్ధములైనవి.

యజుర్వేదమున 101 శాఖలు గలవు. ఈ శాఖలు శైలి, అధ్యాపన, దేశభేద కారణమున నైనవి. వీనిలో చాలా విలుప్తమైనవి, గురువు నుండి నేర్చినవిద్యను శిష్యుడు తన దేశమున తన శిష్యులకు బోధించినప్పుడు గలిగిన భేదములను పాటింపక నదేరూఢిగాగా నాశాఖ కాతని పేరీయ బడెను. కొన్ని శాఖలలో పరస్పరము భేదమేర్పడి పైజెప్పినట్లు యజుర్వేదము రెండు పేళ్లను కలిగియున్నది. శుక్ల [శ్వేత] యజుర్వేదపు వాజసనే యీ సంహితచాలా ప్రసిద్ధమైనది. వాంసనేయీఋషి వివిధ దేశముల 18 గురు శిష్యులకు యజుర్వేదమును బోధించెను. ఆ పదునెనమండ్రుగురి పేరిట 18 శాఖలైనవి. శాఖా భాష్యకారులు వీటి నూతగా గొని మూల యజుర్వేదపు శుద్ధస్వరూపమున పరిగ్రహించిరి. ఈ శాఖను సంబంధించిన బ్రాహ్మణముపలబ్ధము.

షడశీతిః శాఖా యజుర్వేదస్య చరణవ్యూహః

సామవేదమునకు సంబంధించిన విశేషమేమియును చిక్కుటలేదు. కొన్ని ఋచలను వదలిన తక్కినవన్ని ఋగ్వేదములో లభించును. ఆ మిగిలిన ఋచలు గూడ ఋగ్వేదములోనివే నేమో? బహుశః ఇప్పుడవి విస్మరింపబడినవి. సామవేదము ఋగ్వేదమునుండి గాయనమునకై స్వరతాళబద్ధముగ జేయబడి, సంగ్రహింపబడినది. దీనికన్న వేరు కారణమేదియు గోచరింపదు. ఈ భేదములోని గొన్ని మంత్రములు యజుర్వేదమునను అథర్వణ వేదమునను గానబడును.

అథర్వణవేదము కేవలమాధునికము. మనుస్మృత్యాదులు మూడు వేదములను మాత్ర ముదాహరించును. కౌషీతకి 6. 10. ఐతరేయ బ్రాహ్మణము 5-32, శతపథ బ్రాహ్మణము 11. 5. 8, 14. 6. 10.6, ఛాందోగ్యోపనిషత్ 4. 17, ఐతరేయారణ్యకము 3.2.3, బృహదారణ్యకము 1. 5 లో మూడు వేదముల నామములుల్లేఖింపబడి, యిది 'అథర్వాంగిరేతిహాస'మని లెక్కింపబడినది. ఈ గ్రంథమును వేదమనుటకు దీనికి సంబంధించిన బ్రాహ్మణోపనిషత్తులలోనే యాధారములు కలవు. పైజూపిన యాధారముల తోడ్పాటుతో క్రీ. పూ. 1500 ముందీ గ్రంథము అథర్వాంగిరేతిహాస రూపమున ప్రకటనమగుచుండినది. అప్పుడప్పుడద్దానిని 'అథర్వణవేద'మని పిలుచుటకు పలువురు నిశ్చయించినను క్రీస్తు తరువాతను నదివేదమన బరగదయ్యె. 'గోపథ' బ్రాహ్మణము నాలుగవ వేదమావశ్యకమని తర్కముచే సిద్ధముచేయుచున్నది. అది 'శకటమునకు నాలుగు చక్రములుండును, పశువునకును నాలుగు కాళ్ళుండుటచే నది నడచును. ఇదేవిధమున యజ్ఞకర్మలును నాలుగు వేదములు లేనిది జరుపబడవు'. ఇట్లనుటచే'గోపథము' వరకును 'అథర్వణము' వేదముగా స్వీకరింపబడలేదని తెలియును. ఒకచో గోపథము అథర్వణమెట్లు వేదమైనదని ప్రశ్నించును.

అథర్వాంగిరుల నామవర్ణనాదికములు పురాణములలో మన కగుపడును. ఈ యుభయవిద్వాంసులు ఈ గ్రంథమును సంకలింత మొనర్చిరనుట పొసగుచున్నది. ఈ వేదములలో 20 కాండములున్నవి. వాటిలో 6 వేలఋచలుగలవు. దీని యారవయంశము గద్యమునను తక్కినదాని యారవ యంశము బహుశః ఋగ్వేదపు 10 వ మండల సూక్తములతో సరిపోలుచున్నది. 19 వ కాండ దానికి పూర్వపు 18 వ కాండకు పరిశిష్టమై యున్నది. 20 వ కాండ ఋగ్వేదపుటుద్ధరణమైయున్నది.

ఈ గ్రంథమెంత క్రొత్తదైనను, దీనిలో నొక ప్రబలమగు వైజ్ఞానిక వాదమును మనము గాంచెదము. అనేకముఖ్య విజ్ఞాన విషయములు దీనిలో మనకులభించును.

శ్వాసోచ్ఛ్వాస-విజ్ఞానము :—శ్వాసోచ్ఛ్వాసములు రెండును వాయువులు. పీల్చబడినది శ్వాస; ఇది బలమునిచ్చును. విడువబడినది యుచ్ఛ్వాస; ఇది దోషముల తొలగించును. ఈ రీతిగ దోషముల బోగొట్టి బలము కలిగింపబడుటచే ప్రాణులు జీవించును. ఋ. 10. 137. 2

నిర్మలవాయువు :—శుద్ధమగు వాయువు రుగ్ణతలను బోగొట్టుటలో దివ్యౌషధము. అది హృదయమునకును, మనసునకును శాంతి కలుగ జేయును. ఆనందోత్సాహములు దీనినుండియే సంప్రాప్తములు. దీన దీర్ఘాయువు గలుగును. ఋ. 10. 18. 1

దీర్ఘాయురహస్యము :—ఓ ప్రాణనీతీ! నేయిద్రావి, వెలుతురులోనుండి సూర్యుని దర్శించి మేము నిన్ను రక్షించెదము. మామనములు దీర్ఘ జీవితమునకై దృఢములౌగాక. ఋ. 10. 59. 5

దుగ్ధపానము :—అప్పుడే పితికిన ఆవుపాలు శ్రేష్ఠములు. వేడి యారని పాలు మిక్కిలి మంచివి. పగటి భోజనమున పెరుగు వాడుటయు, నుత్తమ పురుషార్థమును సాధించుటయు పురుషుని లక్షణములు.
ఋ. 10. 178. 2

దానము :—దుర్బలునకు, రోగికి, బిచ్చగానికి అన్నమిడువాడు నిజమగు భోక్త. అతని చెంతతగినంత ధాన్యముండి, యన్నమునకు గొరతలేక నాపదలనుండి రక్షించుచుండును. ఋ. 10. 117. 3

గుణత్రితయి :—మైత్రి, న్యాయము, వీర లక్షణములను మూడు గుణములును మనుష్యునకుండవలయును. ఋ. 10. 185. 1

దారిద్ర్యమును నశింపజేయుడు :—ఓ ధనహీన విరూప, కురూపీ, సదారోదన మొనర్చు దారిద్ర్యమా! నిర్జన పర్వతాగ్రమునకేగుము. అట్లు గానిచో వజ్రమునుబోలు దృఢమనస్సుగల పరాక్రమవంతుని సాయమున నిన్ను నశింపజేయుదుము. ఋ. 10. 175. 1

కర్మకుశలుడు దారిద్ర్యమును బోగొట్టును :— పనిలో నేర్పుగలవాడు దారిద్ర్య సముద్రము నవలీలగ దాటును. కావున కర్మ కుశలుడుగండు. ఋ. 10. 255. 3

ఇనుమును వాడుట :— ఇనుమునకు సంబంధించిన కర్మాగార ములు విరివిగా దేశమున స్థాపింపబడి పని జేయునప్పుడు ఐశ్వర్యమునకు శత్రువగు దారిద్ర్యము నీటిబుడగలవలె క్షణములో నశించును. ఋ. 10. 155. 4

ద్యూతపరిణామము :— నాభార్య నాకెప్పుడును శ్రమగలిగింపక తన బంధుజనులతో గూడ నన్ను ప్రేమించుచుండినది. నేనీజూదమువలన నామెను వదలవలసివచ్చెను. ఋ. 10. 34. 2

ద్యూతమెవని జ్ఞాన, ధనము లపహరించునో వాని యోషను నితరులు పభోగింతురు. తలిదండ్రు లన్నదమ్ములును వానిని గురించి తెలియదనియు, వానిని గట్టి గొంపొండనియు నందురు. ఋ. 10. 34. 4

ఈ పాచికలు నీచములైనప్పటికిని యుచ్చములె. చేతగాని వైనప్పటికిని బలవంతుల నోడించును. పలకపై విసరబడిన యీ పాచికలు నిప్పులవంటివి. చల్లగా నున్నప్పటికిని హృదయముల మాడ్చివేయును. ఋ. 10. 34. 9

ఒరుల ధనధాన్యములను, స్త్రీలను జూచి జూదరి సంతసించును. వాడు తొలుత తనకుగల సర్వస్వమును బోగొట్టుకొని యిపుడు చలిమంటల తోరాత్రుల బుచ్చును. ఋ. 10. 34. 11

పురుషార్థకర్మ :— ఈ లోకమున నెప్పుడు బని చేయుచు నూరేండ్లు జీవింపుము. ఇదే నీకొక మార్గము. కర్తవ్యపరాయణుడగు వానికి దోషములంటవు. య. 40. 2

ఈశ్వరునకు ప్రతిమ లేదు :— ఎవని నామము ప్రసిద్ధమైనదో వానికి ప్రతిమలేదు. య. 32. 3

వానికన్న ముందేదియులేదు. వాడేయన్ని భువనముల సృజించెను. వాడుబ్రజాపతి, ప్రజలగూడి యుండువాడు, షోడశకలాపూర్ణుడై మూడు తేజముల ధరించును. య. 32. 5

33 దేవతలు :—ఎవని దేహములో 33 దేవతలు వసింతురో వానిని బ్రహ్మజ్ఞానియే కనుగొనును. అ. 10. 7-27

రాష్ట్రమున వర్ణోన్నతి :—ఓ బ్రాహ్మణుడా, మారాజ్యము లో జ్ఞానులగు బ్రాహ్మణులును, శూరులగు క్షత్రియులు నుందురుగాక. సమృద్ధిగ పాలుపితుకు నావులును, చపలాశ్వములును, విదుషీమణులు నుండి, యజ్ఞకర్తలకు శూరులును, విజయులును, సభానురంజకులగు పుత్రులుందురు గాక. సకాలమున మేఘములు వర్షింపనిమ్ము; వనస్పతులు ఫలభరితములగు గాక. య. 22. 22

కర్ణవేధ :— అశ్వినీ కుమారులినుపసూదితో, బహు ప్రజా సూచకముగ, చెవులగుట్టినట్లే, నీవుగూడ గర్ణవేధ నొనర్పుము. అ. 6. 142

వాణిజ్యము :—దేవతలారా! మూలధనముతో ధనము నపేక్షించు నేను వ్యాపారమును జేయుచున్నాను. అదినాధనమును తరుగులేక పెంచుగాక. అ. 3. 15

నేను వ్యాపారము జేయునట్టి ధనమధికమగుట నాకిష్టము.

కపోతసందేశము :—సైగచేసి యొగుర వేయబడిన పావురము మాచెంతకు వచ్చినది. దీనిని సత్కరించి, మరలింపయత్నింతము. అ. 10. 1. 5. 1

పాలు, నేయి :—ఆవులనుండి పాలు బితికెదను. నేయి నుండి బలవర్ధకములగు రసముల సేకరింతును. పాలునేతులనుండి మా వీరులు దృఢపుష్టులౌదురుగాక, మాచెంత గొన్నియావులుండవలె. అ. 2. 26. 4

గృహస్థు :—మా యింటిలో పాలు, నేయి, ధాన్యములు, భార్య, వీరపురుషులు, రసములున్నవి. అ. 2. 16. 5

ఋణనింద :—ఇహపరలోకములలో నెవరికినీ మేము ఋణ పడకుందుము గాక. అ. 6. 117. 3

నౌకా వర్ణనము :—ఉత్తమరక్షా సాధనములుగలదియు, విస్తృతమును, నఖండమును, పూర్ణమును, సుఖప్రదమును, సుగమమును, దివ్యమును, అందమగు చుక్కానులుగలదియునగు నావపై మేమెక్కెదము. అ. 7. 6. (7) 3

కపోత సందేశము :—మాయింటిలో తప్పుదారులు ద్రొక్కని దివ్యమగు, పావురముండి మాసందేశముల గొంపోవుగాక. ఋ. 10.165.2

మంచి యుద్దేశములతో పావురమును బంపుడు. ప్రసన్నులై వరములగు సందేశముల బంపిన నది మాసందేహముల దీర్చును. ఋ. 10. 165. 5

సంయమము :—ఆచార్యుడు, రాష్ట్రపతి, సంయమము, బ్రహ్మచర్యములతో నుండుట మంచిది. సంయమియగు రాజే ఇంద్రుడన బరగును. అ. 11. 5. 67

రాజు బ్రహ్మచర్యము వలననే రాష్ట్రమును పాలించును. ఆచార్యుడు బ్రహ్మచర్య మూలముననే విద్యార్థులను బ్రహ్మచారులుగ జేయును. అ. 11, 5. [7]

బ్రహ్మచర్యముచేతను, తపస్సుచేతను దేవతలు మృత్యువును జయించిరి. అ. 11. 5. [7]

వివాహము :—ఓ తపోనిష్ఠ బ్రహ్మచారీ! నీ సుందర మూర్తిని నా మనము వరించినది. ఋ. 10. 183. 1

రక్షణోపాయములు:— జ్ఞానులారా! ఉత్తమ భాషణము లొసంగి జ్ఞాన, పురుషార్థముల విస్తరిల్లజేయుము. శత్రువులనుండి తప్పించునట్టి నౌకల సిద్ధపరచుము. అన్నమును, శస్త్రాస్త్రములను సిద్ధముగా నుంచుము. అఖండ గౌరవమును, సంగీత, దానరూప సత్కార్మలను పెంపుము.

ఋ. 10. 10. 1.

సేద్యము:— నాగలి నడుపుము! ఎడ్ల గట్టుము. భూమినిసిద్ధ పరచి బీజావాపనమును జేయుము. పండినధాన్యమును గోసి ఇచ్చి పుచ్చుకోలు జరుపుము, దీనివలన భరణపోషణములు జరుగును. ఋ. 10.101.3.

నూయి:— బొక్కెనలు, చేదుడు పాత్రలను చక్కగ నుంపుడు, చేత్రాడును గట్టిగా పేనుడు. బావిలోని మంచినీటిని చేదుకొనుడు.

ఋ. 10. 101. 5.

గోశాల:— అవులు శుభ్రమైనగాలిలో తిరుగనీ, తేటనీరు త్రావనీ, పుష్టికరములగు నోషధుల మెసవిబలముకలిగి మాకమృతోపములగు పాలుబిండనీ. ఋ. 10. 169. 1.

వీరలక్షణములు:— ఉత్తమవీరుడు శత్రువుల నోడించి యందరిచే మెప్పువడయును. కావున నందరు నట్టివీరులనే పొగడవలెను.

ఋ. 6. 45. 6.

నూలువడకుట:— నూలువడకి, వస్త్ర వేసి చిక్కువిదల్చి బట్ట నేయుడు. ఇది తేజోవంతుల మార్గము. ఋ. 10. 52. 6.

ఒకడు పడుగుల పరచనీ, ఇంకొకడు పేకలనల్లనీ. ఈ విధముగా నారబయుట వస్త్రముల నేయుదము. ఇవి గుంజలు, నేయుచోట నాటబడును. ఈ యందమైన నాళికలు, కదుర్లు నేతకు బనికివచ్చును.

ఋ. 10. 130. 2

రాజు :— ప్రగతిశీలరాష్ట్రముల కధిపతి యగుటవలన రాజు క్షాత్ర తేజమును గలవాడుగ నుండవలెను.

రాజసభ :— రాజా! నీవుదృఢముగ నీ శత్రువులను నశింపజేయుము. రాజ్యములో ప్రజలందరు సమితిగా చేర్పడి నిన్నుదిట్ట పరచెదరు.

శరీరదాహము :— జీవుడా! నీవిగతప్రాణమగు దేహమునకు సద్గతికలుగుటకై గార్హపత్యాహవనీయాగ్నులను రగులింతును. ఈ యుభయాగ్నులమూలమున పరలోకములోని యుత్తమగతిని పొందుదువుగాక.
అ. 18, 2, 56.

రాజ్యాభిషేక సమయమున నుపదేశము :— రాజా! నీకు స్వాగతము; రమ్ము, స్థిరముగ నుండుము, చపలుడవుగాకుము, ప్రజలునిన్నపేక్షింపనీ. నీచేరాష్ట్రమునకు భంగపాటు గలుగకుండు గాక.
ఋ. 10, 172, 1.

స్వరాజ్యము :— ఉదారులును, దూరదర్శులు నగు సజ్జనులు స్వరాజ్యవ్యవస్థజేయవలెను. ఋ. 5. 66, 6,

రాజునకు తగిన గుణములు :— వ్రతియు, సత్యవ్రతియు, తేజస్వియు, సుకర్మియు నగువాడే రాజుగావలెను. ఋ 8. 25, 8.

మూర్ఖుడు :— సభలలో నగ్రస్థానమును, నన్ని పనులలో ప్రతిష్ఠలగోరి బడయు వాడును, పాలుపితుకని యావువలె, కపటియై మిథ్యాజ్ఞానమున నితరుల మోసపుచ్చును. ఋ 10. 18. 5

పురుషునికన్న స్త్రీ శ్రేష్ఠురాలు :— అధిక సంఖ్యాకులగు పతివ్రతలు పురుషులకన్న దృఢవ్రతులును, ధర్మిష్ఠులుగ నున్నారు.
ఋ. 1. 69, 6

ఓ వధూరత్నమా ! నీ సుందర శరీర సౌభాగ్యమును ఋతుకాలిక సంయోగముచే సార్థక మొనర్పుము. నిన్ను నేమనసార ప్రేమింతును. నన్ను వివాహమాడి సంతానమును బడయుము. ఋ 10. 183. 20

వివాహమును గోరు స్త్రీలెందరో పురుషుల తీయని మాటలకు మోసపోయి వారియధీన లగుదురు. అయిన కుల స్త్రీ [భద్ర] సభలో తన పతిని వరించును. ఋ 10. 21. 12

పిండని యావులవలె నవివాహిత స్త్రీలు (కన్యాత్వము, కుమారావస్థ) ను త్యజించిరి. వీరు నూత్న జ్ఞానపూర్ణలై గర్భధారణ మొనర్తురు. ఋ 3. 55. 16

ఔషధములు :— మూడు యుగములకు ముందు దేవతలచే నుత్పన్నములగు నౌషధములు నూటయేడు జాతులకు సంబంధించినవిగ నున్నవి. ఋ10. 97. 2

'పరియగు వైద్యుడు రోగికి తగినట్లుగా మమ్ము నియోగించిన రుగ్మతను సమూలముగ బోకార్చి' యారోగ్య మొసగెదమని' యౌషధములు సోమరాజుతో ననుచున్నవి. ఋ 10. 97. 22

ఏక కాలమున నిద్దరు భార్యల నిషేధము :— రథమునకు గట్టబడిన గుఱ్ఱము రెండు నొగల నడుమ బిగింపబడి నకిలించురీతి యిద్దరు భార్యలు గలవాడు కష్టమనుభవించును. ఋ 10. 10. 11

అతిథి సత్కారము :— అతిథినివదలి భుజించువాడు ఇంటి లోని సుఖమును, పూర్ణత్వమును, రసమును, పరాక్రమమును, వృద్ధిని, ప్రజ, పశువులను, కీర్తి, శ్రీ జ్ఞానములను దినుచున్నాడు. అ 9. 6. 3.

అతిథి రాగా లేచి యెదురేగి, సంబోధించి 'మీరెటనుండి వచ్చితిరి? ఇదో యీ జలములు దప్పులు గండు, మీకు గావలసిన వస్తువును గొనుడు. మీకిష్టమైన దానినే జేయుదును' అన వలెను. అ 15. 11. 1—2.

గృహ వ్యవస్థ :— నేనిచట భద్రమగు నింటిని గట్టుదును. అది సురక్షితమై యుండుగాక. దానిలో శూరులు, నిరోగులమగు మేము వసింతుము. అ 3. 12.

ఈ యింటియందే యావులకును, గుఱ్ఱములకును స్థల మేర్పరచ బడును. ఈ గృహము క్షీరాన్న శోభితమై వర్ధిల్లనీ. అ. 3. 12.

ఈ యింట మిక్కిలి నేయి, ధాన్యముల గాదెలుండును. ఇట దూడలు, బాలురు గలసి యాడుదురు. మాపటికి గంతులు వైచుచు క్రొవ్వులింటికి వచ్చును. 3, 12.

వీరపురుషుడు :— ఓ మానవ హితైషీ! నీ బాహువులలో కల్యాణప్రదమగు ధనమున్నది. నీ యురముపై తేజము భాసిల్లును. కంధరములపై మాల, శస్త్రములలో తేజమొలుకును. పక్షులరెక్కలవలె నీ బాణములు శోభిల్లును. ఋ. 1, 116, 10.

వారు వాయువువలె బలిష్ఠులును, కవలపిల్లలవలె యొకేరకపు తొడవులు గలిగి యందమై పింగళ వర్ణాశ్వముల నెక్కువారును, నిష్పాపులును, శక్తియుతులును, స్వదేశ శస్త్రముల ధరించి ప్రాణము లర్పింప సిద్ధముగనున్నవీరులు గావున వీరాకాశ సదృశ విశాలురు, ఋ. 5. 5, 4.

ధనుర్యుద్ధము :— చేతికి గట్టబడిన [గోహ] చర్మము సర్పమువలె హస్తమును జుట్టుకొని యల్లె త్రాటి దెబ్బనుండి నా చేతిని గాపాడును. ఋ. 6, 75, 114.

మా రథముల నొగలు, చక్రములు, గుఱ్ఱములన్నియు భద్రములు. ఋ. 1, 38, 12,

వైద్యుడు :— సభలోని రాజులవలె వ్యవస్థా పూర్ణముగ నుంచబడిన యౌషధములు గలవాడే వైద్యుడు. ఋ. 10. 97. 6.

రక్షణోపాయములు:—జ్ఞానులారా! ఉత్తమ భాషణము లొసంగి జ్ఞాన, పురుషార్థముల విస్తరిల్లజేయుడు. శత్రువులనుండి తప్పించునట్టి నౌకల సిద్ధపరచుడు. అన్నమును, శస్త్రాస్త్రములను సిద్ధముగా నుంచుడు. అఖండ గౌరవమును, సంగీత, దానరూప సత్కర్మలను పెంపుడు.

ఋ. 10. 10. 1.

సేద్యము :— నాగలి నడుపుడు! ఎడ్ల గట్టుడు. భూమినిసిద్ధ పరచి బీజావాపనమును జేయుడు. పండినధాన్యమును గోసి ఇచ్చి పుచ్చు కోలు జరుపుడు, దీనివలన భరణపోషణములు జరుగును. ఋ. 10.101.3.

నూయి:— బొక్కెనలు, చేదుడు పాత్రలను చక్కగ నుంపుడు, చేత్రాడును గట్టిగా పేడుడు. బావిలోని మంచినీటిని చేదుకొనుడు.

ఋ. 10. 101. 5.

గోశాల :— ఆవులు శుభ్రమైనగాలిలో తిరుగనీ, తేటనీరు ద్రావనీ, పుష్టికరములగు నోషధుల మెసవిబలముకలిగి మాకమృతోపములను పాలుబిండనీ. ఋ. 10. 169. 1.

వీరలక్షణములు:—ఉత్తమవీరుడు శత్రువుల నోడించి యంద రిచే మెప్పువడయును. కావున నందరు నట్టివీరులనే పొగడవలెను.

ఋ. 6. 45. 6.

నూలువడకుట:—నూలువడకి, వన్నె వేసి చిక్కువిదల్చి బట్ట నేయుడు. ఇది తేజోవంతుల మార్గము. ఋ. 10. 52. 6.

ఒకడు పడుగుల పరచనీ, ఇంకొకడు పేకలనల్లనీ. ఈ విధముగా నారబయట వస్త్రముల నేయుదము. ఇవి గుంజలు, నేయుచోట నాటు బడును. ఈ యందమైన నాళికలు, కదుర్లు నేతకు బనికివచ్చును.

ఋ. 10. 130. 2

రాజు :— ప్రగతిశీలరాష్ట్రముల కధిపతి యగుటవలన రాజు క్షాత్ర తేజమును గలవాడుగ నుండవలెను.

రాజసభ:— రాజా! నీవుదృఢముగ నీ శత్రువులను నశింప జేయుము. రాజ్యములో ప్రజలందరు సమితిగా చేర్పడి నిన్నుదిట్ట పరచెదరు.

శరీరదాహము :— జీవుడా! నీవిగతప్రాణమగు దేహమునకు సద్గతికలుగుటకై గార్హపత్యాహవనీ యాగ్నులను రగులింతును. ఈ యుభయాగ్నులమూలమున పరలోకములోని యుత్తమగతిని పొందుదువుగాక.
అ. 18, 2, 56.

రాజ్యాభిషేక సమయమున నుపదేశము :— రాజా! నీకు స్వాగతము ; రమ్ము, స్థిరముగ నుండుము, చపలుడవుగాకుము, ప్రజలునిన్నపేక్షింపని. నీచేరాష్ట్రమునకు భంగపాటు గలుగకుండు గాక.
ఋ. 10, 172, 1.

స్వరాజ్యము :— ఉదారులును, దూరదర్శులు నగు సజ్జనులు స్వరాజ్యవ్యవస్థజేయవలెను. ఋ. 5. 66. 6,

రాజుకు తగిన గుణములు :— వ్రతియు, సత్యవ్రతియు, తేజస్వియు, సుకర్మియు నగువాడే రాజుగావలెను. ఋ 8. 25. 8.

మూర్ఖుడు :— సభలలో నగ్రస్థానమును, నన్ని పనులలో ప్రతిష్ఠలగోరి బడయు వాడును, పాలుపితుకని యావువలె, కపటియై మిథ్యాజ్ఞానమున నితరుల మోసపుచ్చును. ఋ 10. 18. 5

పురుషునికన్న స్త్రీ శ్రేష్ఠురాలు :— అధిక సంఖ్యాకులగు పతివ్రతలు పురుషులకన్న దృఢవ్రతులును, ధర్మిష్ఠులుగ నున్నారు.
ఋ. 1. 69. 6

స్త్రీలకు యజ్ఞాధికారము :— విద్వాంసులగు స్త్రీ పురుష లారా! ఒకే చిత్తమున యజ్ఞమొనర్చు స్త్రీ పురుషు లీశ్వరుని సన్నిధించేరి సుఖముగ నుందురు. ఋ. 8. 31. 5

మాంసాహారులకు శిక్ష :— గర్భము మొదలగు ప్రాణి మాంసమును దిని తన్ను బోషించుకొను వానిని, సాధువగు నావు పాలను దొంగిలించు వానిని ఖండింపవలెను. ఋ 10. 17. 16

జీవాత్మ పరమాత్మలు :— అభిన్నమై భిన్నమగురీతి, వృక్షముపైనున్న రెండుపక్షులలో నొకటి ఫలమనుభవించిన నింకొకటి యనుభవింపదు. ఋ 1. 164. 20

సృష్టిరచన :— అపుడీ స్థూల జగత్తులేదు. తన్మాత్రయు లేకుండినది. పరమాణుయుక్తమగు నాకాశమును లేదు. ఆ సమయ మెద్ది, యెట, దేనితో గప్పబడి యుండెను? ఎవని నాశ్రయించి యుండెను? ఋ 10. 128. 1

మృత్యువుగాని, యమరత్వముగాని, రాత్రిందివములుగాని లేకుండినవి; అయిన నేకైక శక్తియగు ప్రాగ్రూపమే యుండినది. దానికన్న భిన్నమైన దేదియు లేదు. ఋ 10. 189. 2

అప్పుడంధకార యుక్తమగు మూలప్రకృతి మాత్రముండి జగత్తంతయు నజ్ఞేయావస్థలో ప్రవాహ రూపమున నుండినది. తరువాత శూన్యముచే గూడిన ప్రకృతి ఆవరింపబడి, యయ్యుష్ణముచే నొక పదార్థ మేర్పడినది, 10. 119. 3

మనశ్శక్తి సంకల్పమున నీజగత్తు పుట్టినది. సత్, అసత్, చేతన, జడ, ఆత్మానాత్మలకు పరస్పర సంబధమున్నది. ఇట్టి జ్ఞానులు దెలిసిరి. 10, 129. 4

మూడును [జీవ, బ్రహ్మ, ప్రకృతులు] గలియుటచే నొకప్రకాశ మేర్పడెను. 10, 189, 5

ఈ గృహము గౌరవమును పెంచునట్టిదియు, భార్య యందుంటకు దగినట్టిదియు, సుఖమునిచ్చునదియు, గాలి వెలుగుల నిచ్చునదిగ నున్నది.
అ 3. 12.

మాతృభూమి :— సత్యము, వృద్ధి, న్యాయము, శక్తి, దక్షత, తపము, జ్ఞానము, యజ్ఞములను కనిమిడియు మమ్ములది కాలములయందు గని, కాపాడునట్టి మాతృభూమికి మేల్మిగుణములై యొప్పుగాక. అ 12. 1.

సమృద్ధములగు నదులు, జలాశయములు గలిగి మిక్కిలిగ వ్యవసాయయము జరుపబడుచు, జనులచే క్రిక్కిరిసి యున్న మాతృభూమి మమ్ము రక్షింపనీ.
అ 12. 1

వితంతు వివాహము :— ఓ పురుషుడా! ఈ స్త్రీ వివాహమును గోరి, సనాతన ధర్మమును పాలించుచు, నీచెంతకు వచ్చెను. దీనికి సంతాన, ధనముల నొసగుము.
అ. 18. 3. 1

ఓ పడుచా! నీవేల యీ మృతుడగుపతి చెంతపడి యున్నావు? ఇటునుండి లేచి జీవితులగు మనుష్యుల చెంతకేగుము. నీవు వరించుపతికి నింతే సంబంధముండినది.
అ. 18. 3. 2

మృతుడగు పతిసంబంధమును త్రెంపి జీవితురాలగు స్త్రీకి వివాహము గావింపబడినది. ఇదిచూచితిమి గాఢ శోకాంధకారముననున్న యీ స్త్రీని నేను పెండ్లాడితిని.
అ. 18. 3, 4.

పడతిపని :— అందమగు స్త్రీలందరు వచ్చియున్నారు. పడతీ లెమ్ము, బలమును పొంది యుత్తమ పత్నివి గమ్ము. ఉత్తమసంతానము గలదానవుగమ్ము. ఈ గృహ- యజ్ఞము నిన్ను క్రియించినది. కావున కడుపబ్బూని యింటి పనుల దీర్చుము.
అ. 11. 1. 5.

శుద్ధమును, గౌరవర్ణమును, పవిత్రతయు, పూజ్యభావములు గలిగి నీయింటి పనులలో దత్తచిత్తవుగమ్ము.

సీసపుగుండ్లు :— సీసమును వరుణుడాదేశించెను. దానిలో నగ్ని యుంకలదు. ఇంద్రుడా సీసమును నాకిచ్చెను. అది దొంగల నశింప జేయును. అ, 1. 16. 2.

ఈసీసము దొంగలను, శత్రువులను పారద్రోలును, పిశాచాది క్రూరజాతులదీనివలననే గెలుతును. అ.1.16.3.

మా ఆవులను, సత్రములను హింసింతువేని నిన్ను సీసపుగుండులతో గాయపరచెదము. ఇకమా వీరుల నెవరును నాశమొనర్పరు. అ. 1.16.4.

యుద్ధము :— శూరుడా! నీ బాహువులు బాణములుగను, పరాక్రమము ధనువుగ నున్నవి. కరవాలము, పరశువులాదిగాగల శస్త్రముల శత్రువులపై ప్రయోగింపుము. అ. 11-9 [11] 1.

మిత్రులారా! లెండు, తగినరీతి నాయత్తులుగండు. మిత్రులగువారిని రక్షింపుడు,

వీరులారా! లెండు, పగకట్టు నుపాయములనన్నిటిని గ్రహించి శత్రువులపై దండెత్తుడు. ముట్టడిని చాటుడు, అ 11-9. 2. 3.

శూరులారా! మీసేనాపతి పొరుచున్న శత్రుముఖ్యుల లెక్కిడి చంపెను. వీరిలో నొకరును మిగులలేదు. అ 11-9 [18] 2.

శత్రువుల గుండెలు జారనీ, ప్రాణములు లేచిపోనీ, ముఖములు వాడనీ, అయిన మాకు జయముచేకూరనీ, అ 11,9 [11] 2

ధైర్యము గలవారును, ముట్టడించు వారును, ప్రచండవీరులును, ధూమ్రాస్త్రమును ప్రయోగించువారును, శత్రువుల ఛిన్నాభిన్న మొనర్చు వారునుగల సైన్యము నాయత్తపరచుడు. అ 11. 9. 22.

ఓ సైనికులారా! రక్తపతాక నెగురవేయువారే విజయమును గాంతురని నే నెఱుంగుదును. అ 11, 10 (18) 2

కవచములు గలవారును, లేనివారును నగు శత్రువులు జచ్చి పడి యున్నారు. వారిని కుక్కలు దినుచున్నవి. అ 11. 10 (12) 24.

ధూమ్రమాస్త్రము :— మరుద్గణములారా! నలువైపుల నుండి మాపైబడుచున్న శత్రుసేనను చీకాకు పరచుడు. అ 3. 2. 5

క్షయకు సూర్యచికిత్స :— అంగముల శిథిలమొనర్చు క్షయ వ్యాధి తన విషమును పాదములు, జానువులు, శ్రోణులు, కుక్షి, కటి, మస్తక, కపాల హృదయాదులలో జేర్చును. అట్టి విషము సూర్యకిరణములచే నాశమొందును. అ 9. 8. (13)

క్షయరోగమా! నీ యన్నసెల్లెంద్రకు కఫకాసలతోడను, నత్తి యగు నుబ్బసముతో మరణ శయ్యపైనున్న వాని చెంతకేగుము. అ 5. 22. 12.

భయపడకుము, నీకు జావులేదు, నీకు దీర్ఘాయువు నిత్తును. నీ యంగమునుండి జ్వరమును బోద్రోలెదను. క్షయను నీనుండి తొలగ జేయుదును. అ 5. 30. 8.

రోహిణి (మందుదినుసు) గుణము :— విరిగిన యెముకను పొందించును. దీనివలన మాంసమజ్జలు నతుకుకొనును. అ 4. 22

కత్తిచే నరుకబడినను, జాతిచే నలిగినను, కుశలుడగు వానిచే రథము జోడింపబడినట్లు, అంగములు పరస్పర మతుకుకొనును. అ 4. 12 7.

రావిచెట్టు :— రావి యున్మాదమునకును, వాతమగు గాయమునకును— మేలైన మందు.— ఈ యౌషధము దీర్ఘాయువునిచ్చునని దేవత లందురు. అ. 6. 109. 1.

పృష్ణి (పృశ్ని) పర్ణి :— ఘాటగు నీ యౌషధము రోగ క్రిముల నశింపజేయును. అ. 2. 25, 1

శ్యామా—: ఈ వనస్పతి శరీరచ్ఛాయను చక్కదిద్దును. మిక్కిలి తెల్లకుష్ఠును బోగొట్టును. అ 2. 24. 4.

దశమూలములు :— సంధిరోగముల కుదుర్చును. అ 2.7.1

అపామార్గము :— ఆకలిదప్పులు లేకుండుట, ఇంద్రియములు క్షీణించుట, సంతానము లేకుండుట మున్నగాగల వ్యాధులపామార్గమున కుదురును. అ 4. 17. 6

కీటాణువులు:— నల్లప్రక్కలుగల నల్లని వన్నెగల కీటాణువుల నన్నిటిని నాశ మొనర్చును. 5. 23. 5

హాని కలుగజేయు రోగక్రిములన్నియు గ్రిందిభాగమున జీకటిలో నుండును. అ 2. 25. 5

బాధకలిగించునవియు, వడికించునవియు, విషయుక్తములునగు జంతువులు గొన్ని కన్నులకు కనిపించును. కొన్ని గనుపడవు. అ 5.23.9

కంటికగపడునట్టియు, గనపడనిట్టియు, భూమిపై బారాడునట్టియు, కపోలముపబుట్టునట్టి క్రిముల నాశ మొనర్చును. అ 2. 34. 2

పేగులలో, తలలో, ప్రక్కలలో నుండు క్రిములను నశింప జేయు దును. అ 2.32. 4.

మూడుతలలు, వీపులు గల పలువన్నెల క్రిముల నష్టమొనర్పవలెను. అ 5. 23. 9.

సూర్యు డుదయాస్తమయములందు క్రిముల నశింపజేయును. అ 2. 32. 1

నీ కనులు, ముక్కు, చెవులు, గదువ, తల. నాలుకల నుండియు, కంఠ శిరములు, అస్థిసంధులు, ప్రక్కయెముకలు, వెన్నెముక, హృదయము,

క్లోమము, పిత్తాశయము, ప్లీహ, యకృత్తు మున్నగు చోట్లనుండి సర్వ రోగముల దీసివేయుదును. అ 2. 33. 1. 2, 3.

వర్ణచికిత్స :— నీ పాండు రోగము (పసుపువన్నె గలిగి యుండుట), హృదయవేదన ఎఱుపువన్నెలలో సూర్యకిరణముల శోధించి శరీరముపై వైచుటచే దూరమగును. అ 1. 22. 1.

దీర్ఘాయువు ప్రాప్తించుటకు నిన్ను నలుప్రక్కల నెఱుపువన్నెచే గప్పివైతును, అ 1. 22. 2,

ఎఱుపు వన్నెనుండి సూర్య కిరణమును జొనిపి శరీరముపై వైచుట చేతను, నెఱ్ఱావు పాలు త్రావుటచేతను దీర్ఘాయువు గలుగును.
అ 1. 12. 3

మూత్రవ్యాధికి మందు :— శరకండ (?) మూత్రబంధమును విప్పి అధికముగ మూత్రమును వెడలజేయును. ఇది మాకు దెలియును.

మూత్రకోశమున శలాక వేయుట :— నీ మూత్రద్వారమును వెలువరింతును. చెఱువు కట్టవిప్పుటచే నీరు బారునట్లు నీ మూత్రము వెడలును. అ 1. 3. 7.

కుష్ఠువునకు చికిత్స :— రజనీ వనస్పతి, తెలుపు, నలుపు, మట్టి వన్నెలుగల కుష్ఠును బోగొట్టును.

బ్రాహ్మణావమానము :— 'ఉగ్రో రాజా మన్యమానో బ్రాహ్మణం యోజిఘత్సతి, పరాతత్సించ్యతే రాష్ట్రం బ్రాహ్మణోయత్ర జీయతే.' అ. 5. 19. 6

"తద్వై రాష్ట్రమాస్రవతి నావంభిన్నామి వోదకం। బ్రహ్మాణం యత్ర హింసంతి రాదాష్ట్రః హంతి దచ్ఛునా॥" అ 2, 19. 8

క్షురకర్మ:—ఈ సవితుడను నాయీ క్షురిక గొని వచ్చెను. వాడు శిఖ్రిముగ వేడినీళ్ళు గొనివచ్చియుండెన మొనర్చుగాక. అ, 6. 78. 1

క్షురిక వెంట్రుకల దీయనీ, వెంట్రుకల వేడినీట దడుపవలెను, దీనివలన బాలకులు దీర్ఘాయువులగుదురు.

ఉపనయనము:— ఈ మేఖలను గట్టిన యాచార్యుని దివ్యశాసనము ననుసరింతుము. అదే మమ్ము బంధనమునుండి ముక్తులజేయును. అ 6, 133. 1

ఈ మేఖలను ధరించి శ్రద్ధ, తపస్సు, అప్తవచనములచే మతి, మేధల ధరింతుము, మాకు దానివలన తపోదమములు కలుగును, అ. 6, 133 4

వస్త్రముల నేయుట:— పలువన్నెల దారములతో రూపరులగు నిద్దరాడువారు 6 పడుగు గుంజల చెంతకు వచ్చిరి. ఆ గుంజలకు జుట్టబడిన యొక దారము నొకతె లాగగా నింకొకతె జేర్చును. వారిలో నెవరును పనిని జెడుపరు. అ 10. 1. 43

ఈ వస్త్రములోని రౌాత్రప్రోతములగుతీవలు, అంచులు, ఫణలద్వారా అందముగా నేయబడినవి. అ 14. 2. 51

మనస్విజనులు సీసపుయంత్రముచే పడుగుదారముల బరచి మనస్సుతో వస్త్రముల నేయుదురు. య. 19 8

రాజ్యవ్యవస్థ:— సృష్ట్యాదిలో రాజులేని ప్రజాశక్తి మాత్రమే యుండినది. ఇట్టియరాజకస్థితిని జూచి యందరును భయపడి యింకెంత కాలమట్లుండునో యని తలచిరి.

ఈ ప్రజాశక్తి విజృంభించి గృహపతులలోనికి మారినది. అనగా వేరువేరు మనుష్యులయొక్క వ్యవస్థిత కుటుంబము లేర్పడెను.

ఇట్టిప్రజాశక్తియు విజృంభించి సభారూపమున పరిణతిం జెందినది. సభలో ప్రవిష్టుడగు వానిని సభ్యుడనుమండిరి.

ఆ ప్రజాశక్తియు సత్యాక్రాంతమై సమితిగా మారినది [ఎన్నికల సభ], దాని సదస్యులు సామిత్యులన బరగిరి.

అట్టి ప్రజాశక్తియు మిారి యా మంత్రిణ [మంత్రిమండలము] సుగ మారినది. దీనిసభ్యులు మంత్రులైరి.
అ. 8. 10. 1-2. 1. 89- 10. 11. 12- 13.

తరువాత రాజేర్పడెను. ఇతడందరని రంజింపజేయు వాడగుట 'రాజ'ని పిలువబడెను. అ 15. 9. 3.

జాతకర్మ :— బిడ్డలగను పడతి తనయంగముల కోమలములగు నట్లు జేసికొనవలెను. మేమామెకు పురుటింటి నేర్పాటు చేసెదము, బాలింత రాలా ప్రసన్నపుగమ్ము. అ. 1. 11. 3.

ఓ స్త్రీ? నేను నీగర్భమార్గమును, యోనిని, దాని చెంతగల నాడులను విస్తరిల్ల జేయుదును. ఇట్లు జేయుటవలన గర్భమవలీలగా వెలికివచ్చును. అప్పుడునేను మావి [జరాయువు] నుండి కోమలుడగు బాలుని, తల్లిని వేఱపరతును. అ 10. 11. 6.

అన్న ప్రాశనము :— బాలకా! మధురములై, రుచ్యములగు యవలు, బియ్యము నీకు బలమునిచ్చి కల్యాణ ప్రదములగు గాక, ఇవి క్షయను గలిగింపవు. అ 8, 2. 18.

బలిష్ఠములగు తొడలుగల జాణా! సరియగురీతిని గర్భము ధరింపుము. పుష్టిదాత రజోవీర్యము నీ గర్భమునకు బలమొసగనీ. అ 5. 25. 3

ప్రాణాపానములు నీ గర్భమునకు బలమొసగనీ, సత్పురుషులు, విద్వాంసులు నీ గర్భమును పుష్టికరింపనీ. ఇంద్రాగ్నులు నీ గర్భమునకు బలమొసగనీ. అ 6. 17. 4

రాజగు వరుణుడు దివ్యౌషధము నెఱుగును. నీవాగర్భకారణౌషధమును త్రావుము. అ 5. 15. 6

పుంసవనము :—ఓ యువతీ! నీవే కారణమున వంధ్యవైతివో దానిని మేము నీనుండి తొలగించుచున్నాము. అ 3. 23. 1

నేను పుంసవనమొనర్తును. దాన నీ గర్భము యోనిగతమగును.
అ 3. 32. 5

పుంసవన మొనర్పబడినది. శమీ, అశ్వత్థములీయబడినవి. దీనికి మరల నివి ప్రాపించును. అ 6. 11. 1

నిన్ను కేవలము గృహకృత్యములకై సుప్రసిద్ధులును, ఉదార హృదయులగువారు నాకొసంగియున్నారు.

సౌభాగ్యమునకై నిన్ను చేబట్టుచున్నాను. నీవు నాతో వృద్ధాప్యము వరకుందుము. అ 14. 1. 5

వీరత్వమునకు లోటు లేనిదియు, ధనప్రాప్తి యగునట్టియు మార్గమున మేము నడచెదము. అ 14. 2. 8

ప్రియమగు చూపులుగలదానా! నీవు పతికి రతీ సమానవును, సుఖదాయినివి, కార్యనిపుణవు, సేవా పరాయణవు, నియమ పాలన మొనర్చుదానవు, వీర పుత్రుల నొసగుదానవు, మరదులయెడ ననురాగము గలదానవు గమ్ము.

గర్భాధానము :—పుత్రులగోరు స్త్రీ తన పతివలన, ఈశ్వర కృపచే, పుత్రుని గాంచును. అ 6. 81. 3

పురుష జననేంద్రియము గర్భమున వీర్యధారణ మొనర్పజేయును. ఈ యింద్రియము మేరుదండ మస్తిష్కాంగములచే సంగ్రహింపబడిన వీర్యమును, బాణమును రెక్కవలె, యోనిలో విసరును.

కన్యాదానము :—వరుడా! ఈ వధువు నీ కులమును రక్షించును, దీనిని నీకై యొసగుచున్నాను. ఈమె యిప్పటికిని తలిదండ్రులలో నుండి స్వబుద్ధితో సత్తమ వినయముల గనుగొననీ. అ 1. 14. 3

పత్నికిగలపని :—సౌభాగ్యవతులందరు వచ్చి యున్నారు. పడతీలెమ్ము, బలము పొందుము. పతికి నుత్తమ పత్నివై పుత్రవతివిగమ్ము. యజ్ఞము లొనర్పుము. కడువలతో నీరు దెమ్ము. అ 12. 1. 14

మీరుభయులిట నుండుడు. వేరుబడకుడు. పుత్రులు, స్త్రీలతో గలిసియాడుచు మీయుత్తమ గృహమున దీర్ఘకాలము వరకానంద మనుభవింపుడు. అ 14. 1. 22

బలవంతుడగు సముద్రుడు నదీ సామ్రాజ్యము నేర్పరచినట్లు నీవును పతిగృహమునకు జని సమ్రాటుని పత్నివిగమ్ము. అ 140. 1. 43

నీ మామ, బావ, మరది, అత్తలతో మహారాణి వలె నుండుము.
అ 14. 1. 44

వేదకాల సామాజిక జీవనము

వేదకాలము క్రీ. పూ. 8000 సం॥లై యుండునని పూర్వపు టధ్యాయములలో తెలుపనైనది. అయిన నీకాలములో నార్యుల సాంఘిక దశ ఎట్టిదిగానుండెననుట తెలియదగినది. మనము ఋగ్వేదపు హిమాగమ పూర్వకాలమును బాగుగ తెలిసికొనజాలనప్పటికిని, హిమాగమానంతరము భారతదేశమున జరిగిన యనేకవిషయముల గురించి యూహింపగలము.

వైదిక కాలములలో వివాహసంబంధములు యావావస్థలో నేర్పడి ఆజీవ పరియంతముండెడివి. 'వివాహ' మను శబ్దముగాని, 'కన్యాదానము' గాని లేకుండినవి. కన్యాదానమునకు సంబంధించిన యేకైకమంత్రి మథర్వణవేదమున ఆధునికమైనది-దొరకుచున్నది. పత్యనంతర మితరపురుషునితో పూర్వసంబంధమునకువలెనే పొందుబాటు జరుగుచుండెను. ఆడుబిడ్డలు తల్లి వంశమున లెక్కకురాకుండిరి; వారు తల్లికి వారసులుగకూడ కాజాలకుండిరి. తండ్రియే కుటుంబమునకు రక్షకుడు, పాలకుడుగనుండెను. తల్లిపై కొడుకులకు దాయాత్వముండి, యామె సంపత్తియైయుండిరి. జాతి వర్ణ

భేదములా కాలమున - ఋగ్వేదకాలమున లేకుండెను. కుటుంబమునకుండి, తండ్రియే వాటికి ముఖ్యుడుగనో, లేక గృహపతిగనో యగుచుండెను.

పశుపక్ష్యాదుల గుర్తించి, వాటిని మచ్చికచేసికొనువిషయ మిదివరకే వ్రాయబడినది. శిల్పమున, నిల్లు, గ్రామము - పత్తనముల బెంచుట, బాటలు, బావులు, పురోద్యానముల వెలయించుట, పడవల నుపయోగించుట, దారము తీయుట, వస్త్రపరిశ్రమ, ఉన్నిపరిశ్రమ, చర్మాంబరనిర్మాణము; వన్నెలు వేయుట మరియు కలపపనిని యార్యులు మిక్కిలి నేర్పుతో చేయ గలిగియుండిరి.

వ్యవసాయము వారిముఖ్యవృత్తియగుటచే నాగలి, బండి, గాను [చక్రము], నొగ, కాని మున్నగు పనిముట్లనుగురించి పదేపదే వ్రాయబడినది. కులపతులనేకులు తమ పరివారసమేతముగా పచ్చికబయళ్ళ నెమకుచు భారతమున సాగిపోవుచుండిరి. వారనార్యులతో యుద్ధమొనర్చుచుండిరి. ఈ యుద్ధములను, వీరి నైపుణ్యమునుగురించి యీ వరకే తెలుపబడియున్నది. బంగారు, వెండి, యినుము మున్నగుధాతువులీవరకే వీరి కరగతములైనవి.

వైదికార్యులు గౌరవర్ణముగలిగి, యెత్తైన బలసౌందర్యములచే నొప్పుచు, యోధులుగను, సహిష్ణులుగను, మేధావంతులుగనుండిరి. వారెల్లప్పు డగ్నిని తమవెంట నుంచుకొనుచుండిరి. వారు గంభీరులై ప్రకృతివిషయముల దెలియుచు, తద్రహస్యముల నుపాయములచే గనుగొనుచుండిరి.

ఆర్యులకు సముద్రములను గురించియు సముద్రయానమును గురించియు మిక్కిలి యనుభవముండెను. వాణిజ్యములో కుశలతగలిగి యథాతథముగ వస్తువినిమయము గావించుచుండిరి. యవలు, గోధుమలు ముఖ్యముగ పండుచుండినవి. ఆర్యులు మాంసమును దినుచుండిరి. మత్తుగలిగించు వస్తువనిన కేవలమొక 'సోమ' లతమాత్రముండినది. దానిరసమును పాలతో సేవించుచుండిరి. ఆర్యులు తూర్పునకు సాగినకొలది సోమలతలభించక మద్యము నే సోమరసమునకు మారుగ వాడ నారంభించిరి. ఉన్ని, దూదినుండి వస్త్రములనేసి, అందము లగు వన్నెలద్ది వాడుకొనుచుండిరి. వారదవ్వులలోని ప్రదేశములకు నిప్పం

టించి శుద్ధిపరచుకొనుచుండిరి. ఇట్టిక్రియను వారు «పృథ్వీవముండేన»మని పేరిడిరి. సుందరములగు రథముల జేయుట, స్వర్ణాభరణరచన, లోహముతో శస్త్రముల జేయుటయునివి వారికి మిగుల యిష్టము. మెడ, చేతులు, తలల నాభరణములచే నలంకరించుకొనుచుండిరి. ఇనుపనగరాలను గురించి వ్రాయబడియుండుటచే నాకాలమున కోటలు గూడ నుండి యుండును. వేలకొలది స్తంభములుగల భవనములు ఱాతిగోడలపై నిర్మింపబడియుండెను. రాజు, ప్రజాపతు లంతకుముందెప్పడి ఏనుగులపైనెక్కి మంత్రులతో గూడి యూరేగుచుండిరి. చింబోతులు, పొట్టేళ్ళు, దున్నలు, ఒంటెలు, కుక్కలు మున్నగునవి బరువుల మోయుచుండెను. సింధునుండి సరస్వతివరకును, పర్వతములనుండి సముద్రపర్యంతమును గల భరతఖండమును ఋగ్వేదకాలము నార్యులు జయించియుండిరి. ఆగంగపర్యంతము వారి యధికారము చెల్లుచుండినది. 5 నదుల పరిసరములలో నైదుసమూహములు, లేక ప్రజాతంత్రములుండినవి. అవి 'పంచజనః' యనబడుచుండెను.

ఋషులు సదాచారులగు సద్గృహస్థులవలె భార్యా పుత్రాదులతోడను, ధనధాన్యములతోడను వసించుచుండిరి. కృషి, యుద్ధాదులొనర్చుచు హోమముల వేల్చుచుండిరి. స్త్రీలకు పరదాపద్ధతి లేకుండినది. ఋషులకు వర్ణాదిభేదములులేక సామాన్యులతో నైనను వివాహసంబంధములు నెఱపుచుండిరి. వర్ణము అనునది ఆర్యానార్యులలోని భేదమును సూచించు శబ్దమైయుండినది. ఆర్యుల వేర్వేరు తెగలలో భేదమేమియు లేకుండినది. ఒకే పరివారములోని జనులు తమకుతోచిన వేర్వేరువృత్తుల జేయుచుండిరి. ప్రతి కుటుంబమునకును పురోహితుడే యజమానిగ భావింపబడుచుండెను.

వేదములలో మూర్తిపూజను గురించిగాని, తన్నిర్మాణమునుగురించిగాని ప్రసక్తి లేదు. ప్రతికుటుంబమునను అగ్ని రక్షింపబడి, వేదసూక్తులచే దధి, ఘృతాదులదుష్టి బొందుచుండెను. స్త్రీలకు పురుషులతో సమాన ప్రతిపత్తి యుండినది. వారు యజ్ఞయాగాదులలో భాగమువహించుచుండిరి. స్త్రీలలోగొందఱు ఋషిపదవులనంది, విదుషీమణులుగనుండిరి. కొందఱు ఋచలవల్లించుచు, హోమము జేయుచుండిరి. వారిలో గొంద ఱాజన్మపర్యంతము కన్యాత్వముచేగడపుచుండిరి. వివాహితులై యుండుట

కువిధ్వంసమేమియును లేకుండెను. ఈ కన్యలు దమ పిత్రాశ్రితములో గొంత బడయుచుండిరి. గృహిణులు చతురలై పరిశ్రమలయందభిరుచి గలవారుగ నుండిరి. వారు వేకువలేచి గృహకృత్యముల నారంభించుచుండిరి. కొందరు వ్యభిచారిణులుండిరి. మ్యాత్రప్రచారమున్నను నింద్యమైయుండెడిది. వివాహములలో నుచ్చములగు ప్రతిజ్ఞలు గావింపబడుచుండెను. ధనవంతులు, రాజులనేక భార్యలుగలవారుగనుండిరి. ఇల్లాండ్రను వర్ణించుపట్ల వారి సవతులనుగూడ వర్ణించిరి. ఇట్టి యుల్లేఖములంతయు సూక్తులలో గలవు. ఔరస పుత్రులులేనివాడు తన దౌహిత్రుని గైకొనుచుండెను. కుమారుడే తండ్రియాస్తికి స్వామియగుచుండెను. కూతురుగాదు. కొడుకులను బెంచుకొనుపద్ధతి [ఔరసులు లేనప్పుడు] నంతగా జనులు మెచ్చకుండిరి. శత్రువుల జయించి యన్నమును సంపాదించు పుత్రులుగలుగవలెనని ప్రతివాడును గోరుకొనుచుండెను. మరణానంతరము పరలోకప్రాప్తి యగునని వారి విశ్వాసము. మృతునకు నగ్నిసంస్కారము జేయుటయు, నట్టి భస్మముపై దిబ్బల [సమాధుల] గట్టుటయు నాటి యాచారమై యుండెను. వితంతువులితరపతులతో సంబంధముగల్పించుకొనుచుండిరి. వారు వైధవ్యభారమును సహించుట నాటి ఋషుల కిష్టమైయుండలేదు. ఋగ్వేదకాలపు ఋషులను గురించి యీవరకే తెలుపబడినది. దాన వారు ప్రకృతిశక్తుల నారాధించువారుగ నుండుట దెల్లము.

వైదికసూక్తుల దెలిసిన ఋషులెక్కువగ సన్మానింప బడుచుండిరి. వారిని రాజులు గౌరవించుచుండిరి. కొన్ని ప్రత్యేక కుటుంబములవారు మిక్కిలి ప్రశస్తిగాంచియుండిరి. అట్టివానిలో వశిష్ఠ విశ్వామిత్రకుటుంబముల వారెన్నదగియున్నారు. అయిన బ్రాహ్మణ, క్షత్రియ విభక్షత లేక ధర్మబోధకులును, యోధులును వారేయైయుండుట మిక్కిలి గమనార్హమైనవిషయము.

ఈ కాలము క్రీస్తుకు 2000 సం॥కు ముందని యూహింపబడు చున్నది. ఆర్యులు సుతలజను దాటి, గంగా యమున తటములందిరుగుచు దత్తిరముల కాశీ, మరియు నుత్తరవిహారమున గొప్ప 2 రాజ్యములస్థాపించి యుండిన దినములవి. బ్రాహ్మణోపనిషదారణ్యకములలో గంగాతీరమున నివసించు నార్యుల కురు, పాంచాల, విదేహాజాతులయు, వారి ప్రబల

రాజ్యములయు నాగరకతల గురించియు దెలియును అన్ని సూత్రగ్రంథ ములు బ్రాహ్మణముల తరువాత నే వెలసిన విషయి మీ వరకే తెలుపబడినది. ఆకాలమున పురోహితుల ప్రాబల్యమున్నట్లు బ్రాహ్మణములనుండియు, క్షత్రియుల ప్రాధాన్యము పనిషత్తులనుండియు దెలియును. బ్రాహ్మణ క్షత్రియులు సంఘమున తమ జాతీయతను నెలకొల్పసమకట్టినట్లు బోధపడు చున్నది. అప్పుడు వారి స్థితి వ్యక్తిగతముగ నుండి క్రమముగ సమిష్టిగా మారసాగెను. అంతవరకు బ్రాహ్మణగ్రంథము లీశ్వరీయ జ్ఞానమనియు, వేదములకు బ్రాహ్మణములనుసరించు వ్యాఖ్యలనియు తలచబడుచుండెను. బ్రాహ్మణములలో ఢిల్లీనుండి ఒరిస్సావరకు ప్రబలరాజ్యములు విస్తరిల్లి యుండుటను గురించి వ్రాయబడినట్లీవరకు తెలిపితిమి. ఈ రాజ్యములలో గ్రామ, నగర, జనపద, పరిషద్విశాలాదికములు వెలసియుండెను. వేయేల సంపూర్ణముగు నాగరకత వెల్లివిరియుచుండెను జనక, అజాతశత్రు, జనమేజయ, పరీక్షితాది ప్రతాపశాలురగు రాజుల వర్ణన లిచట మనకు గాన నగును. అయిన దక్షిణ భారతమున నివసించు వారిని గురించి యేమాత్రి ముల్లేఖింపబడలేదు. దీన నవశ్యముగ నాటి యార్యులకు దక్షిణప్రదేశ పరిచయముండ లేదనవచ్చును.

కురు పాంచాలము లార్యుల ప్రాచీన రాజవంశములు. నేటి ఢిల్లీ సమీపమున కురువీరుల ప్రసిద్ధమగు రాజధానియుండినది. సుదాసుని యుద్ధములలో వివరింపబడిన చంద్రవంశీయులగు నుత్తర ‹‹కురు››, మరియు నుత్తర ‹‹మాద్ర›› వంశజులు హిమాలయముల కావలవసించుచుండినట్లు ఐతరేయ బ్రాహ్మణములనుండి తెలియుచున్నది. ‹‹టాలమీ›› నుడివిన ‹‹ఓటరోర్కోర్రు›› ఉత్తరకురువంశమే, అయిన నీ జాతి ‹‹కాశ్ఘర్›› మార్గమున కాశ్మీరమున వసియించుచు గంగా తటముల వరకు సాగివచ్చినది. నీటిపట్టులందు వసించు కురుకులమును జూచి పాంచాలులు ముందుకు నడచి ‹కనౌజ్› [కన్యాకుబ్జము] సమీపమున తమ రాజ్యమును స్థాపించిరి. ఈ పాంచాలులు ఋగ్వేదమున నుల్లేఖింపబడిన ‹‹పంచజ›› నులే యగుదురు.

ఈ యుభయులకుల వర్ణనములతో బ్రాహ్మణములు నిండియున్నవి. వీరి యజ్ఞాడంబరము, పురోహితులతీవి, విద్యా పరాక్రమములు, సభ్యత మున్నగునవి బ్రాహ్మణములనుండి విశేషముగ దెలియును. వీరప్పుడు

కేవలము కృషీవలులు, తాపసులునై యుండుటలేదు. వీరి చెంత రాజ్యసంపద, సుశిక్షిత సైన్యము, రాజప్రాసాదములు, మంత్రులు, రాజసభలు, రథగజతురగ పదాతి దళములుండినవి. క్రమముగ పురోహితులు పైకిసాగుచు ధర్మకార్యముల బెంచనారంభించిరి. ధార్మిక, సాంఘికానుభవము నియమానుసారముగ ప్రజలకు గలిగింపబడుచుండెను. స్త్రీలకు తగిన గౌరవము లభించుచుండెను. వారు స్వతంత్రులుగ నుండిరి. కొందర నేకపత్నులను జేసికొనుటయు వాడుకలో నుండినది.

కురు, పాంచాలురలో యుద్ధములు జరుగుచుండినవి. గంగాయమునల మధ్యప్రదేశము జనాకీర్ణమైనప్పుడు గొందరు గంగనుదాటి ముందుకు సాగిరి. వారీ ప్రకారముగ నదులదాటుచు పుర్వాభిముఖులై ''గండకీ'' నదీతీరము వరకు వ్యాపించి రాజ్యములు స్థాపించ గలిగిరి. ''గండకము'' కోశలమునకు బూర్వమునను, విదేహమునకుపశ్చిమమున నుండినది. లోలోన విదేహుల రాజ్యముత్తర భారతమున ప్రధానరాజ్యమయ్యెను.

జనక చక్రవర్తినిగురించి బ్రాహ్మణములనుండియు, నుపనిషత్తుల నుండియు మనకు దెలియుచున్నది. ఇతడు రాజు మాత్రమే గాక, గొప్ప విద్వాంసుడై యుండెను. ఇతడు శాస్త్రార్థముల జేయుచు విద్వాంసుల దృష్టి నొందించుచుండెను. ఇట్లు జేయుటవలన నీతని కఖండఖ్యాతి జేకూరి యుండినది. ఒకప్పుడు గాశీరాజగు నజాత శత్రుడు ''ప్రజలు తమకు నిజమగు సురక్షకుడు జనకుడే యని పరుగు లిడుచున్నార''ని నుడివెను. ఈ జనకు నాస్థానముననే మిక్కిలి ప్రజ్ఞావంతుడగు యాజ్ఞవల్క్యుడు పురోహితుడుగ నుండెను. ఇతడు యజుర్వేదమును సంస్కరించి, శతపథ బ్రాహ్మణమును రచించెను. యజ్ఞ విధులను జక్కగ దెలిసినవాడైనను పురోహితుల మిక్కిలి గౌరవించుచుండెను. ఇతనికి యజ్ఞ కర్మలలో నంతగా పట్టింపు లేనట్లు శతపథ బ్రాహ్మణము నుండి స్పష్ట మగుచున్నది. జనకుడు పురోహితులకు దెలియని బ్రహ్మజ్ఞానమును బడసి యుండెను. ఈ కారణమున ననేక పురోహితులు, విద్వాంసులు బ్రహ్మజ్ఞానమును బడయుటకై యితని చెంత కేతెంచుచుండిరి. అతడందర నాదరించి సత్కరించువాడు. అయిన నీ రహస్యమును మాత్రము బయల్పరచు వాడు కాదు. ఆ కాలమున క్షత్రియులు కర్మకాండ నేవగించు కొనుచుండిరి. క్రియా

సంస్కారములలో నేమియు లేదని గ్రహించినను, బ్రహ్మకర్మలవిధిగా జేయుచు తత్వము నన్వేషించుచుండిరి. వారొనర్చిన ఆత్మేశ్వర విచార ప్రయత్నమునకు బ్రాహ్మణులు దమయోటమి నొప్పుకొని యుండిరి. ఈ విదేహ దేశపు రాజూపనిషద్విచారముల రేకెత్తించుటచే రాజులు, విద్వాంసు లీతని నధికముగ గౌరవించుచుండిరి.

ఉపనిషత్తులలో ననేక ప్రమాణములు, క్షత్రియులే ధర్మబోధకులుగ నుండిరను విషయమును జాటుచున్నవి. ఉపనిషదధ్యాయములలో నీ ప్రమాణముల సంగ్రహ పరచితిమి. క్రీ. పూ. 2,000 సం॥ ల నాడు బ్రహ్మజ్ఞానమును క్షత్రియులు బడసియుండిరి.

బ్రాహ్మణ గ్రంథములు

నాలుగువేల సంవత్సరముల నుండి వేదములు యజ్ఞయాగాది కర్మల ప్రోత్సహించుచున్నవని మహర్షులొప్పుకొని యున్నారు. బ్రాహ్మణములను వేదములు గనే సమ్మతించిన వారిలో శబర, పితృభూతి, శంకర, కుమారిల, విశ్వరూప, మేధాతిథి, కర్క, వాచస్పతి, మిత్రి, రామానుజ, ఉబ్బటు, సాయణాదులు, కలరు. అయిన 19 వ. శతాబ్దాంతమున బ్రాహ్మణములు వేదములు గావని దయానందుడు జాటెను. క్రమమున నాంగ్ల విద్వాంసులు వైదికానుసంధానము వైపు తమ లక్ష్యమును సారించిరి. అథర్వణవేదమును గురించి వ్రాసిన ప్రకరణములలో నుపనిషదాదులయు. బ్రాహ్మణములయు నుదాహరణముల బొందు పరచితిమి. అవిగాక "గోపథ" బ్రాహ్మణము [పూ. భా. 2-10] లోని యీ వాక్య ఇంకను స్పష్ట మొనర్చుచున్నది.

"ఏవమిమే సర్వేవేదానిర్మితాః సకల్పాః సరహస్యాః సబ్రాహ్మణాః సోపనిషత్కాః సేతిహాసాః సాన్వాఖ్యానాః సపురాణాః సస్వరాః ససంస్కారాః సనిరుక్తాః సానుశాసనాః సానుమార్జనాః సవాకోవాక్యాః"

అర్థము :— ఈ ప్రకారముగ సమస్త వేదములు కల్పములతో, రహస్యములతో, నుపనిషత్తులతో, నితిహాసములతో, ఆన్వాఖ్యానములతో పురాణములతో, స్వరగ్రంథములతో, సంస్కార గ్రంథములతో, నిరుక్తముతో, ననుశాసనములతో, ననుమార్జనములతో, వాక్యావాక్యములతో విరచితములైనవి.

ఇవిగాక, పాణిని తన యష్టాధ్యాయిలో నిట్లు వివరించి యున్నాడు:

1. దృష్టం సామ 4-2-7
2. తేనప్రోక్తం 4-3-101
3. పురాణప్రోక్తేషు బ్రాహ్మణకల్పేషు 4-3-105
4- ఉపజ్ఞాతే 4-3-115
5- కృతేగ్రంథే 4-3-116

మీమాంసా సూత్రమున [12-3-17] కూడ బ్రాహ్మణములు సంహితలనుండి వేరని తలచ బడినవి —

"మంత్రోపదేశో వానభాషికస్య ప్రాతిలోపపత్తే ర్భాషిక శ్రుతిః।"

భాషికములు శ్రుతులుగావని యర్థము.

"భాషాస్వరో బ్రాహ్మణే ప్రవృత్తః"

బ్రాహ్మణములలో భాషాస్వర ప్రయోగమున్నది. పై నుదహరింప బడిన ప్రమాణములకన్న ముఖ్యవిషయ మేమన నే విద్వాంసుడును బ్రాహ్మణ గ్రంథములను గురించిన ఋష్యాదుల యనుక్రమణికను వినలేదు. సంహితల ఋష్యానుక్రమణిక యుండినప్పటికిని శాఖల పేరుతో వ్యవహృత మగుచున్న బ్రాహ్మణ భాగము, సంయుక్త సంహితల యనుక్రమణికలలో గూడ బ్రాహ్మణ భాగముల యనుక్రమణికల యొక్కయు ఋషుల పేర్కొన లేదు. కేవలము ప్రజాపతిని మాత్రమే బ్రాహ్మణముల ఋషి యని పలికి యీ విషయమును వదలివేసిరి.

బ్రాహ్మణ గ్రంథములకు వేద సంజ్ఞ యేలకలిగెనో వించారించిన, పురోహితుడు వేదములు యజ్ఞపరములను సంప్రదాయమును వెలయించి

తద్వారా శ్రుతి నేర్పాటు చేసికొనెను. వేదముల గంతస్థ మొనర్చు కొనుటయే యతని పని. ఇంతేగాక వేదములకు తన దోచినట్లుగ బ్రాహ్మణముల నుండి వ్యాఖ్యల జేయనెంచెను. కావుననే యతడు బ్రాహ్మణ గ్రంథములకు మహాత్వము గల్పించెను. కాశిలో విశుద్ధానందుడు దయానందునితో శాస్త్రార్థమొనర్చుచున్నప్పుడొక బ్రాహ్మణపత్రము వేదమని పేర్కొనబడెను.

పురోహితులకు యజమానుని స్త్రీ, ధన, ధాన్యాది సంపదపై అధికారముండినది. మధ్యకాలమున యజ్ఞముల పేరిట హైందవ జీవనమున వ్యభిచారము తాండవము సలిపినది. ఇట్టి చర్యలచే నెందరో రమణీమణులు తమ ప్రాణమానముల గోల్పోయిరి. హింసకు రాజ్యమందంతటను చోరవ గలిగి వేల పశువులు యజ్ఞము పేర వధింపబడుచుండెను.

అన్ని బ్రాహ్మణ గ్రంథముల ప్రధానవిషయము యజ్ఞాడంబరమై యున్నది. ముమ్ముందు వ్రాయబడువిషయ సూచిద్వారా నిది విశదమగును. ప్రతివేద బ్రాహ్మణము నందునొక విశేషమున్నది. ఋగ్వేద బ్రాహ్మణములలో హోతకు [ఋచలబఠించువాడు] యజ్ఞ విషయ కర్తవ్యములు వర్ణింపబడినవి. సామవేద బ్రాహ్మణములలో ముఖ్యముగ నుద్గాత [సామవేత్త]• కర్తవ్యము లభివర్ణితములు. యజుర్వేద బ్రాహ్మణములలో నధ్వర్యుని [యజ్ఞముజేయునతడు] కర్తవ్యములు నిర్దేశింప బడినవి.

బ్రాహ్మణములలోని ప్రత్యేక విషయముల స్పష్టీకరణ

ఋగ్వేద బ్రాహ్మణములలో నైతరేయ బ్రాహ్మణము లన్నిటికన్న మహాత్వము గలవిగనున్నవి. ఇవి 40 అధ్యాయములు లేక నైదైదధ్యాయముల యెనమిది పంచికలుగనున్నవి. వీనిలో చివరి యధ్యాయములు పదియును తరువాతి రచనలవలె గన్పట్టు చున్నవి. గ్రంథవిషయమును బట్టియు, నిదేవిషయమును పూర్ణముగ వర్ణించు 'శాంఖ్యాయన' బ్రాహ్మణములో వీనిని గురించిన ప్రస్తావనయే లేకుండుట వలనను, నవీనములని దెలియుచున్నది. తక్కిన వాటిలో మొదటి యైదు పంచికలకన్న తరువాత మూడు పంచికలు నవీనములని తోచును; వాటిలో 'ల' కారమును క్రొత్త పద్ధ

తిస్రో ప్రయోగించిరి. వీటితో బోల్చిన మొదటియంశము విశుద్ధమైన ప్రాచీన బ్రాహ్మణపద్ధతిలోనున్నది. ఈ బ్రాహ్మణములో 'సోమయాగ' మెక్కువగ వర్ణితమైనది. దీని యధ్యాయములలో నొకటినుండి పదునారువరకు—ఒక దినమున పరిసమాప్తమగు "అగ్నిష్టోమ" యాగము వర్ణింపబడినది. మరల 17, 18 లలో 'గవామయన' యాగమభివర్ణితము. ఇది 360 దినము లాచరింపబడును. 19-24 వరకు ద్వాదశాహయజ్ఞము వర్ణింపబడినది. 25 నుండి 32 అధ్యాయముల వరకుగల వాటిలో అగ్నిహోత్ర వర్ణనమున్నది. చివరగల 33 నుండి 40 వరకుగల యధ్యాయములలో రాజసూయయాగము చెప్పబడినది. ఈ ప్రకారముగ నిది యన్నిటికన్న ప్రాచీనమై సంపూర్ణముగ యజ్ఞయాగముల వర్ణించు బ్రాహ్మణమై యలరారుచున్నది. దీనయందు ప్రాసంగికముగ కథానకములు, ఐతిహ్యములు, వేదమంత్రముల వ్యాఖ్యలును గలవు.

ముఖ్యముగ బ్రాహ్మణముల సంఖ్య యెంతవరకు గలదో మనమిప్పుడు జూడవలసియున్నది. మొత్తము బ్రాహ్మణములు 35 గలవు. వీటిలో 15 ప్రచురితములైనవి. రెండు ప్రకటింపబడనప్పటికిని లభించుచున్నవి. తక్కిన 18 బ్రాహ్మణములున్నట్లు సాహిత్యమున దెలియునే కాని లభ్యములు గాకున్నవి.

ఇట్లు లభింపని బ్రాహ్మణములు :—

1. చరక బ్రాహ్మణము (యజుర్వేదీయము) విశ్వరూపాచార్య కృతమగు 'బాలక్రీడా' టీకలోనుద్ధృతము. ప్రథమభాగపు పుట 48,80. ద్వితీయభాగపు 86, రెండవభాగమందలి 87 వ పుటలో నిట్లు వ్రాయ బడినది.

"తథా అగ్నిష్టోమీయ బ్రాహ్మణే చరకాణామ్"

ఈ యాజుషము చరక శాఖయొక్క ప్రధాన బ్రాహ్మణమై యుండినది. దీనికి సంబంధించిన యారణ్యకము ప్రాచీన హస్తలిపిలో లాహోరు పుస్తకాలయమున గలదు. ఇది ఎక్కువగ సప్తప్రపాఠాత్మకమగు 'మైత్ర్యుపనిషత్తు'ను పోలుచున్నది.

2. శ్వేతాశ్వతర బ్రాహ్మణము (యజుర్వేదీయము) 'బాలక్రీడా' టీక ప్రథమభాగము 8 వ పుటలో నుద్ధృతమగు "శ్వేతాశ్వతరోపనిషత్" దీని యారణ్యక భాగమైయున్నట్లు తోచుచున్నది.

3. కాఠక బ్రాహ్మణము [యజుర్వేదీయము] తైత్తిరీయ బ్రాహ్మణపు గొన్ని యంతిమ భాగములను గూడ 'కఠ' లేక 'కాఠక' బ్రాహ్మణము అందురు. అయిన నీ 'కాఠక బ్రాహ్మణము' దానికన్న భిన్నమైనది. ఇది 'చరక'ముల ద్వాదశావాంతర విభాగములలో నొకటి. దీని యారణ్యకముల వ్రాతప్రతులు గొన్ని వైదికోపాధ్యాయుల గ్రంథాలయములలో నున్నవి. శ్రీనగరము, కాశ్మీరులలో దీని వ్రాత ప్రతి గలదని ప్రతీతి ఎఫ్. ఒ. శ్రేడరుగారు సంపాదించిన 'మైనర్ ఉపనిషద్స్' ప్రథమభాగము పు. 31-42 వరకు ముద్రితమైన 'కఠశ్రుత్యుపనిష' త్తిదే బ్రాహ్మణపు టంతిమ భాగముగనో, తదన్యమో యైయుండనోపు. దీనివచనములను 'యతిధర్మ సంగ్రహము'లో - విశ్వేశ్వర సరస్వతి, ఆనందాశ్రమము పూనా సంస్కరణము [1909]-పుట 22 పంక్తి 26, పు. 76 పం 9 లో 'కాఠక' బ్రాహ్మణమను పేరుతో నుద్ధరింపబడినది.

4. మైత్రాయణీ బ్రాహ్మణము-[యజుర్వేదీయము] బోధాయన శ్రౌతసూత్రములు 30, 8 లో నుద్ధృతములు. 'నాశిక'లోని మిక్కిలి వృద్ధ బ్రాహ్మణునొకని నీ బ్రాహ్మణమును గురించి ప్రశ్నింపగా నతడు దీని యస్తిత్వమేతనకు దెలియదని నుడివెను. వారు చెప్పినట్లుగా నా సహింతల లోనే బ్రాహ్మణము లిమిడియున్నవి. అయిన పూర్వోక్తములగు 'బోధాయనశ్రౌతసూత్రము'ల ప్రమాణము ముద్రితగ్రంథములలో నగుపడలేదు. కావున బ్రాహ్మణము వేరుగనే యుండవచ్చును. 'మైత్రాయణీ' యుపనిషత్తుగూడా నీ బ్రాహ్మణముండుటను దెల్పుచున్నది. అయిన పూర్తిగా నిర్ణయమగుటకు 'మైత్రాయణీయ' సంహిత మరల ముద్రింపబడుటావశ్యకమైనది. బరోడా సూచీపత్రము [1925] సం 79 లో వాటి హస్తప్రతులు మూద్రితమగు మైత్రాయణీయ సంహితకన్న భిన్నములని వ్రాయబడినది. 'బాలక్రీడ' భా. 2 పు. 27 పం. 3 లో నొక శ్రుతి యుద్ధృతమైనది, కాని దానినే విశ్వేశ్వర యతి 'ధర్మసంగ్రహము' పుట 76 లో 'మైత్రాయణీ' శ్రుతిపేర నుదహరించుచున్నది.

5. భాల్లవిబ్రాహ్మణము - బృహద్దేవతా 5. 23. భాషిక సూత్రములు 3. 15. నారదశిక్షా 9. 13, మహా భాష్యము 4.2.104లో దీని మతనామము ఉల్లేఖింపబడినవి.

6. జాబాలబ్రాహ్మణము, [యజుర్వేదీయము] జాబాలశ్రుతి కొంతదీర్ఘముగ 'బాలక్రీడ' భా 2, పు. 94, 95 లో నుద్ధరింపబడినది. ఇది బహుశః బ్రాహ్మణపాఠమైయుండునేమో 'బృహజ్జాబాలోపనిషత్తు' క్రొత్తది. అయిన "జాబాలోపనిషత్తు" ప్రాచీనమైనది. ఈ శాఖను సంబంధించిన 'గృహ్యసూత్రము' [జాబాలీగృహ్యము] గౌతమధర్మసూత్ర 'మస్కరీ' భాష్యపు పు. 67.389 నుద్ధృతమైనది.

7. పైంగిబ్రాహ్మణము - దీనికే 'పైంగ్య'మనియు, 'పైంగాయనీ' బ్రాహ్మణమనియు మారుపేళ్ళుగలవు. ఇది ఆపస్తంబశ్రౌతసూత్రము 5. 18. 8. 5. 29. 4 లో నుద్ధరింపబడినది. శ్రీ శంకరాచార్యులవారును దీనిని "శారీరకసూత్రభాష్యము"లో నుద్ధరించియున్నారు. పైంగికల్పను గురించి మహాభాష్యము 4. 2. 66. లో వ్రాయబడియున్నది.

8. శాట్యాయన బ్రాహ్మణము-[సామవేదీయము ?] ఆపస్తంబ శ్రౌతసూత్రము 10. 12. 13, 14. 21. 1604, 18. పుష్పసూత్రము 8.8.184లో నుద్ధృతమైనది. సాయణాచార్యులు తమ 'ఋగ్వేదభాష్యము' 'తాండ్యబ్రాహ్మణ' భాష్యములలో దీనిని మిక్కిలిగ నుదహరించిరి. బాలక్రీడా భా. 1, పు. 38 లో దీని కల్పమునుదాహరింపబడినది.

9. కంకతిబ్రాహ్మణము-ఆపస్తంబ శ్రౌతసూత్రము 14-20లో పేర్కొనబడినది. మహాభాష్యము 4.2. 66 'కీల్ హార్న్' సం. పు. 286 పం. 12 లో 'కాంకతాః' ప్రయోగమున్నది. దీనివలనగూడా కంకతిశాఖ యున్నట్లు తెలియుచున్నది.

10. సౌలభబ్రాహ్మణము-[మహాభాష్యము] 4.2.66.4.3.105 లో దీనినిగురించి వ్రాయబడినది.

11. కాలబవిబ్రాహ్మణము-[సామవేదీయము] ఆపస్తంబశ్రౌతము 20. 9. 9 లో నుద్ధరింపబడినది. పుష్పసూత్రప్రాతకము 8- 8 1 54లో గూడ నిది యుదాహృతము.

12. శైలాలిబ్రాహ్మణము - ఆపస్తంబశ్రౌతము 6. 4. 7. లో నుద్ధృతము.

13. కాసకిబ్రాహ్మణము, గోభిలగృహ్యసూత్రము 3. 2. 5. లో నుదహరింపబడినను యిది 'ధర్మస్కంధ' 'అంతర్యామి' 'దివాకీసే', 'ధిష్ణ్య' 'శింశుమార' బ్రా. లతో సమానమైన యొకబ్రాహ్మణమై యుండనోపు.

14. ఖాండికేయ బ్రాహ్మణము - [యజుర్వేదీయము] భాషిక సూత్రము 3. 26 లో నుద్ధృతమైనది.

15. ఔఖేయబ్రాహ్మణము-(యజుర్వేదీయము) భాషికసూత్రము 3. 26 లో నుద్ధృతము.

16. హారిద్రవిక బ్రాహ్మణము
17. తుంబరు బ్రాహ్మణము
18. అరుణేయ బ్రాహ్మణము

ఈ మూడును మహాభాష్యము 4. 3. 104 లో నుల్లేఖింపబడినవి.

బ్రాహ్మణముల సంకలనకాలము :

బృహదారణ్యకము 4. 6. 3 మరియు 6. 5. 4 లలోని వంశ బ్రాహ్మణముల ననుసరించి బ్రాహ్మణ వాక్యముల కాదిప్రవచనకర్త బ్రహ్మయనియే తలపబడినది. ప్రజాపతి, మన్వాది మహర్షుల నామములును బ్రాహ్మణ ప్రవచనకర్తలలో పేర్కొనబడుచున్నవి. అనేక బ్రాహ్మణాంశ ములు మిక్కిలి ప్రాచీనములైనను అవి యేకాలమునకు జెందినవో నిశ్చ యించుట కష్టమైయున్నది. ఇట్లున్నను వీటిని మహాభారతకాలమున కృష్ణద్వైపాయనులు — వేదవ్యాసులు మరియు వారి శిష్యప్రశిష్యులు సంక లన మొనర్చిరని చెప్పవచ్చును. శతపథాదిక బ్రాహ్మణములలో భారత

రచనా కాలమునకు కొంత ముందున్నవైన యైతిహాసిక వ్యక్తుల పేళ్ళు పెక్కు స్థలములలో వివరింపబడినవి. అవి ఇట్లు—

1. త్రితేన హైర్త్వన భరతోదౌ వ్యన్త్రిరీజే.........
తదే తద్గాథయాభి గీతమ్—
అష్టా సప్తతిం భరతో దౌఃష్యన్తిర్యమునామను. గంగాయాం వృత్ర ఘ్నేఽబధ్నాత్ పంచ పంచాశత హయాన్ ఇతి 11.
శకున్తలానాడపిత్యప్సరాభరతందధే......13

మరియు— శతపథము 13. 5. 4.

ఐతేనహవా ఐంద్రేణ మహాభిషేకేణ
దీర్ఘతమామామతేయోభరతం దౌష్యన్తిమభిషిషేచ,
మహాకర్మ భరతస్య నపూర్వే నాపరేజనాః
దివం మర్త్యఇవహస్తాభ్యాం । నోదాపుః పంచ మానవాః॥ ఇతి
ఐతరేయ బ్రాహ్మణము 8. 23.

ఈ గాథలు, యజ్ఞగాథలు, శ్లోకములలో వివరింపబడిన శకున్తలా భరతుల పేళ్ళు మహాభారతకాలమునకు కొంచెము ముందున్నవే యగుట ఈ బ్రాహ్మణములు మహాభారతకాలమునాటి వనుట సయుక్తికముగ నుండును.

2. బ్రాహ్మణగ్రంథములు మహాభారతము నాటివని చెప్పుటకు మహాభారతమే సాక్షిగనున్నది. మహాభారతాదిపర్వమున 64 వ అధ్యాయమున నిట్లు వ్రాయబడినది.

బ్రహ్మణో బ్రాహ్మణా నాంచ తథానుగ్రహకాంక్షయా
వివ్యాస వేదాన్ యస్మాత్ సతస్మాత్ వ్యాస ఇతిస్మృతః 130. శ్లో॥

వేదానాధ్యాపయామాస మహాభారత పంచమాన్,
సుమన్తుం జైమినింపైలం శుకంచైవ స్వమాత్మజం, 131.

ప్రభుర్వరిష్ఠోవరదో వైశంపాయన మేవచ,
సంహితాస్తైఃపృథక్త్వేన భారతస్యప్రకాశితాః 132.

అర్థము — వేదవ్యాసునకు సుమంతుడు, జైమిని, వైశంపాయనుడు, పైలులను నల్వురు శిష్యులుండిరి. ఈ నల్వురి వలన వేదాధ్యయనాదికముల పారగుల గావించెను. ఈ వ్యాసపారాశర్యుడు వ్యాసుడేగాని యన్యుడు గాడనుటకు మహాభారత శాన్తిపర్వమున 335 వ అధ్యాయములో నిట్లున్నది.

వివిక్తే పర్వతతటే పారాశర్యో మహాతపాః
వేదానధ్యాపయామాస వ్యాసశ్శిష్యాన్ మహాతపాః 26.

సుమన్తుంచ మహాభాగం వైశంపాయన మేవచ,
జైమినించ మహాప్రాజ్ఞం పైలంచాపి తపస్వినం 27.

వైశంపాయనునే చరకుడందురు. కాశికావృత్తి 4. 3. 104 లో నిట్లు వ్రాయబడినది.

వైశంపాయ నాన్తేవాసినోనవ......
చరక ఇతి వైశంపాయనస్యాఖ్యా,
తత్ సంబంధేన సర్వతదన్తేవాసి నశ్చరకా ఇత్యుచ్యన్తే,

మరల మహాభాష్యము 4. 3. 104 లో పతంజలి- "వైశంపాయనాంతే వాసి కఠః, కఠాన్తేవాసి ఖాడాయనః । వైశంపాయనాంతే వాసీ కలాపీ" అని వ్రాసియున్నాడు.

ఈ శిష్యపరంపర నిట్లు తెలిసికొనవచ్చును

వైశంపాయనుడు (చరకుడు)

1. ఆలంబి
2. పలంగుడు
3. కమలుడు
4. ఋచాభుడు
5. ఆరుణి
6. తాండ్యుడు
7. శ్యామాయనుడు
8. కఠుడు
   - ఖాడాయనుడు
9. కలాపీ
   - హారిద్రుడు
   - తుంబురుడు
   - ఉలూకుడు
   - ఛగలినుడు

వీరిలో 1-3 ప్రాచ్యులు; 4-6 ఉదీచ్యులు. 7-9 మాధ్యములు.

మహాభాష్యము 4. 2. 138. కాశికావృత్తి 4. 3. 104 పూర్వోక్త నామములనుండి—

1. హారిద్రవిణః, 2. తౌంబురవిణః, 3. ఆరుణిః,

ఈ ముగ్గురును మహాభాష్యము 4. 2. 104 లో బ్రాహ్మణగ్రంథ ప్రవచనకర్తలనబడిరి. మరియు సాంప్రతికములగు బ్రాహ్మణములన్నియు మహాభారతకాలమున సంగ్రహింపబడినవని నిర్వివాదముగ తెలిసినది.

3. యాజ్ఞవల్క్యులును మహాభారతము నాటివారే, మహాభారత సభాపర్వము 4 వ అధ్యాయములో—

"బకోదాల్భ్యః స్థూలశిరాః కృష్ణద్వైపాయనః శుకః సుమన్తుర్జైమినిః పైలో వ్యాసశిష్యాస్తథావయమ్. 17. తిత్తిరిర్యాజ్ఞవల్క్యశ్చ ససుతో లోమహర్షణః"

ఈ మహర్షులందరు యుధిష్ఠిరుని సభలో శోభిల్లుచుండిరి.

శతపథ బ్రాహ్మణము యాజ్ఞవల్క్యప్రోక్తమైనది. దీనిని గురించి కాశికావృత్తి 4. 3. 105 లో నిట్లు వ్రాసియున్నది.

బ్రాహ్మణేషుతావత్ భాల్లవినః,
శాట్యాయనినః ఐతరేయిణః,
...పురాణప్రోక్తేష్వితికిం,
యాజ్ఞవల్క్యాని బ్రాహ్మణాని...
యాజ్ఞవల్క్యాదయోఽచిరకాలా
ఇత్యాఖ్యానేషు వార్తా.

జయాదిత్యుని యీ వ్రాత మహాభాష్యమునకు విరుద్ధముగ నున్నది. ఇతని యనుమానమునకేదో యొక ప్రాచీనాఖ్యాయిక కారణమై యుండవచ్చు. ఆయిన నతని యభిప్రాయము దానినుండయిను సిద్ధించుటలేదు.

బ్రాహ్మణ గ్రంథముల యవాంతర భాగములకును బ్రాహ్మణములని పేరు. శతపథ బ్రాహ్మణములోని యనేకావాంతర బ్రాహ్మణము లత్యంత ప్రాచీనములు, వాటి దృష్ట్యా యాజ్ఞవల్క్య ప్రోక్తములగు బ్రాహ్మణములు నవీనములు. ఆఖ్యానములోని లేఖాభిప్రాయము సమగ్రశతపథ బ్రాహ్మణమునకు గాక దానియవాంతర బ్రాహ్మణములకు సంబధించినది. "భాల్లవి" "శాట్యాయ" "నైతరే" యాది బ్రాహ్మణములకు ప్రవచనములు వ్రాయబడినప్పుడే శతపథ బ్రాహ్మణమునకు వ్రాయబడినది. వీనిలో నైతరేయ బ్రాహ్మణ ప్రవచన కర్తయగు "మహీదాసు" సుమన్త్వాదులకన్న ప్రాచీనుడు [చూడుము ఆశ్వలాయన గృహ్యసూత్రము 3. 4. 4.] యాజ్ఞవల్క్యుడును వీనికి సహకారిగ నున్నాడు. అయిన నీ యాజ్ఞవల్క్యుడు మహాభారత కాలమున నుండి శతపథ బ్రాహ్మణమును ప్రవచించెను.

వాల్మీకి రామాయణము బాలకాండ, సర్గము 71, శ్లో. 6 ననుసరించి సీత తండ్రియగు దైవరాత జనకునితో యాజ్ఞవల్క్యునకు సంవాదము జరిగియుండినది. మహాభారత శాంతిపర్వములో 315 అధ్యాయము శ్లో. 3. 4., అ 323 శ్లో 22, 23, లలో పైవిషయము వివరింపబడినది. దాని నెవరును సందేహింపరు. దైవరాతి జనకుల నేకులుండవచ్చును. మహాభారత కాలమున నొక ప్రసిద్ధ జనకుడుండెను. అతనికి వైయాసియగు శుకునకును సంవాదము జరిగినది. దైవరాతి జనకుడదే కాలము లేక కొంచెము మొదటి వాడుగ నుండియుండును. మహాభారతమున నిదేశ్రికరణాంత్యమున భీష్ముడు దైవరాతియగు జనకునకును, యాజ్ఞవల్క్యునకును జరిగిన సంవాద నైజమును దైవరాతియగు జనకునడిగియే తెలిసికొనియుండెను.

భీష్మఉవాచ — ఏ తన్మయాఽఽప్తం జనకాత్ పురస్తాత్
తేనాపిచాప్తం నృపయాజ్ఞవల్క్యాత్
జ్ఞాతం విశిష్టం నతథాహియజ్ఞా
జ్ఞానేనదుర్గం తరతేన యజ్ఞైః 109.

శాంతి పర్వోపదేశ సమయమున భీష్ముని వయసు 200 సం॥ లకు కొంత తక్కువై యుండును. ఈ లెక్క ప్రకారము దైవరాత జనకుడు మహాభారత యుద్ధమునకు 150 సం॥ లోపున నేయుండ యుండును. కావున

శతపథ బ్రాహ్మణము గూడమహాభారత కాలముననే ప్రోక్తమైనదని తలచవచ్చును.

4. శతపథ బ్రాహ్మణము తత్ప్రవచనకర్తయగు యాజ్ఞవల్క్యుడును మహాభారత కాలమువారే యనుటకు శతపథబ్రాహ్మణమే సాక్షిగానున్నది. ఇట్లు:—

,,అథపృషదాజ్యం తదుహ చరకాధ్వర్యవః పృషదాజ్యమేవాగ్రేఽభి ఘారయన్తి ప్రాణః పృషదాజ్యమితి వదన్తస్తదుహ యాజ్ఞవల్క్యం

చరకా- ధ్వర్యురను వ్యాజహార,,- శతపథము 3. 8. 2 24.

తాఉహ చరకాః, నానైవ మంత్రాభ్యాంజుహ్వతి ప్రాణోదానౌ వాఽ_స్యైతౌ నానావీర్యౌ ప్రాణోదానౌ, కుర్మ ఇతి వదన్తస్తదుత థానకుర్యాద్- శతపథము. 4. 1. 2. 19.

యదితం చరకేభ్యో వాయతో వాను బ్రవీత్ శ. 4. 2. 4. 1.

తదుహ చరకధ్వర్యవో విగృహ్ణంతి శ. 4. 2. 3. 15.

ప్రాజాపత్యం చరకా ఆలభన్తే శ, 6. 2 2. 1.

ఇతిహాస్మాహ మాహిత్థిర్యంచరకాః ప్రాజాపత్యేపశావాహురితి, శతపథము 6. 1. 1. 10.

తదుహా చరకాధ్వర్యవః, శతపథము 8 1. 3. 7.

ఇత్యాదిస్థలములలో ,,చరక,, లేక 'చరకాధ్వర్యు' లని చెప్పబడిన వారందరు వైశంపాయనుల శిష్యులే. వాయుపురాణ పూర్వార్థమున అధ్యాయము 62 లో గూడా నిది సమర్థింపబడినది.

బ్రహ్మహత్యాతుమైశ్చీర్ణా చరణా చ్చరకాః స్మృతాః,
వైశంపాయన శిష్యాస్తే చరకాః సముదాహృతాః 23.

ఇదివరకు చెప్పినట్లుగా చరక- వైశంపాయనులు మహాభారతకాలము నకు సంబంధించినవారు. ఇట్లుండ నీ గురు శిష్యులను గురించి చెప్పు గ్రంథము మహాభారతమునకు ముందెన్నడు నుండజాలదు.

[5] యాజ్ఞవల్క్యుడు, శతపథ బ్రాహ్మణము మహాభారత కాలముననుండినట్లు చెప్పుటకింకొక ప్రమాణముగలదు.

జనకమహారాజు సభలో యాజ్ఞవల్క్యునకు తదితర ఋషులకు జరిగిన గొప్ప సంవాదమును గురించి శతపథ బ్రాహ్మణమున కాండము 11_14 లో నున్నది. ఋషులలో నొకడు “విదగ్ధశాకల్య” డుండెను. 11. 4, 603. యాజ్ఞవల్క్యుని యొక్క ప్రశ్నకు సమాధాన మొసగ లేకుండుటచే నతని మూర్ధ్నము పడిపోయినది. 14. 5. 7. 28. ఈ శాకల్యుడు ఋగ్వేదప్రసిద్ధ ఋషిగా నున్నాడు. ఇతడు పదకర్తలలోను సర్వశ్రేష్ఠుడు. ఇతని పూర్తి పేరు దేవమిత్ర శాకల్యుడు. బ్రాహ్మవాహ సుతుడగు యాజ్ఞవల్క్యుని [వాయు పు. పూర్వార్థము 60 41] తోనీ శాకల్యునకు జరిగిన సంవాదము వాయు పు. పూ. 30. 60 లో గూడ నున్నది. వాయు పురాణ పూర్వార్థము అధ్యా 60 యనుసార మీ దేవ మిత్ర శాకల్యుని [విదగ్ధుని] పూర్వోత్తరములందు ఋగ్వేదీయాచార్యుల గురుపరంపర యీ క్రిందివిధమున నుండినది.



తాండ్య, దైవత, షడ్వింశ, మంత్రబ్రాహ్మణ, సంహితోపనిషత్, ఆర్షేయవంశ, సామవిధాన, జైమినీయోపనిషత్, తలవకార, శాట్యాయన, కాలబవి మున్నగు బ్రాహ్మణగ్రంథములు సిద్ధమయ్యెను.

క్రమక్రమముగ వేదములకు గల సహజమహత్వము నష్టమయ్యెను. స్వార్థపరులగువారు యజ్ఞముల పేరిట భయానకహింసలను, వ్యభిచారమయము లగు పాపముల జేయనారంభించిరి. కొన్నిశతాబ్దాల వరకీ యకృత్యములు సాగుచుండినవి, చివరకు జైన బౌద్ధధర్మములుదయించెను. ఈ యుభయ ధర్మములును క్షత్రియపరములై బ్రాహ్మణులు, వారి హింసామయములగు యజ్ఞములకు విరుద్ధముగ క్రాంతిని బయలు దీసినవి. ఈ ధర్మద్వయము వైదిక ధర్మమున కొనర్చిన యాఘాతముకలన బ్రాహ్మణులశక్తి కృంగి ఛిన్నాభిన్న మైనది. వారు వేదాంగముల నిర్మించిరి. శిక్షాకల్పముల సృజించిరి. బౌద్ధులను జూచి కల్పసాహిత్యమును ప్రాయికముగ సూత్రములుగ జేసిరి. ఇది నాలుగు విభాగములుగ జేయబడినది. శ్రౌత, గృహ్య, ధర్మ, శుల్బసూత్రములని. ఒక్కొక్కరకపు సూత్రముల ననేకాచార్యులు రచించిరి. ఇవన్నియు నుపలబ్ధములు.

శ్రౌత సూత్రములలో యజ్ఞవిధులు వర్ణింప బడినవి. గృహ్య సూత్రములలో గర్భాదానాది 18 గృహ్య సంస్కారములభివర్ణితములు. ధర్మసూత్రములలో దైనిక జీవన పద్ధతి, ఉత్తమలోక ప్రాప్తి సాధనము, పుణ్యపాపాదికములు వివరింప బడినవి. మరియు శుల్బ సూత్రములలో యజ్ఞశాలాదికముల నిర్మించుట, తద్విధులు తెలుపబడినవి.

మూడవ వేదాంగమగు వ్యాకరణముగో లౌకిక, వైదిక, సంస్కృత భాషా నియమముల వర్ణన లున్నవి. నాల్గవ వేదాంగమగు- నిఘంటువున- వైదిక కోశ వర్ణనము [నిరుక్తమీ నిఘంటువునకుటీక]; అయిదవ వేదాంగ మగు ఛందమున లౌకిక వైదిక ఛందోవర్ణనమును; నారవదగు జ్యోతిషమున యజ్ఞసమయోచిత తారలు, నక్షత్రాదిక వర్ణనలున్నవి.

3. గోపథబ్రాహ్మణ పూర్వభాగమున 1.5 నుండియు నిదే సిద్ధమగును «యాన్ మంత్రానపశ్యత్ స ఆథర్వణో వేదోఽభవత్''-

4. బ్రాహ్మణ గ్రంథములలో వేదముల యుత్పత్తి వ్రాయబడిన చోట బ్రాహ్మణముల యుత్పత్తిని గురించి కొంచెమైనను వ్రాయబడలేదు. దీనివలన బ్రాహ్మణములు వేదములుగావని సిద్ధమగును. ఉదాహరణార్థము—... "స ఏతాని త్రీణి జ్యోతీంష్యభ్యతప్యతసో ఽ గ్నే రేవర్చో ఽ సృజత వాయోర్యజూంష్యాదిత్యాత్ సామాని, సఏతాంత్రయీం విద్యా మభ్య తప్యత......అథైతస్యా ఏవత్రయ్యై విద్యాయై తేజోరసంప్రావృహాత్, ఏతేషామేవ వేదానాం భిషజ్యాయై సభూరి త్యృచాం ప్రావృహాత్ ....." కౌషీతకీ బ్రాహ్మణము. 6. 10.

"సఇమాని త్రీణిజ్యోతివ్యభితతాప, తేభ్యస్తప్తేభ్యస్త్రయో వేదా అజాయన్తాగ్నే ఋగ్వేదో వాయోర్యజుర్వేదః సూర్యాత్ సామవేదః" 3 సఇమాంస్త్రీన్ వేదానభితతాప తేభ్యస్తప్తేభ్యస్త్రీణి శుక్రాణ్యజాయన్త భూరిత్యృగ్వేదాత్ ... 4. శత, 5. 8.

సఏతాంత్రయీం విద్యా మభ్యతపత్. తస్యాస్తప్య మానాయారసాన్ ప్రావృహాత్ భూరి ఋగ్భ్యః ఛాందోగ్యము.

ఉ. 4. 15.

ఈ విషయమునుండి సిద్ధమగున దేమన బ్రాహ్మణగ్రంథములు సంహితలతోడ్తో ప్రకటితము లైనవి కావు.

5. శతపథ బ్రాహ్మణము 14. 6. 20. 6. లో స్పష్టముగ నుపనిషత్తులు వేదములకన్న భిన్నములని యొప్పుకొన బడినది.—

"ఋగ్వేదోయజుర్వేదః సామవేదోథర్వాంగిరస ఇతిహాసః పురాణం విద్యా ఉపనిషదః శ్లోకః సూత్రాన్యను వ్యాఖ్యానాని వాచైవ సమ్రాట్ ప్రజాయన్తే"

ఇంచుమించిదే పాఠమునకు సరిపోయినది శతపథమున 94. 5. 4. 10 లో గూడ వచ్చును. ఇచట సూత్రముల మొదటిభాగమునకు సమముగ నుపనిషత్తులను వేదములనుండి భిన్నములని తలచబడినది, మరియు

బ్రాహ్మణ గ్రంథములే స్వయముగ బ్రాహ్మణ భాగములను నుపనిషత్తులను వేదములని యన నప్పుడు బ్రాహ్మణములెట్లు వేదములు గాజాలును?

6. పాణినీయ సూత్రము ;- శౌనకాదిభ్యశ్ఛందసి 4, 3. 106 నుండి మనకు శౌనకుడేదో శాఖ లేక బ్రాహ్మణ ప్రవచన కర్తగ నుండునని తెలియు చున్నది. చాలమట్టుకీ శాఖ ఆథర్వణులదై యుండును. ఆశ్వలాయనుడు శౌనకుని శిష్యుడు. శౌనకుని శిష్యుడగుటచేతనే ఆశ్వలాయనుడు తన శ్రౌత సూత్రములు లేక గృహ్యసూత్రముల యంతమున- నమః శౌనకాయ నమః, శౌనకాయ, అని వ్రాసియున్నాడు.

7. శాఖా ప్రవర్తకుడగుటచే శౌనకుడు వ్యాసునకు సమీపవర్తి. ఇదిగాక మహిదాసుని యైతరేయము గూడ కృష్ణద్వైపాయన వ్యాసునకు దగ్గరిదే. ఈ యైతరేయము మహిదాసుని ప్రవచన మగుట యైతరేయ బ్రాహ్మణము మహాభారత కాలమునాటిదే. మరియు నిదే మహిదాసుని యుల్లేఖమగుట ఛాందోగ్యోపనిషద్బ్రాహ్మణమును మహాభారత కాలము నాటిదే. ఉపనిషద్భాగము కొంత తరువాతనైనను గావచ్చును. ఏలన యాజ్ఞవల్క్యాది ఋషులొకేదినమున బ్రాహ్మణము నంతయు నిర్వచించి యుండరు. దీని ప్రవచనమున నెన్నియో వత్సరములు బట్టియుండును. తాండ్యాది ఋషులు ఛాందోగ్యాద్యుపనిషత్తుల నిర్వచించునప్పుడు మహిదాసైతరేయుడు దేహము చాలించియుండును. తక్కినఋషులకన్న నీమహిదాసు కొలది కాలమే జీవించి యుండును.

8. జైమిన్యుపనిషద్బ్రాహ్మణము 4. 2. 11. ను గురించి క్రింద వ్రాయబడిన వాక్యముకూడ నిదే విషయమును దెల్పును-

ఏ తద్ధ తద్విద్వాన్ బ్రాహ్మణ ఉవాచ మహిదాస ఐతరేయః......సహ షోడశశతం వర్షాణి జిజీవ.

9. ఐతరేయారణ్యకము ఐతరేయ బ్రాహ్మణపు టంతిమభాగమే యైయున్నది. దానిలోను మహిదాసైతరేయుని పేరుగలదు.

ఏతద్ధస్మవై తద్విద్వానాహ మహిదాస ఐతరేయః 2. 1. 8.

దీనినుండి మొదట చెప్పబడిన విషయము బలపడుచున్నవి.

ప్రాచీన గ్రంథకర్తలు పైజెప్పినట్లు తమ పేళ్ళను గ్రంథములలో సూచించుచుండిరను మాటను లక్ష్య మందుంచతగినది. శతపథ బ్రాహ్మణమున యాజ్ఞవల్క్యుడును, కామ సూత్రములలో వాత్స్యాయనుడును, వేదాంత సూత్రములలో బాదరాయణుడును ఇదే ప్రకారము తమతమ పేళ్ళను ప్రయోగించిరి. పరిశోధించుటవలన ననేకములింకను గానవగును. ఇటు నింకొక విషయము గమనార్హమైనది; మహిదాసైతరేయుని వయస్సు 'షోడశంవర్ష శతం' నూటపదునారుగాని 16 వందలు గాదనునది. శంకరాదులు నిదేయర్థము గ్రహించిరి. మరియు నియ్యదియే సమంజసము. మూడు సవనముల మొత్తము సంవత్సరములు గూడ 24 + 44 + 48 = 116 అగును. కావున మహిదాసైతరేయుడు 116 సం॥ లు జీవించియుండును.

[10] సామవిధాన బ్రాహ్మణము 3. 9. 3. లో నొకవంశమిట్లు చూపబడినది.

1. ప్రజాపతి.
2. బృహస్పతి.
3. నారదుడు.
4. విష్వక్సేనుడు.
5. వ్యాసపారాశర్యుడు.
6. జైమిని.
7. పౌష్పింజ్యుడు.
8. పారాశర్యాయణుడు.
9. బాదరాయణుడు.
10. తాండి.
11. శాట్యాయని.

వీరిలో కడపటి యిరువురు తాండ్య శాట్యా యనులు బ్రాహ్మణముల ప్రవచించిరి. ఈ యాచార్యులు పారాశర్య వ్యాసునకు కొంత

తరువాత వారు కావున వీరి గ్రంథములును మహాభారత సమకాలికములే, చాలామట్టుకు శతపథ బ్రాహ్మణము 6, 6, 2. 25లో—

అథ హస్మాహ తాండ్యః

తాండ్యుని గురించిన విషయ మీతనిదే.

ఈ ప్రకారమనేక ప్రమాణములనుండి బ్రాహ్మణములు మహాభారత సమకాలికములని సిద్ధమైనది. నాటి వైదిక సూక్తములు, బ్రాహ్మణములలోని దీర్ఘములగు మాటలు, వాటి తారతమ్యమును గురించి యించు కాలోచించితిమేని నాటి సాంఘిక వ్యవస్థమన కట్టెదుట నిలచును. కేవల మాకాశామువైపు జూచియు, సూర్యోదయమును దిలకించియు సమ్మోహితులగు నార్యులు క్రమమున జాతిని విస్తృతపరచిరి, జనపదముల సృజించిరి. ప్రజాపతి, రాజ్యము, నాగరకతకు సంబంధించిన స్థూలోపకరణముల నెన్నిటినో వారు నిర్మించియుండిరి. యిట్టిస్థితిలో వారెట్లు వర్షాధి దేవతయగు నింద్రుని, ప్రభాతాభిమాని యగు నుషను కేవలము నిరాడంబరముగ బూజింపగలరు? ఇప్పుడు వారిలో కొంత రూఢియు, నాడంబరమును, సాంసారికతయు, ప్రమాదముననునవి చేరియుండినవి. సాయంకాలార్ఘ్యమునుండి గొప్పగొప్ప విధానములతో గూడిన రాజసూయాశ్వమేధాదిక దైర్ఘ్య కాలికానుష్ఠానముల జేయసాగిరి, యజ్ఞనియమములు, చిన్నచిన్న మాటలపై గురుత్వము, హీనోద్దేశములు మానవుల స్వచ్ఛహృదయములలో— కేవలము వేదవిశుద్ధ భావనలుగల హృదయములలో— నిర్మలవర్ష జలములలో ధూళీలవములు జేరునట్లు జేరినవి. కావుననే బ్రాహ్మణముల రచనాప్రణాళికలో నొక గొప్ప యంతర మేర్పడినది.

ఇదేరీతిగ యైరోపా సాహిత్య చరిత్ర సాగినదనుటకు నిదర్శనములు గలవు. మధ్యయుగ పుటితిహాసము, కల్పితగాథలు, పదునాలుగు, పదునైదు శతాబ్దములలోని సాహిత్యపు పోకడలలో నడుచలేదు. 'హ్యూమ్', 'గిబ్బన్', 'స్కాటులు' మధ్యకాలపు శైలిననుకరింపరైరి. దీనికి కారణము— ఒకేరకపు వర్ణనలు— కేవలము యాంత్రికములుగ, తోచుటయే.

మహారాజ్ఞి ఎలిజబెత్ కాలములో 'షేక్‌స్పియర్' మరియు బెకన్'ల సాహిత్య వీచికల అనంతరమైరోపావాసులలో రచనా సామర్థ్య ముండినది. జనులలో బుద్ధివికాసము తర్క, వాణిజ్య, శిల్పసముద్ర ప్రయాణాదికముల యందుత్తరోత్తరాభి వృద్ధి గలుగుచుండినది. ఇదియే యైరోపా సాహిత్య సృష్టిలో పరివర్తనమును జూపు నితిహాసము. ఋగ్వేద సూక్తములలో కేవలము పంజాబును గురించియే వ్రాయబడినది. అన్ని యజ్ఞములకును, సంఘ సంస్కారాదికములకును సింధుతటమో లేక దాని శాఖ సరస్వతియో మూలస్థానమై యుండినది.

అయిన బ్రాహ్మణములలో నాధునిక 'ఢిల్లీ' పరిసరముల 'కురు' వంశీయులయు, నేటి 'కనౌజు' పరిసరముల 'పాంచాలు'రయు, ఉత్తర ఖండములోని 'విదేహుల' యొక్కయు, 'నయోధ్య' లోని 'కోశలు' ల యొక్కయు, ప్రస్తుతపు 'వారణాశీ' పరిసర 'కాశీయుల'యు నుల్లేఖములు లభించును. వీరు మిక్కిలి యాడంబరములతో యజ్ఞయాగాదికముల నొనర్చి, వాటి ప్రచారము చేసిరి. వీరిలో నజాతశత్రు, జనక, జనమేజయుల వంటి ప్రతాపశాలురగు రాజులుండిరి. బ్రాహ్మణములలో వీరి సంస్కృతి, వీరి యితిహాసములే మనకు లభించుచున్నవి. పంచనదదేశ మీకాలము వారికి జ్ఞాపకము లేకుండినది. దక్షిణభారత మింకను వీరికి దెలిసియుండ లేదు. లేక ఈ ప్రాంతములవారి నాటవికులని వదలిరేమో- అయిన, తరువాత సూత్ర గ్రంథములలో దక్షిణదేశపు గొప్పగొప్ప రాజ్యములను గురించి మనకు వివరములు లభించును.

ఆరణ్యకములలోనిది బ్రాహ్మణముల తరువాత సాహిత్యము. వీటిని బ్రాహ్మణముల తుదియంశములని తలచవచ్చును, ఇవి అడవులలో జదువ బడుటచే 'నారణ్యకము' అనియు గృహస్థులు యజ్ఞములలో ప్రయోగించుటచే 'బ్రాహ్మణము' అనియు పేళ్ళు గలిగిన వనియు 'సాయణులు' నిర్వచించిరి.

ప్రసిద్ధధార్మిక విశేషములతో గూడిన భండారములనబడు నుపని షత్తుల గలిగియుండుటచే నారణ్యకములకింత మహత్వమబ్బినది. బ్రాహ్మ ణముల తరువాత 'కపిల', 'బుద్ధు'ల ప్రాథవిచారముల ప్రచార మొకవంక లాగుచుండ బ్రాహ్మణముల రూఢివాదసాహిత్య మెట్లు కొనసాగగలదు?

అప్పుడు భారతీయుల హృదయములలో నూత్నప్రోత్సాహము తలలెత్తుచుండెను. వారు వింధ్యపర్వతమునకు దక్షిణమునగల యొక క్రొత్త భూభాగమును గురించి తెలిసికొనసాగిరి. మహాత్ముడగు 'అగస్త్యుడు' ఈ దక్షిణాపథమును వారికి జూపెను. పరిపూర్ణములగు భక్త్యుత్సాహవివేచనతో నుపనిషత్తుల రచించుచున్నవారు బ్రాహ్మణముల ద్వేషింపసాగిరి. మహాసత్వుడగు 'కపిలుడు' ప్రచండుడగు తత్వదర్శియు, దార్శనికుడుగ నుండెను. ఇతడు తన యనర్గళపాండిత్యముచే భరత వర్షమునంతయు నుఱ్ఱూతలూచెను. బుద్ధుడు తన దుఃఖవాదసమస్య నత్యచ్ఛమగు నాత్మవాదరూపమున, బ్రాహ్మణధర్మ, కర్మలచే విసిగి వేసారిన-జనాంగమునకు బోధింపసాగెను.

బ్రాహ్మణములులోపించుటయే దీనికి ఫలితము. అర్థరాహిత్యము అగు విస్తృత నియమములను జనులేవగించుకొనసాగిరి. అట్టితరి అన్నిధర్మములు, సంఘనియమములు సంక్షిప్తములుగ వ్రాయబడెను. విస్తృతములగు బ్రాహ్మణముల రచనలనుండి విముఖులగు వారికి సంగ్రహముగ వ్రాయున దొక కళగాపరిణమించెను. దీనికి ఫలితముగ గూఢములగు దార్శనిక విషయముల నిర్మాణమయ్యెను. ఈ విధముగ నాడంబరమయములగు బ్రాహ్మణములపై వివేకమయమగు కాలము సూత్రగ్రంథముల ద్వారా విజయమును బడసినది.

బ్రాహ్మణములనాటి సంఘ జీవనము :

ఈ కాలమున బ్రాహ్మణ క్షత్రియులలో పరస్పరాధిక్యతను గురించి స్పర్థలేర్పడి యుండినట్లు ఉపనిషత్తులనుండియు, బ్రాహ్మణములనుండియు దెలియుచున్నది. బ్రాహ్మణులు బ్రాహ్మణ ప్రోక్తములగు యాగాదికర్మల దగుల్కొనినప్పుడు- క్షత్రియు లుపనిషత్తులందలి మూలతత్వమగు బ్రహ్మజ్ఞానము ప్రాపించుకొనిరి. ఈ జ్ఞానము బ్రాహ్మణుల కుపదేశింప బడకుండినది. ఇంతేగాక ఈ రహస్య మితరులెరుంగ కుండుటకై దాచబడుచుండెను. ఇట్టి యుదాహరణలిచట గానగును-

విదేహాధిపతియగు జనకునొద్దకు అపుడప్పుడే గురుకులముల వదలి వచ్చిన ముప్వురు బ్రాహ్మణులు పోయిరి. వారినిజూచి రాజు ''మీకు

అగ్నిహోత్రవిధి తెలియునా?” యని ప్రశ్నించెను. ఆ మువ్వురు- శ్వేతకేతౌఋణేయుడు, సెరమసుష్మ సత్యయజ్ఞుడు, యాజ్ఞవల్క్యుడు.

ఈ మువ్వురు దమకు దోచినచందమున బదులు సెప్పిరి. వారిలో యాజ్ఞవల్క్యుని సమాధానమొక్కింత యథార్థముగ నుండినను పూర్ణమైనది కాదు. తక్కినవారి యుత్తరము లసమంజసములు. జనకుడు వారి సమాధానముల కొప్పుకొనక రథారూఢుడై చనెను.

బ్రాహ్మణులు ‘ఈరాజు మమ్మగౌరవ పరచెన’ని యనుకొనిరి. యాజ్ఞవల్క్యుడు మాత్రము రథముపైనెక్కి జనకుని వెంటుదవిలి తన యనుమానమును నివారించుకొనెను. [శతపథము 11. 4. 5] అప్పటినుండి జనకుడు బ్రాహ్మణుడుగ తలచబడెను. [శతపథ. బ్రా. 11.6.21.]

శ్వేతకేతౌఋణేయుడు పాంచాలరాజసభకేగెను అందు ప్రవహణ క్షత్రియుడతని నైదు ప్రశ్నలడుగ నాతడొక్కదానికైన నుత్తర మీజాలడయ్యె. అప్పుడు రాజతనిని మూర్ఖుడని తలచి గెంటివైచెను. ఋషికుమారుడు వెంటనే తండ్రియొద్దకు వచ్చి జరిగిన సంగతి నిట్లు జెప్పుకొనెను. “పితృమూర్తీ, నన్నా రాజన్యుడైదు ప్రశ్నలడిగెను. నేనందొక దానికైన బదులుచెప్పనైతి.” ఇదివిని యతని పితృపాదుడగు గౌతముడు- “కుమారా! బ్రాహ్మణులకీ బ్రహ్మవిద్య తెలియద’ని పలికి మరునాడే రాజసభకు వెళ్లి శిష్యునివలె సమిధలగొని యతని సమ్ముఖమున గూరుచుండెను. రాజతనితో “ఓ గౌతమా! నీవుదక్క నింకే బ్రాహ్మణుడు నీ జ్ఞానమును బడయలేదు. కావున బ్రాహ్మణులలో మొట్టమొదట నీకు దీని నుపదేశించుచున్నా”నని యుపదేశించెను. ఈ విద్య కేవలము క్షత్రియులదై యుండినది. గౌతముడు బడసిన విద్యను తన కుమారునకిచ్చెను. [ఛాం. ఉ. 5. 3.]

ఈయుపనిషత్తుననే వేరొకచోట నీప్రవాహణుడు విద్యాగర్వితులగు నిరువురు బ్రాహ్మణుల నిరుత్తరుల గావించి యాత్మజ్ఞాన మొసంగి పంపివైచెను. శతపథ బ్రా. [10. 6. 1. 1] మరియు ఛాం. ఉ. [5. 2] లలో నొకే కథవివరింప బడినది. అది—అయిదుగురు బ్రాహ్మణ గృహస్థులు, వేదాంతులలో నాత్మేశ్వరులను గుఱించి జిజ్ఞాస కలిగినది. అప్పుడు

వారుద్దాల కారుణేయుని చెంత కేగిరి. ఈవిషయమున నారుణికి సందేహముండినది. కావున వారినతడు అశ్వపతికైకేయుని కడకు పిలుచుకొని పోయెను. రాజు వీరినాదరించి నిలుపుకొనెను. మరునాడు వారందరు సమిధలగొని రాజు సమ్ముఖమున శిష్యులరీతి నుపవిష్టులైయుండ వారికత డాత్మైశ్వర జ్ఞానము ప్రసాదించెను.

కౌశీతక్యుపనిషత్తు [1. 1] లో ఉద్దాలకారుణి మరియు నతని పుత్రుడు శ్వేతకేతు ఉభయులును సమిధలగొని "చిత్రగాంగాయనీ" రాజు కడకేగ నతడు వారికి బోధించెనని వ్రాయబడి యున్నది.

కౌశీతకీ యుపనిషత్తు [4] లో ప్రసిద్ధ విద్వాంసుడు గార్గ్యబాలాకి మరియు విద్వాంసుడగు కాశీరాజు- అజాత శత్రు- వరను జరిగిన వాద వివాద విషయికమగు నొక ప్రసిద్ధగాథ వ్రాయబడినది. ఈ బ్రాహ్మణు డెన్నియో విషయముల దర్శించినను రాజునెదుట శాస్త్రార్థమున నోడి పోయెను. అప్పు డజాతశత్రుడతనితో "నీకింతయే తెలుసు" ననగా నతడు "నేనింతయే తెలియుదు" ననెను. రాజపుడు 'నీ కీశ్వరీయజ్ఞాన మొసగ వలెనా!' యని ప్రశ్నించి 'అతడు సర్వ వస్తువుల సృజించినవాడు. ఇదంతయు అతని మాయ. కేవల మతని గూర్చియే తెలిసికొనవలె'నని బోధించెను.

అపుడు బాలాకి సమిధలగొని 'నీ చెంతకు శిష్యుడనై వత్తునా?' యని యడుగ నజాత శత్రుడతని కుపదేశించెను.

ఇది, మరియు శ్వేతకేతారుణి, ప్రవహణ జైవలీయుల కథలును బృహదారణ్యకోపనిషత్తులో వివరింప బడినవి.

ఇవిగాక నుపనిషత్తులలో క్షత్రియులు ధర్మబోధ జేయుటలో దిట్టలుగ నుండిరని తెలుపు వాక్యములనేకము గలవు.

వేదయుగము ముగియుచుంతలో నార్యులు గొప్ప గొప్ప రాజ్యముల పాలించుకొనిరి. ఈమాట యింతవరకు జెప్పబడిన విషయమును గమనించిన

బోధపడును. గంగాయమునల మధ్యప్రదేశమున నార్యులు వసించినపిమ్మట 4, 5 వందల సం॥ వరకును వారి కేరితోడను యుద్ధములజేయు నవసరమేర్పడలేదు. ఈ కారణముగ కృషి, శిల్ప వినిమయములలో వీరుండి యనేక రాజ్యముల నచ్చుగట్టుగ స్థాపించుకొనిరి. వీరు స్థాపించిన రాజ్యముల శాంతి సంరంభములతో గూడి సర్వధా ఆదర్శములుగ నుండినవి. ఒకరాజు తన రాజ్యములోని చక్కని వ్యవస్థను గూర్చి యిట్లు వర్ణించి యున్నాడు :—

'నా రాజ్యమున దొంగ, లోభి, త్రాగుబోతు, అగ్నిహోత్రమును వేల్చనివాడు, మూర్ఖుడు, వ్యభిచరించు స్త్రీ గాని, పురుషుడుగాని లేడు. [ఛాం. 5. 2] ఇట్టి మాటలబలుకు టేరాజుకైనను గర్వకారణమై యుండెను. అయిన నీ రాజులు ఆధ్యాత్మవిదులును, గురువులునై విద్వాంసుల సల్లాపములలో కాలముబుచ్చువారుగ నుండినప్పుడు నాటి ప్రజలన్ని రీతుల దిద్దబడుటలో, నశ్వపతికైకయుడుద్ఘోషించిన ప్రకారమినుమంతయు ననుమానము జనింపదు.

ఇటులార్యులితరులతో సంఘర్షణలుమాని, సువ్యవస్థితములగు రాజ్యము నెలకొల్పిరి. వారిలో జాతీయమగు నిష్ఠుర నియమము, సంకీర్ణతలుతలెన్నమగుటయే యొక దోషము. క్రతువుల జేయించుట పైతృకమగు వ్యవసాయమైనది, అదే తరువాత 'జాతి' లేక 'వర్ణ' రూపమున మారినది. ధార్మికరీతుల యట్టహాసము మిక్కిలిగ పెరిగినది. పురోహితులాచరించినట్లు శ్రద్ధాస్పృద్ధలతో నొనర్చుచుండిరి. దానములిచ్చు చుండిరి. ఈ కారణములచే వారికి సర్వసాధారణముగ మర్యాద లభింపసాగినది. వారు పరస్పర వివాహ కార్యముల జరుపుచుండినను ఇతర కన్యల గృహా పూర్వకముగ స్వీకరించు చుండిరే కాని యితరుల కిచ్చుచుండలేదు. రాజుల స్థితి యిటులే యుండినది. వారును తమదొక వర్ణము నిర్ణయించుకొని వివాహాదిక నియమములలో పైవారిననుకరించిరి. విదేహ కోసలముల రాజులు రాజనీతి నైపుణ్యము, బ్రహ్మజ్ఞాన కారణములచే ప్రజలదృష్టిలో దేవతాసమానులుగా భావింపబడుచుండిరి ఇట్టి స్థితిలో వారి కన్యకల గోరుటకెవడు సాహసించును? అయినా బ్రాహ్మణులు ధన, సన్మానము

లలో వారికి సమములుగా నుండుటచే వారి కన్యల జేబట్టుటలో తొలుత సులభమై యుండును. తరువాత బ్రాహ్మణులు క్షత్రియులపై ప్రాధాన్యతను బొందినపుడు తమ కన్యల వారికిచ్చుట మానిరి.

ఈ కాలమున గలిగిన వర్ణభేదము విభిన్న వ్యవసాయమూలముననే యనుట స్పష్టము. వాయుపురాణములో- ఆది లేక కృతయుగములో జాతిభేదమనునది లేకుండెను. కొంతకాలమైన పిదప మానవుల కార్యములం బట్టి వారిలో భేదములను బ్రహ్మ కలుగజేసెను. „వారిలో శాసించు యోగ్యత గలవారును యోధులును, యితరుల రక్షించుటలో నేర్పుగల వారును నగు వారిని క్షత్రియులుగ జేసెను. క్షత్రియులతో గలసిమెలసి యుండి సత్యవాక్య నిరతులును, చక్కగా వేదఘోష సలుపువారును బ్రాహ్మణులైరి. బక్కపలుచగ నుండి దుర్బలులగువారును. వ్యవసాయమును జేయువారును, వ్యావహారికులును- కృషి, వాణిజ్యములచే భృతిని సంపాదించువారును వైశ్యులనాబడిరి. గ్రామమును శుభ్రపరచుచు, నుద్యోగముల జేయువారును, కొద్ది బలము లేక పరాక్రమము గలవారును శూద్రులనబడిరి.” ఇట్టి వర్ణనలే పురాణములలో పెక్కులు గలవు.

తన కేయగు నవీన సాహిత్యరూపమును రామాయణము మిక్కిలి ప్రాచీనకాలముననే యేర్పరచుకొని యుండినది. పైన జెప్పినప్రకారము ఉత్తరకాండ 14 వ అధ్యాయమున కృతయుగమున కేవలము బ్రాహ్మణులే తపమొనర్చుచుండిరనియు, త్రేతాయుగమున క్షత్రియు లుత్పన్నమైరనియు అప్పుడే యాధునికములగు నాల్గువర్ణములు లేర్పడినవనియు వ్రాయబడినది. ఈ కథావాఙ్మయము నైతిహాసిక భావములో మార్చుకొని జూచిన వైదికయుగములో ఆర్యులు గలసియుండి యైతిహాసిక కావ్యకాలమున ధర్మాధ్యక్షులును రాజులును విడివడి ప్రత్యేకజాతుల పాటించిరి. సామాన్య జనులును వైశ్య, శూద్రాది జాతులవారుగ విభక్తులైరి.

మహాభారతముకూడ తన కాలమున నిగ్గుదేరిన స్వరూపమును గల్గిన మిక్కిలి పురాతన గ్రంథమనుట మనము జూచితిమి. దానిలోను జాతుల యుత్పత్తిని గురించి ప్రత్యక్షాధారములగు వర్ణనలు పెక్కులుగలవు. శాంతి పర్వపు 188 వ అధ్యాయములో సుఖాసక్తులును, క్రోధనులు నగు గౌరవర్ణ

ద్విజులు సాహసులై తామొనర్చు యజ్ఞయాగాది క్రియల మరచిరి. వారు క్షత్రియులుగ మారిరి. పీతవర్ణులగు బ్రాహ్మణులు గోసంరక్షణ, వ్యవసాయములచే జీవించువారు తమ విధుల విస్మరించి వైశ్యులైరి. అపవిత్రులును, అసత్యవాదులును, లుబ్ధులునగు నల్లని బ్రాహ్మణులు పలురకముల పనులుజేసి బ్రతుకువారు శూద్రులైరి. ఈ ప్రకారముగ ద్విజులు తమ కర్మల ననుసరించి వేరువడి వివిధ జాతులవారుగ నేర్పడిరి.

ఈ వాక్యములను, మఱియు నిట్టి వాక్యములను వ్రాయువారు నిస్సందేహముగ నాలుగు జాతులు బ్రహ్మశరీరములో నాలుగు భాగముల నుండి పుట్టినవను కథను దెలిసికొని యుండిరి. అయిన వారీ విషయమును స్వీకరింపక కవి వర్ణనాచాతుర్యమని తలచిరి. ఇది నిజమునకింతే. మొదట వర్ణవ్యవస్థ లేకుండినదనియు, పనిపాటులు, వ్యవసాయ భేదముచే తరువాత జాతులుగలిగి యుండవచ్చునని వారు వ్రాసియుండిరి. ఈ విషయమటుంచి యైతిహాసిక కావ్యకాలమున జాతిభేద మెట్లుండినదో విచారింతము.

మొదట గంగాతీర వాసులందే జాతిభేద మంకురించినదని యీవరకే చెప్పబడినది. అయిన హైందవుల స్వాతంత్ర్య మడుగంటువరకు నీ పద్ధతి యొక్క దుష్పరిణామమగుట కవకాశము కలుగదయ్యె. ఐతిహాసిక కావ్య కాలమునగూడ బ్రాహ్మణులు, క్షత్రియులు సరియగు ధర్మవిషయిక జ్ఞానమును పూర్వులవలె పొందుట కర్హులని తలచబడుచుండిరి. మరియు బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్యులలో కొన్ని సమయములందు వివాహములు జరుగుచుండెను. కావున ప్రాచీన భారతేతిహాసమును జదువువారీ జాతిభేద పద్ధతినిగురించి ఎంత చింతించినను, భారతదేశమున మహమ్మదీయులు రాక పూర్వమెట్టి దుష్ఫలితములు తలయెత్తలేదను విషయమును మాత్రము జ్ఞాపకముంచుకొనవలయును.

శుక్ల యజుర్వేదములో- నది సంగ్రహింపబడిన కాలమున- సంఘములోని జనులొనర్చుచున్న యనేక వ్యవసాయములను గురించి వ్రాయబడినది. దీనిలో వివరింపబడిన పేళ్ళన్నియు వివిధ వ్యవసాయములను గురించినవే కాని, వివిధజాతులను గురించినవి కావని స్పష్టమగును. 20, 22 ఖండికలలో పలురకముల చోరులను గురించియు, 26 లో రౌతులు,

సారథులు, కాల్బలములను గురించియు చెప్పబడినది. ఇదే విధమున 27 వ ఖండికలో వివరింపబడిన వడ్లవారు, రథముల జేయువారు, కుమ్మరి, కమ్మరి మున్నగువారు వివిధకార్యముల జేయువారేగాని భిన్నజాతులవారు కాదు. ఆదేఖండికలో నిషాదాదుల వర్ణనలు గలవు. నేటివలెనే నాడును వీరు హిందూసంఘములో క్రిందిమెట్టుముననే యుండిరనియు బోధపడును.

ఇదే గ్రంథపు 30 వ అధ్యాయములో నీ నామావళి మిక్కిలి పెంచబడి యుల్లేఖింపబడినది. ఈ యధ్యాయము మిగుల ప్రాశదనియు వాస్తవమున నిదియుపోద్ఘాతమనియు నీవరకే తెలిపితిమి. అయిన దీనిలో గూడ ననేక వ్యవసాయముల దెలుపు పేళ్లును గలవు. కాని వానిలో వైశ్యులనేక జాతులలో విడివడి నట్లైచటను పరిమాణము గానరాదు. దీనిలో నటులు, వక్తలు, సభాపతులు, రథకారులు, వడ్ల, కుమ్మరి, రత్నవ్యాపారులు సేద్యగాండ్రు, ధనుర్బాణముల జేయువారును పేర్కొనబడిరి. మరియు కుంటి, గ్రుడ్డి, గూని, చెవిటివారిని గురించియు, వైద్యులు, జ్యోతిష్కులు, ఏనుగులు, గుఱ్ఱములు, పశువుల బెంచువారు, ద్వారపాలకులు. భృత్యులు, వంటలవారు, కట్టెల జీల్చువారు, చిత్రకారులు మరియు పాత్రలు మున్నగు వానిపై పేళ్లను జెక్కువారు, చాకలి, వస్త్రలద్దువారు, మంగలివారు, విద్వాంసులు, గర్వితులు మున్నగువారి పేళ్లును, స్త్రీలయు, చర్మకారులయు వ్యాధులయు, స్వర్ణకారులు, వ్యాపారుల పేళ్ళును, నానావిధ రోగులయు నకలీ వెంట్రుకల జేయువారు, కవులు, గాయకులు, పేళ్ళు లభించును. ఈ పేళ్ళన్నియు జాతులకు సంబంధించినవి కావని స్పష్టమగుచున్నది. ఇవిగాక మాగధ, సూత, భమిల. మృగయు, స్వనిన, దుమేదాది నామములు తైత్తిరీయ బ్రాహ్మణమునను పేర్కొనబడినవి మాత్రమే యిచట జెప్ప వలసి యుండినది.

పై జెప్పిన పేళ్ళనుండి ఆకాలపు వృత్తులు, వ్యవసాయము లెట్టివో సాంఘికవ్యవస్థ లెట్టివో తెలియనగునే కాని యీ నామావళికిని, జాతులకు నెట్టి సంబంధము లేదని తెలియవలెను. ఐతిహాసిక కావ్యకాలమునను, తరువాత మహమ్మదీయు లిచటికి వచ్చునంత వరకును ఆర్యులలో ననేకులు వైశ్యులుగ నుండి యనేక వ్యవసాయముల జేయుచుండిరి. వైశ్య,

బ్రాహ్మణ, క్షత్రియులు గలసి ద్విజులయిరి. వారే యీ జాతివారిని స్వీయ, మరియు పైతృకములగు విద్యలను, ధర్మములను గరచుటకు యోగ్యులుగ జేసిరి. కేవలము పరాజితులగువారే శూద్రులనబడిరి. వీరు ద్విజుల స్వత్వములనుండి దూరము చేయబడిరి.

ప్రాచీన కాలపు జాతిరీతులందును, నేటి వర్ణవ్యవస్థల యందును ముఖ్యభేదమిదియే. పురాతన కాలమున జాతి బ్రాహ్మణులకును, క్షత్రియులకును కొంత విశిష్టాధికారము నొసగియుండినది. బ్రాహ్మణ, క్షత్రియులును యితరులును దమతమ వృత్తులజేయుచు యొకేవిధమగు ధర్మశిక్షణమును బడయుచుండిరి. వారొకే పాఠశాలలలో జదువుచు, నొకే సాహిత్యము నభ్యసించుచు, నొకేరకపు నామములు, జాతీయములు, సామెతలనుపయోగించుచు, నొకేచోట భుజించుచుండిరి. తమలో దామన్న విధముల సంబంధముల గలిగి యొండొరులతో వివాహాదులొనర్చుకొనుచు, దమచే పరాజితులగు వారికి భిన్నులై „ఆర్య''లనిపించుకొనుటయే గౌరవమని తలంచిరి. అయిన ప్రస్తుతజాతి వైశ్యార్యులను నూర్లకొలది సంప్రదాయములచే వేర్వేరొనర్చినది. ఈ సంప్రదాయములు జాతిభేదమును విస్తరింప జేసినవి. వారిలో పరస్పర వివాహాదులను, తదితర సాంఘిక సంసర్గములను మాయజేసి, ధర్మజ్ఞాన సాహిత్యాభావమును గలుగ జేయుచు వారిని వాస్తవముగ శూద్రులుగ నొనర్చినది.

బ్రాహ్మణములలో ననేక స్థలములందు విపరింపబడిన వాక్యముల వలన మొదట జాతిభేదమంతగ లేకుండినట్లు దెలియుచున్నది. ఉదాహరణార్థము ఐతరేయ బ్రాహ్మణము [60-29] లో నొక యపూర్వవాక్య మిట్లున్నది—ఏ క్షత్రియుడయినను యజ్ఞమున బ్రాహ్మణుని భాగమును భుజించినచో వాని సంతానము బ్రాహ్మణుని గుణములు—„దానముపుచ్చుకొనుట, సోమరసాస్వాదనాపేక్ష, భోజనప్రియత్వము మున్నగు గుణములు గలిగి యిచ్ఛానుసారము దేశముల దిరుగుటలు„ గలదగును. మరియు „రెండు లేక మూడవ తరములోనది [సంతానము] పూర్ణముగ వాత్సల్య యోగ్యమగును.„ ఒకవేళ వైశ్యుని భాగము నతడు భుజించిన „నతనికి వైశ్యుని గుణములుగల—ఇతరరాజులకు సుంకముల జెల్లించునట్టి—సంతా

నను కలుగును.,, మరియు ,,రెండు లేక మూడు తరములలో వారు. వైశ్యజాతి వారగుటకు యోగ్యులగుదురు.,, అతడు [క్షత్రియుడు] (శూద్రుని భాగమే దినిన నతని సంతానములో ,,శూద్రుని గుణములుండును. వారితుచ్ఛములగు పైమూడు జాతుల సేవ జేయవలసి యుండును. మరియు తమయజమానుల యిచ్ఛననుసరించి తొలగింపబడుటకు, శిక్షలబొందుటకును, వారర్హులగుదురు.,, మరియు ,,రెండు లేక మూడవతరములలో వారు శూద్రత్వమును బడయుటకు యోగ్యులగుదురు.,,

వేదకాలపు జనకుడు యాజ్ఞవల్క్యునకు ముందెన్నడెరుగని బ్రహ్మజ్ఞానము నుపదేశించెననియు, నాటినుండి యుపదేష్ట బ్రాహ్మణుడుగ తలపబడెననియు నీవరకే తెలిపితిమి. [శత. ప. బ్రా. 11, 6, 2, 1] ఐతరేయ బ్రా. [2. 19] లో ,,ఇలూషు,,ని పుత్రుడు ,,కవషు,,ని వృత్తాంతము కలదు, దానిలో నతనిని, యితర ఋషులు ,,బ్రాహ్మణుడు కాని యొక దాసీ పుత్రుడెట్లు మాతోబాటు దీక్షితుడు కాగల,, దనియాగమునుండి వెడలనడచిరి. అయిన కవషుడు దేవతలను, నతనిని దేవతలును దెలిసి యుండుటచే నతడు ఋషుల శ్రేణివాడయ్యెను. ఇదేవిధముగ ఛాందోగ్యోపనిషత్ [4. 4.] లో సత్యకామ, జాబాలుల హృద్యమగు కథలో— నాకాలమున నిజము పలుకు వారును, విద్వాంసులునగు వారినే యాదరించుచుండిరి. మరియు నట్టివారే యున్నతజాతి వారుగ దలచబడుచుండిరి. ఈ కథ సారళ్యమునను, కావ్యశిల్పమునను మనోహరమైనదగుట దానినిచట లిఖించుటయుక్తమని దలచెదము.

,,1. జాబాల పుత్రుడు, సత్యకాముడు తన తల్లితో ,,అమ్మా! నేను బ్రహ్మచారిని కాదలచితిని. నా వంశమెయ్యది,, యని ప్రశ్నించెను.

2. ఆమె యాతనితో ,కుమారా! నీవే వంశపు వాడవో నాకు దెలియదు. నా యౌవనములో, నేను దాసిగా నున్నప్పుడు, నిన్ను గర్భమున దాల్చితిని. నీవేవంశము వాడవో నాకు దెలియదు. నాపేరు జాబాల, నీవు సత్యకాముడవు; కావున నీవు, సత్యకామజాబాలుడనని నుడువు' మనెను.

3. అతడు హారిద్రుమతుడగు గౌతముని కడకేగి 'మహాశయా, మీ చెంతకు బ్రహ్మచారి నగుటకు వచ్చితిని. నేను రావచ్చునా?' యని యడిగెను.

4. అతడతనితో 'మిత్రుడా, నీవేవంశమువాడ'వని యడిగెను అందుల కతడిట్లనెను– 'మహాశయా, నేనే వంశము వాడనో నాకు దెలియదు. నేను మా తల్లినడుగ నామె తన యౌవనదశలో, దాసిగనున్నప్పుడు, నన్ను గర్భమున ధరించెననియు, నేనే వంశమునకు జెందినవాడనో తనకు దెలియదనియు జెప్పి' తన పేరు జాబాలయనియు; నేసత్యకాముడన నియు జెప్పెను. ఈ కారణమున, నో మహాశయా, నేను సత్యకామ జాబాలుడను.

5. అతడు 'నిజముగ బ్రాహ్మణుడు దప్ప నింకెవరిట్లు పలుకజాలరు. మిత్రమా, హోమ్ము సమిధలగొని దెమ్ము. నేను నీకు దీక్షనొసగెదను. నీవు సత్యమునుండి తొలగలేద'నెను.''

ఈ కారణమున నీ సత్యప్రియుడగు యువకుడు దీక్షితుడయ్యెను. మరియు నతడా కాలపద్ధతి ననుసరించి గురువుగారి పశువుల మేపుటకై కొని పోవుచుండెను. ఇట్లుండ గొంతకాలమునకే యతడు ప్రకృతి, పశువుల నుండి నేర్వదగిన గొప్ప విషయముల నన్నిటిని నేర్చుకొనెను. అతడు మేపు మందలోని వృషభములనుండియు, వెలుగుచున్న అగ్నినుండియు, సంధ్యా సమయమున తన యాలమందను గోష్ఠమున గట్టునపుడును, సంధ్యాగ్నిలో సమిధలవేసి యచట గూర్చుండినపుడును, చెంతనే యెగురుచున్న రాజహంసలు, తదితర పక్షులెగురు చున్నపుడును వానినుండి క్రొత్త విషయముల నేర్చుకొనుచుండెను. ఒకనాడీ యువకుడు గురుని చెంతకేగ నతడు 'మిత్రమా, నీవు బ్రహ్మము దెలిసిన వానివలె బ్రహ్మతేజముతో నొప్పుచున్నావు. నీకెవరీ విద్యం గరపిరో వచింపు''మని యడిగెను, అందులకు శిష్యుడగు సత్యకాముడు ''మానవులు కా''దని బదులు జెప్పెను. అతడు నేర్చిన విద్యయతని హృదయమున నాటిన శబ్దములలో నణగి యుండినది. అది — నలువైపులను, పృథివ్యాకాశములును, స్వర్గ, సముద్ర సూర్య, చంద్రాగ్నులును, జీవుల యింద్రియములు, మనస్సు – [illegible]

విశ్వమే బ్రహ్మము - ఈశ్వరుఁడునైయున్నది. దానిచే నతడు బ్రహ్మజ్ఞానము పొందెను.

ఉపనిషత్కాలమున నున్న శిష్యుయిట్టిదే, మరియు నిది యీ ప్రకారముగనే కల్పిత గాథలచే వర్ణింపబడియుండినది. దీనినిగురించి ముందు తెలుపబడును. ఈకథ నిచట వ్రాయుటలో తాత్పర్యమేమన నిట్టిగాథలు పుట్టునప్పటికి జాతిభేదము లింత కఠినముగ నుండలేదు. ఈ కథనుండి తనతండ్రి విషయమే తెలియని దాసీ పుత్రుడు కేవలము సత్యము పలుకుటచేత బ్రహ్మచారి యయ్యెను; ప్రకృతి మరియు వాటి పండితులతనికి నేర్పగలిగినంత నేర్చి కడకు గొప్ప ధర్మబోధకుడయ్యెను, ఆకాలపు జాతి, మత సాంప్రదాయములలో స్వాతంత్ర్యముండిన దనుటలో సందేహము లేదు.

యజ్ఞోపవీతపరిచార మైతిహాసిక కావ్య కాలమునుండి మొదలైనది. శతపథ బ్రా. [2, 4, 2] లో బ్రహ్మచెంతకు వచ్చిన దేవతలు, పితరులుకూడ యజ్ఞోపవీతముల ధరించియుండిరనియు, కౌషీతక్యుపనిషత్తు [2, 1] లో సందర్ని జయించువాడగు కౌషీతకి యజ్ఞోపవీతమును ధరించి యుదయమున సూర్యు నారాధించుననియు వ్రాయబడి యున్నది.

ప్రాచీనకాలమున కేవలము యజ్ఞము జేయునప్పుడే బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్యులు యజ్ఞోపవీతమును ధరించుచుండిరి. అయిన నా ప్రాచీన కాలమున హిందువులు సభ్యులును, శిష్టులునై యుంటికిని, సంఘమునకును సంబంధించిన పనుల నెరవేర్చుకొనుటకై సూక్ష్మములగు నీమముల నేర్పరచుకొని యుండుటను మనము పొగడుచున్నాము. రాజాస్థానములు విద్యానిలయములై యుండెను. అచటికన్ని జాతుల బుద్ధిమంతులాహ్వానింప బడుచుండిరి. వచ్చిన వారి కాదర సత్కారములు జరుగుచుండెను. విద్వాంసులగు నధికారులు న్యాయముగ వర్తించుచుండిరి. జీవితపు బ్రతిపనియు నియమానుసారము జరుపబడుచుండెను. అందరికిని గట్టిగోడలు గల యందమగు నిండ్లు, నగరములును వెలసి యుండెను. ఆ పురములలో న్యాయాధీశులు, దండనాధులు, పురరక్షకులు నివసించుచుండిరి, వ్యవసాయ

మభివృద్ధి పరుపబడుచుండెను. మరియు నధికారులకు పంటల నెక్కువ పండించు విషయమున రైతులకు హితముగరపుటయే విధియై యుండెను.

సభ్యులును, విద్వాంసులునగు రాజుల యాస్థానములు- విదేహ, కాశీ, పాంచాలరాజ సభలవలె- నాకాలమున విద్యలకాటపట్టులై యుండెను. ఇట్టి సభలలో యజ్ఞముల జేయుటకును, విద్యాభివృద్ధికిని విద్వాంసులు నియోగింప బడుచుండిరి. మనకిపు డుపలబ్ధమైన యనేక బ్రాహ్మణగ్రంథములాయా సాంప్రదాయముల వెలయజేసిన పండితుల చేతనే విరచితములు. గొప్ప కార్యములు జరుగుపట్లు విద్వాంసులగు వారు దూరదూరములనుండి వచ్చి క్రియాసంస్కార విషయముననేగాక మహత్వములగు విషయములు- మానవుని మనస్సు, మరణానంతర మాత్మస్థానము, ఆగామి ప్రపంచ పరిస్థితులు, దేవతలు, పితరులు మరియు వివిధ జీవులను గురించియు, సర్వవ్యాపియు సర్వాంతర్యామియు నగు నీశ్వరుని గురించియు శాస్త్రార్థముల జేయుచుండిరి.

రాజసభలు మాత్రమే విద్యకు చోట్లనికాదు, ఉన్నతవిద్యలకు పరిషత్తులు అనగా బ్రాహ్మణుల విద్యాలయములుండినవి. ఇవి నేటి యూరోపాయందలి విద్యాలయములవలె పనిజేయుచుండినవి. ఈ పరిషత్తులలో జదువుటకు విద్యార్థులు వివిధ ప్రాంతములనుండి వచ్చుచుండిరి. బృహదారణ్యక. ఉ. [6,2] లో శ్వేతకేతు చదువుకొనుటకు పాంచాలుల పరిషత్తునకు వెళ్లెనని జెప్పబడియున్నది. ప్రొఫెసర్ మాక్స్‌మూలర్ తన "సంస్కృత- సాహిత్యేతిహాస"మున నుదహరించిన వాక్యములనుండి నాటి గ్రంథకర్తల యనుసారము పరిషత్తులలో దర్శన, వేదాంత, స్మృతి, శాస్త్రముల జక్కగ దెలిసిన వారగు 21 బ్రాహ్మణులుండవలయుననియు, ఈ నియమములు తరువాత యుగపు స్మృతులలో పేర్కొన బడెననియు, నైతిహాసిక కావ్యకాలమున పరిషత్తులు వర్ణింపబడలేదనియు వ్రాసియున్నాడు. ఏ గ్రామముననైనను ముగ్గురో, నల్వురో యోగ్యులును, వేదవిదులునై హోమాగ్ని గలవారగు బ్రాహ్మణులు పరిషత్తుల జరుపవచ్చునని పారాశరు డనుచున్నాడు.

ఈ పరిషత్తులేగాక యొక్కొక్క యధ్యాపకుడును ప్రత్యేకపాఠశాలను స్థాపించు కొనుచుండెను. ఇట్టి పాఠశాలలు ఐరోపాయందలి

ప్రైవేట్ స్కూళ్ళవలె యుండినవి. ఈ పాఠశాలలలో జనవునుద్దేశ మూలో పలుచోట్లనుండి విద్యార్థులు వచ్చుచుండిరి. వీరు విద్యనేర్చుకొను కాలమున గురువులకు దాసులవలె శుశ్రూషల జేయుచు పదిరెండు వత్సరముల తరువాత నుచితదక్షిణలిచ్చి తమయిక్కలకో, బంధువుల చెంతకో బోవుచుండువారు. వృద్ధులై సంసారముల వదలి వానప్రస్థమునన్న బ్రాహ్మణుల చెంతకునసంఖ్యాకులగు విద్యార్థులరుదెంచుచుండిరి. ఈ ప్రకారము హిందువులలో విద్య, జ్ఞానముల కెంతవిలువ యుండినదో అంత యే యితర జాతియందు ప్రాచీన నవీన కాలములందును, గలుగలేదు. హిందూ ధర్మానుసారము సద్ధర్మ కర్మాచరణములవలన కేవలముచితఫలమును, జీవితమున సుఖమును గలుగును. అయిన నీశ్వర సాన్నిధ్యముచే నైక్యమును బడయుట మాత్రము సుజ్ఞానముచేతనే సిద్ధించును.

విద్యార్థులు పరిపక్వులలోను, గురువులయొద్దనువారి పరంపరాగత విద్యలబడసి తమతమ గృహములకువచ్చి, వివాహములజేసికొని గృహస్థధర్మముల పాలించుచుండిరి. వివాహితులైనతోడనే గృహస్థధర్మము లారంభమగుచుండెను. గృహస్థుడగువాడే దేనొక శుభనక్షత్రమున హోమాగ్నికిజలములివ్వవలెను. ప్రాతస్సాయంసమయములందు అగ్నికిక్షీరములర్పించుటయు, నన్నిటికన్న ముఖ్యమగు నతిథి సత్కారముగృహమేధులకు విహితములు. హిందువుల కర్తవ్య సారాంశే మీ వాక్యములనుండి తెలియనగును—

,,నిజము పలుకుడు! మీకర్తవ్యమును బాలింపుడు! వేదపఠనమును మానకుడు! గురువులకుచితరీతి దక్షిణలొసగిన పిదప మీబాలుర జీవితముల వమ్మొనర్పకుడు! సత్యమును విడువకుడు! కర్తవ్యమును వదలకుడు! హితవాక్యముల నుపేక్షింపకుడు! అలసులుగాకుడు! వేదపఠన పాఠనమున నాలస్యమొనర్పకుడు!"

,,దేవ పితృకార్యముల మరువకుడు! మీ తలిదండ్రులను దేవతలుగా భావింపుడు! మీ గురువును దేవతగా భావింపుడు! నిష్కళంకమగు పనుల జేయుటలో బుద్ధి నిలుపుడు. ఇతరముల మానుడు! ఏయే మంచి పనుల మేము జేసితిమో మీరును జేయుడు.!,, [తైత్తిరీయ ఉపనిషత్ 1,2]

ధనవంతుల ధనము బంగారు, వెండి, ఆభరణములు, రథ, గజాశ్వములు, అవులు, వేసడములు, దాసులు, ఇండ్లు, ధాన్యములు, పొలములు నైయుండెను. [ఛాందోగ్యోపనిషత్ 5, 13, 17, 10, 19, 24; శతపథ బ్రాహ్మణము 3, 2, 48; తైత్తిరీయ ఉపనిషత్ 1, మరియు 12 మొ॥]

క్రింద వివరింపబడిన ఛాందోగ్యోప నిషద్వాక్యములనుండి యాకాలపు కొన్ని ధాతువుల సంగతి తెలియును.

„బంగారమును వెలిగారము తోడను (లవణముతో) వెండిని బంగారముతోను, సత్తును వెండిచేతను, నాగమును సత్తుతోడను, ఇనుమును నాగముతోను నతుకుదురు.„ [4.17.7]

ఐతరేయ బ్రాహ్మణము [8.22]లో అత్రిముని కుమారుడు „సర్వాభరణ భూషితములును, సర్వది శానీతములు" నగు పదివేల యేనుగులను, పదివేల దాసీజనమును దాన మొసంగెనని వ్రాయబడి యున్నది. ఈ విషయ మతిశయోక్తులతో నిండియున్నది.

హస్తినాపురము, కాంపిల్య, అయోధ్య, మిథిలావాసుల ముప్పది శతాబ్దముల క్రింద సాంఘిక జీవనమును మన కనులయెదుట నిలుపుకొనిన నప్పటి నగరములు కోటలచే నావరింప బడియుండెను, వానిలో సుందర భవనములు, శ్రేణులు నుండినవి. అవి నేటి యిండ్లు, వీధులను పోలక నుత్కృష్టములుగ నుండెను. రాజభవనము లెల్లప్పుడు నగర మధ్యమున-కోలాహలముతో గూడిన సరదారులును, సభ్యులగు బంట్లును, పవిత్రులగు సాధుసన్తులును, విద్వాంసులు, పురోహితులు వచ్చుచు, పోవుచున్నట్టి స్థలములందే- నిర్మింపబడుచుండెను. ఘనకార్యముల సాధించుపట్ల రాజభవనముల ముందు జనులు గుమిగూడు చుండిరి. రాజును ప్రేమించుచు యతని మాటల శిరసావహించుచు, భక్తిచే నతని బూజించుచుండిరి. వారు రాజభక్తికన్న నితరమైనది లేదని విశ్వసించు చుండిరి. బంగారు, వెండి, ఆభరణములు, రథములు, గుఱ్ఱములు, వేసడములు దాసదాసీజనము, నగర పరిసర భూములు గృహస్థులయు, నగరవాసులయు సంపదయై యుండెను.

పేరు ప్రతిష్ఠలుగల ప్రతియింటను పవిత్రాగ్ని వ్రేల్చబడుచుండెను. వారతిథుల సత్కరించుచుండిరి, దేశపు కట్టుబాట్ల ననుసరించుచు, బ్రాహ్మణుల సహాకారముచే బలు లొసంగుచు, విద్యను గౌరవించుచుండిరి. ఆర్యుల ప్రతిబాలుడును పిన్నతనముననే బడికి పంపబడుచుండెను. బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్యులొక్కే పాఠశాలలో గలసిమెలసి యొకే ధర్మశిక్షణను బడయుచుండిరి. తరువాత నిలుజేరి వివాహముల జేసికొని గృహస్థులై మెలగుచుండిరి. పురోహితులు, యోధులు సాధారణ జనాంగములోనివారై యుండిరి. సామాన్య జనులతో భోజనాదికములును, కన్యలనిచ్చి పుచ్చికోలును జరుపుచుండిరి. పలురకముల పనులజేయు శిల్పులు, కళాకుశలురగు వారు సంఘమున కవసరమగు పనుల జేయుచు తమ విద్యను తరతరములకు సాగించు నుద్దేశమున తమ కుమారులకు బోధించుచుండిరి; అయిన వారు మాత్రము వేరు జాతులుగ గోలిపోలేదు. సేద్యము జేయువారు తమ పశువులను, నాగలి మున్నగు పనిముట్లను గొని తమతమ గ్రామములో నివసించుచు భారత దేశాచార ప్రకారము తమతమ పల్లీయుల వ్యవస్థను పంచాయతులద్వారా చేసికొనుచుండిరి. ఈ ప్రాచీన జీవిత విధానమును గొప్పగ వర్ణింపవచ్చును. అయిన పాఠకులే దీనిని బాగుగ నూహించుకొనగలరు. మనమిప్పుడా ప్రాచీన జీవితవిధానమును వర్ణించుట మాని యా సంఘముననున్న స్త్రీలస్థితి యెట్లుండినదో విచారింతము.

ప్రాచీన కాలమున స్త్రీలకెట్టి పరదా పద్ధతి లేకుండెనదని యీవరకే చెప్పబడినది. హైందవ నాగరికత మొదలైనప్పటినుండి- భారత నారీమణులకు సంఘమున గౌరవస్థానముండినది. వారు పైతృక సంపత్తిని ఒడయుచు దానికి యజమానులగుచుండిరి. వారు యజ్ఞయాగాది ధర్మకార్యములలో పాల్గొనుచుండిరి, మరియు వారు మహోవసరములయందు గొప్ప గొప్ప సభలకు బోవుచు నాటి శాస్త్రములు రాజనైతికవిద్యల యందారితేరుచు, శాసనాధికారమును గలిగియుండిరి. అయిన వారు మానవ సంఘములో నేటి యైరోపాస్త్రీలవలెగాక మితముగ వర్తించుచుండిరి. వీరిని పరదాలలో నుంచి, బందీలుగా జేయుట హిందువుల వర్తనకాదు.

బ్రాహ్మణ గ్రంథములనుండి యా కాలమున స్త్రీలకుగల ప్రతిష్ఠను దెలుపు కొన్నియైని వాక్యముల నుదహరింపవచ్చును. అయిన నొకటిరెండు

వాక్యములిచట వ్రాయబడుచున్నవి. మొదటిది- యాజ్ఞవల్క్యుడిల్లువదలి యడివికి బోవునాటి సాయంకాలమున సతనికి, సతని భార్యకు జరిగిన సుప్రసిద్ధ సంభాషణమైయున్నది.

[1]. యాజ్ఞవల్క్యుడు వేదవృత్తి నవలంభించునప్పుడు ,,మైత్రేయా, నేనీ యిలువిడి నిజముగ పోవుచున్నాను. కావున నీకును, కాత్యాయనికిని వ్యవహారము సరిపోవునట్లు జేయదలచితి,, నని పలికెను.

[2] ,,స్వామీ, సంపత్సమృద్ధమగు ప్రపంచ మంతయు నాదగు నెడల నేనమరత్వమునుబడయగలనా ?,, యని మైత్రేయి యడుగ యాజ్ఞ వల్క్యుడు ,,బడయజాలవు, అపుడు నీ జీవితము ధనవంతులజీవితమును బోలినది మాత్రమగును; ధనమునుండి జీవితమెన్నడు నమరము కాద,, ని సమాధానమొసగెను.

[3] అనిన మైత్రేయి ,,అమరత్వము నొసగని పదార్థముల దీసికొని నేనేమి జేయగలను. నాకుస్వామియగు మీరే ముక్తిమార్గమును బోధింపు'' డని ప్రార్థించెను.

[4] యాజ్ఞవల్క్యుడు ,,నీవు నాకు నిజముగ ప్రియమైనదానవు. నీ వింపగు మాటలాడితివి. రమ్ము, ఇటుగూర్చుండుము. నే జెప్పుమాటలను సావధానచిత్తవై యాలకింపుము చెప్పెద''ననెను.''

ఆతడుపనిషత్తులలో మాటి మాటి కుద్ఘోషింపబడిన ,,సర్వాంతర్యామి యగు నీశ్వరుడు పతిపత్నీ సుతాదులందును, బ్రాహ్మణ క్షత్రియులందును, విశ్వమందంతటను నిండియున్నా,,డను జ్ఞానమును మైత్రేయి కుపదేశించెను. మైత్రేయి విద్య, బుద్ధి, సుగుణములు గలదగుటచే నీ గొప్పసిద్ధాంతమును స్వీకరించి, తెలిసికొనినది. ఆమె ప్రపంచమునొకెత్తుగను, నీ దివ్యప్రబోధము నొకెత్తుగను దలంచుచుండినది.

బృహదారణ్యకోపనిషత్

విదేహ దేశపు జనకమహారాజు నాస్థాన-పండితులతో సంబంధముగల యుపనిషత్తులోని రెండవ భాగము నే యిట నుదహరించుచున్నాను.

„విదేహ దేశపు జనకుడొక యశ్వమేధయాగమును జేసెను. అందు యాజ్ఞికుల కతడసంఖ్యాక ద్రవ్యమును దక్షిణగ నొసంగెను. అచటికి కురు, పాంచాల దేశపు బ్రాహ్మణులు వచ్చిరి. వచ్చినవారిలో నధిక పాండిత్యము గలవారెవరో రాజు తెలియగోరి, అట్టి వారికిచ్చుటకై యలంకరింపబడి, కొమ్ములకు పదిపది సువర్ణనాణెములగట్టిన వేయియావులను జూపెను.

„అపుడు జనకుడు సభవారితో నిట్లనెను—‘పూజ్య విప్రులారా, మీలో నందరికన్న పాండిత్యము గలవారీయావుల వదలించుకొని పొందు’’ ఈ మాటలనువిన్న బ్రాహ్మణులు సాహసింపరైరి. అట్టియెడ యాజ్ఞవల్క్యుడు తన శిష్యునితో ‘కుమారా’ ఈ యాల మందనదలించికొని పొమ్మ„ న నతడు ‘సామవిదునకు జయమగు గాక’ యని పలుకుచు బసులగొం పోయెను.„

బ్రాహ్మణులిది చూచి మిక్కిలి కోపముచే, గర్వితుడగు యాజ్ఞవల్క్యునిపై ప్రశ్నల గురిపింప సాగిరి. అప్పుడు వారి ప్రశ్నలన్నింటికి నతడొక్కడే సమాధానములనీయ సమర్థుడు, హోతయగు నశ్వలుడు, జరత్కారుడు, ఆరతభాగుడు, భూజ్యులాహ్యాయని, ఉషస్త చాక్రాయనుడు, కేహోల, కాషీతక్య. ఉద్దాలక, ఆరుణీ మున్నగువారు యాజ్ఞవల్క్యుని బ్రశ్నింపసాగిరి. అతడెందును లొంగకుండుటచే పండితులొక్కరొక్కరే శాంతివహించిరి.

ఇంతగొప్ప సభలో నాడువిద్యా పాండిత్యములలో నారితేరిన యొకేయొకవ్యక్తి గార్గి అను స్త్రీ మాత్రముండినది. (ఆకాలపువారి రీతిని దెలుపు నపూర్వ విషయము) ఆమె యీ సభలో నిలిచి „ఓ యాజ్ఞవల్క్యా! కాశీ లేక విదేహ దేశపు యోధపుత్రుడొకడు తన వింటికి నల్లెత్రాడు బిగించి, బాణముల రెంటిదొడగి పగతురను జీల్చుటకు నిలుచుభంగి, నేను రెండుప్రశ్నల గైకొని నీతో పోరాడుటకు నిలచియున్నాను. నా యీ ప్రశ్నల కుత్తర మిమ్మ„ నికఠినముగ బలికెను. ప్రశ్నలు వేయబడెను, యాజ్ఞవల్క్యుడుత్తరమీయ గార్గి [వాచవనవీ] నిరుత్తరయయ్యెను.

హైందవ నారీరత్నములు తమ భర్తల బుద్ధి విషయికములలోను, జీవితమున వారికి ముదము గూర్చుటయందును, ధర్మకార్యములలోను భాగినులుగ దలచబడుచుండిరి. దీని ననుసరించి వారికి పేరు ప్రతిష్ఠలును గలుగుచుండినవి. వారు భర్తల యాస్తికివలె తండ్రుల యాస్తికిని యజమాను లగుచుండిరి. దీనివలన వారికి గల నాటి యాదరము ప్రకటుచుగుచున్నది.

అనేక పురాతన జాతులకు బలే హిందువుల యందును బహుభార్యాత్వముండినది. ఒకని కెందరో స్త్రీలుదురు; కాని యొక స్త్రీ కొకే కాలమున ననేకులు భర్తలుండరు.,, [ఐతరేయ బ్రాహ్మణము 3.23.]

ఐతరేయ బ్రాహ్మణము [1,8,3,6] లో నొక యద్భుత వాక్యమున్నది. దానిలో:3 లేక 4 తరములవరకు ఆత్మీయ బంధువులలో వివాహమాడుట నిషిద్ధమైనది. ,,కావున ననుభవించువాడు [పతి] మరియు ననుభవింప బడునది [పత్ని] యు నొకే పురుషునినుండి యుద్భవింతురు,, ,,ఏలన బంధువులు, 3 లేక 4 తరములలో, మేము మరల గలిసెదమని సంతోషపడుచు గూడియుందురు.,,

వేదాంగములు

ముండకోపనిషత్తులో పరాపరలను ద్వివిధ భేదములతో విద్యయొప్పుచున్నది. అక్షయ బ్రహ్మజ్ఞానము నొసంగునది ,,పరా,, విద్యయైన, ,,నపర,,లో ఋగ్యజుస్సామాథర్వణములును, శిక్షా కల్ప వ్యాకరణ నిరుక్త చ్ఛందో జ్యోతిషములును గలవు. ఇది వేదాంగములారింటి పాత్రిత లెక్కతోలుత వీనిని గురించిన గ్రంథములుగాని, విశేషశాఖలుగాని లేక కేవలము విషయము మాత్రమే యుండినది. దాని యధ్యయనము వేదములతో బాటు జరుగుచుండినది. వేదాంగముల యారంభమును గురించి బ్రాహ్మణారణ్యకములనుండి తెలియవచ్చును. తరువాత సమయమొదగినట్లెల్ల నీ విషయములపై గ్రంథములు వెలసి ప్రత్యేకశాఖలుగ వేదముల నంటిపెట్టుకొని యుండినవి. ఆరువేదాంగములలో ,,కల్పము,, ,,జ్యోతిషము'' లు

దప్పు తక్కిన నాలుగంగములును వేదముల సమ్యగుచ్చారణమునకును, విషయ గ్రహణమునకును తోడ్పడును. ధార్మికయజ్ఞములను "కల్పము", సరియగు సమయమును "జ్యోతిషము" తెలుపుట కేర్పడియున్నవి.

శిక్షా విషయమును తెలుపుటకై యేర్పడిన "శిక్షా సూత్రములు" "కల్పసూత్రము" అంత ప్రాచీనములు. బ్రాహ్మణ గ్రంథముల నుత్తర భాగములుగ కల్ప సూత్రములున్నచో, వేదాంగశిక్షా విషయమును వేద సంహితలకు చేరువగ నుంచుటయే నీరెంటి యంతరము.

శిక్షా :

ఈ వేదాంగమును గురించిన మిక్కిలి ప్రాచీనమగు వర్ణన తైత్తిరీయా రణ్యకమున [7. 1], తైత్తిరీయోపనిషత్తు [1.2] నందును లభించును. దానిలో నక్షరములు, ఉదాత్తానుదాత్త స్వరములును. శబ్దవిభాగ సంఖ్య, క్రమబద్ధమగు పాఠములలో శబ్దసమూహములు శిక్షాక్రమమున నాగధ్యా యములలో విభక్తమైనవి. యజ్ఞములవలెనే ధార్మికావశ్యకతల బట్టి "శిక్షా"యును బుట్టినది. యజ్ఞకార్యముల పూర్ణమొనర్చుటకు వాటిని గురించికాని, యజ్ఞమును గురించికాని తెలియుట మాత్రమే సరిపోదు. అయిన వేదమంత్రముల సమ్యగుచ్చారణయు, తప్పులేక వల్లించుటయు నావశ్యకములు, దీనివలన శిక్షాగ్రంథములు పొందుపడియుండుట పరిణ మించినది. ఏలన ఋగ్వేదమంత్రములు తొలుత వెలువడిన రూపముననే మనకిప్పుడు లబ్ధములు గావు; వాటిసంపాదకు లాశబ్దములనే మాత్రము తారుమారు సేయకున్నను వానియుచ్చారణా వైశిష్ట్యము, ఉదాత్తానుదాత్త స్వరక్రమముల ప్రయత్నముగ శిక్షా పద్ధతిలో నమరియున్నవి. ఉదా హరణార్థము మనము సంహితలో నిట్లు చదువుదుము– "త్వంహ్యాంగే."

ప్రాచీన సూత్రకారులు దీనిని "త్వంహిఅంగే" అనినట్లు మనము సిద్ధపరచవచ్చును. అయిన వైదిక సంహితలే శైక్షికులచే విరచితములు. సంహితలలోనున్న పాఠములకు విశేషముగ పదపాఠముకూడ చేయబడును. దక్షిణమున "ఘన", "జట" ఇత్యాది పాఠములు వాడుకలో నున్నవి. సంహిత పద పాఠముల భేదమొక యుదాహరణముచే స్పష్టమగును. ఒక ఋగ్వేదమంత్ర మిట్లున్నది–

ఐతరేయారణ్యకమున వర్ణింపబడిన శాకల్యుడే ఋగ్వేదమునకు పద పాఠ మొనర్చినట్లు దెలియుచున్నది.

పద, సంహితా పాఠములు శిక్షా సంప్రదాయపు మిక్కిలి ప్రాచీన కార్యములై యున్నవి. ఈ విషయమును దెల్పు గ్రంథములలో మిగుల పురాతన మైనది ''ప్రాతిశాఖ్యము'' దానిలో జెప్పబడిన నియమముల సహాయమున నేసంహితా పాఠమునైనను పద పాఠ మొనర్పవచ్చును. ఇది గాక ఉచ్చారణము, శబ్దను లేర్పరచుట, వాక్యములందలి శబ్దముల యావశ్య కత, దీనికి స్వరనియమములాది సంహితయొక్క పూర్ణోచ్చారణా క్రమ పద్ధతు లేర్పరచబడినవి. వేదప్రతి శాఖయందు నిట్టి గ్రంథము లుండెడివి. కావున నీ విషయము ప్రాతిశాఖ్యము [ఒకశాఖకు పఠింపదగిన పుస్తకము] అని పేరైనది. ఈ ప్రాతిశాఖ్యలు పాణిని కన్న ప్రాచీనములని తలచబడు చున్నవి. ఇట్లనుటకన్న నేటి ప్రాతిశాఖ్యల ప్రయోగ మొక ప్రాచీనరూప మున పాణినిజేసి యుండెనని చెప్పుటెంతయు సమంజసమైనది. ఉదాహర ణార్థము అతడెప్పుడైన నొక వైదిక సంధిని దీసికొనిన నది యసంపూర్ణముగ నతనివర్ణనలో మిగిలిపోవును. ఇతర ప్రాతిశాఖ్యలు విశేషముగ నథర్వణవేద ప్రాతిశాఖ్యవైయాకరణుల పారిభాషికత యధీనములో నున్నవి.

అన్నిటికన్న పురాతనమైనది ఋగ్వేద ప్రాతిశాఖ్యము, దీనిని శౌనకీయ ప్రాతిశాఖ్యమనియునందురు, (ఈ శౌనకుడే యాశ్వలాయనుని యధ్యాపకుడని తలచబడుచున్నాడు.) ఈ గొప్పగ్రంథమున మూడు కాండములున్నవి. ఈ ప్రాతిశాఖ్యలు పద్యములలో నున్నవి. ఇదియేదో ప్రాచీన గ్రంథపు రూపాంతరమైనది, అనేక గ్రంథములలో దీనిని సూత్ర మని పేర్కొనిరి.

తైత్తిరీయ ప్రాతిశాఖ్య సూత్రములో ననేకాధ్యాపకుల పేర్లుండుటచే మిక్కిలి యందమైనది. దీనిలో సుమారిరువదిమంది యాచార్యులు వర్ణింప బడిరి.

వాజసనేయ ప్రాతిశాఖ్య సూత్రములు కాత్యాయనునిచే విరచితముల నుటను విశదపరచు చున్నది. పూర్వాచార్యులలో శౌనకుని నిది పేర్కొ

నును. దీనిలో నెనిమిది యధ్యాయములుండి 'ప్రతిశ' సూత్రమీ ప్రాతిశాఖ్య ముపసంహారమై యున్నది.

శౌనకుని సంప్రదాయముతో సంబంధముగల అథర్వ ప్రాతిశాఖ్యము నిట్టివేయును నితర గ్రంథములకన్న నధిక వ్యాకరణపూర్ణమైనదని చెప్పవచ్చును.

ఒక 'సామ' ప్రాతిశాఖ్యము గలదు. 'పుష్ప సూత్ర'మనునది సామవేదపు ఉత్తర గణమున కొక విధమగు ప్రాతిశాఖ్యగనున్నది. సామవేద మంత్ర గాయనములను గురించి వేరొక గ్రంథము 'పంచవిధ సూత్ర'మనునదియు కలదు. ప్రాతిశాఖ్యముల మహత్త్వము రెండువిధములుగ నున్నది. ఒకటి - వీనిలో భారతములోని వ్యాకరణమునకు సంబంధించిన పాఠముల ఇతిహాస మడగియున్నది. ఇది మనకు దెలిసినంతవరకు ప్రాతిశాఖ్యలకు వెనువెంటనే యారంభమగును. రెండవది - ఇవి నేడు మనకు లభ్యములగు సంహితల యథాతథ రూపములను ప్రమాణించి చూపుచున్నవి. ఋగ్వేద ప్రాతిశాఖ్యను గురించి విచారించగా ఋక్ప్రాతిశాఖ్య సమయమున ఋగ్వేదము పదిమండలములలోనే విభక్తము గాక, దాని మంత్రములు మనకు నేడు లభించు క్రమముననే యుండినవి.

ఈ ప్రాతిశాఖ్యలు వేదాంగ శిక్షకు సంబంధించిన మిక్కిలి ప్రాచీన రూపములు. ఇవి గాక నెన్నియో నవీన రూపములును గలవు. అవికూడ శిక్షలనబరగి భారద్వాజుడు, వ్యాసుడు, వశిష్ఠుడు, యాజ్ఞవల్క్యాది గొప్ప గొప్ప ఋషులచే విరచితములయినవి. ఇవి ధర్మసూత్రముల ననుగమించు స్మృతులవలెనే ప్రాతిశాఖ్యల ననుసరించును. వీనిలో గొన్ని శిక్షలు ప్రాచీనములై ఏదో యొక ప్రాతిశాఖ్యతోడనో సంబంధపడియున్నవి. ఉదాహరణార్థము వ్యాసశిక్ష; తైత్తిరీయ ప్రాతిశాఖ్యతో సంబంధపడి యున్నది. అయిననే యితర గ్రంథములకంటె నిది మహత్త్వముగలది కాదు.

కల్పము :

శిక్ష తరువాత రెండవ వేదాంగము కల్పము- దీనిని గురించి తరువాతి యధ్యాయములలో సవిస్తరముగ వర్ణింపబడును.

వ్యాకరణము :

పదపాఠములనుండి వాని రచయితలు కేవలముచ్చారణ, సంధులను మాత్రమేగాక, శబ్దవ్యుత్పత్తినిగూర్చియు మిగుల దెలిసియుండిరి. వారు రెండు సమాన భాగములను - క్రియ, ఉపసర్గలను, శబ్దప్రత్యయములను వేరుజేయుచుండిరి. ఈ విధానము వారికి మొదటినుండియు తెలియును యాస్కుడు నామ, అఖ్యాత, ఉపసర్గ, నిపాతములను తన "నిరుక్త"మున వర్ణించినాడు. భాషా సంబంధమయిన పరిశోధనను గురించి బ్రాహ్మణము లందును నిదర్శనములున్నవి. వానిలో గూడ విభిన్న వ్యాకరణ సంబంధ ములగు పారిభాషిక పదములు దొరుకును. వర్ణ, లింగ, వచన, విభక్తులు ఆరణ్యక, ఉపనిషత్ సూత్రములలో విశేషముగ గానగును. కాని, మనము యాస్కుని నిరుక్తమునుండియే పాణినికి పూర్వపు వ్యాకరణములను గురించి బాగుగ తెలియ గలుగు చున్నాము.

యాస్కునకుముందు వ్యాకరణాధ్యయనము చాల జరిగియుండెను. అతడు తనకు ముందున్న నిరువదుగురు వ్యాకర్తలను పేర్కొనుటయేగాక పూర్వోత్తర సంప్రదాయములను గూడ నుల్లేఖించియున్నాడు. అతడుదా హరించిన వారిలో శాకటాయన, గార్గ్య, శాకల్య అతి ముఖ్యులు. యాస్కుని కాలమున వైయాకరణుల శబ్ద, రచనాక్రమములు వ్యవహారమున నుండెను. వారు పురుష, కాల, వాచకరూపముల నెఱుగుదు కృత్, తద్ధిత ప్రత్యయములనుగూడ తెలిసియుండిరి. యాస్కుడు ధాతువులనుండి పుట్టు శబ్దములను గురించి యుత్కృష్టమగు వ్యాఖ్య వ్రాసియున్నాడు. గార్గ్యాదులు అన్ని శబ్దములును ధాతువులనుండి పుట్టినవను సిద్ధాంతము నంగీకరింపరని యాస్కుడు చెప్పినాడు. పాణినీయ వ్యాకరణము కూడ శాకటాయనుని "ధాతువులనుండి సర్వశబ్దోత్పత్తి" సిద్ధాంతము పైననే యాధారపడియున్నది. పాణినీయ వ్యాకరణమున కొన్ని వైదిక రూప ములుకూడ సాధింపబడియున్నను నది ప్రధానముగ లౌకిక సంస్కృత భాషకై వ్రాయబడినది. నేటి సాహిత్యము పాణినీయము నాధారముగ చేసికొని వెలసియున్నది. పాణిని సూత్రకాలపు మధ్యయుగములో నున్నను అతని కాలమును వేదానంతర కాలముగ పరిగణింప వచ్చును. పూర్వా

చార్యుల మతముల నన్నిటిని ఖండించి వ్రాయబడినదగుటచే పాణినీయము మిగుల ప్రామాణికమై యున్నది. పూర్వుల గ్రంథములన్నియు నష్టమై పోయినవి. వ్యాకరణముగగాక నిరుక్తరూపముననున్న యాస్కుని గ్రంథము మాత్రము మిగిలియున్నది. శాకటాయనుని పేరనొక వ్యాకరణము కనబడుచున్నది. కాని యింతరవకే విద్వాంసుడును దానియందు యాస్క-పాణినుల ఖండన మండనములకు లోనైన మతములన్నియు నెంతవరకున్నవో విమర్శింప లేదు.

నిరుక్తము:

యాస్కు "నిరుక్తము" వాస్తవముగ నొక వైదికటీక. వేదార్థమును దెలుపు గ్రంథము లన్నిటికంటె నిది చాల ప్రాచీనమై యున్నది. ఇది వైదికకోశ మనదగినది. యాస్కుడు నిఘంటువును రచించెనని దంతకథలు చెప్పుచున్నవి. వేదార్థము సులభముగ దెలియుటకై ప్రాచీన మహర్షులు నిఘంటువు రచించిరనియు, దాని యాధారముచే తాను టీకను వ్రాసితి ననియు యాస్కుడు చెప్పికొనియున్నాడు. ఇందు మూడు కాండములు గలవు. మొదటి నైఘంటిక కాండమున పృథివ్యాది పదార్థములను, నైగమ కాండమున వేదమునందలి అతికఠిన శబ్దముల కర్థములను, మూడవ దైవత కాండమునందు స్వర్గ, దేవాదులును వివరింపబడినవి. ఈ రచన వేదార్థము వైపు దృష్టి సారించుటకు చేసిన ప్రయత్నమై యున్నది. యాస్కునకు ముందెన్నియో నిరుక్తము లుండియుండును. కాని, వానిలో నొక్కటియు నిప్పుడు మిగులలేదు.

నిరుక్త ప్రథమాధ్యాయము కేవల వ్యాకరణ సిద్ధాంతములచే నిండి వేదభూమికయై యున్నది. రెండు, మూడధ్యాయములు నైఘంటిక కాండము, నారవ యధ్యాయమునకు నైగమ కాండము, పండ్రెండవ యధ్యాయము వరకు దైవత కాండము వ్యాఖ్యానింపబడినవి. నిరుక్తమతి సుందరమై పాణినీయ భాషకంటె సరళమై యున్నది. యాస్కుని కాలము క్రీస్తుకు పూర్వ మైదువందల యేండ్లగుటచే నతడు సూత్రకాల ప్రారంభమునగల యాచార్యుడై యున్నాడు.

ఛందస్సు:

బ్రాహ్మణములలో ఛందమును గురించిన యనేక ఉల్లేఖము లున్నవి. సాంఖ్యాయన శ్రౌత సూత్రములందును, ఋగ్వేద ప్రాతిశాఖ్యమునందును, సామవేద నిదాన సూత్రములలోను కేవలచ్ఛందో వర్ణనమేగాక "ఉక్థ" "స్తోమ" "గణము" లను గురించి తెలుపబడి యున్నది. "పింగళ" చ్ఛందస్సు వేదాంగములలో నొకటని యనుచుండుట సరికాదు. దీని యందు కొన్ని వైదికచ్ఛందస్సులును, ఎక్కువగ వేదోత్తర కాలపు సంస్కృతచ్ఛందస్సులును వివరింపబడి యున్నవి.

కాత్యాయనుని యనుక్రమణికలలో నొక ఖండము వేదఛందస్సును గురించి తెలుపుచున్నది. అది ఋగ్వేద ప్రాతిశాఖ్య యందలి 16 వ పటలముతో సరిపోవుచున్నది. ప్రాతిశాఖ్యము అనుక్రమణికకంటె ప్రాచీనమైనదని తలచుచున్నారు.

జ్యోతిషము:

వేదాంగ జ్యోతిష మొక చిన్న పద్యగ్రంథము. దీనిని "లగధు"డను విద్వాంసుడు రచించెను. ఇందలి ఋగ్వేద సంస్కరణ భాగమున 36 ను, యజుర్వేద భాగమున 43 శ్లోకములు గలవు. ఇందలి ముఖ్యవిషయము సూర్యచంద్రుల స్థానములను గురుతించుట, 27 నక్షత్రముల చక్రమునందు పూర్ణిమా, అమావాస్యలను తెలియుటలై యున్నది. జ్యోతిషమును గురించి తెలుపు ఆదిగ్రంథమిదియే యైయుండును. కాని, దీని ప్రాచీనత్వమును దెలుపు నితర గ్రంథాధారములు దొరకలేదు.

అనుక్రమణికలు :

వేదములు, బ్రాహ్మణములు, వేదాంగములను గురించి యెంత తెలిపినను అనుక్రమణికలను గురించి తెలుపక పోయినచో వైదిక సాహిత్యమును సంపూర్ణముగ తెలిపినట్లు కాదు. వీనిలో మంత్రములు, రచయితలు, ఛందస్సులు, దేవతలను గురించి సంహితలలో లభించు క్రమముననే సూచించబడినవి.

శౌనకుని యేడు గ్రంథములును ఋగ్వేదముతో సంబంధము గలవి. ఇవి ఋగ్వేద ప్రాతిశాఖ్యము సమములగు శ్లోకములతో నొప్పుచున్నవి. కాత్యాయన కర్తృకమగు స్వరానుక్రమణిక యొకటున్నది. అర్షానుక్రమణిక 300 శ్లోకముల గ్రంథము. దీనిలో ఋగ్వేదఋషుల సూచిక కలదు. „అనువాకానుక్రమణిక'' కేవలం 40 శ్లోకముల చిన్న గ్రంథము. ఇది ఋగ్వేదపు 85 అనువాకముల సాంకేతిక శబ్దములను, మంత్రసంఖ్యను తెలుపును.

„పాదానుక్రమణిక'' యను నవోక మిశ్రచ్ఛందముల గ్రంథము. „సూక్తానుక్రమణిక'' ప్రతీకముల యనుక్రమణికగ నుండినది. కాని, ఇది „సర్వానుక్రమణిక'' ముందు వ్యర్థమగుటచే నష్టమై పోయినది. „దేవతానుక్రమణిక'' ప్రత్యేకముగ లభింపకున్నను „షడ్గురు'' శిష్యుడు దానిని తన „ఆర్షానుక్రమణికా వ్యాఖ్యానము'' లో పదిసారులుదహరించు కొనినాడు. „బృహద్దేవతానుక్రమణిక'' అన్నిటికన్న గొప్పది. దానిలో 1200 శ్లోకములున్నవి. ఇది ఋగ్వేదాష్టకములకు సమములగు నెనిమి దధ్యాయములలో విభక్తమై యున్నది. ఋగ్వేదక్రమమును తెలిపి ప్రత్యేక మంత్రదేవతను చూపుటయే దీని యుద్దేశమై యున్నది. ఇది యాస్కుని „నిరుక్త''ము నాధారముగ జేసుకొని వెలసినది. అంతేగాక దీని రచయితయు యాస్కుడే. అతడు „భాగుటీ,'' „అశ్వలాయ''నా ద్యనేక ఋషులను గురించి వ్రాయుచు „నిదాన'' సూత్రములను గురించి వాకొనినాడు. అందతడు ఋగ్వేదమున కానరాని కొన్ని ఖిలభాగములను గూడ నుల్లేఖించెను.

పైదాని తరువాత కాత్యాయనుని „సర్వానుక్రమణిక'' సూత్రరూపమున నున్న గొప్పగ్రంథము. ఇందు 12 ఖండములపై భూమిక కలదు. వీనిలో తొమ్మిది ఖండములలో కేవలము ప్రాతిశాఖ్య వర్ణనతో సరిపోలు వేదచ్ఛందస్సుల వర్ణన కలదు. శౌనకుని ఋగ్విధానము కూడ ఛందోబద్ధ గ్రంథము.

సామవేద పరిశిష్టములగు రెండనుక్రమణికలుగలవు. ఒకటి „ఆర్షము'', రెండవది, „దైవతము''. వీనిలో క్రమముగ సామవేదపు త్రైగేయ శాఖా

ఋషులను, దేవతలను గురించి తెలుపబడినది. ఆ ఋషులలో యాస్క, శౌనక, ఆశ్వలాయనాదు లున్నారు.

కృష్ణయజుర్వేదపు రెండనుక్రమణికలు గలవు. ఒకటి "ఆత్రేయ" శాఖకు సంబంధించినది. రెండవది "చారాయణీయ" శాఖకు సంబంధించినది. ఆత్రేయ శాఖానుక్రమణిక గద్యాత్మకము, శ్లోకాత్మకము అను రెండు భాగములు కలది. చారాయణీయ శాఖానుక్రమణికలో భిన్నభిన్న మంత్రరచయితల లెక్క కలదు. దాని "నత్రి"రచించి "లౌగాక్షి"కొసగెనను ప్రతీతి యున్నది.

కాత్యాయనుని "మాధ్యందినీ" శాఖానుక్రమణికలో నైదు ఖండము లున్నవి. మొదటినాలుగు ఖండములందును రచయితలు, దేవతలు, ఛందములను గురించి తెలుపబడినది. ఐదవదానిలో ఛందస్సుల సంక్షిప్త వర్ణనమున్నది. కాత్యాయనుని మరికొన్ని శుక్లయజుర్వేద పరిశిష్టము లుండినవి. కాని, నేడు మూడుమాత్రమే లభించుచున్నవి. వానిలో "నిగమ" పరిశిష్టమందు శుక్ల యజుర్వేద శబ్దములను గురించియు, ప్రవరాధ్యాయమునందు వివాహాదులలో స్మరించు కొన్ని బ్రాహ్మణ వంశములను గురించియు, "చరణవ్యూహము" నందు విభిన్న వేద సంప్రదాయములను గురించియు విపులీకరింపబడి యున్నవి. ఈ గ్రంథత్రయము తరువాత రచియింపబడి యుండును.

అథర్వ వేద పరిశిష్టములందును, నొక చరణ వ్యూహము కలదు. అథర్వవేదమునందు 70 పరిశిష్టములున్నవి.

కల్పసూత్రములు

బ్రాహ్మణములకు, నారణ్యకములకు విషయసంబంధము గలిగి మిక్కిలి ప్రాచీనములైన సూత్ర గ్రంథములు వెలయుచున్నవి. ఐతరేయారణ్యకమున, సూత్రములు దప్ప మరేమియు లేవు. వాటిని ఆశ్వలాయనుడు, శౌనకుడు రచించినట్లు దెలియుచున్నది. బ్రాహ్మణములు కల్పములతో నేకగ

సంబంధపడి యున్నవి. అయినను ఋషులీ విషయమును పూర్ణమొనర్చుటకే తమ ధ్యానమును లగ్నపరచిరి. వారీ విషయమున ననేక గ్రంథముల రచించి కల్పసూత్రములని పేరిడిరి.

కల్పసూత్రముల మూడు విభాగములు :

శ్రౌత, గృహ్య, ధర్మసూత్రములు. శ్రౌతయజ్ఞముల వర్ణించు గ్రంథము "శ్రౌత" సూత్రమనియు, గృహస్థులకు దగిన సంస్కారములు, రీతుల వర్ణనలు గలది "గృహ్య" సూత్రమనియు, ధర్మ, నియమముల వర్ణించునట్టి గ్రంథము "ధర్మ" సూత్రమని యన బరగెను. ఈ విషయమును బోలునట్టి సాహిత్యమింకొకటి కలదు. దానిని "శుల్బ" సూత్రమని యందురు. దానిలో యజ్ఞశాలాదికముల నిర్మాణమభివర్ణితము.

శ్రౌతసూత్రము :

శ్రౌతసూత్రరచనా కాలము క్రీ॥ ముందు 500-800 వర్షములై యున్నదని ఆధునిక పండితులనుచున్నారు.

ఋగ్వేదమునకు సంబంధించిన రెండుసూత్రములు మాత్రమిప్పటికి లభించినవి. ఒకటాశ్వలాయనునిది, రెండవది సాంఖ్యాయనునిది. ఆశ్వలాయన శ్రౌత సూత్రములో 12 అధ్యాయములును, సాంఖ్యాయనుని గ్రంథములో 18 అధ్యాయములును గలవు. మొదటిది ఐతరేయ బ్రాహ్మణముతోడను, రెండవది సాంఖ్యాయన బ్రాహ్మణము తోడను సంబంధము కలిగియున్నది. "వెబ్బర్" పండితుని యనుసారము ఆశ్వలాయనుడు బ్రాహ్మణకాలమునగాక, పాణినికాలమున నుండియుండును. ఏలన 'అయిన' ప్రత్యయముల కలిపి పేరు బెట్టుట బ్రాహ్మణ కాలపు పరిపాటి కాదు. ఆశ్వలాయనుడు, ఆశ్మరథ్య, తైలవలీ ఋషులను గురించి వ్రాసెను. వారి పేళ్లు పాణిని యష్టాధ్యాయిలో నగుపించు చున్నవి. చివరలో నతడు బ్రాహ్మణ పరివారనామావళి నొసగియున్నాడు. వారిలో భృగు, ఆంగిర, అత్రి, విశ్వామిత్ర, కశ్యప, వశిష్ఠ, అగస్త్యాదులు గలరు. సరస్వతీ తటమున జరిగిన యజ్ఞ వర్ణన మిక్కిలి సంక్షిప్తముగ జేయబడినది. ఈ

యాశ్వలాయనుడే యైతరేయారణ్యగపు నాలుగవ కాండమును రచించెను. ఇతడు శౌనకుని శిష్యుడు.

సాఖ్యాయన సూత్రము దీనికన్న కొంత ప్రాచీనదని తెలియుచున్నది. 15, 16 అధ్యాయములలో నీమాట స్పష్టమయినది. ఈ యధ్యాయములు బ్రాహ్మణ పద్ధతిలో రచింపబడి, 17, 18 అధ్యాయములు దరువాత విరచితమ్మైనది. ఆశ్వలాయన సూత్రము మరియు నైతరేయ బ్రాహ్మణము లీ రెండును భారత దేశపు పూర్వభాగమందలి రచనలై తోచుచున్నవి, వీనికి బ్రతిగ సాంఖ్యాయన సూత్రము దాని బ్రాహ్మణములుత్తర గుజరాత్ దేశరచనలుగ గన్పట్టు చున్నవి. పైరెంటియందును నొకే యజ్ఞక్రమము వర్ణింపబడినది. యజ్ఞములన్నియు చాలామట్టుకు రాజులకొరకేర్పడినవి. ఆ యజ్ఞముల పేళ్ళు:-

వాజపేయము రాజసూయము అశ్వమేధము పురుషమేధము, సర్వమేధ ములు. సాఖ్యాయనుడీ యజ్ఞములను విస్తారముగ వర్ణించియున్నాడు. సామ వేదపు నాలుగు శ్రౌతసూత్రములు లభించినవి. వాటిలో నొకటి ,,మశకు,,నిది, రెండవది ,,లాట్యాయను,,నిది, మూడవది ,,ద్రాహ్యాయను,,నిది, నాల్గవది ,,జైమినేయు,, నది.

మశక సూత్రములలో బ్రపాఠకములున్నవి. వానిలో మొదటి 5 టిలో నేకాహయజ్ఞము, తరువాతి నాల్గింటిలో నహీనయజ్ఞము, కడపటి రెంటిలో సత్రములు వర్ణింపబడినవి.

లాట్యాయన సూత్రము ,,కౌథుమ,, శాఖదై యున్నది. మశక సూత్రమువలె నిదియు పూర్ణముగ బ్రాహ్మణములతో సంబంధపడియున్నది. దీనిలో బ్రాహ్మణముల యుదాహరణములు పెక్కునుండి, దీనికి ,,శాండి ల్యుడు,,, ,,ధనంజయుడు,,, శాండిల్యాయనుడు' నాచార్యులుగ పేర్కొన బడిరి. వీరు మాత్రమే గాక లాట్యాయనుడు పెక్కుమంది యాచార్యుల పేళ్ళను గూడ వివరించియున్నాడు. ,,అగ్నేయకల్ప'', ,,గౌతమ,,, ,,సౌచవృక్ష'' ,,క్షైరకలంబి'' ,,కౌత్స'', ,,వార్షగణ్య''. ,,భాండితా యన'', ,,లామకాయన''. ,,రాణాయనీపుత్ర'' ,,శాట్యాయనీ'', ,,శాల-

కాయనీ'' మొదలగువారు. ఈ సూత్రకాలమున శూద్రులు, నిషాదుల పరిస్థితి తరువాత కాలమున చెడినంతగ చెడియుండలేదు. అప్పుడువారు యజ్ఞవాటికలలోనికి వచ్చుచుండిరి. లాట్యాయన సూత్రములో 10 ప్రపాఠకములు గలవు. వాని మొదటి 7 టిలో నన్నివిధములగు సోమ భాగముల సాధారణ నియమములు గలవు 8, 9, ప్రపాఠకములలో గొంతవరకు నేకాహ యజ్ఞము వర్ణింపబడినది. 9 వ ప్రపాఠకములో దక్షిణ భాగమున నహీనయాగము, 10 వ దానిలో సత్రయాగ వర్ణనలు గలవు.

ద్రాహ్యాయన సూత్రము రాణాయనీయ శాఖదై యున్నది. రాణాయన వంశము వశిష్ఠుని నుండి యుత్పన్నమైనది. ఈ సూత్రమునకు వశిష్ఠ సూత్రమనియు పేరుగలదు. దీనిని గురించి యెక్కువేమియుదెలియదు.

శుక్లయజుర్వేద సంబంధము కాత్యాయన సూత్రములతో గలదు. దీని 26 వ అధ్యాయములో శతపథ బ్రాహ్మణ యజ్ఞక్రమము వర్ణింపబడినది. 22 నుండి 23 అధ్యాయముల వరకు సామవేదయజ్ఞములు వర్ణింపబడినవి. ఈ గ్రంథరీతి, పరిష్కారములను బట్టి యిది సూత్రకాలపు చివరలో నున్నట్లూహింప వచ్చును.

కాత్యాయన శ్రౌత సూత్రముల మొదటి 18 అధ్యాయములు శతపథ బ్రాహ్మణములోని మొదటి 9 కాండముల విషయముతో పోలుచున్నవి. 9 వ అధ్యాయములో సౌత్రామణీ యజ్ఞము, 20 లో అశ్వమేధము, 21 లో పురుషమేధము, సర్వమేధ, పితృమేధ యజ్ఞములు వర్ణితములు. 25లో ప్రాయశ్చిత్తము, 26లో ప్రవర్గ్యయజ్ఞములు వర్ణింపబడినవి. "వెబ్బరు" వైజవాద శ్రౌత సూత్రముగూడ శుక్ల యజుర్వేదములోనిదని నమ్మిరి.

కృష్ణ యజుర్వేదముతో సంబంధముగల 6 శ్రౌత సూత్రములు సురక్షితములు. అయిన వానిలో కేవలము రెంటికే భాష్యములేదు. ఆపస్తంబ, హిరణ్యకేశులు కల్ప సూత్రముల బూర్ణముగ వ్రాసిరి. వానిలో నాపస్తంబుని 30 యధ్యాయములలో 24 టియందును, హిరణ్యకేశి రచించిన 29 అధ్యాయములలో 18 అధ్యాయములందును వీని శ్రౌత

సూత్రములున్నవి. బౌధాయన, భారద్వాజుల సూత్రములింత వరకును ప్రకాశితములుగాలేదు. భారద్వాజుని గృహ్య సూత్రము హాలెండులోని యొక మహిళ సంపాదించి ప్రకటింప జేసినదనివినికిడి. ,,వాధూల,, ,,వైఖాన,,ముల శ్రౌత సూత్రములును తైత్తిరీయ సంహితతో సంబంధము కలిగియున్నవి. బౌధాయనుని సూత్రములన్నిటికన్నను ప్రాచీనములనుటకు సందియములేదు. వాని తరువాత క్రమమున భారద్వాజ, ఆపస్తంబ, హిరణ్యకేశులైరి.

మైత్రాయణీ సంహితతో మానవ శ్రౌతసూత్రముల సంబంధము గలదు, ఈ మానవ శాఖాధర్మ సూత్రముల నుండియే మనుస్మృతి విరచితమై యుండనోపు.

అథర్వ వేద శ్రౌత సూత్రము వైతాన సూత్రము. ,,వైతాన,, మను పేరు దానిలో వైతానమను శబ్దము మొదట నుండుటచే గాబోలు వచ్చియుండును. ఇది గోపథ బ్రాహ్మణమునకు సంబంధించి కాత్యాయనుని శ్రౌత సూత్రము ననుకరించుచున్నది.

శ్రౌత సూత్రముల నుండి యజ్ఞస్వరూపము దెలియవచ్చినను అన్ని గ్రంథములలో ముఖ్యమగు విషయము వీనిలోనే గలదు. ఈ యజ్ఞములలో యజమానుడు, పురోహితుడను వారు ముఖ్యులు. యజ్ఞము జేయించు బ్రాహ్మణులే పురోహితులు. వారి సంఖ్య 1-16 వరకుండినది. యజమాని కొలదిపని జేయుచుండెను. వేదిక యొక్క మూడు భాగములలో నగ్ని కార్యము జేయబడుచుండెను. మొట్టమొదట అగ్నియాధాన కార్యము, తరువాత సమిధలచే నది ప్రజ్వలింపబడుట జరుగుచుండెను.

శ్రౌత కావ్యముల సంఖ్య పదునాలుగు. కవులు సప్త సంఖ్య గలిగి రెండు వరుసలలో గూర్చుండి ప్రత్యేక విభాగమున కొక్కొక్క పశువు చొప్పున బలినొసంగు చుండిరి.

గృహ్య సూత్రములు :

బ్రాహ్మణ గ్రంథములలో గార్హస్థ్య సంస్కారములు లేని . కొరతను దీర్చుటకే సూత్రములు రచింపబడినవి. వీని కాలము శ్రౌత సూత్రముల తరువాతిది.

సాంఖ్యాయ నాశ్వలాయన గృహ్య సూత్రములకు ఋగ్వేదముతో సంబంధముగలదు. వీనిలో నాల్గు నాల్గధ్యాయములు గలవు. శౌనకుడును గృహ్య సూత్రముల రచించినట్లు దెలియుచున్నది. అయిన నవి లభించుట లేదు. సాంఖ్యాయనుని గృహ్యసూత్రము „కౌషీతకీ” శాఖను సంబంధపడియున్నది ఇది పూర్ణముగ లభింపక పోయినను కౌషీతకి గృహ్య సూత్రము వేరుగ ప్రకటితమైనది.

సామవేదమునకు సంబంధించిన ప్రధాన గృహ్యసూత్రము „గోభిల” సూత్రము. ఇదియన్నిటికన్న ప్రాచీనము, పూర్ణము, మనోహరమునై యున్నది. దీనిని సామవేదోభయ శాఖలును ప్రయోగించుచున్నవి. ద్రాహ్యాయణశాఖయొక్క „ఖదిర” గృహ్యసూత్రమును సామవేద రాణాయనీయ శాఖగూడ నుపయోగించుకొనుచుండినది. అయిన నిది గోభిలసూత్ర పరిష్కృతరూపము. జైమినీయ గృహ్య సూత్రము గూడ సామవేదమునకు సంబంధించినదే.

శుక్ల యజుర్వేదమునకు పారస్కర, కాత్యాయన సూత్రములు గృహ్య సూత్రములు. ఈ పారస్కర, కాత్యాయన సూత్రములే వాజసనేయ గృహ్యసూత్రములనబడును. కాత్యాయన గృహ్యసూత్రములతో దీనికి మిక్కిలి సంబంధము గలదు. కావుననే యీ రచయిత పేరుతో ననేక ప్రదేశములలో నుదాహరణము తీయబడినవి. యాజ్ఞవల్క్యుని ధర్మ శాస్త్రము పైనను దీని ప్రభావమున్నది. దీనిలో 3 కాండలుగలవు.

కృష్ణయజుర్వేదపు 7 గృ. సూ. ములలో నింతవరకు 3 మాత్రమే ముద్రితములయినవి. ఆపస్తంబ, హిరణ్యకేశి గృ. సూ. ముద్రితములై యున్నవి. బౌధాయన, భరద్వాజ గృ. సూ. విషయముప్రఖ్యము. మానవ గృ సూ. మానవ శ్రౌత సూత్రములతో ఘనమగు సంబంధము గలిగి యున్నవి. ఈ గృ. సూ. అనేక పర్యాయములు శ్రౌతావతరణములనే వల్లెవేసినవి. ఈ సూత్రములోని వినాయక పూజ యేయితర సూత్రము లందును గానరాదు. యాజ్ఞవల్క్య ధర్మశాస్త్రములో నీ యంశముతే వివరింపబడి నలుగురి వినాయకులకొకే వినాయకుని అనగా నేటి గణపతి వర్ణన గలదు. కాఠక గృ. సూ., మానవ గృ సూ. ల బోలియున్నవి. దీనికి

విష్ణుధర్మ శాస్త్రముతో సంబంధము కలదు. ప్రాచీన పద్ధతిలో రచింపబడినది వైఖానస గృ. సూత్రము. వారాహ గృ. సూత్రముకూడ మైత్రాయణీయ సంప్రదాయమునకు దరువాతి గ్రంథము.

అథర్వ వేదముతో కౌషీతక గృ. సూ. ల సంబంధముకలదు. ఇవి కేవలము గృహ్యసూత్రములే గాక నథర్వవేద తాంత్రిక విషయములగొన్ని విశేషములు గలిగియున్నవి. వీనిలో వైదిక భారతీయ జీవన దృశ్యములు బూర్ణముగ జిత్రింపబడినవి.

ఈ గృ. సూత్రములలో 40 సంస్కారముల వర్ణనలున్నవి. గర్భధారణనుండి వివాహమువరకు 18 సంస్కారములు శారీరిక అనబడుచున్నవి. తక్కిన 22 ఒకవిధముగ యజ్ఞరూపములై యున్నవి. వీనిలో 8 గృహ్యసంస్కారములున్నవి. ఇవి పంచమహాయజ్ఞములు, 3 పాకయజ్ఞములై యున్నవి. తక్కినవి శ్రౌత సంస్కారములతో సంబంధము గలిగి యున్నవి. ఈ విషయములేగాక వర్షఋత్వారంభములో నాగపూజ, గృహనిర్మాణ గృహప్రవేశ సంస్కారములు మున్నగునవి కలవు. ఇంకను, భూమిదాని నిర్మాణముల విస్తృత నియమములు గలవు. ఇంటికి పశ్చిమమునకు ద్వారముండకూడదనియు, కలపలేక వెదురుతో నిల్లుగట్టిన తరువాత పశుబలినిచ్చు వర్ణనలు గలవు. పశువులను గురించి ననేక వర్ణనలున్నవి. జాతిహితమునకై యాబోతును వదలుటయు, కృషిసంబంధ రీతులు వర్ణితములు, కృషివలన నుత్పన్నమగు ప్రథమ ఫలము నితరులకు బంచురీతియు, దుస్వప్న, అపశకున, రోగాదికములు దెలుపబడినవి. శివసంస్కార విషయమున జితికై యావునుగాని మేకనుగాని వేసి కాల్చవలెననియు, శ్రాద్ధములగూర్చియు విస్తారముగ జెప్పబడినది. ఇది గృహ్యసూత్రములను గురించిన సంక్షిప్త పరిచయము.

ధర్మసూత్రములు :

సూత్రసాహిత్య శాఖలలో ధర్మసూత్రము మూడవది. దీనిలో నిత్యజీవన నియమములు వర్ణితములు. ఇవి మిక్కిలి ప్రాచీనార్య ధర్మములై యున్నవి. కృష్ణయజుర్వేద తైత్తిరీయశాఖతో సంబంధముగల ధర్మసూత్ర

ములు మూడు ప్రసిద్ధములు. యాస్కాచార్యుడు ధార్మిక నియమముల గురించి సూత్రపద్ధతులపై వ్రాయుటచే నంతకుముందే ధర్మసూత్రములలో నొకటిరెండు విరచితములై యుండవచ్చును. కావుననే యివి మిక్కిలి ప్రాచీనములని తలచబడుచున్నవి.

అపస్తంబ ధ. సూ. లింతవరకును సురక్షితములు. వీనిని ప్రాచీన సంప్రదాయకులు పరివర్తించుటగాని, నేటి సంపాదకులు క్రొత్తవాటితో జతపరచుటగాని జరుపలేదు. అపస్తంబ కల్ప. సూ. ల మొదటి మూడధ్యాయములలోను, 28, 29 అధ్యాయములందే ధర్మసూత్రమే గలదు. దీనిలో విశేషాంశముగ వైదిక విద్యార్థి, గృహస్థుల కర్తవ్యములు, నిషిద్ధ భోజనము, శౌచాచార ప్రాయశ్చిత్తములు, వివాహ, ఉత్తరాధికారాపరాధములు మున్నగునవి వివరింపబడినవి. ఔత్తరాహుల గురించి వికృతపు మాటలిందుండుటచే దీని సంబంధము దక్షిణ దేశీయులతో గలదని యూహింపవచ్చును. ఈ సూత్రములలో భాష పాణినికన్న పూర్వమది.

హిరణ్యకేశి ధర్మసూత్రము మా గ్రంథముతో సంబంధము గలిగియున్నది; రెండును సమానములనియే చెప్పవచ్చును. ఇట్లుండుటకొక యైతిహ్యమిట్లున్నది. అపస్తంబునితో గొట్లాడి కొంకణ ప్రాంతమున నొక నూతనశాఖను హిరణ్యకేశి స్థాపించి కల్పసూత్రపు 26, 27, 29, అధ్యాయములనుండి ధర్మ సూత్రముల వ్రాసెనని యొక శిలాలిపి వర్ణించుచున్నది.

మూడవది బౌధాయనుని ధర్మ సూత్రము. దీనిని ధర్మశాస్త్ర గ్రంథమని వర్ణించిరి. ఈ శాఖా కల్పసూత్రముల వివరము తెలియదు. ఇది పైరెండు ధర్మసూత్రములకన్న ప్రాతది. దీనిని గురించి నేడంతగ తెలియకున్నను దీని సంబంధము మాత్రము దక్షిణదేశముతో నుండెనని చెప్పవచ్చును. సుప్రసిద్ధ భాష్యకారుడగు సాయణాచార్య డీశాఖానుయాయి. ఈ ధర్మసూత్రములలో నాలుగాశ్రమములయు, నాలుగు వర్ణముల సేము నియమములు, అనేక విధముల యజ్ఞములు శౌచాచార, ప్రాయశ్చిత్త, రాజ ధర్మాపరాధముల న్యాయము, సాక్షుల పరీక్ష, ఉత్తరాధికారుల నిర్ణయము, వివాహములు, అందు స్త్రీలకుగలస్థానము వర్ణింపబడినవి. పూర్తిగ శ్లోకములతో విరచితమగు నాలుగవ ఖండము క్రొత్తగ రచింపబడినది.

పై గ్రంథములతో బాటు గౌతముని ధర్మసూత్రము గూడ లెక్కింప దగినదే. అయిన నిది యే కల్పసూత్ర భాగముకాదు. ఇదియేదో వైదిక సాంప్రదాయముతో తప్పక సంబంధపడి యుండును. ఈ గౌతములు సామవేద రాణాయనీయశాఖయొక్క ఉపశాఖవారని తలచబడిరి; దీనిని కుమారిలుడు బుష్టీకరించుచున్నాడు. ఇది ధర్మశాస్త్ర గ్రంథమైనను దీని శైలిధర్మసూత్రముల గద్యరూపమున విరచితమైనది. దీనిలో బౌధాయన ధర్మసూత్రముల యంశము లందందుదహరింపబడినవి. ఇట్టి కారణములచే బౌధాయన ధ. సూ. క్రీ. పూ. 500 సం॥ లని తలచబడుచున్నవి. వైదిక కాలమునకు సంబంధించి, సూత్రపద్ధతిని వ్రాయబడిన గ్రంథము వాశిష్ఠ ధర్మశాస్త్రము. దీనిలో 30 అధ్యాయములుండి చివరి:రైదిటీవల విరచితము లైనట్లు దెలియుచున్నది. ఇది గద్యపద్యాత్మకము- దీని:లో నాపస్తంబ ధ. సూ. లలో వలె వివాహపద్ధతులు స్వీకరింపబడినవి. కుమారిలుడు తనకాల మున ఋగ్వేదీయులెక్కువగ నీ వాశిష్ఠ ధర్మశాస్త్రమును జదువుచుండిరని చెప్పియున్నాడు. కుమారిలుని యనేక విషయములు సంస్కరింపబడి ముద్రితములగు బ్రతులలో గానవచ్చుచున్నవి. ఇది యోత్తరాహులకు సంబంధించిన గ్రంథము. వాశిష్ఠుడు గౌతముని యుదాహరణములనిచ్చెను. ఇతని యంశములను మనుపాక ప్రాచీన సూత్రములతో సంబంధ పరచి యున్నారు. ఇదిగాక మనుస్మృతిలో గూడ ననేకాంశములు వాశిష్ఠునివి లభించుచున్నవి. గౌతముని తరువాతిదే మనుస్మృతి. ఈ సూత్రగ్రం థము ఋగ్వేదముతో సంబంధము కలిగి క్రీ. పూ. మెన్మిదవ శతాబ్దము లకు ముందు వెలసినదని చెప్పవచ్చును.

కొన్ని ధర్మసూత్రముల కవతరణములు మాత్రము దొరకుచున్నవి. అన్నిసూత్ర గ్రంథములలో మనుస్మృతి మిక్కిలి సొంపైన గ్రంథము. దాని సంబంధము మానవ ధర్మశాస్త్రముతో నున్నది. వాశిష్ఠములోని యనేకావతరణములనుండి సంస్కరింపబడి మనుస్మృతి యందు ప్రచురింప బడినవి. ఇట్లు విడివడిన యంశములే మానవ ధర్మసూత్రములు. వీనియా ధారముపై మానవ ధర్మశాస్త్రము విరచితమైనది. దీనిని గురించి ప్రత్యే కముగ జెప్పబడును.

శంఖ, లిఖితులను సోదరులు వ్రాసిన ధర్మశాస్త్ర గద్యపద్యాత్మక భాగములు గొన్ని లభించినవి. న్యాయ విభాగములో నివి గొన్ని సూక్తు

తైనవి. ఈ గ్రంథమున్న విషయములలో నొక గొప్ప ధర్మ [Law] గ్రంథమని పారాశరుడు వక్కాణించి యున్నాడు. ఇది వాజసనేయముతో సంబంధపడినదని కుమారిలుడు చెప్పెను.

నాలుగు ప్రశ్నలలో వ్రాయబడిన వైఖానస ధర్మసూత్రము ప్రాచీనము కాదు. దీనిలో ధార్మిక విషయములకన్న గృహధర్మములే విశేషముగ జెప్పబడినవి. నాలుగాశ్రమములు – వానిలో ముఖ్యముగ వర్ణితములు వానప్రస్థ నియమములు. ఈ వైఖానసులు వానప్రస్థులుగ నుండుటే దీనికి గారణము. ఇది తైత్తిరీయ సాంప్రదాయమున నొకచిన్నశాఖ.

ఇంకనెన్ని యిట్టిధర్మసూత్ర గ్రంథములు కాలగర్భమున లీనమైనవో తెలియదు. నేటి స్మృతులన్నియు ధర్మసూత్రముల శ్లోకములను దారుమార్చొనర్చి విరచితములైనవి. ఈ విషయము వశిష్ఠ, ఆపస్తంబ ధర్మసూత్రములను; వీని స్మృతులనుగలిపి చూచినప్పుడే తేటపడినది.

శుల్బసూత్రము :

ధర్మాచరణమున సహాయ మొనర్చు నింకొక సూత్రసాహిత్యము కలదు – దానిని శుల్బసూత్రమందురు.

ఆపస్తంబ కల్పసూత్రపు 30వ ప్రశ్న యాపస్తంబ శుల్బసూత్రమై యున్నది. ఈ ప్రశ్నలలో వేదిక, యజ్ఞకుండాదికముల రచనాక్రమ ముండును. వీనిలో రేఖాగణిత [Geometry] విజ్ఞానమున్నట్లు తెలియుచున్నది. నిజముగ భారతీయ గణిత శాస్త్రములలోనిది మిక్కిలి పురాతనమైన గ్రంథము. దీని సంబంధము కృష్ణయజుర్వేదముతో గలదు.

బౌధాయన కల్పసూత్రము గూడ కృష్ణ యజుర్వేద గ్రంథమే. శుక్ల యజుర్వేదమునకు కాత్యాయన శుల్బసూత్రములతో సంబంధము గలదు. హిరణ్యకేశ కల్పసూత్రములలోని కడపటి రెండధ్యాయములు హిరణ్యకేశ శుల్బసూత్రములు. ఇవి గాక వేరు శుల్బసూత్రము లుండవచ్చును. అవి యింతవరకు పలబ్ధములుగాలేదు.

పరిశిష్టములు :

ఈ విధమగు సాహిత్యము తరువాత ''పరిశిష్టము'' వచ్చెను. వానిలో సూత్రములలో సంక్షిప్తముగ వ్రాయబడిన విషయములు విస్తారముగ వ్రాయబడినవి. వీనిలో గోభిల గృ. సూ. పరిశిష్టము మిక్కిలి మహత్వపూర్ణమైనది. వానిలో నొకటి గోభిల పుత్రుని గృహ్యాసంగ్రహపరిశిష్టమనబడుచున్నది. రెండవది కర్మప్రదీపము. అథర్వ వేదపరిశిష్టములు ధార్మిక చరిత్రను చిత్రించుటలో చేర్పడసినవి. ఇవి యన్నిరీతుల మంత్రి తంత్రాదికముల దెలుపుచున్నవి. మిక్కిలి ప్రాచీన పరిశిష్టములలో ప్రాయశ్చిత్త సూత్రములు ముఖ్యములు. ఇవి వైతాన సూత్ర భాగములు.

ప్రయోగాదికములు :

ఈ విషయముల నన్నిటికి దరువాత ప్రయోగ పద్ధతి, కారికలు వచ్చెను. ఈ యన్ని గ్రంథములు వైదిక యజ్ఞ సంస్కారాదిక విశేషముల దెలుపును. ఒకప్పుడివి విశిష్టపద్ధతుల దెలుపును. వివాహ పద్ధతి, అంత్యేష్టి కల్పము, శ్రాద్ధాదికములను దెలుపు గ్రంథములీ పట్టున చేర్కొనబడును. ఈ సాహిత్యమింకను వ్రాత రూపముననే బడియున్నది. కొన్ని గ్రంథములు మాత్రము సంస్కరింపబడి ముద్రితములైనవి.

వైదిక యజ్ఞములు

రాజకీయోద్దేశములచే వైదికయజ్ఞములారంభమయ్యెనని తోచును. ప్రప్రథమున నార్యులు భరత ఖండమున తమ నాగరకతను విస్తరింప జేసినప్పుడే చిన్నచిన్న మాండలిక రాజ్యములేర్పడెను. బలసాహసములతో గూడిన కొందరు తమచుట్టును గల జనులపైనను, స్థానములపైనను స్వామిత్వము నెరపసాగిరి. అయిన నిట్టి మాండలిక రాజ్యములు చాలామట్టుకు నశాంతినిలయములు, బాధ్యతారహితములునై యుండెను. వానిలో పరస్పరము స్పర్ధతే సాగుచుండినవి. అకాలపు మేధావులలో గొందరీ సాంఘిక రీతినీతులరసి పరాక్రమవంతులగు రాష్ట్రపతులను బురికొలిపి,

అప్రయోజకులను, నసమర్థులునగువారి మండలాధిపత్యములను గైవసమొనర్చు కొనుట ధర్మకార్యమని ప్రవచించిరి. రాజసూయము మరియు నశ్వమేధ యజ్ఞములిటునుండియే ప్రారంభమైనవి. రాజసూయ యజ్ఞమున రాజు పరిసరములలో గల రాజుల నందఱిని నిష్కారణముగ దాడిచేసి, యోడించి తన యధీనమున నుంచుకొనును. వారినుండి కప్పములగొని, యజ్ఞముల కాహ్వానించి; వారికిని వారివారి ప్రజలకును తాను ప్రభువను విషయమును జాటుకొనును. ఈ యజ్ఞముల పరిణామము నిన్నమొన్న జరిగిన యాంగ్ల ప్రభువుల లార్డ్ కర్జన్, అయిదవ జార్జి చక్రవర్తిగారి యాజమాన్యమున ఢిల్లీ దర్బారులలో జరిగిన పరిణామముల బోలియుండినది. వీనిలో సమస్త రాజులను నాంగ్లేయ సామ్రాజ్యమున కధీనులయని యొప్పుకొనక తప్పినది కాదు. లార్డ్ కర్జన్ సమనార్థము రాజులచే తన పరిధానము నెత్తించి కొని పోవుట వెనుకటి రాజసూయమున పరాజితులగు రాజుల జ్ఞప్తికెల యించును.

రాజనైతిక సన్నివేశముల దృష్ట్యా యజ్ఞములును, నిష్కారణ జగూప జయములు నేర్పడినవి. ప్రతాపశాలురగు రాజులు తరుచు యజ్ఞము లొనర్చుటకివియే కారణములు. ఒకవైపిట్టి యజ్ఞములలో దుర్బలులగు రాజుల సర్వస్వము హరింపబడిన నందే బ్రాహ్మణులకును, ఋత్విజులకును నంతయు దానరూపకముగ నీయబడుచుండెను. అనేక రాజులు సర్వస్వ మును దానము చేసి తమయింట మట్టి పాత్రలనుంచుకొనిరి. దానమాహాత్మ్య మధికమై సాధు జనులకు దానమిచ్చుటలో పేదవడినను దమకది గర్వకారణ మనియే వారు దలచుచుండిరి.

వీని పరిణామముగ యజ్ఞాదికముల జేయువారును, దానముల గొను వారును నెక్కువైరి. ఒక సంస్థ పెరిగి విజయవంతమగుటను జూచి యితర కృత్రిమ సంస్థలెన్నో బయల్వెడునట్లే యజ్ఞములును మొదట సామ్రాజ్య కాంక్షచే నొనర్పబడునవి. క్రమముగ జీవన్ముక్తి, సర్ప నాశము, శత్రు నాశము, పుత్రకామేష్టి, వరుణయిష్టి, రోగనాశాదికములగు నెన్నియో యజ్ఞములు బయలుదేరెను. క్రమక్రమముగ వానిలో పశువధయు ప్రవేశపెట్టబడినది. వేద ములలోని సంహితా భాగమునందు దమకనుకూలములగు విషయముల

లేనప్పుడీ యాగముల జేయించు పురోహితులు బ్రాహ్మణ భాగములను సృష్టించుకొనిరి.

ఈ యన్ని విషయముల పరిణామముగ మానవాత్మకు సత్యమార్గావబోధమగు పవిత్రవేదముల జ్ఞానము లుప్తమైనది. ప్రజలు వేదమంత్రార్థావగాహనమును మానివేసిరి. కేవలము మంత్రముల కంఠస్థమొనర్చుకొనుటయు, వానిలోని శక్తి చమత్కారములనే దెలియుచు వానిని బఠించి యజ్ఞవిధుల నెరపింప జేయుటయు మున్నగు కర్మకాండమే ప్రబలినది. జనులు జ్ఞానమూలమున ముక్తిమార్గగవేషణకు బదులు కర్మకాండవలన దానిని బొందుటకు సులభములగు యత్నముల జేయసాగిరి. ఈ మార్గమున ధనదక్షిణల వ్యయపరచుట చే ధనాఢ్యులకును, ప్రభువులకును ముక్తికాంత వెలయాలైనది. జ్ఞానకాండమున యోగ మార్గము నందలియష్టాంగముల నభ్యసింపవలసి యుండినది.

బ్రాహ్మణగ్రంథములు రచింపబడినప్పుడు యజ్ఞముల మహత్వము హెచ్చు పెరిగినది. అయిన నెడనెడ ననేక ఋషులు, జ్ఞానులు నీ కార్యములు హింసామయములనియు, ననాచార భూయిష్ఠములనియు దెగడిరి. యజ్ఞకర్మల నేవగించుకొని ప్రత్యేకముగ వెలసిన సాంప్రదాయముకూడ నాడొకటుండినది.

యజ్ఞనిందా సూచకములగు ఋక్కులును గోచరించును. ఆడంబర ప్రియులగు కర్మఠుల యవహేళనములు ఋగ్వేదమున గానవగును..

[10-82-7]

"నతం విదాయ య ఇమాజజాన
అన్యద్ యుష్మాక మన్తరం బభూవ
నీహారేణ ప్రావృత జల్ప్యా
అను తృప ఉక్థ ప్రావృత చరన్తి"॥

అర్థము :—వీరు ఆ సృష్టికర్తను దెలియరు. నీకును, వీరికిని అంతరమెంతురు. మంచు చేత వీరాచ్ఛాదింప బడియున్నారు. కేవలముచ్చారణ మాత్రమున తృప్తులగుచు చరింతురు.

సాంఖ్యదర్శన కర్తయగు మహర్షి కపిలుడు తీవ్రముగ నిట్టి కర్మ ఫలను విరోధించెను. కేవలము జ్ఞానమే ముక్తిమార్గమని చాటెను.

భగవద్గీత [2,42,43,45]లో నీ కర్మకాండను అత్యుపయందుంచుకొని వేదముల విషయమున నిట్లు చెప్పబడియున్నది.

"యామిమాం పుష్పితాం వాచం ప్రవదన్త్య విపశ్చితః
వేదవాదరతాః పార్థ నాన్యదస్తీతి వాదినః॥
త్రైగుణ్య విషయా వేదా నిస్త్రైగుణ్యో భవార్జున।
వ్యామాత్మానః స్వర్గపరా జన్మకర్మ ఫలప్రదామ్।
క్రియావిశేష బహులాం భోగైశ్వర్య గతింప్రతి॥"

ఓ అర్జునా! వేద మంత్రపాఠములలో జెప్పబడని విషయములుండగ వీనికన్న నింకేవియు లేవనుట మూఢ్యమేయగును. వివిధ యజ్ఞకర్మలు చేయుటచే జలరూప ఫలమును నైశ్వర్య ప్రాప్తియు గలుగునని గొప్పగ జెప్పుదురు. కావున నోపార్థ వేదమున త్రైగుణ్య విషయములే నిండియున్నవి. నీవు గుణాతీతుడవు గమ్ము.

యజ్ఞములును, వాని పద్ధతులను గురించి ఋగ్వేదమున నస్పష్ట వివరణలరుదుగ గలవు. యజ్ఞములు విశేషముగ ఋగ్వేదకాలమున సాగినవి. ఋగ్వేద రచనాప్రారంభమున భరతవర్షమున జనసముదాయము కొలదిగ నుండినది. ఈవరకు దెలిపినట్లు కేవలము పంజాబుప్రాంతము మాత్ర మభివర్ణితము. దానిలో తరువాతి భారతదేశపు సంగతిలేదు. దానిలో సన్నియుద్ధములు, సాంఘిక సంస్కారములు, యజ్ఞముల స్థానములు కేవలము సింధు, సరస్వతుల తటములే యైయుండినవి.

యజ్ఞపరిపాటిని వర్ణించు యజుర్వేదమున–యజుర్వేదమని పేరుగాని, పృథక్కరణముగాని కేవలము యజ్ఞములకొరకే గలిగినది. సమాజ శాస్త్రము గురించి మిక్కిలిగ వర్ణింపబడినది. తొలుత జెప్పబడినట్లుగ యజుర్వేద కాలమున సంఘము సర్వాంగ సుందరమై యుండినది. నగరము

లేర్పడి యుండినవి-వర్ణవ్యవస్థ జరుగుచుండినది. ముఖ్యముగ బ్రాహ్మణ క్షత్రియ వర్ణములుగ నేర్పడుచుండినవి.

ఋగ్వేదములో పంజాబు ప్రసక్తిమాత్రమే కలదని యీవరకే తెలుపబడినది. అయిన బ్రాహ్మణములలో నాధునికఢిల్లీ పరిసరములందలి ప్రబలురగు కౌరవ్యులను, ఉత్తర ప్రాంతములందలి విదేహులను, అయోధ్య లోని కోసలులను, కాశీప్రాంతమందలి కాశీయులను గురించి పయింబయి వ్రాయబడినవి. నిజముగను వీరేయిట్టి యజ్ఞాడంబరముల కవకాశ మొసగూర్చిరి. వీరిలో జనకుడు అజాతశత్రు పరీక్షిత జనమే జయాది ప్రతాపశాలురును, విద్వాంసులునగు రాజులుండిరి. ఋగ్వేదములో „సుదాసు"ను గురించి తెలిపినచోట బ్రాహ్మణములలో మనకీరాజుల గురించిన విషయమే యెక్కువగ లభించును. పంజాబులోని యేరాజును గురించియు బ్రాహ్మణములలో నుల్లేఖింప బడమి వారు వెనుకటి పంజాబునే మరచి యున్నట్లు తోచుచున్నది.

యజ్ఞములకు మూలస్తంభమైన యజుర్వేద సూత్ర సంస్కారణమును జనకునాస్థాన విద్వాంసుడగు యాజ్ఞవల్క్య వాజసనేయు డొనర్చెను. కావున నది యతని పేర „శుక్లయజుర్వేద వాజసనేయ సంహిత" మనబడుచున్నది. ఈ యాజ్ఞవల్క్యుడు జనకుని సభలో ముఖ్యపురోహితుడుగ నుండెను. ఇతడు పురాతన క్రమమును సవరించి వ్యాఖ్యలనుండి మంత్రముల వేరుజేయుటకే ఈనూత్న వాజసనేయ సాంప్రదాయమును స్థాపించెను. దీనికి ఫలితముగ నొకక్రొత్త సంహిత, మరియు నొక ప్రసిద్ధమగు శతపథ బ్రాహ్మణము వెలసెను. యాజ్ఞవల్క్యుడు తలపెట్టిన యజుర్వేద సంస్కారణమతని జీవితకాలమున పూర్తిగాక తరువాత నతనిశిష్యులచే నది పూర్ణమైయుండ నోపును.

బహుదినముల నుండి యజ్ఞము లాచరించుట ఈకాలపు వారికి పరిపాటియై యుండినది. వీరి వైదిక యజ్ఞవిధానము వాస్తవమునకు ఋగ్వేదమునాటిది కాదనియు, తరువాతి కాలపుదనియు బోధపడును. సుదాసుని యుద్ధానంతరము-కురు, పాంచాలురు ఢిల్లీ, కన్నోజుల వరకు పారివచ్చినప్పుడు-గొప్పరాజ్యము లేర్పడి యుండెను. ఈ యజ్ఞములు

రాజుల కోర్కెలనెట్లు దీర్చుచుండినవో ఐతరేయ బ్రాహ్మణమున వర్ణింప బడిన వాక్యములవలన దెలియనగును.

బ్రాహ్మణుల క్రియాసంస్కారములను బెంచుచు, ప్రత్యేక క్రియలకు స్వతంత్రముగ కారణముల జూపుచున్నపుడు కఠినములగు రాజ్య వ్యవస్థల నెదుర్కొనుచున్న క్షత్రియులు విచారశీలురను, అనుభవముగల వారగుటచే వారల సరకు గొనకుండిరి. విచారపరులు, జిజ్ఞాసువులగు వారందరు కేవలమిట్టి క్రియా సంస్కారాదికములే విధుల దెలియ జేయునా యని ప్రశ్నించు కొనసాగిరి. అయినను వారిట్టి సంస్కారములను మాత్రము బాహాటముగ వదలుకొనక వాని నాడంబరములుగ జేయుచుండిరి. ఇట్లున్నను వారాత్మోద్దేశమును, ఈశ్వరీయ విజ్ఞానమును గురించి పరిశీలనలొనర్చిరి. ఈక్రొత్త విషయములు తెలివితేటలపై నాధారపడగలిగి గర్వించుచున్న వారలను తమమోటమి నొప్పుకొనునట్లు చేసినవి. క్షత్రియుల చెంతనున్న నీనూత్న జ్ఞానమును బడయుటకై వారువచ్చిరి. ఉపనిషత్తులీ విషయమును పుష్టీకరించు రూపములే. అప్పుడప్పుడు రాజులు, పురోహితులు పరస్పరము కర్మకాండను గురించి వాదోప – వాదముల సల్పుచుండిరి. దీనికి శతపథ బ్రాహ్మణమున (11ప,4,5,11.6,29)లో చక్కని యుదాహరణములు న్నవి. అప్పుడప్పుడే గురుకులము వీడి శ్వేతకేతు,అరుణేయుడు, సోమశుష్కుడు, సత్యయజ్ఞి, యాజ్ఞవల్క్యులను బ్రాహ్మణులు విదేహరాజగు జనకునాస్థానమునకు వచ్చిరి. అతడు వారిని జూచి యిట్లు ప్రశ్నించెను ‘– మీకు అగ్నిహోత్రమును గురించి తెలియునా ? ” అందు నలువురుందముకుందెలిసిన విధమున బదులు సెప్పిరి. అయిన నెవరి యుత్తరము సరియైనది కాదు. యాజ్ఞవల్క్యుడు మాత్రము యథార్థమునకు చేరువగ నుండునట్లుత్తరమిచ్చెను. అప్పుడు జనకుడు మీకేమియు తెలియదని నుడివి యొచటికో రథము నెక్కి పోయెను. బ్రాహ్మణులందరు రాజు తమ్మవమానించెనని తలచిరి. యాజ్ఞవల్క్యుడు మాత్రమాతనితో రథముపై బయనించి తన శంకానివృత్తి జేసి కొనెను. నాటినుండి జనకుడు బ్రాహ్మణుడనబరగెను.

వాస్తవమున నిరర్థకములై పెచ్చుపెరిగిన నగ్నిహోత్రముల వర్ణనలు క్రియాకలాపముల యాడంబరము యాజ్ఞవల్క్యునంతటి బ్రాహ్మణుని జ్ఞాపక శక్తిని తగ్గించినవి. ఈ యవక తవకల మాన్పించుటకై యతడు శుక్ల యజు

శ్వేద సాంప్రదాయమును వెలయించె నేమో! దీనికి స్వతంత్రమగు బ్రాహ్మణ శతపథమును విరచించుటలో తనజీవితము నంతయు ధారబోయవలసివచ్చెను.

పురోహితులు సరళ, తాపస జీవనము గడపుట మానిరి, వీరికి దక్షిణల ఆశ పెరుగ నారంభించెను. ఛాందోగ్యోపనిషత్తు [5. 12. 17. 19 .7. 24]. శతపథ బ్రాహ్మణము [3 2. 48], తైత్తిరీయోపనిషత్ [1. 5. 12 ము॥]లలో ధనము బంగారు, వెండి, నగలు, గుఱ్ఱములు, బండ్లు, ఆవులు, గోఖరములు, దాసదాసీజనము, భూమి, ఇండ్లు, ఏనుగులను గురించి చెప్పబడినది. యజ్ఞములలో సువర్ణ దానముత్తమ మని తలచబడెను. వెండి దానమునకు నిషేధింపబడెను. బ్రాహ్మణములలో దీని కొక విచిత్రమగు కారణము చెప్పబడినది.

"దేవత లగ్నికొప్ప జెప్పిన ధనమును మరలనడుగగా నతడేడ్చెను. కారిన నతని కన్నీరు వెండిగ మారినది. ఈ కారణమువలననే, ఒకవేళ నెవరైన వెండిని దక్షిణగా నొసంగిన వారియింట కన్నీరు దప్పదు."

ఇంకొక విషయమిట్లున్నది :—

జనకుడొక అశ్వమేధ యజ్ఞమును చేసెను. దానిలో యాజకులకు మిక్కిలిగ దక్షిణలొసగ బడెను. కురు, పాంచాల భాగములనుండి బ్రాహ్మణులనేకులచటికి వచ్చిరి. వచ్చిన వారిలో నెవరు గొప్ప పండితులో రాజు తెలిసికొనదలచెను. తరువాత నతడు వేయి యావులను రప్పించి ఒక్కొక్కదాని కొమ్ములకు 18 బంగారు నాణెములను గట్టించి బ్రాహ్మణులందరితో నిట్లనెను. "మీలోనందరికన్న బుద్ధిమంతులగు వారీయావుల దోలుకొని పొండు". దానికెవరును సాహసింపరైరి. అది చూచి యాజ్ఞవల్క్యుడు తన శిష్యునితో "వత్సా! వీనిని మరల్చుకొని మన ఇంటికి గొంపొమ్ము"-నెను. అపుడు వాడు "సామవిదునకు జయమగుగాక" అని యాలమందను మరల్చి కొనిపోయెను.

ఇది చూచి బ్రాహ్మణులు కుపితులైరి. వారు యాజ్ఞవల్క్యునిపై ప్రశ్నావర్షమును గురిపించిరి. అయిన యాజ్ఞవల్క్యుడొక్కడే వారి

నెదిరింపజాలెను. హోత్రి, అశ్వలుడు, జరత్కారువు, ఉద్దాల కారుణి, ఆరతభాగుడు, ఉషస్తచాక్రాయనుడు, కేహలుడు, కౌశినతక్రయుడు మున్నగు వారు యాజ్ఞవల్క్యుని ప్రశ్నింప నాతడు వారినందరిని నిరుత్తరుల గావించెను.

అంత గార్గిలేచి „ఓ బ్రాహ్మణుడా! నీవందరికన్న విద్వాంసుడవా''? యని అడిగెను. „నాకావులయవసరముండి వానిని మరల్పించితి'' నని యతడు బదులుపలికెను. అప్పుడామె „కాశీ, లేక విదేహ రాజకుమారులెట్లు ధనస్సుల సజ్జీకము గావించుకొని, తమ హస్తములలో శత్రుచ్ఛేదకములగు రెండు పదునైన బాణములగొని యుద్ధము జేయుటకు నిలుతురో ఆరీతి నేనును రెండు ప్రశ్నలబూని నీతో యుద్ధమొనర్చుటకు నిలువబడియున్నాను. నాప్రశ్నల కుత్తరమిమ్ము''ని యడిగెను.

ఈ వర్ణనలు ప్రాచీన మంత్రద్రష్టలగు ఋషులకును, క్రతుకర్మల విశేషముగ జేయుంచు బ్రాహ్మణులకును నడుమగల అంతరమును సూచించుచున్నవి. ఈ యాజ్ఞవల్క్యునకిరువురు భార్యలుండిరి. వీరిలో విద్యాయోగ్యతలున్నను నైతికపతన మగుపించుచున్నది. వీరు ధనవంతులై భోగలాలసులుగ నుండిరి.

గొప్పయజ్ఞములు వసంతఋతువున జరుప బడుచుండెనను విషయము ఐతరేయ బ్రాహ్మణమున స్పష్టమొనర్పబడి యున్నది.

అనేక విద్వాంసులు, జ్ఞానులు యజ్ఞయాగాది కర్మలనుండి విముఖులగుచుండిరను విషయము పైన తెలుపబడినది. ఇదికారణముగ పాటవాదులు కొందరీ యజ్ఞకర్మలగైకొని వానిలో పశువధ, మాంసము నాహుతిగ వ్రేల్చుటలను దోషకార్యముల నొనరింపసాగిరి.

ఐతరేయ బ్రాహ్మణము (1, 15) లో రాజు మహాత్ముడగు వానికి నాతిథేయ సత్కారమును జేయవలసి వచ్చినప్పుడొక ఎద్దునో, ఆవునో జంపవలసి యుండెను. ఆధునిక సంస్కృత కోశమున నతిథికి ‘గోఘ్న’ డను నొక పేరుకూడ కలదు.

కృష్ణయజుర్వేద బ్రాహ్మణమున ననేకప్రదేశములలో చిన్న చిన్న యజ్ఞములలో ననేక దేవతలను బలిసన్నుల గావించుటకై పశువులు జంపబడుచుండుటయు గోపథ బ్రాహ్మణమున వాని వివిధ భాగముల బలువురు పంచుకొనుటయు వ్రాయబడినది. పురోహితులు నాలుక, గొంతు, స్కంధములు, తొడలు కాళ్లు మున్నగు భాగముల గైకొనుచుండిరి. యజమాని వీపును దీసికొనుచుండెను. అతను తనభార్యను పృష్ఠభాగముచే తృప్తిపరచు చుండెను.

"అథాతః సవనీయస్య పశోర్విభాగం వ్యాఖ్యాస్యామః, ఉద్ధృత్యావదానాని, హనూస జిహ్వే ప్రస్తోతుః కణ్ఠః స కకుదః ప్రతిహర్తుః। శ్యేనం పక్ష ఉద్గాతుర్దక్షిణం పార్శ్వసాం సమధ్వర్యోః సవ్యముపగాతౄణాం సవ్యోంసః ప్రతిప్రస్థాతుర్దక్షిణా శ్రోణి రథ్యా స్త్రీ బ్రాహ్మణో వస్యక్థ్యం, బ్రాహ్మణాచ్ఛంసిన ఊరుః పోతుః సవ్యా శ్రోణి ర్హోతురపరస కథం మైత్రావరుణా స్యోరుస్తచ్ఛావాకస్య, దక్షిణా దోర్నిష్ఠః సవ్యా సదస్యస్య సదం చానూకంచ గృహపతేర్జాఘనీ పత్న్యాస్తాసాం బ్రాహ్మణేన ప్రతిగ్రాహయతి, వనిష్ఠు హృదయం వృక్కౌ చాంగుల్యాని దక్షిణో బాహురాగ్నీధ్రస్య సవ్య ఆత్రేయస్య దక్షిణా పాదౌ గృహపతేర్వ్రత ప్రదస్య సవ్యౌ పాదౌ గృహపత్న్యా వ్రత ప్రదాయాః" గో. 2.18.

శతపథ బ్రాహ్మణము [3. 1. 2. 29] లో పురోహితుడు ఎద్దు, ఆవుల యొక్క మాంసములలో దేనిని దినవలయునో చర్చింప బడినది. చివరకు రెండును దినరాదని తేల్చబడినది. అయినను ఒకచో యాజ్ఞవల్క్యుడు "అది మృదువుగానుండిన తినవచ్చు"నని చెప్పియున్నాడు. [1.క].

"..........సధేన్వైచానడుహ్యోశ్చ నాశ్నీ। యాద్ధేనవనడు హౌవా ఇదగుం సర్వంబిభ్రతస్తే దేవా అబ్రువన్ ధేనవనడు హౌ వా ఇదగుం సర్వం బిభ్రతో హన్త యదన్యేషాం వయసాం వీర్యం తద్ధేనవనడుహయోర్దధామేతి...... తదుహోవాచ యాజ్ఞవల్క్యోశ్నామ్యేవాహమగుం సలం చేద్భవతీతి".
[శ.3.1.2.29]

శతపథ బ్రాహ్మణమున [1.2.3.7 8] యజ్ఞములో పశుబలిని గురించి యొక యద్భుత వాక్యమిట్లున్నది :—

„తొలుత దేవతలు మనుష్యుని బలిగానొసంగిరి. వాడు బలిగానొసంగబడినప్పుడు యజ్ఞతత్వము వానినుండి వెడలి గుఱ్ఱములో ప్రవేశించెను. అప్పుడు వారు గుఱ్ఱమును బలిపెట్టిరి. గుఱ్ఱము బలిపెట్టబడినప్పుడు యజ్ఞతత్వము వానినుండి వెడలి ఎద్దులో బ్రవేశించినది. అపుడు వారు ఎద్దును బలినిచ్చిరి. దానినుండి యజ్ఞతత్వము బయల్వెడలి గొఱ్ఱెలో జేరెను. అదియు బలిగానీయబడినప్పుడ ద్దానినుండి యజ్ఞతత్వము వెడలి మేకలో జొచ్చెను. అదియు బలిగానొసంగ బడినప్పుడు యజ్ఞతత్వ మెడలి పుడమిని జేరెను. అపుడు వారు భూమిని ద్రవ్వి ఆ యజ్ఞతత్వమును వరి మరియు యవలలో గాంచిరి...... ఏమను జుడీకథను దెలియునో వానికి [బియ్యము మొదలగునవి] ద్రవ్యముల నొసంగుటలో పైజెప్పిన పశువుల బలియిచ్చుటవలన కలుగు ఫలమే కలుగును". [అగ్నిషుంధంతి సోమే రాజత్యాగతే।].

బ్రాహ్మణముల తరువాత సూత్రకాలమున వైదిక బలిదానముల గురించిన విపుల వర్ణనలను సంక్షిప్తములుగ వ్రాయబడిన గ్రంథములు శ్రౌత సూత్రము లనబరగెను. ఋగ్వేదమునకు రెండు, సామవేదమునకు మూడు, కృష్ణయజుర్వేదమునకు నాలుగు, శుక్లయజుర్వేదమునకు సంబంధించిన వన్నియు లభ్యములు. బౌద్ధ యుగమువరకు నీ సూత్రముల రచన సాగుచునే యుండినది. [అంధానుకరణముగ యజ్ఞములలో హింసాకాండ జరుగుచున్నంతవరకు.]

ఈ మాంస భక్షణ ప్రభావ ముపనిషత్తుల వరకును ప్రబలినది. బృహదారణ్యకోపనిషత్తులో [8.4.8] „ఎవ్వడైనను తనకొమరుడు జయశాలియు, వేదవిదుడు, విద్వాంసుడు కావలెనని కోరునెడల నతడెద్దు మాంసమును బియ్యముతో కలిపివండి నేయితో భుజింపవలె"నని వ్రాయబడియున్నది.

„అథ య ఇచ్ఛేత్ పుత్రో మే పండితో విజిగీతః సమితింగమః సుశ్రూషితాం వాచం భాషితా జాయేత సర్వాన్వేదానుబ్రవీత సర్వమాయురియాదితి మాంసౌదనం పాచయిత్వా సర్పిష్మంత మశ్నీయాతామీశ్వరౌ జనయితవా ఔక్షణేనవా ఋషభేణవా" బృ.ఉ. 8.4.18.

శ్రౌత సూత్రములలో రెండువిధములగు యజ్ఞములభివర్ణితములు. ఒకటి హవిర్యజ్ఞము—దానిలో బియ్యము, పాలు, నేయి, మాంసాదికముల అర్ఘ్యమీయబడును. రెండవది సోమయజ్ఞము—దీనిలో సోమరసము నర్ఘ్యముగ నీయబడును.

హవిర్యజ్ఞములు :— 1. అగ్న్యాధానము, 2. అగ్నిహోత్రము, 3. దర్శపూర్ణమాస, 4. అగ్రయణము, 5. చాతుర్మాస్యలు, 6. నిరూఢ పశుబన్ధము, 7. సౌత్రామణి యనునవి.

సోమయజ్ఞములు :—

1. అగ్నిష్టోమము. 2. అత్యగ్నిష్టోమము, 3. ఉక్థ్య, 4. షోడశిన, 5. వాజపేయము, 6. అతిరాత్రము, 7. అప్తోర్యామములు.

ఇవిగాక చలికాలములో చేయబడు నష్టకములు, శారద పూర్ణిమ నాడొనర్పబడుచుండిన పార్వణేత్యాద్యల్పక్రియలును గలవు. శ్రాద్ధము—పితృలకు బలిదానము. మార్గశిరమున "ఆగ్రహాయణి" చేయబడుచుండినది. "చైత్రీ"యనునది చైత్రమున నొనర్పబడుచుండినది. ఆశ్వయుజీ—ఆశ్వయుజ మాసమున చేయబడు చుండినది. వీనిలోని పెక్కుధార్మిక క్రియలు, తిథులు ఇప్పుడు పండుగలుగ మారినవి. సర్వసామాన్యముగ జేయబడు పూజలు, యజ్ఞముల శ్రేష్ఠమగు ధర్మకార్యములుగ నేడు పరిగణింపబడు చున్నవి. స్వర్గప్రాప్తికి కర్మలేక మాత్రద్వారముగ తలపబడుచుండెను.

గౌతముడు "ఈ పవిత్రకర్మల జేయునప్పటికిని ఆత్మలో మేలు దలపనివాడు స్వర్గమును బొందజాలడ"నియు "....ఈ కర్మలలో నేకొన్నిటినో యథార్థములుగ జేయుచు నాత్మలో మేలుదలచువాడు తప్పక స్వర్గమున నివసింప జాలు"నని నుడివియున్నారు. [8.24.25]

పూర్వమీమాంసలో యజ్ఞములను గురించి మిక్కిలి వాదవివాదములు జరిగియున్నవి. వానిలో మూడు పద్ధతులు వివరింపబడినవి: పవిత్రాగ్నిని స్థాపించుట, హవన మొనర్చుట, సోమరసమును సిద్ధమొనర్చుటలు. ఈ ప్రశ్నలు, వీనికై జరుపబడిన వాదోపవాదములు ముఖ్యములైనవి.

కొన్ని యజ్ఞములలో యజమాని తనకుగల సర్వస్వము నొసంగ వలసి యుండును. ఇట్టిచో రాజుకూడ తన భూమి, గ్రామక్షేత్రము, చెఱువు, కుంటలు బ్రాహ్మణుల కొసంగ వలెనాయను ప్రశ్న వేయబడినది. దీనికి భూమి రాజు యొక్క ఆస్తి కాదు కనుక దాని నతడొసంగ జాలడ నియు, రాజు కేవలము దేశము నేలగలడు; అయిన దేశమతని సంపద కాదు. అది యటులేయగుచో తన రాజ్యమందలి ప్రజల గృహక్షేత్రాది కములు తనివే యైయుండవలెను. ఏరాజ్యములోనైనను అచటి భూమిని రాజొసంగ జాలడు. అయిన, రాజేయింటినైన, భూమినైన గొనియుండిన చో దానినతడొసంగగలడు.

ఇదేవిధమున అగ్నిలో తన్ను బలియొసంగుటను గూర్చియు, ఇతరులకు హాని గలిగించు యజ్ఞము లొనర్చుటను గూర్చియు ప్రశ్నలు వేయబడి మిక్కిలి తెలివి తేటలతో విచారింపబడినవి.

పూర్వమీమాంసలో గొప్పయజ్ఞములలో కార్యకర్తలు పదునేడ్గు రుండవలెనని—ఒకయజమాని, 16 గురు పురోహితులు—అయిన కొద్ది కార్యములలో నలుగురు బ్రాహ్మణులు మాత్రమే చాలునని చెప్పబడి యున్నది. యజ్ఞము ననుసరించి బలిసంఖ్య చెప్పబడినది. అశ్వమేధ యజ్ఞమున నన్నివిధములగు ప్రాణులు—పెంపుడుజంతువులు, వన్యములు, జలచర, ఖేచరములు, నీటిపైనీదగలవి మున్నగునారునూట తొమ్మిది ప్రాణులకు తక్కువ గాకుండగ బలియొసంగ బడవలెను.

యజ్ఞములలో హింసా కాండ పెరిగిన కొలది క్రమముగ ప్రజలు దానిని విరోధించుచు నసహనమును ప్రకటింప సాగిరని తెలియుచున్నది. మహాభారతములో—"వేదములో చెప్పబడిన 'అజములతో యజ్ఞమొన ర్చుము' అనుదానికి 'అజ'మనగా బీజముగాని, మేకకాదు—అజైర్యష్టవ్యమితివై వైదికీశ్రుతిః అజసంజ్ఞాని బీజాని ఛాగన్నో హన్తుమర్హథ"

[మహా అను]

"గోవులవధ్యములు వీనిని జంపగూడదు—అఘ్న్యాఇతి గవాం నామక ఏతాన్ హన్తు మర్హతి........."

"హింస ధర్మము కాదు—నహింసాధర్మ ఉచ్యతే"

పశువు జంపబడినచో ధర్మమనబడదు—నైషధర్మః సతాందేవా యత్రవధ్యేత నైపశుః। పశుస్చేన్నిహతః స్వర్గజ్యోతిష్టమగమిష్యతి, స్వపితా యజమానేన తత్రకస్మాన్న హింస్యతే"

యజ్ఞములలో పశుహింస ఎక్కువ జరుగుచున్నప్పుడు దానిని గర్హించుటకేర్పడిన చార్వాక సాంప్రదాయమిట్లు పరిహసించుచున్నది— "పశువును చంపుటచేతనే స్వర్గముదొరికిన యజమాని తన తండ్రినేల చంపి యజ్ఞమున వ్రేల్వజాలకున్నాడు?"

మత్స్యపురాణము అధ్యాయము 143లో యజ్ఞవిషయమున నిండైన వర్ణన లభించుచున్నది.

"స్వాయంభువ మను కాలమున త్రేతాయుగారంభమున యజ్ఞముల ప్రచారమెటులయ్యెనని ఋషులడిగిరి. సత్యయుగముతో నాయుగ సంధి కాలము ముగిసిన పిమ్మట త్రేతాయుగ మారంభమైనప్పుడు ఎట్టివ్యవస్థ ఆరంభమైనది? గ్రామ, పుర, నగరాదికము లేర్పడిన పిమ్మట కృషిఫలితముగ నోషధుల కనుగొనిన పిదప జీవనోపాయముల నేకములు పనిపాటలు మొదలైన తరువాత నావేదోక్త మంత్రములచే యజ్ఞ ప్రచారమేరీతి యారంభమైనది?"

ఇదివిని సూతపురాణికు డిటులనెను:— "వైదిక మంత్రముల వినియోగము యజ్ఞకర్మలనుండి చేయుచు విశ్వభుగింద్రుడు యజ్ఞప్రచార మొనర్చెను. దేవతల రావించి యజ్ఞసాధనములన్నియు సేకరింపబడి అశ్వమేధ యజ్ఞమారంభింపబడెను. వారిలో కొందరో మహర్షులుండిరి. పలుదినములా హవిస్సులను ఋత్విజులనేకులు వ్రేల్చుచుండిరి. శ్రావ్యముగ సామగాయనము లాలపింప బడుచుండినవి. పశువులచటికి తేబడుచుండినవి. యజ్ఞభోక్తలగు దేవత లాహ్వానింపబడిరి. అప్పుడు దీన పశుగణమును జూచి, మహర్షులు లేచి ఇంద్రునితో మీయజ్ఞవిధి యెట్టిదని ప్రశ్నించిరి.

ఇటు ధర్మము పేరిట గొప్ప యధర్మ మాచరింప బడుచున్నది. ఈ పశువిశసనవిధి యనుచితమైనది. నీవు ధర్మమును నశింపజేయు నుద్దేశముతో పశువధచేసి యధర్మ మారంభించితివి. ఇది ధర్మముకాదు అధర్మము. నీవు యజ్ఞము చేయవలసియున్న ధాన్యబీజములతో యజ్ఞ మొనర్పుము'' ఈ విధముగ ఋషులు చెప్పిరి. కాని ఇంద్రుడు వినడయ్యెను.

అప్పుడు ఋషులకును, ఇంద్రునకును గొప్పవాద వివాదము లయ్యెను. యజ్ఞము జంగమముల తోడనా, స్థావరములతో జేయబడవలయునా? అను ప్రశ్న యుదయించెను. ఋషులు విజితులై చింతతో వసుచక్రవర్తి యొద్దకేగిరి.

,,ఉత్తాన పాదవంశతిలకా! నీ వెట్టి యజ్ఞవిధుల జూచితివో వివరింపు''మని ఋషులడిగిరి.

,,ద్విజులకు మేధ్యములగు పశువులచేతను, ఫలమూలములచేతను యజ్ఞము జేయుటొప్పును. యజ్ఞస్వభావమే హింస. ఇది నేను జూచితి''నని వసురాజు బలికెను...........

,,రాజుపలుకులు విని క్రుద్ధులై ఋషులతనికి శాపమిడిరి. నీవు పతితుడవగు'' మనుటతో నతడు పతితుడయ్యెను.

కొద్దిమార్పులతో నిట్టి కథయే వాయుపురాణములో కలదు. దీని నుండి నాటి విద్వాంసులు గొందరు పశుబలి మహాపాతకమని తలంచినట్లు తెలియుచున్నది.

మహాభారతము శాంతిపర్వము [345]లో గూడ నిట్టిదే యొక మనోహరమగు గాథ కలదు. ,,ఇంద్రుడు'' పుడమికి వచ్చియొక యాగము జేసెను. పశువు కావలసి వచ్చినప్పుడు బృహస్పతి యతనితో ,పశువునకై పిండి తెండ'ని అనెను. ఇదివిని మాంసలాలసులగు దేవతలు పదే పదే యతనితో మేక మాంసముతో హవన మొనర్పుడని ప్రార్థించుచుండిరి.

"అప్పుడు బృహస్పతి—యజ్ఞములలో బీజములతో [ధాన్యములతో] యజ్ఞమొనర్ప వలయును. 'యజ్ఞము'న బీజము. మేకను జంపుట సజ్జన లక్షణము కాదు. ఇది శ్రేష్ఠమగు "కృతయుగము. దీనిలో పశువెట్లు బలివెట్టబడును?" అని ప్రశ్నించెను.

"అప్పుడందరుపరిచర" వసువును మధ్యస్థునిగ నొనర్చి, యతనితో నిట్లనిరి :— ఓ రాజా! యజ్ఞము మేక మాంసముతో జేయవలయునా, లేక నదివనస్పతులతో జేయబడునా! దయచేసి మీరు తీర్మానింగుడు". రాజందులకు మీలోనెవరి యభిప్రాయమెట్టిదో తెలంత నాకు విశదపరచు" డనెను.

"ఋషులు ధాన్యహావనము మాపక్షము, పశుబలినీయవలెనను వారు దేవత"లని తెలిపిరి.

"అయిన మేక మాంసమునే వేల్చవలెనని వసువనెను. ఇదివిని ఋషులు వానినధః పతితుడగు నట్లు శపించిరి. వాడటులయ్యెను.

"వసువు యజ్ఞముచేయ తలపెట్టెను. దానిలో బృహస్పతి ఉపాధ్యాయుడుగను, ప్రజాపతి పుత్రులు సదస్యులుగనుండిరి. ఎక్రతు, ద్విత, త్రితులు, ధనుష, రైభ్య, అర్వావసు, పరావసు, మేధాతిథి, తాండ్య, శాంతి, దేవశిరా, కపిల, ఆద్యకఠ, తైత్తిరీ, కణ్వ, దేవహోత్రులను పదునారుగురు ఋత్విజులుగ నుండిరి. ఈ యజ్ఞమున పశుబలి నీయలేదు. ఈ యజ్ఞమహింసతో గూడి పవిత్రమైయుండినది. దీనివలన నతని కభ్యున్నతి చేకూరెను". [మ.భా. శా.ప. అ, 336].

పశుబలి వేదకాలమున కన్న మిక్కిలి ప్రాచీన కాలములో జరుపబడుచుండెనని మహాభారతము తెలుపుచున్నది.

"ఇది కృతయుగము. దీనిలో యజ్ఞమున పశువవధ్యము. దీనిలో నాలుగు కాళ్లతో ధర్మమొప్పుచున్నది. దీని తరువాత త్రేతాయుగమగును. దానిలో త్రయీవిద్యయైయుండి యజ్ఞ పశువులు ప్రోక్షింపబడి వధింపబడును". [మ.భా.శాంతి,అ.340].

శ్రీమద్భాగవతమున నొకచోట [4.25.7.8] ఒక యజ్ఞమును గురించి యిట్లు వ్రాయబడినది—“ఓ రాజా! నీయజ్ఞములో మిక్కిలి నిర్దయతో నీచే జంపబడు పశువులన్నియు క్రౌర్యమును దలపోయుచు, కోపమూని తీక్ష్ణములగు కరవాలములచే నిన్ను నరకుటకెదురు చూచు చున్నవి”.

“ఈ దయావిహీనమతిచే యజ్ఞములలో వధింపబడిన పశువులే కోపముచే నీ యయోగ్యుని కృత్యముల దలపోయుచు గొడ్డలిచే నీతనిని ఛిన్నాభిన్నముల జేయసాగినవి.

ఈపాప భూయిష్టములగు యజ్ఞముల నశింపజేయుటకు మహానుభావుడగు బుద్ధభగవానుడత్యంత పురుషార్థమును జూపెననుటలో సందియము లేదు. అయినను హిందువులలో బలి పెట్టు పద్ధతి పూర్తిగా మాఱిపోలేదు. ఇప్పటికిని గొందరు అంధానుకరణముగ నిట్టి క్రూరకర్మములను యజ్ఞములని, విహితములని నమ్ముచున్నారు. కొంత కాలమునకు ముందు పూనానుండి వెలువడు ప్రసిద్ధ “కేసరి” పత్రికలో నొక యుత్తరము ప్రకటితమైనది. పాఠకులకై యథాతథముగ దానినిచ్చట బొందు పరచుచున్నాను. ఈ యుత్తరము దాక్షిణాత్యుడగు “బాపట ధుండీరాజ గణేశసోమయాజి”చే వ్రాయబడినది.

“గడచిన ఫిబ్రవరి నెలలో ఔంధ సంస్థానమున అగ్నిష్టోమమను పేరనే నొక యజ్ఞమును జేసితిని. దానిలో పశువు వివిధాంగములతో వ్రేల్చబడెను. వేదవిహితమగు నా పశుహవనమును గురించి వేదవాక్యముల పాటింపని వారు కొందరు పత్రికలలో నేమేమొ వ్రాసిరి.

“బ్రాహ్మణాది త్రైవర్ణీయులకు విహితములగు వర్ణాశ్రమధర్మములలో యజ్ఞకర్మము ముఖ్యమైనది. యజ్ఞములో హవనము ముఖ్యమైనది. హవనములో ననేక దేవతలనుద్దేశించి మంత్రపఠన పూర్వకముగ వివిధ పదార్థము లాహుతి యొసంగబడును. [ఆజ్యము, చరుపురోడాశము, సోమరసాదిక ద్రవ్యములు] వీనితో బాటు అజ, మేషాదిక పశువుల అంగముల మాంసమును జెప్పబడియున్నది.

„భారత యుద్ధమునకు దరువాత జైనులు వైదికధర్మముల గురించి గొప్పగ బోధించిరి. దాని మూలమునగ వైదికధర్మములకు మిక్కిలి యాఘాతము సంభవించెను. అనంతరము గుప్తవంశీయులగు రాజులు అశ్వమేధ యజ్ఞములు గావించి (వీనిలో 300 పశువధ హననము విధింపబడినది.) వైదిక పరంపరను స్థిరీకరించిరి. జయసింహరాజుకూడ అశ్వమేధ యజ్ఞమును చేసెను. యజ్ఞములలో చేయబడినది హింసయనబడదు. ఛాందోగ్యోపనిషత్తులో నిట్లున్నది.

„మాహింస్యాత్సర్వ భూతాని అన్యత్ర తీర్థేభ్యః"

„శంకర భాష్యము—తీర్థం నామ శాస్త్రానుజ్ఞావిషయః, తతః అన్యత్రేత్యర్థః'

శాస్త్రాజ్ఞానుసారము చేయబడు కర్మయే తీర్థము. ఈ విధికర్మల మాని వేరే కర్మలలో హింస యొనర్పగూడదు. దీనివలన శంకరాచార్యులు గూడ యజ్ఞములయందలి హింసను విరోధించలేదని తాత్పర్యము.

„దేవతలనుద్దేశించి యజ్ఞప్రసంగములలో వేదవిధిననుసరించి చేయబడు పశుహననము „హింస" యనబడదు. తన కడుపుల నింపుకొనుటకై మాంసము తినునిచ్ఛతో చేయబడు పశుహననము „హింస" యనబడును. వేదోక్త పశుహింసలో దేవతలకై సాంగహవిస్సుల నిచ్చుటయే ముఖ్యోద్దేశము. హుతశేషమాంసమును భక్షించుటకూడ విధివిహితమే. కావున శాస్త్రాజ్ఞను రక్షించు నిచ్ఛతో నీ హుతశేషమాంసము భక్షింప బడుచున్నది.

„వర్ణాశ్రమముల దెలియుటచేతనే యజ్ఞీయ పశుహింస చేయబడుచున్నది. సోమభాగమున పశుహింసలేకయే కర్మ పరిపూర్తి కాజాలదు. కొందరు విచార శూన్యులు వేదశాస్త్రముల పాటింపని వారి విధములను సోమయాగాది వైదిక కర్మలనపహసించెదరు. వారిచే యజ్ఞముల జేయువారు తప్పక అహింసాపరులని చెప్పబడరు. „అహింస" పరమ ధర్మమనునది సత్యము, అయిన నపవాదములును గలవు. క్షత్రియులు మృగయా, యుద్ధములలో హింసయొనర్చునట్లే యజ్ఞకర్తలు యజ్ఞవిధిననుసరించి పశుహననము గావింతురు.

యజ్ఞములలో జేయబడు పశుహననరీతి-పశువధలోకన్న తక్కువ దుఃఖమును కలిగించును.

పశువును_త్తరదిక్కునకు గాళ్లుచాపి పడుండ బెట్టవలెను. తరువాత శ్వాసాది ప్రాణవాయువుల నిరోధించి ముక్కు, ముఖములను మూయవలెను. ఇత్యాది సూచనలు శామితులకు జెప్పబడినవి.

,,ఉదీచీనాం అస్యపదోనిదధాత్
అంతరే వోష్మాణం వారయతాత్." [ఐ. బ్రా. 6. 7]

మరియు,

,,అమాయు కృణ్వంతం సంజ్ఞయతాత్." (తై.బ్రా.3.6.6)

అనగా :— పశువునకు చాల తక్కువ దుఃఖమును కలిగించి వధింపవలెను.

శ్రీకృష్ణార్పణమస్తు

ఆధార గ్రంథములు

ఋగ్వేదము

(క) భాష్యములు:

[1] సాయణ భాష్యము, శబ్దాను క్రమణిక ప్రతీక సూచీ సహితము. మ్యాక్స్‌మూలర్ సంపాదితము. [1859 - 75 ద్వి. సం. లండన్ 1890-92].

[2] ల్యాటిన్ అనువాదము (By Rosen 1830-38).

[3] ఫ్రెంచి అనువాదము [By Longlois 1848,51].

[4] జర్మను అనువాదము [By A. Ludwig 6 Vols పూర్ణము Prag 1876-88 [భూమిక, భాష్యము మరియు Index సహితము].

[5] జర్మనీ అనువాదము [By H. Grassman, Leipzig 1876-77].

[6] జర్మనీ అనువాదము [By K. F. Gilder Tubingan 1908].

రెండవ సంస్కరణ—Gonttengen 1923.

[7] అనువాదము By Rudolf Roth..

[8] Roors edition of text of translation in Bible India no, 1-4 (Calcutta 1849) రెండవ అధ్యాయము వరకు.

(9) ఇంగ్లీషు అనువాదము By Wilson.

(10) Do Do By Arrowsmith Boston 1886.

[11] Do Do By R. H. T. Griffith వారణాశి 1889-92.

[12]. శ్రీ ఆనంద తీర్థుల భాష్యము (విశేషించి ఒకభాగముపై 3)

దీని ప్రథమ, ద్వితీయ, తృతీయాష్టక భాష్యములకు శ్రీ జయతీర్థుల టీక కలదు. ఇది ఇండియన్ హౌస్, లండన్ పుస్తకాలయము నందు కలదు.

[13] సాయణ భాష్యము Bombay Theosophical Publication fund Bombay.

[14] దయానంద సరస్వతి భాష్యము.

(ఋక్కునకు ఆర్ష భాష్యములు)

[ఖ] ఋగ్వేద బ్రాహ్మణములు :

1. ఐతరేయ బ్రాహ్మణము — సాయణ భాష్య సహితము. సంపాదకులు కాశీనాథ శాస్త్రి, ఆనందాశ్రమము పూనా, సం. 1396 ఖండము 1, 2.

2. ఐతరేయ బ్రాహ్మణము సాయణ భాష్య సహితము. సత్యవ్రత సామశ్రమీ సంపాదితము. ఏషియాటిక్ సొసైటీ, కలకత్తా సంవత్. 1952-62 ఖండములు [1-4].

3. ఐతరేయ బ్రాహ్మణమున కింగ్లీషు అనువాదము:- అనువాదకులు A. B. Keith Harward Oriental Series vol 25. 1920.

4. ఐతరేయ బ్రాహ్మణము Martin Hang సంపాదితము బొంబాయి ప్రభుత్వ ప్రకాశనము 1863.

5. Das Aitariya Brahman సంపాదకుడు Theodor Aufreight Bombay 1879.

6. సాంఖ్యాయన కృతికి ఆంగ్లానువాదము — అనువాదకుడు A. B. Keith Harward Oriental series Vol 25. 1920.

7. కౌశీతకి బ్రాహ్మణము— సంపాదకుడు B. Lindner gena 1837.

8. సాంఖ్యాయన బ్రాహ్మణము— గులాబ్ శంకర్ జయశంకర్ సంపాదితము. ఆనందాశ్రమము సంస్కృతగ్రంథావళి పూనా 1911.

(క) శిక్షా :

[1] జర్మను అనువాద సహితము ఋగ్వేద ప్రాతిశాఖ్యం, సంపాదకుడు మాక్సుమూలర్, లీప్జిగ్ 1856 -69.

2. శిక్షా సంగ్రహము — చౌఖంబా సంస్కృత సీరీస్ బెనారస్ 6.

(ఖ) గ్రంథములు :

1. ఆశ్వలాయన శ్రౌతసూత్రములు. Bible India Calcutta

2. Do Do Harward Oriental series vol 25

3. సాంఖ్యాయన శ్రౌతసూత్రము. A. Hillebrandt సంపాదితము. Bible India 1888.

4. సాంఖ్యాయన శ్రౌతసూత్రము, Keith Journal of the Royal-Asiatic Society 1907 P. N. 49.

5. సాం. శ్రౌ. సూత్రము. Harward Oriental series vol 25 P. 50.

2. గృహ్య సూత్రములు :

1. ఆశ్వలాయన గృహ్య సూత్రములు ... ... సంపాదితము. Bible India 1869.

2. ఆశ్వలాయన గృ సూ. హరదత్తాచార్యుల టీకతో కూడినది—గణపతిశాస్త్రి, త్రివేంద్రం సంపాదితము [సంస్కృత సీరీస్] నంబరు 78-1923.

3. ఆ. గృ. సూ. జర్మను అనువాద సహితము :— అను : A.B. Stazler, Indisdu Hausuagel Germany 1865—8.

4. ఆ. గృ. సూ. ఆంగ్లాను వాదము—అను :— H. Oldenberg, Sacred Books of the East vol. 29.

5. సాంఖ్యాయన గృహ్యసూత్రములు సంస్కృతము మరియు జర్మనీ అనువాదములు. H. Oldenberg Indische Studies, heransgegelrem Awelud.

6. ఆంగ్లానువాదము (Sacred Books of the East) vol 29.

7. కౌశీతకీ గృహ్యసూత్రములు:— రత్నగోపాలభట్ట బనారస్ సంపాదితము. సంస్కృత సీరీజ్. 19, 7.

8. ఆశ్వలాయన సూత్రప్రయోగ టీకాదికములు. మంజనాచార్య భట్టకృతము. చౌఖంబా సంస్కృత సీరీజ్ కాశి.

9. సాంఖ్యాయన గృహ్యసూత్రము. వాసుదేవకృతము.

3. పరిశిష్టములు:

1. భాష్యసహితమగు చరణవ్యూహము. శౌనకీయ పరిశిష్టము.

జ. వ్యాకరణము:—పాణినీయ స్వరవైదిక ప్రక్రియా.

చ. నిరుక్తము:

1. నిరుక్తభాష్యము రెండు భాగములు. కాంగ్డిగురుకులము.
2. నిఘణ్టు.

ఛ. ఛందము:...పింగల ఛందస్సూత్రము.

జ. జ్యోతిషము లగధ

ఝ. అనుక్రమణిక :

1. సర్వానుక్రమణిక కాత్యాయన కృతము.
2. ఆర్షానుక్రమణిక శౌనక కృతము.
3. ఛందోనుక్రమణిక శౌనక కృతము.
4. అనువాకానుక్రమణిక Do
5. పాదానుక్రమణిక Do
6. సూక్తానుక్రమణిక Do
7. దేవతానుక్రమణిక [అనుపలబ్ధము.]
8. ఋషిదానము శౌనక కృ.

యజుర్వేదము

[క] సంహితలు—భాష్యములు :

1. కాఠక సంహిత Edited by L.V. Schroeder, Leipzig 1900—1910.

2. కాఠక సంహిత Text and its interpretation S.Keith, Journal of the Royal Asiatic Society 1910—18.

3. కాఠక సంహిత By Caland L. D. M. G. 72. 1918.

4. కపిష్ఠల కఠ సంహిత—అప్రకాశితము చూడు L. V. Schroeder W. Z. K. M. L. 362.

5. మైత్రాయణీ సంహిత— L. V. Schroeder Leipzig 1881—86.

6. తైత్తిరీయ తేక ఆపస్తంభ సంహిత [రోమాయలిపి] A. Weber, industud vol 11 & 12.

7. తైత్తిరీయ సాయణ భాష్య సహితము Bible India 1860—1899.

8. Do ఆనందాశ్రమము పూనా No. 42.

9. తైత్తిరీయ తేక ఆపస్తంభ సంహిత సాయణ భాష్య సహితము—ఆంగ్లాను వాదము. A. B. Keith, Harward Oriental series vol 18, 19. , 1914.

శుక్ల యజుర్వేదము :

10. వాజసనేయ సంహిత—మహీధర భాష్య సంహితము. A. B. K. Berlin London 1852.

11. Do ఆంగ్లానువాదము Griffith [illegible]. 1899

12. Do మహీధర భాష్య సహితము Weber [illegible], Berlin 1852.

13. Do ఉవ్వట మహీధర భాష్యములు (నిర్ణయసాగర [illegible])

14. తైత్తిరీయ సంహిత — భట్ట భాస్కర మిశ్ర భాష్యము [అప్రకాశితము].

15. శుక్లయజుర్వేద సంహిత — పం. జ్వాలా ప్రసాద మిశ్ర భాష్యసహితము.

16. కృష్ణయజుర్వేద తైత్తిరీయ సంహిత.

17. అజమేరు యజుర్వేద భాష్యము — స్వా. దయానంద కృతము.

ఖ. బ్రాహ్మణములు :

1. తైత్తిరీయ బ్రాహ్మణము — సాయణ భాష్య సహితము రాజేంద్రలాల్ మిత్ర సంపాదితము. Asiatic Society of Bengal, Calcutta.

2. తైత్తిరీయ బ్రాహ్మణము — నారాయణశాస్త్రి సంపాదితము— భా. 1-3. ఆనందాశ్రమము, పూనా 1899.

3. తైత్తిరీయ బ్రాహ్మణము — భట్ట భాస్కర భాష్యము — మహాదేవశాస్త్రి, శ్రీనివాసాచార్య సంపాదితము 1908-21 మైసూరు.

4. శతపథ బ్రాహ్మణము [మాధ్యందినీయము] సంపా. A. Weber Repring 1924.

5. మాధ్యన్దినీయ శతపథ బ్రాహ్మణము — అజమేరు 1859.

6. శతపథ బ్రాహ్మణము—సాయణ భాష్య సహితము కాండము 1-3,5,7,9 సత్యవ్రతసామ శ్రమీ సంపాదితము 1903—11 Asiatic Society of Bengal, Calcutta vol 1—VII.

7. శతపథమున కాంగ్లాను వాదము—అను ' Julilues Eggeling (Sacred Books of the East vol 12,26,41,43 & 44).

8. కాణ్వీయ శతపథ బ్రాహ్మణము [లాహోరు] D. G. P. కాలేజి.

గ. శిక్షా:

1. తైత్తిరీయ ప్రాతిశాఖ్య సూత్రములు—ఆంగ్లాను వాదసహితము. Journal of the American Oriental Society vol 1. New Havan 1871.

2. వాజసనేయ ప్రాతి శాఖ్యసూత్రములు—సంపా: పి.వి. పాఠక్ బనారస్ 1883-880.

3. వాజసనేయ ప్రాతి శాఖ్యసూత్రములు జర్మనీ అనువాదము—Weber Indstud 4,65,160,177,33.

4. ప్రతిజ్ఞా సూత్రములు—సంపా: Weber A.B.A.17-69.

5. కాత్యాయన శుక్ల యజుర్వేద ప్రా. శా. భాష్యసహితము.

ఘ. కల్పము:

శ్రౌతసూత్రములు.

1. కాత్యాయన శ్రౌత, శుల్బసూత్రములు—వ్యాఖ్యాచార్యుని భాష్యముతో సంపా: మదనమోహన పాఠక, విద్యావిలాస ప్రెస్, కాశీ.

కృష్ణయజుర్వేద శ్రౌతసూత్రములు:

2. కాత్యాయన శ్రౌ, సూ.—సంపా: A. Weber.

3. Do Do భాష్యసహితము విద్యావిలాస ప్రెస్, కాశీ.

4. బౌధాయన శ్రౌ. సూ.—సంపా: W. క్యాలెండ్ Bible India 1904-26.

5. ఆపస్తంభ శ్రౌత. సూ—సంపా: R. Gorbe Bible India 1882-1903.

6. హిరణ్యకేశీయ శ్రౌ. సూ—సటీక. ఆనందాశ్రమము, సం. గ్రంథావళి పూనా.

7. మానవ శ్రౌ. సూ.—Books 1-5 Edited By F. Knaver St. Pitersburg 1900.

8. మానవ శ్రౌ. సూ. చయనము—By J. M. VanGelder Leyden 1921.

2. గృహ్యసూత్రములు

శుక్లయజుర్వేదము :

1. పారస్కర గృహ్యసూత్రములు. కాత్యాయన సూత్రీయ శ్రౌతశౌచ, విద్యావిలాస్ ప్రెస్. కాశీ.

2. పారస్కర గృహ్యసూత్రములు హరిహర భాష్యసహితము—లక్ష్మీవేంకటేశ్వర బొంబాయి 1890.

3. పారస్కర గృహ్యసూత్రములు లధీరామశర్మ సంపాదితము, జర్మనీ అనువాదము — అనువాదకుడు: A. F. Steynet Indische, Hawregelin A. K. M. VI. 2 & 4, 1876-8.

[పారస్కర గృ. సూ. భాష్య చతుష్టయముతో గుజరాతీ ప్రెస్, బొంబాయి].

4. పారస్కర గృ.సూ.ఆంగ్లానువాదము—కర్త: H. Oldenbery S. B. E. vol 29.

కృష్ణయజుర్వేదము :

5. ఆపస్తంబ గృహ్యసూత్రములు—సంపా: M. Winternitz Vienna 1887.

6. అనువాదము ఆపస్తంబ పరిభాషా సూత్రసహితము-S.B.E. vol 30.

7. హిరణ్యకేశి గృ సూ,—సంపా: J. Kireste Vienna 1889.

8. ఆంగ్లాను వాదము—S.B.E. vol 30.

9. బొధాయన గృ. సూ.—సంపా: శ్రీనివాసాచార్యులు, మైసూరు 1908. Bibilothica Sanskrita No. 32.

10. భారద్వాజ గృ. సూ.—సంపా: Hewiette J. W. Salomons Leyden 1913.

11. మానవ గృహ్యసూత్రములు—సంపా: F. Kanauer St. Petersburg 1897.

12. కాఠక గృహ్య సూత్రములు.—సంపా: W. Caland D. A. V. College Lahore.

13. వైఖానస గృ. సూత్రములు—Leipzig 1896.

14. వారాహ గృ. సూ.—సంపా: R. శ్యామశాస్త్రి గాయక్వాడ్, Oriental Series No. 18 Baroda 1921.

3. కల్ప—ధర్మసూత్రములు

1. ఆపస్తంబ ధర్మసూత్రములు
2. బొధాయన ధ. సూ.
3. వశిష్ఠ ధ. సూ.
4. గౌతమ ధర్మసూత్రములు.
5. వైఖానస ధ. సూ. (Leipzig 1896)
6. హిరణ్యక ధ. సూ.

4. కల్ప—శుల్బసూత్రములు (Sculpture)

1. అపస్తంబ శుల్బసూత్రములు. జర్మనీ అనువాదముతో-కర్త Albert Burke Zoitschriblider Dentachen morgen Tandischan Gesellschft Z.D.M.S. 12. 1918.

2. బౌధాయన శుల్బసూత్రములు — ఆంగ్లానువాద సహితము G. Thibant "పండితుడు" vol IX.

3. కాత్యాయన శుల్బసూత్రములు—[కాశీనుండి శ్రౌతసూత్రము తో బాటుముద్రితము.]

4. హిరణ్య కేశీయ శుల్బసూత్రములు.

5. కల్పములు—శ్రాద్ధకల్పములు

1. మానవ శ్రాద్ధ కల్పము—సంపా: W. Caland Atlindischer Ahnencut PP 228 FF.

2. శౌనకీయ శ్రాద్ధ కల్పము—PP 243 FF.

3. పిప్పలాద Do Do—కొన్ని అంశములు PP 243 FF.

4. కాత్యాయన Do Do—PP 245.

5. గౌతమ శ్రాద్ధ కల్పము--S. Calandin By dragen.

6. కల్పములు—పితృమేధ సూత్రములు

			సంపాదకుడు
1. బౌధాయన పితృమేధ సూత్రములు.			
2. హిరణ్యకేశి	Do	Do	W. Caland A. K.
3. గౌతమ	Do	Do	M. X. 3. 1869.

7. కల్పములు—పరిశిష్టములు

1. కర్మప్రదీపము 2 భాగములు జర్మనీ అనువాద సహితము. Q. S. 1889, 1900.

ఇ. అనుక్రమణికలు :

1. కాత్యాయన శుక్లయజుర్వేద సర్వానుక్రమ సూత్రము భాష్య సహితము, కాశి.

2. నిగమ పరిశిష్టము. 3. ప్రవరాధ్యాయము.

4. యజుర్వేద చరణవ్యూహము.

5. కృష్ణయజుర్వేద ఆత్రేయానుక్రమణిక.

6. Do చారాయణీయానుక్రమణిక.

సామవేదము

క. 1. రాణాయనీయ సంహిత — సంపా ; అను : Stencuson London 1842.

2. కౌథుమస సంహిత — జర్మనీ అనువాదయుక్తము. By The Benfey Leipzig 1848.

3. కౌథుమస సాయణ సంహిత—By సత్యవ్రత సామశ్రమీ Biblind 1871.

4. జైమినీయ సంహిత—By W. Caland (Indische for Schumgen Boreslaw 1907.

5. సామవేద సంహిత—ఆంగ్లానువాదకుడు Griffith వారణాశి 1893.

6. సామవేద తులసీరామస్వామి కృతము.

ఖ. సామవేద బ్రాహ్మణము

1. తాండ్య మహాబ్రాహ్మణ సాయణ భాష్యసహితము-సం. ఆనంద చంద్ర వేదాంత వాగీశ Asiatic Society of Bengal Calcutta 1870

2. దైవత షడ్వింశ బ్రాహ్మణములు సాయణ భాష్యముతో-సంపా. జీవానంద విద్యాసాగరుడు కలకత్తా 1881.

3. షడ్వింశ బ్రాహ్మణము విజ్ఞాపన భాష్యసహితము-సంపా. H. F. Ealsing Leyden 1908.

4. షడ్వింశ సాయణభాష్యయుక్తము [ప్రపాఠకము] సంపా. Kurt Klemn Guteslah 1898.

5. మంత్ర బ్రాహ్మణము - సంపా. సత్యవ్రత సామశ్రమి, కలకత్తా సంవత్ 1947.

6. మంత్రి [ప్ర. ప్రపాఠకము] సంపా. Heiurich Stonner Halle 1901.

7. సంహితోపనిషత్తు బ్రాహ్మణ భాష్యయుక్తము. సం.పా A. C. Burnell మంగళూరు, 1876.

8. ఆర్షేయ బ్రాహ్మణము-సంపా. A. C. Burnell మంగళూరు 1876.

9. వంశ బ్రాహ్మణము-సాయణ భాష్యయుక్తము-సంపా. సత్యవ్రత సామశ్రమి, కలకత్తా వి. సం. 1951.

10. సామవిధాన బ్రాహ్మణము - సాయణ భాష్యయుక్తము-సంపా. వి. సం. 1951.

11. సామవిధాన బ్రాహ్మణము సాయణభాష్యయుక్తము-సంపా A. C. Burnell London 1873.

12. జైమినీయ ఉపనిషద్ బ్రాహ్మణము-సంపా. Haus Oertel దేవనాగరీ సంస్కరణము లాహోరు 1921.

13. జైమినీయ ఆర్షేయ బ్రాహ్మణము-సంపా. A. C. Burnell మంగళూరు. వి. సం. 1878.

14. జైమినీయ బ్రాహ్మణము లేక తలవకార బ్రాహ్మణము. [సంపా. వేదవ్యాస M. A. ప్రకాశితము D. J. V. కాలేజి, లాహోరు].

గ. శిక్షా

1. సామప్రాతిశాఖ్య-సత్యవ్రత సామశ్రమిద్వారా [“ఉషా” కార్యాలయం కలకత్తా, 1890.]

2. పుష్పసూత్రము - అజాత శత్రుకృత టీకాసహితము-సంపా లక్ష్మణశాస్త్రి కాశి.

3. పుష్పసూత్రము జర్మనీ అనువాదము సంపా. R. Simon A. Bay. A 1909 PP. 48-1780.

4. పంచవిధ సూత్రములు-జర్మనీ అనువాదము By R. Simon 1903.

ఘ. కల్పములు

1. శ్రౌతసూత్రములు:

1. మశక కల్పసూత్రములు. సంపా. W. Caland; Abhand XII. 3. Leipzig 1908
2. లాట్యాయన శ్రౌ.సూ. Biblika Indica Calcutta.
3. ద్రాహ్యాయణ శ్రౌ.సూ. సంపా. J. N. Renter Part I London 1908.
4. జైమినీయ శ్రౌ. సూ. [అగ్నిష్టోమాధ్యయనము] Leyden 1906.

2. గృహ్యసూత్రములు:

1. గోభిల గృ. సూ. సంపా. చంద్రకాంత తర్కాలంకార. ద్వి.సం. Bible India కలకత్తా 1906.
2. గోభిల గృ.సూ.జర్మనీ అనువాదము By F. Kuner Dorpat 1884-6.
3. గోభిల గృ.సూ.ఆంగ్లాను వాదము. Sacred booksof the East 13/29.
4. ఖదిర గృహ్య సూత్రములు ఆంగ్లాను వాదము S.B.E.15/29.
5. జైమినీయ గృ. సూ.-సంపా; అను: W. Caland Lahore 1922. పంజాబు సంస్కృత సీరీజ్.

3. కల్పములు—పరిశిష్టములు

1. గోభిల పుత్ర గృహ్య సంగ్రహ పరిశిష్టము By M. Bloomfino Z. D. M. Q. vol. 35.
2. గోభిల పుత్రి గృహ్య సంగ్ర పరిశిష్టము :By చంద్రకాంత తర్కాలంకార Bibli India 1910.
3. గోభిల్లీయ పరిశిష్టము [సంధ్యాయా ధ్యాయము, స్నాన సూత్రము, శ్రాద్ధ-కల్పాదికములు] Bibli India 1909.

జ. అనుక్రమణికలు:

1. సామవేదార్షానుక్రమణిక.
2. సామవేద దేవతానుక్రమణిక.

అథర్వవేదము

క. 1. అథర్వ సంహిత సాయణ భాష్యము 4 vols Bombay.
2. Do ఆంగ్లానువాదము By Griffith (Benaras 1895-9).
3. Do By W.P. Whitney Edited By C.R. Laman (H.O.S. vol 7 & 8 Cambridge 1905.
3. క్షేమకరణ దాసకృత భాష్యము:

ఖ. అథర్వవేద బ్రాహ్మణము:

1. గోపథ బ్రాహ్మణము సంపా. హరచంద్ర విద్యాభూషణ కలకత్తా 1870,
2. గోపథ బ్రాహ్మణము సంపా. డాక్టర్ డింకేగస్ట్రా లీడన్ 1919.

గ. శిక్షా:

1. అథర్వవేద ప్రాతిశాఖ్య ప్ర. భా. సంపా. విశ్వబంధు విద్యార్థీ శాస్త్రి పంజాబు విశ్వవిద్యాలయము.

ఘ. కల్పములు:

1. శ్రౌత సూత్రములు—1. వైతాన శ్రౌత సూత్రములు జర్మన్ అనువాదము. అనువాదకుడు R. Garbe Loadon & Stratesburg. 1878.
2. గృహ్యసూత్రములు --2. కౌశిక గృ. సూ. సంపా. M. Bloom Field New Havan 1890.
3. పరిశిష్టము—1. అథర్వవేద పరిశిష్టము-సంపా. G.M. Bolling J. Ron Negelien Leipzig 1909-10.
2. అథర్వవేద శాంతికల్పము Translation of the American Philological Association vols 35. 1904. 77 FF.
4. అథర్వ ప్రాయశ్చిత్తాని సం.—J. B. Negelium New Haven 1915.

ఙ. అనుక్రమణికలు:

1. అథర్వవేద చరణవ్యూహము.

—: సంపూర్ణము :—

అందరు చదువవలసిన గ్రంథములు

ఆంధ్ర సారస్వత పరిషత్తు ప్రచురణలు

1. ఆంధ్రుల సాంఘిక చరిత్ర—
శ్రీ సురవరం ప్రతాపరెడ్డి 4 0 0

2. సైన్యకథ — శ్రీ వేమరాజు భానుమూర్తి 4 0 0

3. ఆంధ్రుల చరిత్ర—
శ్రీ డా॥ నేలటూరి వెంకటరమణయ్య 1 0 0

4. గ్రంథాలయములు—
శ్రీ పాతూరి నాగభూషణం 2 0 0

5. మనరాజ్యాంగము—
శ్రీ పర్చా వెంకటేశ్వరరావు 1 8 0

6. ప్రబంధపాత్రలు—
శ్రీ కేశవపంతుల నరసింహామూర్తి 1 8 0

7. గీర్వాణరూపకము—
శ్రీ తల్లావఝుల కృత్తివాస తీర్థులు 1 8 0